సమావేశము - II
వాల్యూము - II
నెం. 3

వెల : రూ. 17-00
10 నవంబర్, 2014
సోమవారము,
(శక సం. 1936,
కార్తీక - 19)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

విషయ సూచిక

1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు	..	1
2.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు(అనుబంధం-1)	..	9
3.	సభా కార్యక్రమము వాయిదా తీర్మానముల అనుమతి గురించి	..	11
4.	344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి గురించి	..	11
5.	సంతాప ప్రతిపాదనలు	..	28
6.	344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం (కొనసాగింపు) రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి గురించి	..	28
7.	ప్రభుత్వ తీర్మానము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపునర్విభజన చట్టం, 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి రావలసిన న్యాయమైన విద్యుత్ వాటా గురించి	..	42
8.	లఘు చర్చ రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి మరియు రైతుల సమస్యల గురించి	..	42

*****

తెలంగాణ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము - మూడవ రోజు)

సోమవారము, నవంబరు 10, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

MR.SPEAKER: Now question hour. Question No.11(80) Hon'ble Minister for Agriculture.

శ్రీ ఇ. దయాకర్‌రావు (పాలకుర్తి) (మైకు లేకుండా): అధ్యక్షా, ముందుగా వాయిదా తీర్మానాలు తీసుకోవాలి కదా?

మిస్టర్ స్పీకర్: వాయిదా తీర్మానాలను క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందామనుకున్నాం కదా?

శ్రీ ఇ. దయాకర్‌రావు (మైకు లేకుండా): అధ్యక్షా, మేం దానికి ఒప్పుకోలేదు.

మిస్టర్ స్పీకర్: వాయిదా తీర్మానాలను క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందామనుకున్నాం. కాబట్టి ఆ విషయంలో ఏమైనా కన్ఫ్యూజన్ ఉంటే మళ్లీ సమావేశమై మాట్లాడుకుందాం. Now, question No.80 Minister for Agriculture.

వ్యవసాయ రుణాల మాఫీ

ప్రశ్న నెం.11(80)

సర్వశ్రీ గోవర్ధన్ బాజిరెడ్డి (నిజామాబాద్-రూరల్), డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి), నల్లమోతు భాస్కర్‌రావు (మిర్యాలగూడ), రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకొండ), డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) - గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని రైతులందరికీ రూ. ఒక లక్షలోపు పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) బంగారు రుణాలను కూడా మాఫీ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

ఇ) అయితే, లబ్ధిపొందే కుటుంబాల సంఖ్య ఎంత?

ఈ) సదరు నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాపై పడే ఆర్థిక భారం ఎంత?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి)

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) రూ. 36,31,908

ఈ) దాదాపు రూ. 17,000 కోట్లు.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్: అధ్యక్షా, ప్రభుత్వానికి రైతుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు సరైన సమయంలో నిర్ణయం తీసుకొని దాదాపు రూ.17,000 కోట్ల రుణాలను మాఫీ చేయడంలో భాగంగా మొట్టమొదలు 25% రుణాలకు సరిపడిన నిధులను బ్యాంకులకు విడుదల చేయడం జరిగింది. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి తెలుగుదేశం ప్రభుత్వం రైతుల రుణ మాఫీకి హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులను టి.ఆర్.ఎస్ ప్రభుత్వం రైతు రుణాలను మాఫీ చేసి ఆదుకుంటున్న సందర్భంలో కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు శోచనీయం.

ఈ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.17,000 కోట్లు మంజూరు చేసి 25% నిధులను వెంటనే బ్యాంకులకు విడుదల చేయడం జరిగింది. కొన్ని బ్యాంకులు రైతాంగానికి కొంచెం ఊరట కలిగించే విధంగా 25% వారి ఖాతాలో జమ చేసుకొని, మళ్లీ వారికున్న

అప్పును 30 శాతం ఎక్సెస్ చేసి 25%ను అసలు ప్లస్ వడ్డీతో పట్టుకొని తిరిగి రుణాలు ఇస్తున్నాయి. కొన్ని బ్యాంకులేమో 25% డబ్బులు తీసుకొని పాత ఖాతా కింద వారికొచ్చాయి కాబట్టి వడ్డీని కూడా జమచేసుకుని మిగిలిన అప్పు కడితేనే తిరిగి కొత్త రుణాలు ఇస్తామని చెబుతున్నాయి. వాస్తవానికి బ్యాంకులు అమలుచేసే విధానాలు అన్నింటికి ఒకటే విధంగా ఉండాలి. యాభై శాతం బ్యాంకులు ప్రభుత్వ డబ్బును వారు డిపాజిట్లుగా పెట్టుకొని నడిపిస్తున్నందున ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదేమో అనిపిస్తున్నది. SBH, ఆంధ్ర బ్యాంకు మరియు కొన్ని కో-ఆపరేటివ్ బ్యాంకులు ఇబ్బందులు పెట్టడం లేదేమో కానీ మిగతా బ్యాంకులు మాత్రం రైతు రుణమాఫీ విషయంలో చాలా దారుణంగా వ్యవహరిస్తున్నాయి కాబట్టి దయచేసి ఇతర బ్యాంకుల మీద ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చి రైతులకు ఊరట కలిగించాలని మనవి చేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలోని రైతాంగం చాలా దయనీయమైన పరిస్థితులలో ఉంది. అటువంటి రైతాంగం ఎండనక, వాననక వ్యవసాయం చేసుకుంటుంటే వ్యవసాయం గిట్టుబాటు కాక చాలామంది రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు వారి ఎన్నికల ప్రణాళికలో, ఎన్నికల సభలలో చెప్పిందేమిటంటే రైతాంగం చేసిన బ్యాంకు రుణాలను లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని వాగ్దానం చేశారు కాబట్టి వారు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఒక్క రైతు లక్ష రూపాయల రుణమాఫీ తక్షణమే చేస్తారని ఆశపడ్డాడు. కానీ ఆ విధంగా కాకుండా మొత్తం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాఫీ చేయాల్సిన రుణాలు రూ.17,000 కోట్లు ఉంటే కేవలం రూ.4,250 కోట్లు మాత్రమే ఈ సంవత్సరం 25% మాత్రమే రుణమాఫీ కింద బ్యాంకులకు చెల్లించినందున మళ్లీ రుణాలు పొందిల్సిన రైతులకు బ్యాంకర్లు సహకరించడం లేదు. ముఖ్యమంత్రి గారు పదే పదే 25 శాతం రుణమాఫీ కింద చెల్లించుకొని మళ్లీ అదనంగా 30 శాతం కలిపి కొత్త రుణం ఇవ్వమని చెబుతున్నప్పటికీ బ్యాంకర్లు ప్రభుత్వ విజ్ఞప్తిని ఖాతరు చేయడం లేదు. కేవలం 25 శాతం మాత్రమే కొత్తగా రుణాలనిస్తూ మిగిలిపోయిన 75 శాతానికి వడ్డీని కలుపుకొని దానిపైన క్రాప్ ఇన్సూరెన్స్ కట్ చేసుకొని వారి సంతకాలు తీసుకొని రుణమాఫీ పొందిన దాంట్లో 25 శాతం కాకుండా 5 శాతమో, 10 శాతమో రియలైజేషన్ కావడం జరుగుతున్నది.

బంగారం కుదువ పెట్టి రైతులు లోన్స్ తీసుకున్న వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని పదే పదే ప్రభుత్వం చెబుతున్నప్పటికీ బ్యాంకర్లు ఒప్పుకోవడం లేదు. అదే విధంగా రుణమాఫీ వల్ల ఎన్ని కుటుంబాలకు లాభం జరుగుతున్నదని అడిగితే గౌరవ మంత్రి గారు సమాధానం చెబుతూ 36,31,908 కుటుంబాలకు లాభం జరుగుతున్నదని చెప్పారు. దీంట్లో బంగారం కుదువ పెట్టి అప్పులు తీసుకున్న వారు అప్పు రాయితీ పొందుతున్న కుటుంబాల సంఖ్యను చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అదే మాదిరిగా పొలం కుదువ పెట్టి అప్పు తీసుకున్న రైతు కుటుంబాలు ఎంతమంది ఉన్నారనే సంఖ్య చెప్పాలి. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కావలసిన పంట రుణాలు రూ.36 వేల కోట్లు ఉంటే ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ అంటే జూన్ నెల నుంచి సెప్టెంబర్, 30వ తేదీ వరకు రూ.6,000 కోట్లు కూడా బ్యాంకులు ఇవ్వలేకపోయాయి. మిగిలిపోయిన రూ.30 వేల కోట్లు కూడా గతంలో మాదిరిగానే రైతులు ప్రైవేట్ వడ్డీదారులతో మూడు, నాలుగు, అయిదు రూపాయల వడ్డీకి తెచ్చుకుంటున్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులే కాకుండా విద్యుత్ కొరత ఉండటం వల్ల వారు వేసిన పంటలు పండక సుమారు 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అందువల్ల ప్రభుత్వం నుంచి ఒక స్పష్టమైన విధానపరమైన ప్రకటన రావాలని తద్వారా బ్యాంకుల నుంచి రైతులకు రావలసిన రుణాలను వెంటనే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారు మాట్లాడుతూ బ్యాంకర్లు కొంత మంది ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా పనిచేయడం లేదని చెప్పారు. సంబంధిత విషయం గురించి కేబినేట్ సబ్‌కమిటీ, మా ౹ఫ్ సెక్రెటరీ బ్యాంకర్లతో మాట్లాడి ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం మేం కట్టిన 25 శాతం కట్టుకొని అదనంగా కొత్తగా 30 శాతం రుణం ఇవ్వాల్సిందిగా చెప్పాం. రాష్ట్రంలో మొత్తం 36,23,000 మంది రైతులకు రుణమాఫీ జరిగితే ఇప్పటివరకు అంటే 6వ తారీఖు వరకు 19,68,721 మంది రైతులకు రూ.8,123 కోట్లు రుణాలు కొత్తగా ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యుడికి తెలియజేస్తున్నాను. ఇంకెక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులుంటే కూడా వాటిని పరిష్కరించేందుకు ప్రతి నిత్యం మేము, మా అధికారులు నిరంతరం ప్రయత్నం చేస్తున్నాము.

అంతే కాకుండా గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ రైతులు బంగారు తాకట్టు పెట్టి రుణం పొందిన వారి సంఖ్య చెప్పమని అడిగారు. రైతులు బంగారు తాకట్టు పెట్టి రుణం పొందిన వారి సంఖ్య 3,63,000. వారికి సంబంధించిన రుణాలు రూ.17,000 కోట్లు. ఈ 17,000 కోట్ల రూపాయలు బంగారు తాకట్టు పెట్టిన వారికి వర్తిస్తుంది. అయితే బంగారు తాకట్టు పెట్టినవాటిలో కూడా క్రాప్‌లోన్ తీసుకునేటప్పుడు 7 శాతం వడ్డీ అని రాసిన వాటికి మాత్రమే

వ్యవసాయం కోసం రుణం తీసుకున్నట్లుగా పరిగణించబడుతుంది. లోన్ ఫారంలో 7 శాతం వడ్డీ అని రాయనివి క్రాప్‌లోన్‌గా పరిగణింపబడవు. ఇటువంటివన్నీ కలుపుకొని ఇప్పటివరకు రూ.8,123 కోట్లు ఇవ్వడం జరిగింది. చిన్నారెడ్డి గారు మొత్తం డబ్బులను చెల్లించాలని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2007-08లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు అన్నీ కలుపుకొని సమన్వయంతో రుణమాఫీ చేస్తే ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు రుణమాఫీ చేసింది రూ. 3,318 కోట్లు. మా ప్రభుత్వం సెప్టెంబర్ 29వ తారీఖున రైతు రుణమాఫీ గురించి డబ్బును బ్యాంకులకు చెల్లించగా అక్టోబర్ 1వ తేదీ నుంచి రుణమాఫీ కార్యక్రమం మొదలైంది. ఎప్పటికప్పుడు మా ప్రభుత్వం దీనిని సమీక్షించుకుంటూ మొన్నటి వరకు రూ.8,123 కోట్లు రైతుల రుణమాఫీ కోసం ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ నెలాఖరు వరకు అర్హత ఉన్న రైతులకందరికీ రుణమాఫీ అమలవుతుంది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణం లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని హామీనిచ్చినందున వారు చాలా సంతోషించారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.17,000 కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా దానిని నాలుగు విడతలుగా విభజించి ఈ సంవత్సరం రూ.4,250 కోట్లు విడుదల చేసి ఇంకా 75% మిగిలిపోయిన అప్పుకు వడ్డీలు పెరిగిపోయి రైతులు ఇబ్బందులు పడతారు. రైతులు బంగారం కుదువ పెట్టి తీసుకున్న అప్పులను కూడా మాఫీ చేస్తామన్నారు. ఇటువంటివాటికి విధించే వడ్డీ 7 శాతమా లేక 14 శాతమా అనేది మంత్రిగారు ఆలోచన చేయాలి.

10.15 ఉ. బంగారం కుదువ పెట్టిన రెతులు పాసుబుక్‌లు పెట్టి తీసుకున్న రుణాలు , వడ్డీ కూడా మాఫీచేసే విధంగా ఆలోచన చేస్తారా? మూడవది, బ్యాంకులకు వెళితే, ఈ అప్పు రీషెడ్యూలు చేయడానికి ముందుకు రావడం లేదు . రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుల రుణ మాఫీ అవుతుందని భావిస్తున్నారు. ఖరీఫ్‌లో రైతులకు కొత్త రుణాలు ఇవ్వలేదు . కనీసం రబీ సీజన్‌కు అయినా కొత్తగా రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు . శ్రీ గోవర్దన్‌రెడ్డి గారు చెప్పినట్లు, 25 శాతం వడ్డీ పోను, మిగిలిన డబ్బులు ఇవ్వడానికి ఆలోచన చేరుడం లేదు. బ్యాంకు వారు ఇబ్బంది పెడుతున్నారు . గౌరవ ముఖ్యమంత్రిగారు , వ్యవసాయశాఖ మంత్రిగారు బ్యాంకులతో మాట్లాడి డబ్బులు కట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా 3౦ శాతం కలిపి ఇవ్వాలని అనుకున్నారు . ఆ విధంగా అప్పులు ఇచ్చే పద్ధతిలో ఆలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.జి . చిన్నారెడ్డి:- సార్, ప్రభుత్వం రుణమాఫీ లక్ష రూపాయల వరకు ఇస్తామని అన్నది. నాలుగు విడతలలో కడతారా, ఒకేసారి కడతారా? బ్యాంకర్సు మధ్య మీ మధ్య రైతులు ఇబ్బంది పడకూడదని, మీద్వారా ముఖ్యమంత్రిగారికి, వ్యవసాయ మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను . వ్యవసాయశాఖ మంత్రిగారు చెప్పిన గణాంకాలు ప్రకారం ఈ సంవత్సరం ఇవ్వాల్సిన 8123 కోట్ల రూపాయలు అప్పులుగా ఇవ్వడం జరిగింది . వాస్తవంగా గత సంవత్సరం , ఖరీఫ్ రుణాలు ఎంత ఇచ్చాము? ఈ సంవత్సరం ఇంత తక్కువగా ఇచ్చారు . అందుకు కారణాలు తమరు ఆలోచించాలని కోరుచున్నాను.. బ్యాంకర్ల సహకారం పూర్తిగా లేదు . రుణ మాఫీ చేస్తే పూర్తిగా చేయాలి . లేకపోతే రైతులను ఇబ్బంది పెట్టకూడదు . పూచి ఇవ్వాలి . నాలుగుసార్లు, ఐదుసార్లు అయినా కడతామని స్పష్టమైన మాట చెప్పాలి. స్పష్టత లేకపోవడం ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 30 శాతం పెంచితే బ్యాంకర్సు ముందుకు రావడంలేదు. మహబూబ్‌నగర్‌లో బ్యాంకు వారితో సమావేశం అయినప్పుడు 30 కంటె ఎక్కువ ఇవ్వలేదు. 25 శాతం మాత్రమే ఇచ్చామని చెప్పారు . 70 శాతం వడ్డీ కలుపుకుని రైతులతో ఇన్స్యూరెన్సు కొత్తగా సంతకం పెట్టించుకుని కొత్తగా కట్టించుకోవడం జరిగిందని చెప్పారు .. ఖరీఫ్ అయిపోయింది కనీసం రబీకి అయినా ఈ పరిస్థితి రాకుండా, ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ మంత్రిగారిని కోరుచున్నాను . ఇంకొక విషయం . గత కాంగ్రెసు ప్రభుత్వం రుణాలు ఇచ్చింది . వారికి వడ్డి లేని రుణాలు ఇచ్చాము . అలాంటి కార్యక్రమం ఇప్పుడు కొనసాగుతుందా లేదా? స్పష్టంగా ముఖ్యమంత్రిగారు చెప్పాలి . లక్షదాటిన తరువాత 3 లక్షల లోపు రుణాలకు పావలా వడ్డీ చొప్పున ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం ఇచ్చిన మాట మనవి చేస్తున్నాను . ఆ కార్య క్రమం కొనసాగుతుందా లేదా చెప్పాల్సిన అవసరం వుంది .

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు:- అధ్యక్షా, మంత్రిగారు రెండు, మూడు విషయాలపై క్లారిటి ఇవ్వాలి . కౌలు రైతులకు కూడా రుణ మాఫీ వర్తింప చేస్తున్నారా లేదా? కోపరేటివ్ సొసైటీలు గ్రామీణ బ్యాంకులు, కొన్ని బుక్ ఎడ్జస్టుమెంటు చేస్తున్నాయి. క్రాప్ లోనులను బుక్ ఎడ్జస్టుమెంటు చేశారు . అవి ఇందులో రావడం లేదు .వెంటనే లోన్ ఎడ్జస్టుమెంటు చేసి, వెయ్యి, 5౦౦ అదనంగా ఇస్తారు . బుక్ ఎడ్జస్టుమెంటు చేసిన విషయం వాస్తవమా కాదా? ఖమ్మం, ఏటూరు

నాగారం లో గిరిజనేతరులు చాలా కాలం నుంచి వున్నారు. 60 ఏళ్ల నుంచి వున్నారు. వారికి కూడా రుణాలు మాఫీ అవుతాయా లేదా, అదిలాబాదు, ఏటూరు నాగారం, ఖమ్మం జిల్లాలో కూడా ఏ రూపంలో తీసుకుంటున్నారు. రుణమాఫీ లోపల చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎంఆర్ఓ, వీఆర్ఓ, డీఆర్ఓ మాఫీ ఇచ్చేటప్పుడు ఏ కండిషన్స్ లేకుండా ఎన్నికల మానిఫెస్టోలో రైతులకు లక్షరూపాయల వరకు రుణమాఫీ అన్నారు. అది క్లారిటి కావాలి. కాని ఇప్పుడు ఏమి చేశారంటే, ఎల్‌టి లోన్లు తీసుకున్నారు. మీరు ఆ ఎన్నికల మానిఫెస్టోలో ఎల్‌టితో కలుపుకొని పెట్టారు. క్రాప్ లోన్ పెట్టాలి. మానిఫెస్టో నా దగ్గర వుంది. ఎన్నికల మానిఫెస్టోలో లక్ష వరకు రుణమాఫీ అని వుంది. ఇప్పుడు క్రాప్ లోను మాఫీ చేస్తామంటున్నారు. ఎల్‌టి లోను తేసేశారు. 32 కోట్లు వస్తాయి. చాలా మంది తీసుకున్నారు. లోను తీసుకుని తోటలు, బోర్లు, కరెంటు మోటార్లు పెట్టుకున్నారు. ఎల్‌టి లోన్లు, దీర్ఘకాలిక లోన్లు తీసుకున్నారు. అవన్నీ కూడా ఇన్‌క్లూడ్ చేయడం లేదు. మీకు ఉద్దేశ్యం లేదు. వారి గురించి మీరు ఏమైనా చేస్తున్నారు. వారు, శ్రీ గోవర్ధన్‌రెడ్డిగారు అన్నారు. అక్కడ కూడా మానిఫెస్టోలో ఇబ్బందులు వున్నాయి. సరిచేసుకునే ముందుకు పోతున్నారు. 7వేల కోట్లు రిలీజ్ చేశారు. మహిళలు, డ్వాక్రా గ్రూపు వారికి రుణాలు మాఫీ చేశారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం.............

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి):- గౌరవ సభ్యులు శ్రీ దయాకరరావుగారు మాట్లాడుతూ, మేము డ్వాక్రా రుణాలను మాఫీ చేశామని చెప్పారు. ప్రక్క రాష్ట్రంలో చేశామని చెప్పారు. మన ముఖ్యమంత్రిగారు ఎన్నికల మానిఫెస్టోలో ఏది అయితే పెట్టామో, తు.చ. తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వం మాది. ఆ రోజు ఏమో డ్వాక్రా మహిళలను ఉద్దేశించి అప్పు కట్టడం మానేయండి అని చెప్పారు. మేము అధికారంలోకి వస్తున్నాము. డబ్బులన్ని మా ప్రభుత్వం కడుతుందని చెప్పారు. పత్రికల్లో చూశాము. 5 లక్షలు అప్పు తీసుక్ను గ్రూపు ఈరోజు లక్షల మిత్తి అయిపోయి 6,7 లక్షలు అయిపోయింది. గత ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు లక్షరూపాయలు మాత్రమే మాఫీ చేసింది. అక్కడ ఏది కూడా చేయలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లబోదిబోమని మొత్తుకునే పరిస్థితి వుంది. మిత్తీలు మీదపడ్డాయి. అప్పులు కట్టడానికి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుంది. రైతుల విషయంలో కూడా ఈ రోజు మా ముఖ్యమంత్రి మాట ఇచ్చి, టాప్ ప్రయారిటి ఇచ్చి రైతుల రుణ మాఫీ విషయంలో మొట్టమొదటి రాష్ట్రం కావాలని రుణమాఫీ అమలు చేసింది. ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రిగారు 8 వేల కోట్లు రుణాలు రైతులకు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు అమలు కాలేదు. ఇది వాస్తవం కాదా చెప్పండి? జరిగింది జరిగినట్లుగా చెపుతాము. రికార్డు సరిచేయడానికి చెప్పడం జరిగింది. రుణ మాఫీ చేయాల్సిందిఎల్‌టిలో దాదాపు 15 వేల కోట్లు వుండి. అవి మాఫీ చేస్తారా లేదా అన్నారు. మీరు చెప్పిన విషయం మానిఫెస్టోలో వుందని అడిగారు. అదేవిధంగా గిరిజనేతరులకు ఏమి చేస్తారన్నారు. ఇబ్బంది వుంది, దాని మీద చెప్పండి? హామీలను నిలబట్టుకోండని అన్నారు.

(అంతరాయం)

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి :- రైతాంగానికి రూ.4 , 800 కోట్లు లో 25 శాతం రిలీజు చేశారు. ఇంకా, బ్యాంకుల ద్వారా ఇబ్బంది అవుతుందని చెప్పాము. బ్యాంకర్సు ముందుకు రావడం లేదు. చర్యలు తీసుకోండి, ఒకటి అడుగుతున్నాను. అక్కడ వున్న ప్రభుత్వం మాఫీ చేస్తున్నదని దయాకరరావుగారు చెప్తుతున్నారు. ఇంతకు ముందు కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రిగారు చెప్పినట్లు, దాదాపుగా టోటల్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా అప్పుడు రుణాలు మాఫీ చేస్తే రూ.13 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసింది.

(అంతరాయం)

అప్పుడు రూ. 13వేల కోట్లు, ఆరోజు మాఫీచేయడం జరిగింది. ఈ రోజు కేవలం తెలంగాణాకు రూ.3 వేలు కోట్లు మాఫీ అయ్యాయి. ఈరోజు తెలంగాణా రాష్ట్రంలో 17వేల కోట్లు అప్పులు అయ్యాయి. వాటిని మాఫీ చేయడానికి గవర్నమెంటు ముందుకు వస్తున్నది. 25 పర్సెంటు రుణాలు రిలీజు చేసింది. 4500 కోట్లు రిలీజు చేసింది. అప్పు అంటే, 15 పర్సెంటులో 3 వేలు కోట్లు కాకుండా 14 కోట్లు ఎక్స్‌ట్రా రిలీజ్ చేసింది. అర్థం చేసుకోవాలి. మీరు సత్యదూరం అయిన మాటలు మాట్లాడవద్దు. ఆవిధంగా అబద్దాలు మాట్లాడే ప్రయత్నం చేస్తే ప్రజలు ఉరుకోరు. ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఈ తెలంగాణా ప్రాంతంలో 15 పర్సెంటు రిలీజ్ చేస్తే, అభినంధించాలి. బురద చల్లే కార్యక్రమం చేయకూడదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- రైతులు, రైతుల సమస్యల మీద మాట్లాడాలి. సాయంత్రం షార్టు డిస్కషన్ వుంది. గౌరవ సభ్యులకు అందరికి అవకాశం రావాలి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- బంగారం తాకట్టు పెట్టారని రవీందర్‌కుమార్ అన్నారు. బంగారం తాకట్టు పెట్టిన రుణాలలో

క్రాప్ లోను వుండదు. కాబట్టి 7 పర్సెంటు వడ్డీతో తీసుకున్న బంగారం పై రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది మా మ్యానిఫెస్టోలో లేదు . మ్యానిఫెస్టోలో పెట్టకపోయినా బంగారంపై రుణాలు మాఫీ చేయడం ఆహ్వానిస్తున్నాము . అభినందిస్తున్నాము.

10.30 ఉ. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు కొనసాగిస్తారా అని అడిగారు. కొనసాగిస్తాము అధ్యక్షా. అదే విధంగా మిగిలిన డబ్బుకు కూడా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని అడిగారు. దానిని కూడా ప్రభుత్వమే కడుతుందని మేము హామీ ఇస్తున్నాము. రైతులకు ఇబ్బంది లేకుండా రైతు రుణమాఫీ పత్రం ఇవ్వడం జరుగుతుంది. రైతు ఎంత రుణం తీసుకున్నాడు, ప్రభుత్వం ఎంత కట్టిందో మొదలైన వివరాలన్నిటితో రుణ విముక్తి పత్రం ఇవ్వడం జరుగుతుంది. దానికి సంబంధించిన పేపర్స్ కలెక్టర్స్‌కు పంపడం జరిగింది. తరువాత ఆ పత్రాలు రైతులకు ఇస్తాము. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ 2013-14 సంవత్సరానికిగాను ఖరీఫ్, రబీ కలుపుకుంటే రూ.14282 కోట్లు . ఖరీఫ్‌కు సంబంధించి రూ.12000 కోట్ల టార్గెట్ ఉంటే రూ.8123 కోట్లు ఇవ్వడం జరిగింది. దయాకర్‌రావుగారు మాట్లాడుతూ కౌలు రైతులకు ఇస్తారా అని అన్నారు. వారికి కూడా అవకాశం కల్పిస్తాము. గిరిజన రైతులకు కూడా అవకాశం కల్పిస్తాము. మేము ఏ హామీ అయితే ఇచ్చామో దానిని ఒక్క శాతం కూడా డీవియేట్ కాకుండా చేస్తాము. ట్రైబల్ ఏరియాలో నాన్ ట్రైబల్స్ ఎవరైతే ఉన్నారో వారికి కూడా ఇస్తాము. మేము చెప్పిన ప్రతి దానిని అమలు చేస్తున్నాము. కేసిఆర్‌గారి నాయకత్వంలో రైతులకు కాని ఎవరిని కానీ మోసం చేసే అలవాటు మాకు లేదు. చెప్పింది చెప్పినట్లుగా నూటికి నూరు శాతం రుణమాఫీని మేము అమలు చేసి తీరుతాము.

శ్రీ ఎన్. భాస్కర్ రావు: అధ్యక్షా, ఒక లక్ష రూపాయల లోన్‌ను మాఫీ చేయడం చాలా హర్షణీయం . గ్రామాలలో రైతులకు ఈ పథకం ద్వారా సరైన న్యాయం జరగడం లేదు. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యముతో ముఖ్యమంత్రిగారు లక్ష రూపాయలను రద్దు చేసినా బ్యాంకులకు కట్టడానికి వచ్చేసరికి 25 శాతం కట్టడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. కోపరేటివ్ బ్యాంకులు గవర్నమెంట్ పరిధిలోకి వచ్చినప్పటికీ ఆ బ్యాంకులలో రైతులకు తిరిగి లోన్స్ ఇచ్చిన దాఖలాలు లేవు. మేము వెళ్లి కోపరేటివ్ బ్యాంకులో అడిగినా కొత్త లోన్సు ఇవ్వడం లేదు. ఆ వివరాలన్నీ తెప్పించుకోవాలని మనవి చేస్తున్నాను. గ్రామాలలో బ్యాంకులు లేవు. పట్టణాలలోనే బ్యాంకులున్నాయి. వారు మొత్తం కడితేనే తప్ప మరల లోన్స్ ఇవ్వడం జరగదు. రైతులకు తప్పనిసరిగా లోన్స్ ఇప్పించాలని కోరుతున్నాను. రూ.8200 కోట్లు ఈ సీజన్‌లో ఇవ్వడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఈ సీజన్ అయిపోయింది. రబీ సీజన్ ఉంది. రూ.6000 కోట్లు ఇవ్వవలసి ఉంది. మరల ఈ లోన్స్ కడితేనే తప్ప లోన్స్ ఇవ్వరు. కాబట్టి మీరు బ్యాంకర్స్‌తో మీటింగ్ పెట్టి వారిని ఒప్పించి మరల తిరిగి లోన్స్ ఇవ్వడానికి ప్రయత్నం చేయకపోతే రైతులు చాలా ఇబ్బంది పడతారు. రైతులను బ్యాంకర్స్ బాగా ఇబ్బంది పెడుతున్నారు. మీరు ఇచ్చిన ఉద్దేశ్యం నెరవేరకుండా పోతుంది. ఇది అభియోగం కాదు. మా నియోజక వర్గంలో ఒక ఎస్‌టి వ్యక్తి బ్యాంక్ చుట్టూ తిరిగి బ్యాంకర్ లోన్ ఇవ్వనన్నాడని పత్తి తోటలోనే మందు త్రాగి చనిపోయాడు.

ముఖ్యమంత్రిగారు చాలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వారికి నా ధన్యవాదాలు. మొత్తం లోన్ మీ మీద వేసుకొని కొత్త లోన్స్ ఇప్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): రైతు రుణాలకు సంబంధించి నాకున్న పరిజ్ఞానం మేరకు వి.పి. సింగ్ ప్రభుత్వాన్ని మినహాయిస్తే గతంలో దేశ వ్యాప్తంగా రూ.60 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. భారత దేశ చరిత్రలో రూ.15వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూడడం ఇదే మొదటి సారి . సభ్యులకు అవగాహన రావాలని కోరుతున్నాను. రైతుల అప్పులకు సంబంధించిన విషయం. వీలైనంత వరకు నిర్మాణాత్మకమైన సలహాలు సూచనలు ఇవ్వండి. ఫలానా చోట లోన్స్ రావడం లేదని చెప్పారు. అది కూడా వాస్తవం . సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. వ్యవసాయ శాఖ మంత్రిగారు రూ.12000 కోట్లు రుణ భారం ఉంటే దానిలో రూ.8.123 కోట్లు ఇప్పటి వరకు చెల్లించారు. ఈ సంవత్సరం రిజర్వ్ బ్యాంక్ అధికారులతో నిర్దేశించుకున్న లోన్ రూ.12000 కోట్లు అయితే అందులో రూ.8123కోట్లు ఇప్పించగలిగాము. ఇది మల్టీ డైమెన్షనల్ కాంప్లెక్సిటీ ఉన్న అంశము. మాట్లాడినంత సులభం కాదు. ప్రభుత్వం రుణ మాఫీ చేయమని రిజర్వ్ బ్యాంక్‌ను కోరితే రిజర్వ్ బ్యాంక్ వారు రీసెటిల్‌మెంట్ చేస్తారు. అధికారులతో నేను పర్సనల్‌గా మాట్లాడాను. సి.ఎస్., ఫైనాన్స్ సెక్రటరి గారు రఘురామ్‌రాజన్‌ని రిక్వెస్ట్ చేశాము. మాకున్న వనరులను ఇవ్వమని అడిగితే ఒక్క రూపాయి కూడా రీషెడ్యూల్ చేయడానికి ఒప్పుకోలేదు. That was the biggest problem. జీవన్ రెడ్డిగారు, చిన్నారెడ్డిగారు కూడా మంత్రిగా పని చేశారు. ప్రభుత్వ ఖజానాలో రూ.17000 కోట్లు ఉండవు. ప్రభుత్వ ఖజానాలో రూపాయి రాక - రూపాయి పోక పద్ధతి ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంట్ ట్యాక్స్‌లు కూడా ఒక నెల గ్యాప్‌తో వస్తాయి. ఈ నెలకు సంబంధించిన ట్యాక్స్‌లు వచ్చే నెలలో వస్తాయి. అది ప్రభుత్వం నడిచే పద్ధతి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా అలాగే జరిగింది. వారు కూడా టైమ్ తీసుకున్నారు.

కమ్యూనిస్ట్ మిత్రులు రవీంద్ర కుమార్‌గారు అడిగిన దానికి సమాధానంగా మొత్తం రుణం ప్రభుత్వం చెల్లిస్తుంది. రెండవది, వడ్డీ కూడా ప్రభుత్వమే భరిస్తుంది. కొన్ని చోట్ల రైతులను బ్యాంకు వాళ్లు ఇబ్బంది పెడుతున్నారు. ఎక్కడైనా ఆ ఇబ్బంది వస్తే ఫలానా బ్యాంక్ వారు ఫలానా బ్రాంచ్‌లో ఇవ్వడం లేదని ప్రభుత్వం దృష్టికి తేస్తే వ్యవసాయ శాఖమంత్రిగారు కాని నేను గాని సి. ఎస్. గారి ద్వారా సార్ట్‌వుట్ చేయిస్తాము. కాని దీని గురించి అనవసర రాద్ధాంతం చేయడం మంచిది కాదు. టిడిపి సభ్యులు డ్వాక్రా రుణాలు మాఫీ చేయమని అన్నారు. ఎల్‌టి రుణాలు మాఫీ చేస్తామని చెప్పామని అన్నారు. మేము చెప్పలేదు. ఇంగ్లీషు వర్షన్‌లో ఉన్న మ్యానిఫెస్టోలో లేదు. ఇంగ్లీష్ వర్షన్‌లోని మ్యానిఫెస్టోలో క్రాప్ లోన్ అని స్పష్టంగా ఉంది.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా ....

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: ఇంగ్లీష్‌వర్షన్‌లో క్రాప్ లోన్ అని కరెక్ట్‌గా ఉంది. అందులో పొరపాటు జరిగింది. నేను ఎన్నికల సందర్భంలో 107 సభలలో మాట్లాడాను. వీటిలో 88 సభలలో విద్యుచ్ఛక్తికి సంబంధించి సమస్య గురించి ప్రస్తావించాను. వాటికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్, పేపర్ కటింగ్స్ కూడా ఉన్నాయి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

టిడిపి మిత్రులు మాట్లాడే సబ్జక్ట్ అంతా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వాళ్లనాయకుడు చెప్పాడు. ఈ రోజు వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా రుణాలు కాని రైతుల రుణాలు కాని ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. ఆ విధంగా చేయకపోగా వారు గోల్ మాల్ చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. ఇది పద్ధతి కాదు. రన్నింగ్ కామెంటరీ చేస్తే కష్టం . మా వాళ్లు కూడా చేస్తారు. చిల్లర లొల్లి అయితే కష్టం .

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

సంయమనం ఉండాలి. This is not the way. ఏమి మాట్లాడుతున్నారు? జీవన్‌రెడ్డిగారు, లక్ష్మణ్ గారు వారు ప్రవర్తించే తీరు సంస్కారం అనిపించుకుంటుందా? ఇలా అయితే సభ ఎలా నడుస్తుంది? ప్రక్క రాష్ట్రాలలో ఏమి జరిగిందో మనకు అవసరం లేదు. కాని వారు ప్రస్తావించారు కాబట్టి చెబుతున్నాను. రైతులకు సంబంధించిన సమస్య. వారికి పంటలు లేవు. మేము అంచనా వేసిన విధంగా రూ.15000 కోట్లు చెల్లించి తీరుతుంది. ఎక్కడైనా లొసుగులుంటే చెప్పండి. విద్యుచ్ఛక్తికి సంబంధించి చర్చ పెట్టాము. రెండు గంటల టైమ్ ఉంది. మొత్తం మాట్లాడుదాము. ఈ రోజు చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ ఉంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే వ్యవసాయ శాఖ మంత్రిగారు వెంటనే రియాక్ట్ అయి వారికి రుణాలు ఇప్పిస్తారని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ...

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల): గౌరవ ముఖ్యమంత్రిగారు రైతు రుణ మాఫీపై క్లారిటీ ఇవ్వడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వారే చెప్పారు. తెలుగు వర్షన్ మ్యానిఫెస్టోలో లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని, ఇంగ్లీష్ వర్షన్‌లో క్లియర్‌గా క్రాప్ లోన్ వరకు మాత్రమేనని చెప్పి పేర్కొనడం జరిగిందని అన్నారు.

10.45 ఉ. మీకు తెలియనిది కాదు. యావత్ తెలంగాణా ప్రాంతంలో ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లందరూ తెలుగు మేనిఫెస్టో చదివారు కాని ఇంగ్లీషు మేనిఫెస్టో చదవలేదని నేను భావిస్తున్నాను. రుణమాఫీకి సంబంధించి, ఒకేసారి చేయలేకపోయినప్పటికీ రీషెడ్యూల్ చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఆ విధంగా చేస్తే రైతాంగానికి ఊరట కలుగుతుంది. 36 లక్షల మంది రైతాంగానికి రుణమాఫీ లభించవలసి ఉంటే వ్యవసాయ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ 19 లక్షల మందికి రుణమాఫీ మాఫీని అమలుచేయడం జరుగుతుందని చెప్పారు. అ విధంగా చేస్తే, కేవలం యాభై శాతం మంది మాత్రమే లబ్ధి పొందుతారు. జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకూ ఖరీఫ్ సీజన్ ఉంటుంది. రైతులు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి రుణాలు తెచ్చుకొని వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంటుంది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కి సంబంధించి, ముప్పై శాతం అదనంగా నిధులు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు రావడం లేదు. ఈ విషయమై బ్యాంకర్లతో రెవ్యూ చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వ కాలంలో రీషెడ్యూల్ చేయబడ్డ రుణాలు కొన్ని ఉన్నాయి. వాటిని కూడా మాఫీ చేయాలని కోరుతున్నాను. యుపిఏ ప్రభుత్వ హయాంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 5000/- ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాన్ని తప్పుపట్టడం సరైనది కాదు. నేను క్లియర్‌గా రెండు ఇష్యూస్ రెయిజ్ చేశాను. వాటిపై ప్రభుత్వం స్పందిస్తే బాగుంటుంది.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని ముప్పై మండలాలకు పైగా షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నాయి. ఆ మండలాలు 1(బి) పరిధిలో లేవని రుణ మాఫీ వర్తించదని చెబుతున్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం రుణమాఫీ చేయవలసిందే. ఈ విషయమై జిల్లాకలెక్టర్‌కి ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. 2009-11 సంవత్సరాలలో, ఉమ్మడి ప్రభుత్వంలో, తెలంగాణా జిల్లాలను కరవు జిల్లాలుగా ప్రకటించి రుణాలను

రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వమే జీఓ ఇచ్చింది. మా ఒక్క జిల్లాలోనే రూ. 150 కోట్లు రుణమాఫీ చేయాలి. పాలేరు, మధిర, సత్తుపల్లి, అశ్వరావుపేట నియోజకవర్గాల రైతులకు సంబంధించి కొంత మంది భూములు ఆంధ్రా ప్రాంతంలో ఉన్నాయి. ఆ ప్రాంత రైతుల రుణమాఫీకి సంబంధించి కలెక్టర్ గారికి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో ఖమ్మం జిల్లా నష్టపోతుంది. ఈ విషయమై ప్రభుత్వం జిల్లాకలెక్టర్ గారికి స్పష్టమైన ఆదేశాలివ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర రైతుల విషయం గురించి కూడా స్పష్టం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు : గౌరవసభ్యులు చెప్పిన మాట వాస్తవం. గిరిజన ప్రాంతాలలోని గిరిజనేతరులు, గిరిజనుల భూములపై అధికారాన్ని కలిగి ఉండడానికి వీలు లేదు. పట్టాలు లేకపోయినా మూడు తరాల నుండి వారు సేద్యం చేసుకొని బతుకుతున్నారు. వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో ఈ సమస్య ఉంది. మాకు రైతుల పట్ల సానుభూతి ఉంది. వారు ప్రతిపాదించిన విషయాన్ని నేను సమర్థిస్తున్నాను. బ్యాంకులు రుణాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఆయా ప్రాంతాల శాసనసభ్యులు, అధికారులు ఒక సర్టిఫికేట్ ఇస్తే వంద కోట్లైనా సరే నేరుగా ప్రభుత్వమే ఇచ్చి తీరుతుంది. సమస్య రైతులది కాబట్టి వ్యవసాయ శాఖా మంత్రి గారికి మనవి చేసేదేమిటంటే, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ జిల్లాల శాసనసభ్యులతో ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి స్పెసిఫిక్‌గా ఇన్ని మండలాలున్నాయని చెబితే, అవసరమైతే ప్రభుత్వమే నేరుగా మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము. రూ.17,000 కోట్ల రూపాయలు చేసిన వాళ్లం ఇంకొక వంద కోట్ల రూపాయల మేరకు మాఫీ చేయడానికి ప్రభుత్వం వెనక్కి వెళ్లదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, బంగారం లోను విషయానికి సంబంధించి 1/4 వంతు రుణాలు కట్టడం వల్ల ఆడపడుచుల బంగారం బ్యాంకుల నుండి బయటకి రావడం లేదు. ప్రభుత్వం బ్యాంకర్లకు ష్యూరిటీస్ ఇచ్చి ఆడపడుచుల బంగారం విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మనం ఇప్పుడు నవంబర్ నెలలో ఉన్నాము. అక్టోబర్ తరువాత మనం కరువు మండలాలను, కరువు జిల్లాను ప్రకటించుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావం తక్కువగా నమోదయ్యింది, కరువు ఉంది. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల నుండి రిపోర్టులు తెప్పించుకొని కరువు మండలాలను, కరువు జిల్లాలను ప్రకటిస్తే లోన్స్ రీషెడ్యూల్ చేసుకోవడానికి రైతులను సులువుగా ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గవర్నమెంట్ హామీ ఇచ్చిన తరువాతే బ్యాంకర్లు రుణమాఫీకి పూనుకున్నారు. బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నారు. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల ప్రకారం వారు నడుచుకోవాలి. అన్ని రాష్ట్రాలలో ఈ విధంగా చేసుకుంటూ పోతే బ్యాంకులు దివాళా తీసే పరిస్థితికి వస్తాయని రిజర్వ్ బ్యాంక్ అధికార్లు అన్నారు. నేను బ్యాంకర్లతో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. నేను ఒక దశలో వారితో గొడవ కూడా పడ్డాను. మేమే బాండ్లు ఇస్తామని చెప్పాము. ఇరవై అయిదు శాతం ఇప్పుడిస్తామని చెప్పాము. మీరు చేస్తారా, చెయ్యరా అని అడిగితే వారు ముందుకు వచ్చారు. బ్యాంకర్లు, బంగారాన్ని ఇప్పటికే మహిళలకు ఇచ్చి ఉండాలి. ఒకవేళ ఇవ్వనట్లయితే, డెఫినెట్‌గా దానిని విడిపించే ప్రయత్నం చేస్తాం. ఆల్‌రెడీ వారికి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. కరువు మండలాలకు సంబంధించి రిపోర్ట్ తెప్పించుకొని ఏ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలో నిర్ణయించి, ప్రభుత్వం ప్రకటిస్తుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, రైతుల రుణాలపై ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రకటనలతో చాలా కన్‌ఫ్యూజన్ వస్తుంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని సూటిగా రెండు, మూడు క్లారిఫికేషన్లు అడుగుతున్నాను. ఎన్నికల సందర్భంలో లక్ష రూపాయల వరకూ రుణమాఫీ చేస్తామని అన్నారు. భూములున్నటువంటి రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలను పెట్టి, కౌలురైతులు బంగారాన్ని తాకట్టుపెట్టి వ్యవసాయ రుణాలను తీసుకున్నారు. ఎస్ఎల్‌బిసి లెక్కల ప్రకారం రుణాలు మొత్తం కలిపితే రూ. 23,600/- కోట్లు ఉంది. దానిని రూ. 17,000/- కోట్లకు తీసుకొచ్చారు. చాలా చోట్ల కండిషన్స్ పెట్టారు. కుటుంబంలో ఒక్కరికే రుణాన్ని మాఫీ చేస్తామన్నారు. 2013 సంవత్సరానికి సంబంధించి మాత్రమే రుణాన్ని మాఫీ చేస్తామన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో మీకు తెలియనిది కాదు. రైతులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు.

11.00 ఉ.

అధ్యక్షా, చివరకు బంగారంపై తీసుకున్న రుణాలను కూడ రుణ మాఫీ చేస్తామని రెండోసారి చెప్పారు, ఇదే నిండు సభలోమాటిచ్చారు. మేము కూడ ఆ మాటలను నిజమనుకోని చాలా సంతోషించాము. కొన్ని రోజుల తరువాత లక్ష రూపాయల రుణ మాఫీ కాదు, ఇరువది ఐదు శాతం మాత్రమే రుణమాఫీ చేస్తుందనీ, మిగతాది విడతల వారిగా చేస్తుందని అన్నారు. ఈ విషయంపై రైతులు, బ్యాంకులు కూడా చాలా confusion లో ఉన్నాయి.

లక్ష రూపాయలు రుణ మాఫీ అని ఒకసారి అంటున్నారు, 2013 వరకు ఉన్న రుణాలు అని ఒకసారి అంటున్నారు. బంగారంపై

తీసుకున్న రుణాలు లేవని ఒకసారి, బంగారంపై తీసుకున్న రుణాలను కూడా కలుపుకొని మాఫీ చేస్తామని మరొకసారి అంటున్నారు. ఇలా వివిధ రకాల స్టేట్‌మెంట్‌లు, ప్రకటనలు రాష్ట్రంలో వచ్చాయా? రాలేదా? వచ్చాయి. బ్యాంకర్స్ ముందుకు రావడం లేదని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. మొదటగా 25శాతము చెల్లించి మిగతాది మూడు విడతలుగా చెల్లించి రైతులకు అగ్రిమెంటు ఇస్తామంటున్నారు. ఆవిధంగా రైతులకు ఇవ్వకుండా నేరుగా బ్యాంకులకు ఇవ్వమని నేను సజెషన్ చేస్తున్నాను. ఇలాంటి confusion వల్లనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీరు 25శాతము చెల్లించి మిగతాది విడతాల వారిగా కట్టి రైతులకు అగ్రిమెంట్ ఇస్తామనడం కన్నా ప్రభుత్వమే నేరుగా బ్యాంకులకు అగ్రిమెంట్స్ ఇవ్వండి. బ్యాంకులకు నేరుగా లక్ష రూపాయలు బదలాయింపు జరుగుతుంది. అప్పుడు రైతులు ఫ్రీ అయిపోతారు.

బ్యాంకులు లక్షలాది రైతుల నుంచి రుణాలు వసూలు చేసుకోవడం కన్నా రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ఒకే అకౌంట్ నుంచి బ్యాంకులకు బదిలి చేస్తే బ్యాంకుల వాళ్లు చాలా సంతోషిస్తారు. బ్యాంకులకు కావల్సింది రైతులు చెల్లించారా లేదా రైతుల తరుపున ప్రభుత్వం చెల్లించిందా అనేది కాదు, వాళ్లకు కావల్సింది డబ్బు చెల్లించడం. ప్రభుత్వమే నిజంగా రుణాలు చెల్లిస్తామంటే బ్యాంకులు ఎటువంటి ఇబ్బంది పెట్టవు. మీరు నిజంగా రుణమాఫీ పైన చిత్తశుద్ధితో ఉన్నట్లయితే మీరు రైతులకు అగ్రిమెంట్‌లు ఇచ్చే బదులు నేరుగా బ్యాంకులకు ఇవ్వండి .

రెండవ విషయం వ్యవసాయ శాఖ మంత్రిగారు గత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.13వేల కోట్ల రూపాయలు మాత్రమే ఋణమాఫీ చేసిందని అంటున్నారు. కానీ, ఆ రోజు రైతుల పేరున ఉన్న రుణాలన్నింటిని కూడా మాఫీ చేశాం. లక్ష, రెండు లక్షలు, 50వేలు అనే సీలింగ్ లేకుండా రైతుకు ఉన్న రుణం మొత్తం మాఫీ చేశాము. ఎవరైన రైతులు స్వయంగా వారే రుణాలు మొత్తం చెల్లించినట్లయితే వారికి ప్రోత్సాహకంగా రూ.5వేల రూపాయలు తిరిగి వారికి చెల్లించడం జరిగింది .

శ్రీ డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)(మైక్ లేకుండా): ఇలాంటి అయోమయమైన ప్రకటనల వలన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా , గౌరవసభ్యులు భాస్కర్ రావు గారు కొన్ని సూచనలు చేశారు. మా గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా ఆ సూచనలను పరిగణలోకి తీసుకుంటామని, ఏదైనా జిల్లాల్లోని కొన్ని బ్యాంకుల్లో సమస్యలుంటే వాటితో మాట్లాడి సరిచేసి ఏదైతే అమలు చేయాలో వాటిని అమలుచేసే విధంగా బాధ్యత తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలిపారు.

రెండవ విషయం గౌరవనీయులు జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ మా ప్రభుత్వం పాత బాకీలు మాఫీ చేసి, కొత్త రైతులకు రూ.5వేలు ఇచ్చిందన్నారు. మా ప్రభుత్వం అలా చేయలేదు. మేము అట్లా చేయలేదు. రైతులకి మా గౌరవ ముఖ్యమంత్రి గారు రైతుల యొక్క కొత్త భాకీ, పాత భాకీ అనే కండీషన్ లేకుండా 31-12-2014 వరకు బకాయి ఉన్న అన్ని భాకీలను మాఫీ చేయడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా జీవన్ రెడ్డి గారు వారు జిల్లా గురించి మాట్లాడారు. కొన్ని బ్యాంకులు అలా ఉండి ఉండొచ్చు, దానిని ఒప్పుకుంటాం. కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు బ్యాంకులకు టార్గెట్ రూ.1656కోట్లు ఉండగా ఇప్పటికే రూ.1275 కోట్లు రైతులకు పేమెంట్ చేయడం జరిగిందని మీ ద్వార వారికి తెలియజేస్తున్నాను, కావాలంటే ఆ వివరాలను వారికి బ్యాంకుల వారిగా కూడ తెలియజేస్తాం. ఇక్కడ ఎక్కడ కూడ భాద్యతల నుంచి తప్పుకునే అవసరం లేదు. ఇంత పెద్ద ఎత్తున దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా మాఫీ చేయలేని విధంగా రుణాలు మాఫీ చేస్తున్నాం. ఇది రైతులను ఆదుకోవడానికి సంబంధించిన విషయం, రైతులను తప్పకుండా ఆదుకుంటాం. ఈ విషయంలో వెనుకకు పోయే ప్రసక్తే లేదు. వెంకట వీరయ్య గారు చెప్పిన విషయం గురించి, **వారుచెప్పినట్లుగా** 1/70 యాక్ట్‌ను, ఖమ్మం జిల్లా **సరిహద్దు గ్రామాల విషయంలో** జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తప్పనిసరిగా పరిష్కారం చేస్తాం.

రేవంత్ రెడ్డి గారు, ఇతర గౌరవ సభ్యులు బంగారం తాకట్టుపై తీసుకున్న రుణాల మాఫీ విషయం గురించి మాట్లాడం జరిగింది. ప్రభుత్వం బ్యాంకర్స్‌కి ఇప్పటికే 25శాతం రుణాలను చెల్లించడం జరిగింది. మిగతా కట్టాల్సిన రుణాన్ని వడ్డీతో సహా మేమే చెల్లిస్తామని, రైతులను అడగవద్దని, రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని, మిగతా మొత్తం రుణాలకు ప్రభుత్వమే ఎంత వడ్డీ అయినా వడ్డీతో సహా బ్యాంకులకు సరే చెల్లించటానికి మా ప్రభుత్వం జిమ్మేదారిగా ఉంటుందని బ్యాంకర్స్‌కి స్పష్టం చేయడం జరిగింది. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. బంగారం తాకట్టు విషయంలో రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన అంశాలను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. పెద్దలు భట్టివిక్రమార్క రుణమాఫీపై షరతులు పెట్టారని చెప్పడం జరిగింది. కానీ, ఎలాంటి షరతులు విధించ లేదు.

కుటుంబం అంటే భార్య, భర్త. ఒకే కుటుంబంలో కొడుకు గాని, బిడ్డ గాని మేజర్ అయితే, పెళ్లయితే వారిని సపరేట్‌గా పరిగణించి వారికి కూడ లక్ష రూపాయలు మాఫీ కల్పించడం జరిగింది. ఒకవేళ

భార్య పేరు మీద 50వేల రుణం, భర్త పేరున రూ. 50వేల చొప్పున ఉన్న లేదా భర్త పేరు మీద రూ. 70 వేలు భార్య పేరుమీద రూ. 50 వేలు ఉన్నట్లయితే మొత్తం కలిపి ఒక లక్ష రూపాయలు మాఫీ అవుతుంది, మిగతా రూ.20వేలు కట్టించుకుంటాం. మేజర్ సన్స్, మేజర్ డాటర్స్‌ను సపరేట్‌గా పరిగణించి వారికి లక్ష రూపాయలు రుణ మాఫీ చేయడం జరుగుతుంది.

పెట్టుబడులు పెరిగినందువల్ల రైతులు ఒకటి కంటె ఎక్కువ బ్యాంకులలో రుణాలు తీసుకున్నారని, స్టేట్ బ్యాంకులో తీసుకున్నారు, సిండికేట్ బ్యాంకులో, సొసైటీ బ్యాంకులో ఇలా ఒకటి కంటే ఎక్కువ బ్యాంకులలో రుణాలు తీసుకున్నారని, పెట్టుబడులు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకవెళ్లడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు రైతులు ఒకటి కన్నా ఎక్కువగా ఎన్ని బ్యాంకుల్లో తీసుకున్న కూడా మొత్తంగా కలిపి రైతుకు లక్ష వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది, మాఫీ చేశాం. ఇది రైతులకు సంబందించిన విషయం, రైతులకు ఒకసారి హామీ ఇచ్చాక ఆ హామిని పూర్తిగా నిలబెట్టుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. కొన్ని బ్యాంకుల్లో ఏమైనా లొసగులున్న, ఎలిజిబుల్ ఫార్మర్స్‌కి, లోన్ వెయివర్ అయిన రైతులకు లోన్స్ ఇప్పించటంలో ఏమైనా ఇబ్బందులున్న మా దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కారం చేస్తాం.

ఈ సంవత్సరం ఖరీఫ్ టార్గెట్ 12 వేల కోట్ల రూపాయలు కాగా ఇప్పటివరకు 8వేల కోట్ల రుణాలు ఇచ్చాం. ఈ కార్యక్రమమం ఈ నెలాఖరు వరకు కొనసాగుతుంది. గత సంవత్సరం ఖరీఫ్, రబీ రెండూ కలిపి 14వేల కోట్లే. సెప్టంబర్ 28, 29 వ తేదీలలో 25 % రుణమాఫీ డబ్బును బ్యాంకుల్లో జమ చేశాము. అక్టోబర్ 1నుండి నెలాఖరు దసరా, దీపావళి సెలవులు చాలా వచ్చాయి. అయినప్పటికి బ్యాంకర్స్ కూడా చాలా కష్టపడి, కొన్ని సమయాలలో అర్ధరాత్రులు, సెలవుదినాలలో కూడా పనిచేయడం జరిగింది. ఈ సందర్భముగా బ్యాంకుల వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. బ్యాంకులలో ఆన్‌లైన్ విధానాలలో కొన్ని సాంకేతిక ఇబ్బందులున్నాయి. ఈ విషయంలో చాలా బ్యాంకులు సహకరించారు, సమయం కేటాయించారు. కొన్ని బ్యాంకులు సమయం ఇవ్వకపోవచ్చు. కావున, మనం వాటిని సవరించవలసిన అవసరం ఉన్నది. సంపూర్ణంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసి ఈ నెలాఖరు వరకు అర్హులైవారందరికి రుణాలు అందిస్తామని చెబుతున్నాము.

*94Q.-Dr. G. Chinna Reddy, Smt. D.K.Aruna and Sri Komatireddy Venkat Reddy:- Will the Minister for Panchayat Raj and Information Technology be pleased to state:

(a) whether it is a fact that the previous UPA Government have announced ITIR package of Rs.2.18 lakh crores for the development of IT sector in and around Hyderabad;

(b) if so, the extent of funds released by the Central Governmen under ITIR;

(c) the number of It companeis which have come forward to establish the IT companies and the facilities being provided by the State Government; and

(d) the expected employment to be generated during the next three years?

Minister for Panchayat Raj and Information Technology (Sri K. Tarakarama Rao) :

(a) It is a fact that the previous UPA Government had sanctioned in ITIR in Hyderabad on 13th November, 2013. Government of India had indicated central support for external infrastructure upto Rs. 3.275 crores subject to certain conditions. It is estimated that State Government burden for provision of internal infrastructure to be Rs. 13,000 crores.

(b) No funds have been released yet. Government of India has initiated detailed feasibility studies for projects falling in Central share.

(c) Many companies viz.,Google, HSBC, Cognizant, Wipro etc.,are planning to expand their facilities in Hyderabad. Matters are under discussion with them.

(d) Once the ITIR is commenced, the proportionate direct employment for the first three years comes to approximately 1.80 lakh.

*38-Q.-Sarvasri Dayakar Rao Errabelli, Maganti Gopinath, Sandra Venkata Veeraiah, Challa Dharma Reddy and Kale Yadaiah:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that number of farmers are committing suicide for not getting the Minimum Support Price for their agricultural produce;

(b) whether there are any proposals with the Government to procure the agricultural produce director from the farmers; and

(c) if so, the details thereof?

Minister for Agriculture (Sri Pocharam Srinivas Reddy):- (a) No, Sir. The State Government has taken all possible steps to provide the Minimum Support Price to the farmers.

(b) Yes, Sir.

(c) Government procurement agencies like Food Corporation of Inia, Civil Suppleis Corporation, Cotton Corporation of India, NAFED, AMCs, MARKFED OILFED and IKP Groups are procuring agricultural produce directly from the farmers, as per the MSP fixed by the Government of India.

*356-Q.-Sarvasri Rasamai Balakishan, Manohar Reddy, Dasari and Putta Madhukar:- Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to review the Telugu language and Social studies texbooks as part of curriculum reforms to reflect Telangana culture, History and Literature;

(b) whether it is also a fact that the Goverment has constituted an Expert Committee to attend to the said work; and

(c) if so, the details thereof?

Minister for Education : (Sri G. Jagadish Reddy):- (a) Yes Sir,

(b) Yes, Sir.

(c) Government of Telangana issued orders constituting expert committee to review and develop the school textbooks of Telugu and Social Studies for Primary and High Schools vide G.O.Rt.No. 51, School Education (Prog II) Department, dated: 28-08-2014.

*433-Q.-Sarvasri Thati Venkateswarlu ad Payam Venkateswarulu:- Will the Deputy Chief Minister (Medical and Health) be pleased to state:

(a) whether there is any proposal with the Government to strengthen and expand 104 and 108 services in the State;

(b) if so, the measures taken in this regard?

Deputy Chief Minister: (Dr. T. Rajaiah):- (a & b) 104 - No sir.

108 - Under consideration.

*454-Q.-Sarvasri Srinivas Goud. V, Rathod Bapu Rao, Kalvakuntla Vidya Sagar Rao, aroori Ramesh and Chinta Prabhakar:- Will the Deputy Chief Minister (Medical and Health) be pleased to state:

(a) whether it is a fact that New Health Card Scheme was announced for employees and pensioners in the State;

(b) whether it is also a fact that the Government has decided to remove the ceiling on the medical expenses incurred by the employees; and

(c) if so, the details thereon?

Deputy Chief Minister (Dr. T. Rajaiah):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) G.O.Ms.No. 32 HM & FW (A2) dated 03-11-2014 has been issued.

*278-Q.- Sarvasri Dr. K. Laxman and Chintala Rama Chandra Reddy:- Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that in Hyderabad most of the Government Schools are not having drinking water facility and toilets;

(b) whether it is also a fact that there is no provisison for Aaya, Sweeper and Night Watchman for Government Schools; and

(c) if so, the steps taken in this regard?

Minister for Education: (Sri G. Jagadish Reddy):- (a) No sir, only (176) Government Schools are not having drinking water facility and (7) Government Schools are not having toilet facility in Hyderabad district out of total 749 schools. However, the drinking water arrangement in the required schools being made temporarily by way of pots, drums,cans etc.

(b) There is no provision of the post of Ayas in Government School. But, there is a provision for the post of Sweepers and Night Watchman in most of the Government Schools barring a few.

(c) It proposed to take up construction of toilets and to provide drinking water in all Government Schools under various schemes such as Sarva Siksha Abhiyan (SSA) , Girls Rest rooms and Rajiv Madhyamika Shiksha Abhiyan(RMSA) and through corporate social responsbility.

*60-Q.-Sri Dasyam Vinay Bhaskar:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that Government has decided to waive Transport Tax on the Auto Rickshaws and Tractors and Trolleys used for Agricultural purpose;

(b) whether it is also a fact that the arrears of tax amount worth of Rs. 76 crores due to be paid by the owners of Auto Rickshaws, Tractors etc. w as written off; and

(c) if so, the number of persons to be benefited?

Minsiter for Transport (Sri P. Mahender Reddy):- (a) Yes.

(b) Yes.

(c) Around 5,17,139 vehicle owners will be benefitted.

*213-Q.-Sri Jeevan Reddy Thatiparthi:- Will the Minister for Agriculture and Horticulture be pleased to state:

(a) whether it is a fact that orchards and agricultural crops have been damaged due to unseasonal rains and hail storms during 20-11-2013 in the State especiall in Karimnagar District;

(b) whether it is also a fact that compensation has not been paid to those Ochard Ryots till now;

(c) if so, the reasons therefore; and

(d) the rime by which the compensation will eb paid to those Ryots?

Minister for Agriculture (Sri Pocharam Srinivas Reddy):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Funds have been sanctioned and will be released shortly.

(d) 15 days.

*449-Q.-Sarvasri Vemula Veeresham, Koosukuntla Prabhakar, Gadari Kishore Kumar and Smt. Gongidi Sunitha:- Will the Deputy Chief Minister (Medical & Health) be pleased to state:

(a) whether there is any proposal to set up a Super Speciality Hospital cum Medical College near Narketpalli, Nlgonda Dstrict;

(b) if so, the details thereon?

Deputy Chief Minister (Dr T. Rajaiah):- (a) No, sir.

(b) Does not arise.

MR. SPEAKER: Remaining questions are deemed to have been answered.

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

We have received two adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr. K. Laxman, regarding the alleged delay in reimbursing fees to students and implementation of FAST scheme, is disallowed.

2. Adjournment Motion given notice of by Sri R. Ravindra Kumar regarding the issue of regularization of services of contract and outsourcing employees without any condition, is disallowed.

344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి గురించి

మిస్టర్ స్పీకర్: లక్ష్మణ్ గారు మీరు వేరే ఫామ్‌లో రండి. Adjournment motion is disallowed. Matter Under Rule 344, Sri Enugu Ravinder Reddy.......

(అంతరాయం)

శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి): అధ్యక్షా, మీరు ఒక ప్రశ్నకు గంట సమయం ఇచ్చారు. మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి ప్రశ్నకు కూడా స్వయంగా సమాధానం చెప్పారు. అయినా వాళ్లకి అర్థం కావడం లేదంటే ఎలా?

మిస్టర్ స్పీకర్: అడిగిన ప్రతి గౌరవసభ్యుడికి కూడా సమయాన్ని కేటాయించడం జరిగింది. మిగతా ప్రశ్నలన్నింటిని డీమ్ డు టు బి ఆన్సర్ చేయడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర విభజన చట్టంలో మనకు రావలిసిన విద్యుచ్ఛక్తి వాట ఎంత? ఏఏ ప్రాజెక్టుల ఎంతెంత వస్తుందనే విషయాన్ని తెలియజేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మిగతా వాళ్లు కూర్చోండి. చిన్నారెడ్డి గారూ....

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్ష, రుణ మాఫీ పట్ల ప్రభుత్వానికి స్పష్టత లేదు. వారి మానిఫెస్టోలో లక్ష వరకు రుణ మాఫీ అన్నారు. దాదాపు 36,33,000 కుటుంబాలు ఇది వర్తిస్తుందని గౌరవ వ్యవసాయశాఖ మాత్యులు చెప్పడం జరిగింది. ఈనాటి వరకు కేవలం 19 లక్షల రైతు కుటుంబాలకు వర్తించిందని మీరు చెబుతున్నారు. ఈ రోజు వరకు రూ. 8,123 కోట్ల రూపాయలు అ.వ్ అయ్యిందని

చెబుతున్నారు. అది కూడ మీరు మిగిలిపోయిన రుణాలను రైతుల చేత సంతకాలు చేయించి ఇచ్చిన లెక్కలన్ని పక్కాగా ఇచ్చిన రుణాలు మాత్రం కాదు. ఈరోజు తెలంగాణ రైతాంగం బ్యాంకుల, జీరాక్స్ సెంటర్ల, ఎమ్మార్వో ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతూ వారి సమయం వృధా చేసుకున్నా ఒక్క నయాపైస కూడ కొత్త రుణం రావడం లేదు. ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ తరుపున మేము అందరు కూడా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వెళ్లిపోయారు)

11.15 ఉ. శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి :- అధ్యక్షా, దయచేసి ముఖ్యమంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. రాష్ట్రవిభజన చట్టంలో మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్ వాటా ఎంత? ఏ ఏ ప్రాజెక్టుల నుంచి ఎంతెంత వస్తుందో తెలియచేయాలి. ఆ వాటా రాకుండా, చంద్రబాబునాయుడుగారు అడ్డుకున్నారనే దాంట్లో నిజం ఎంత? పిపిఎలను రద్దు చేసే అధికారం చంద్రబాబుకి వుందా? ఇఆర్‌సి తప్పు పట్టిందని తెలిసింది. ఇది వాస్తవమా? కృష్ణపట్నం ప్రారంభించడానికి సిద్ధంగా వున్నా కూడా కుంటిసాకులతో ప్రారంభించకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు? చంద్రబాబుగారు అడ్డుకుంటున్నట్లు తెలిసింది అధ్యక్షా. హిందుజా పారిశ్రామికవేత్త తెలంగాణాకు రావలసిన న్యాయమైన వాటా ఇవ్వడం లేదు. ఆయనపై తెచ్చిన ఒత్తిడి వాస్తవమా? ఎన్‌డిఎ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తలొగ్గిందా? ఏకపక్షంగా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను కలపడం ద్వారా లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టును ఆంధ్రకు ధారాదత్తం చేసిన విషయం వాస్తవమా? గౌరవముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, పేపర్లు అన్ని పెట్టడం జరిగింది. 2014 ఆంధ్ర ప్రదేశ్ పున:ర్విభజన చట్టంలోని 12 – సి 2 షెడ్యూలు ప్రకారం సంబంధించిన డిస్కంలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, పిపిఎలు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు రెండింటికి వర్తిస్తాయి. తేది 8-5-2014 న జీవోనెం.20 ద్వారా 53.89 శాతం మరియు 46.11 శాతం దామాషా తెలంగాణా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ డిస్కంలకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్తును కేటాయించింది. చట్టం ప్రకారం, 8-5-2014 తేదీలో జీవోనెం.20 ప్రకారం విద్యుత్ షెడ్యూలులోనే 16-6-2014 వరకు కొనసాగింది. అకస్మాత్తుగా గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. ఉత్తర్వులకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరించింది. తేదీ 18-6-2014 విద్యుత్తు వాటాను ఉల్లంఘించింది. వివరాలు ఈ విధంగా వున్నాయి. పూర్తి స్థాయిలో రాలేదు. కృష్ణపట్నంలో ఒక్కయూనిట్ కూడా ఉత్పత్తి ప్రారంభించలేదు. వాస్తవానికి అది కమెన్సు కావాలి. కావాలని వాయిదా వేయడం జరిగింది. 500 మెగావాట్లు వరకు ఈ సంవత్సరం ఉత్పత్తి కావాలి. కథలు చెప్పేది కాదు. ఆన్ లైనులో ఉంటుంది. నా దగ్గర ల్యాప్‌టాప్ వుంది. తమరు కూడా చూడవచ్చు. ఆన్‌లైనులో ఎక్కడ ఏ జనరేటింగ్ స్టేషన్ ఎంత ఉత్పత్తి అవుతున్నది, ఎంత సర్క్యులేట్ అవుతున్నది, ఏ ఫ్రీక్వెన్సీ వుందనేది స్పష్టంగా వుంది. ఇది దాచిపెట్టేది కాదు. 190 మెగావాట్లు విద్యుత్ రావలసిన దాన్ని రాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడ్డుకుంది. ఎగువ సీలేరు, దిగువ సీలేరు, డొంకరాయి మొత్తం కలిపితే 725 మె. వా. ప్రొడక్షన్ అవుతుంది. దాంట్లో 390 మెగావాట్లు రావాలి. ఒక్క మెగావాటు కూడా ఇవ్వడం లేదు. అనంతపూర్, కర్నూలు, సాంప్రదాయేతర ఇందనం ప్రాజెక్టులు, సౌర విద్యుత్తుకు సంబంధించి 570మె.వా. విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. తెలంగాణాకు 307 మె.వా. రావాలి. అది జీరో. మొత్తం ఎగ్గొడుతున్నారు. ఇంకొక చోట 130మె. వా. ఉత్పత్తి అవుతున్నది. మనకు 36 మె.వా. రావాలి అక్కడ. అక్కడ కూడా జీరో. దానిని ఇవ్వడం లేదు. అదే విధంగా, హిందుజా అనే కంపెని, 1040మె.వా. 94లో రావాలి. పిపిఎ కుదుర్చుకుంది. 1998లో పునరుద్ధరించడం జరిగింది. 1999లో పిపిఎ కొనసాగింపు కోసం డిస్కంలు, అన్ని 2013 లో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. తెలంగాణా రాష్ట్రం 53.89 మరియు 56.1 మె.వా. న్యాయబద్ధమైన వాటాకు అర్హత కలిగి వుంది. ఇవి రెండు, మూడు నెలల్లో స్టార్టు అయ్యే అవకాశం వుంది. ఇక్కడ కూడా పవర్ ఇచ్చే అవకాశం లేదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు షెడ్యూలు చేయకుండా, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని అతిక్రమించారు. తెలంగాణా ప్రభుత్వం, నేను, ప్రధానమంత్రిగారికి అనేక పర్యాయాలు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. అ లెటర్సు వున్నాయి. కావాలంటె టేబుల్ మీద పెడతాము. వారు పరిశీలన చేసుకోవచ్చు. ఛీఫ్ సెక్రటరిగారు, విద్యుత్ శాఖ మంత్రిగారు, వ్రాసిన లెటర్సు కూడా వున్నాయి. దానికి సంబంధించిన లెటర్సు వున్నాయి. వారు చెప్పిన స్పష్టమైన విషయాలు వున్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 12 సి. ప్రకారం Existing Power Purchase agreements with respective DISCOMS shall continue for both ongoing projects under construction.

ఇది చట్టం చెబుతున్న విషయం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఉల్లంఘిస్తున్నది. ఉల్లంఘిస్తున్న విషయాన్ని మేము చాలాస్పష్టంగా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ

ఎలాట్‌మెంటును మేము చేయలేదు. రాష్ట్రపతి ప్రభుత్వంలో వుండే సందర్భంలో న్యాయ నిపుణులకు సంబంధించి, సాంకేతిక నిపుణులు, ఎలక్ట్రిసిటి నిపుణులు అప్పుడు వున్న గవర్నరు, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 20, దీనిలో చాలా స్పష్టంగా ఏపిడిసిఎల్‌లో 15.8 పర్సెంటు, ఎస్‌పిడిసిఎల్ 31.32 పర్సెంటు, సిపిడిసిఎల్ 38.2 , ఎంపిడిసిల్ 15.87 పర్సెంటు, రెండుకూడా తెలంగాణా పవర్ కంపెనీలు. ఇది 53.89 పర్సెంటు పవర్‌ను తెలంగాణా రాష్ట్రానికి అందించాలని చెప్పి, పిపిఏలను గౌరవించాలని గవర్నరు గారు ఇచ్చిన ఆదేశం. జూన్ రెండవ తేదీ కంటె ముందు ఇష్యూ జారీ చేశారు. 8-.5-2014 జీవో ఇష్యూ చేశారు. దీనిని కూడా ఆంధ్రప్రదేశ్ బేఖాతరు చేస్తున్నది. మేము ఫిరాయత్ చేశాము. హైపవర్ కమిటిని వేశారు. వారు కూడా స్పష్టమైన ఆదేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చారు. దానిని కూడా ఉల్లంఘించడం జరిగింది. Accordingly, APSLDC is advised to continue with the existing scheduling procedure as in force since 2-6-2014. in conformance with the A.P Reorganiation Act 2014. Until such time the clarification is obtained from the Mininistry of Power, the matter may be expedited for avoiding operational difficulties in real time grid operation and ensure secure grid operation. అధ్యక్షా, వారు ఇవ్వకపోవడం వల్ల గ్రిడ్ కొలాప్స్ అయ్యే ప్రమాదం వుంది. మొత్తం దక్షిణ రాష్ట్రాలు ఇబ్బంది పడే అవకాశం వుంది. మార్చాలని చెప్పారు. Central Electricity Authority స్పష్టమైన అదేశాలు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం reorganization చట్టాన్ని కూడా పెడచెవిన పెడుతున్నది. మేము ఫిరాయతు చేస్తే పవర్ మినిష్టరు నీరజ మాథూర్ అనే కమిటిని వేశారు. పీయూష్ గోయల్‌గారితో కమిటి వేశారు. వారు ఆదేశాలు ఇచ్చారు. Thus the stand of GOAP not to honour PPAs signed between GENCO and DISCOMS does not appear correct.

11.30 ఉ. ఇది మేము చెప్పలేదు. ఇది Central Electricity Authority నీరజ మాథూర్ కమిటిని అప్పాయింటు చేసింది. చెంప దెబ్బ కొట్టింది కమిటి. ఇంప్లిమెంటు చేయాలని చెప్పింది. దానిని కూడా బేఖాతరు చేస్తున్నది. ఇలా ఎక్కడా జరగదు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి, ఇఆర్‌సి, వారు కూడా స్పష్టమైన తీర్పు చెప్పారు. The PPAs submitted by the APCC, A.P. DISCOMs are not void for want of express consent of the Commission refer Paras 53 to 77 above. The attempt withdrawal of select PPAs by APGENCO is not valid and such PPAs cannot be unilaterally rescinded by the APGENCO అనే మాట వారు చెప్పారు.

ఏది అయితే, పిపిఎలు రద్దు చేస్తున్నారో, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ జెన్‌కోకు చెప్పుతున్నదో, పూర్తిగాతప్పు. రద్దు చేసే అధికారం లేదని తేర్పు ఇచ్చింది. ఇది రెగ్యులేటరి కమిటి. హైకోర్టు జడ్జి ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఇద్దరు సభ్యులు వుండెవారు. తీర్పును బేఖాతరు చేయడం జరిగింది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని కర్కశంగా, డిస్‌ఆనర్ చేస్తు, పద్ధతి లేకుండా అప్రజాస్వామిక పద్ధతిలో తొలగించారు. ప్రపంచంలో ఎక్కడా జరగదు. రెట్రాస్పెక్టివ్‌గా తొలగించారు. ఏ తేదీన వారు ఈ తీర్పు ఇచ్చారో, ముందే వారిని తొలగించారు. ఈ విధమైన పరిస్థితి చేయడం జరిగింది. ఎంత మంది చెపినా , ప్రభుత్వం వినడంలేదు. తక్కువకు తక్కువ 980 మె.వా. పవర్ అధ్యక్షా. కృష్ణపట్నం యావత్తు, థర్మల్ స్టేషన్ కావచ్చు, అదే విధంగా వేరే ప్రాజెక్టులు కావచ్చు, ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో వుండే వాటి నుంచి రాకుండా అడ్డుకుంటున్నారు. ప్రధాన మంత్రిగారికి నేను స్వయంగా చెప్పాను. లెటరు కూడా వ్రాశాను. తమ టేబుల్ మీద పెడతాను. వెరిఫై చేసుకోవచ్చు. ఈ రకమైన పద్ధతిలో తెలంగాణా ప్రభుత్వాన్ని ఇబ్బంధి పెట్టే పరిస్థితి వచ్చింది. రైతాంగం అంతా కూడా, విద్యుత్ కోతలతో సతమతమయ్యే పరిస్థితి వచ్చింది అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఇబ్బంధులు పెడుతూ,అసత్యాలు మాట్లాడుతున్నారు. యాత్రలు చేసి రైతంగం ఇంకింత నిరాశపరచడానికి ప్రయత్నం చేస్తున్నారు.. వాస్తవాలు,రికార్డులు వున్నాయి. కృష్ణపట్నం ఉత్పత్తి ఇతం విషయాలు ఆన్‌లైనులో వున్నాయి. అబద్దాలు చెప్పడానికి వీలు లేదు. చావలా స్పష్టంగా ఆన్‌లైనులో వుంది. స్పష్టంగా కనిపిస్తున్నది. నేనమ ఒకటే మాట చెప్పుతున్నాను. దయచేసి, బేషజాలకు పోవద్దు. 120 మె.వా. బ్రహ్మాండంగా సరఫరా చేస్తున్నాము. నిన్నటి నుంచి వాతావరణం మారింది. కరీఫ్ పంట అయిపోయింది. నేను ఒకటే చెప్పుతున్నాను, జరిగిపోయాయి. రబీ పంట కుడా వుంది. రైతాంగాన్ని కాపావలసిన బాధ్యత మన మీద వుంది ఆంధ్రప్రదేశ్ ప్రబుత్వం ఉల్లంఘన చేస్తున్న మాట నూటికి నూరు శాతం కరెక్టు . నీరజామాథూర్ కమిటి తీర్పు చెప్పింది. జీవో నెం . 20 కూడా వుంది. ఎన్నిసార్లు రెక్వెస్టు చేసినా ఆ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది. కొన్ని సార్లు విబేధాలు వస్తాయి. నేను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగాంకి ప్రతిపాధించాను. ఇచ్చిపుచ్చుకునే సంస్కారం వుండాలి. ఈ విధంగా కవ్వించుకోవడం మంచిది కాదు. 15 ఆగస్టున రాజస్థాన్‌లో కలిశాము. పరస్పర సహకారంతో రెండు రాష్ట్రాల అభివృద్ధి చేసుకోవాలి. కూర్చుని మాట్లాడుకుందామని చెప్పాను. గవర్నరుగారు ఒకడేటును ఏర్పాటు చేశారు. అక్కడిప్రభుత్వ కార్యదర్శి

ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు, నేను, తెలంగాణా ముఖ్యకార్యదర్శి అందరం 2-30 ని. చర్చలు చేశాము. అప్పుడు నేను మనవిచేశాను. ఇది మంచి పద్ధతి కాదు, వాస్తవాలు వేరుగా వున్నాయి అనిచెప్పాను. పరస్పర విమర్శలు చేయకూడదు, రాజకీయాలు కాకుండా తెలంగాణ రాష్ట్రంలో మన ముందు వున్న కర్తవ్యం ఏమిటంటె, రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి విద్యుత్తు అవసరం వుంది. తమరి అనుమతితో శాసనసభలో యునానిమస్‌గా తీర్మానం చేసి పంపించాలని వుంది. శాసనసభ జరుగుతున్నప్పుడు అక్కడక్కడ బిజెపి సభ్యులు మాట్లాడడం చూస్తే, ప్రయత్నం చేస్తలేరని, ఈ విషయాలు ప్రధాన మంత్రిగారిని కలిసి వివరించడం లేదని అన్నారు. లెటర్సు వ్రాశాము. ఆల్ పార్టీ డెలిగేషన్ తేసుకువెళ్తాము. ఉత్తరము వ్రాశాను. నేను స్వయంగా ప్రధాన మంత్రిగారితో రెండు మూడు సార్లు మాట్లాను. రిప్లయి రాలేదు. మళ్లీ మనవి చేస్తున్నాను. యునానిమస్‌గా రెజల్యూషన్ పాసు చేయాలి. ఆల్‌పార్టీ డెలిగేషన్ ఢిల్లీకి పోదాము. కేంద్ర ప్రభుత్వానిరి వెుర పెట్టుకుందావుు. రాష్ట్రాన్ని కాపాడుకుందామని మనవి చేస్తున్నాము. రాబోయె రోజులలో మనమందరం మేల్కోలేకపోతే, అనేక ఇబ్బంధులు ఎదుర్కొంటాము. తమరు కూడా చూస్తున్నారు. టివిలో, పేపర్లో, సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణా ప్రభుత్వానికి తెలివి లేదు, చదువు లేదు, ఇచ్చిపుచ్చుకునే పరిస్థితి లేదు, వాస్తవాలు వేరుగా వున్నాయి. మేము స్పష్టంగా చెప్తాము. మేము బెగ్గర్స్ కాము. రి ఆర్గనైజేషన్ ఏక్టు ప్రకారం మా వాటా వచ్చి తీఉరాలి. మా పెట్టుబడులు కూడా వున్నాయి. 4500 కోట్లు మన ఆంధ్రప్రదేశ్ జెన్‌లోగాని, డిస్కమ్స్‌లో గాని వాటాలు వున్నాయి. రాబోయె రోజులలో మనకు పవర్ రాబోతున్నది. మన సింగరేణిని ప్రారంభిస్తే 1200 మె.వా. వస్తుంది. వచ్చే సంవత్సరం 15 ఆగస్టు వరకు 600 మె. వా. ఉత్పత్తి రాబోతుంది. వచేసంవత్సరం మధ్యలో 1200 మె.వా. వస్తుంది. అదే సంవత్సరంలో CGS సంట్రల్ గవర్నమెంటు నుంచి రావలసిన 300 మె.వా. వస్తుంది. మొత్తం 1500 నెట్ మె.వా. వస్తుంది. వచ్చే సంవత్సరం కష్టాలు వున్నాయి. ఈకోతల దౌర్భాగ్య స్థితి తప్పుతుంది. మళ్లీ 2015 ముగిసే సమయానికి ఆన్ గోయింగు స్కీమ్సు , సింగరేణి 2 యూనిట్ కమిషన్ అవుతుంది. దాంట్లో 600 మె.వా. వస్తుంది. 2010 మె.వా. ఉత్పత్తి అవుతుంది. దీనిలో 53.89 శాతం వస్తుంది. కృష్ణపట్నం, హిందుజలో 53.89 శాతం మనకు ఇవ్వాలి. ఒక్క గుంట కూడా ఎండిపోయె పరిస్థితి వుండదు. రెండవ సంవత్సరంలో కోత లేని పరిస్థితి వుంటుంది మూడు సంవత్సరాలు కంప్లీటు అయిన తరువాత రెప్పపాటు కూడా కరెంటు పోయె పరిస్థితి వుండదు. పరిశ్రమలకు, డొమెస్టిక్ అవసరాలకు 24 గంటలు పవర్స్ సప్లయి చేస్తాము. వచ్చే సంవత్సరం అన్నిటిని అధిగమించగలము.

11.45 ఉ. శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః ముఖ్యమంత్రిగార్ని ఎంతసేపైనా మాట్లాడనివ్వండి. మాకు కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః నేను తమరి పర్మిషన్ తీసుకున్నాను. I am not yielding. ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారిని, బిజెపి నాయకులను కోరుతున్నాను. మీరైనా చెప్పండి. ఇది పద్ధతి మాత్రం కాదు.

(టిడిపి సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి నిరసన వ్యక్తం చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. I am not yielding .

(ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు కూడా తమ తమ సీట్లలో నిలబడి టిడిపి సభ్యులను వారి వారి సీట్లలో కూర్చొనమని, సభకు అంతరాయం కలిగించవద్దని అన్నారు.)

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తున్నారు. టిడిపి సభ్యులు మాట్లాడడానికి తరువాత అవకాశం ఇస్తాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః తమ ద్వారా ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. మీరు క్లారిఫికేషన్సులో మాట్లాడండి. Let me complete.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః నేను సబ్జక్ట్‌లోకి వెళ్లను. ఒక మాట చెబుతాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః వాస్తవాలు వినలేక పోతే చేయగలిగింది ఏమీ లేదు. That is not the way. నేను చెప్పేది రాజకీయాల కోసం కాదు. తెలంగాణా రాష్ట్రరైతాంగాన్ని కాపాడాలి. I am on my legs.

ఇది పద్ధతి కాదు. సభ్యులు ఒక ప్రశ్న లేవనెత్తారు. నేను 30 సంవత్సరాల నుండి ఈ సభలో అనేక బాధ్యతలు నిర్వర్తించాను. సభ యొక్క నియమ నిబంధనలు పాటించి నేను మాట్లాడుతున్నాను. బయట సభలో లేని వారి పేర్లు తీసుకుంటే పర్మిషన్ తీసుకోవాలని తెలుసు. నేను ఆ విధంగా పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నాను.

ఇది రైతాంగం యొక్క సమస్య. రైతుల పొలాలు ఎండినా సరే చంద్రబాబుకు డోలు కొడతామని అంటే కొట్టుకోండి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

వారికెందుకు సర్ పౌరుషం పొడుచుకు వస్తుంది?

శ్రీ ఇ. దయాకర్ రావు: మాకు మైకు ఇవ్వండి. మాకు కూడా సభలో మాట్లాడే హక్కు ఉంది.

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి స్పీకర్‌గారు మైకు ఇవ్వాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: ఇవి వాస్తవాలు కావా?

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

MR. SPEAKER: Now Tea Break for ten minutes.

(The House then adjourned at 11.54 AM)

12.30 మ.

(THE HOUSE RE-ASSEMBLED AT 12.36 PM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

(సభ ప్రారంభమైన వెంటనే భారతీయ జనతా పార్టీకి చెందిన డా.కె. లక్ష్మణ్ తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా పట్టుబట్టారు)

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత అన్ని పార్టీల వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR. SPEAKER: What is your Point of Order?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: సార్, రూల్ 269.......

సార్, ప్రస్తుతం మనం ఈ బుక్ ప్రకారం నడుచుకుంటున్నాము. నాకు తెలిసి కొత్తగా రాష్ట్రం ఏర్పడిన వెంటనే, ఆ రాష్ట్ర శాసన సభకు సంబంధించి, రూల్స్ కమిటీని నియమించుకోవాలి. నాకు తెలిసి రాష్ట్రం ఏర్పడి 4-5 నెలలు అవుతుంది. కాని, ఇంతవరకూ రూల్స్ కమిటీని వేయలేదు. రూల్స్ కమిటీని వేసినట్లు కాని లేక ఈ సభ కోసం ప్రత్యేకంగా రూల్స్ ఏర్పాటుచేసుకోవడం కనపడలేదు. పాత రూల్స్ ఫాలో అవుతున్నారా? నాకు తెలిసి ఈ బడ్జెట్ సమావేశాలలో ఆ రూల్స్‌ని పాటించడంలేదు. జనరల్ డిస్కషన్ ఆన్ బడ్జెట్‌పై ఆరు రోజులు చర్చ జరగాలని ఈ బుక్ చెబుతుంది. కాని ఇక్కడ ఆ విధంగా పాటించడం లేదు. అంతకు ముందున్న డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై 18 రోజులున్న డిస్కషన్‌ని 8 రోజులకు కుదించాము. స్టాండింగ్ కమిటీలను వేసుకోవడం వల్ల ఆ విధంగా చేయడం జరిగింది. పోనీ, స్టాండింగ్ కమిటీలు వేశారా అంటే అదీ లేదు. పాత రూల్స్ పాటించడం లేదు. కొత్త రూల్స్‌ని ఫ్రేం చేసుకోలేదు. ఏమి చెయ్యకుండా ఈ బిజినెస్‌ను ఎట్లా నడుపుకుంటాం? మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుపోతున్నారు. సైంటిఫిక్‌గా, నియమనిబంధనల ప్రకారం హౌస్‌ను నడుపుకుంటున్నట్లు కనపడడం లేదు. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. కానీ, మీరు మాకు మైక్ ఇవ్వడం లేదు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. చంద్రశేఖర రావు: నియమనిబంధనల ప్రకారం హౌస్ జరుగుతుంది. దానికి ఏ విధమైన ఇబ్బంది లేదు.

(Interruptions from Sri Mallu Bhatti Vikramarka)

అధ్యక్షా, ఆయన చెప్పవలసింది చెప్పారు. మేము చెప్పేది కూడా వినాలి కదా. ఇష్యూని డైవర్ట్ చేద్దామని వారి ఉద్దేశం. ప్రపంచంలో లేని పాయింట్ ఆఫ్ ఆర్డర్లు ఇక్కడే వస్తున్నాయి. There is no point.

(అంతరాయం)

రాష్ట్రం గురించి మీకు పట్టలేదా? మీ పార్టీ నీతి అదేనా? మన వాటా కరెంట్ మనకు రావద్దా? ఏమిటి మీ బాధ? రాష్ట్ర రైతాంగానికి కరెంట్ రావక్కరలేదా? పక్క రాష్ట్రం మోసం చేస్తుంటే ముక్కు పిండి వసూలు చేసి తీసుకురావక్కరలేదా? మీరు అవతలకు వెళ్లి యాత్రలు చేస్తారు. I am sorry. భట్టి విక్రమార్క గారూ, మీకు ఇంట్రస్ట్ లేదా? మీరు చెప్పవలసింది చెప్పారు.

అధ్యక్షా, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల ద్వారా జల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దీనిని అడ్డుకోవడం జరిగింది. తెలంగాణాలో పంటలు ఎండగొట్టాలని కంకణం కట్టుకొని ఫ్యూజులు పీకేస్తామనే పద్ధతిలో ప్రవర్తించారు. హిందూజా ప్రాజెక్ట్ అధినేత నాకు స్వయంగా చెప్పడం జరిగింది.

12.40 మ. నాకు చాలా స్పష్టంగా అతను చెప్పడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కి సమయం ఇస్తే మీరు దానికి సంబంధించి మాట్లాడకుండా మిగతా విషయాలు మాట్లాడారు.

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, రాష్ట్రరైతాంగానికి న్యాయం జరగడం వారికి ఇష్టం లేదు. చర్చ జరిగితే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి.

(కాంగ్రెస్, టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీలకు వాస్తవాలు వినే ఓపిక లేదు. ఎందుకంటే చర్చ జరిగితే వారి బండారం బయట పడుతుందని ఆందోళన చేసున్నారు. వాస్తవాలు రాష్ట్ర ప్రజలకు తెలియడం వారికి ఇష్టం లేదు. దాని కోసం కాకి కథలు, పిట్ట కథలు చెబుతున్నారు. నేను ముందుగా విజ్ఞప్తి చేసిన ప్రకారం, నిబంధనల మేరకే మేం మాట్లాడతాం. సభాపతి గారికి విశేషాధికారాలు ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షనేత జానారెడ్డి గారే సంబంధిత అంశాన్ని బిజినెస్‌లో పెట్టించారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

మల్లు భట్టి విక్రమార్క గారూ మీరు వినదల్చుకోలేదు. రాష్ట్రానికి కరెంటు కష్టాలు పోవాలంటే మీరు అడ్డం తగలకుండా సహకరించండి. మీకు ఎప్పుడు లేని పాయింట్ ఆఫ్ ఆర్డర్లు ఇప్పుడే గుర్తుకు వచ్చాయా? మీరు సభను అడ్డుకునే ప్రయత్నాలను బయట లక్షలాది మంది రైతాంగం గమనిస్తున్నారు. మీ పార్టీ బండారం బయట పడుతుందని మీరు ఈ విధంగా అడ్డు తగులుతున్నారు. మీరు చేసిన యాత్రలన్నీ యాత్రలు కావు. మీరు చేసిన ధర్నాలన్నీ తప్పుడు ధర్నాలని బయటపడుతున్నాయి. మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నది ప్రజలకు అర్థమవుతుంది. కరెంటు సమస్యకు పరిష్కారమార్గానికి ప్రయత్నం చేస్తుంటే మీరు ఓర్వలేకుండా ఉన్నారు. వాస్తవాలు వినడానికి మీరు సిద్ధంగా లేరు.

(అంతరాయం)

MR.SPEAKER: Please silence. Please sit down. మీరు దయచేసి సహకరించండి.

SRI K.CHANDRASEKHARA RAO: Speaker Sir, I am not yielding. There is no point of order అని తమరు చెప్పారు. తమరికి అసాధారణమైన అధికారాలున్నాయి. తమరి అనుమతి మేరకే నేను మాట్లాడుతున్నాను. వారి బండారం బయట పడుతుందని తెలుసు కాబట్టి వారు వినరు.

(అంతరాయం)

మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మీ చరిత్ర మొత్తం బయటపెడతాం. మొత్తం చరిత్ర బయటకి రావలసిందే. వినడానికి మీకు అభ్యంతరమెందుకు? విద్యుత్తు విషయంలో పొరుగు రాష్ట్రం మోసం చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత ప్రతిపక్షలకు మాట్లాడే అవకాశమొస్తుంది. దయచేసి సహకరించండి. దయచేసి కూర్చోండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: కాంగ్రెస్, టి.డి.పి పార్టీలు బస్సు యాత్రలు చేసి ప్రజలను మోసం చేసి అసత్యాలను చెప్పారు కాబట్టే ఇప్పుడు వాస్తవాలు బయటకొస్తుంటే తట్టుకునే పరిస్థితిలో లేరు.

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత జానారెడ్డి గారికి మాట్లాడే అవకాశమిస్తాను.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, అంశం చాలా ప్రాముఖ్యమైనది. వాస్తవాలను ప్రభుత్వం వైపు నుంచి తెలియజేయడం చాలా ముదావహం. అదే విధంగా ప్రతిపక్షాల నుంచి విపక్షాల నుంచి కూడా వారికి తెలిసిన విషయాలుంటే పరస్పరం సంబంధిత అంశంపైన చర్చించి వాస్తవంగా మనకు రావలసిన విద్యుత్తును రాబట్టేందుకు మనందరం సహకరించుకొని సాధించుకోవలసిన అవసరాన్ని మేము గుర్తించాం కాబట్టే మేం సహకరించే దిశలో ప్రయాణిస్తున్నాం. కానీ ఈ సందర్భంలోనే ఒకరికొకరు విషయాలను తెలుసుకునే దాంట్లోనే తగిన సమయం ఇవ్వడం సమంజసంగా భావిస్తూ, మా సభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తాడు. నిజంగా సభ నియమావళి ప్రకారం ఒకవేళ సభ్యుడు లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ సమంజసం కాదనుకుంటే దానిని తిరస్కరిస్తే సరిపోతుంది. లేదంటే వాస్తవం ఉంటే దానికి సమాధానం చెబితే బాగుంటుంది. అందుకు సభ్యుడికి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు సమయం ఇచ్చి వారి ప్రసంగాన్ని కొనసాగించే అవకాశమివ్వండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు చాలా హుందాగా చెప్పారు. చర్చించే అంశం ప్రాధాన్యత దృష్ట్యా, ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం దృష్ట్యా, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రభవిష్యత్ దృష్ట్యా, ఈ చర్చకు చాలా ప్రాధాన్యత ఉన్నది. వాస్తవాలు కొన్ని సందర్భాలలో కఠినంగా ఉన్నా వాస్తవాలు వాస్తవాలుగానే చరిత్రలో ఉంటాయి. సంబంధిత విషయంలో సభ్యులందరికీ వాస్తవాలు తెలిస్తే సభ మొత్తం ఏకగ్రీవంగా తీర్మానం చేసే అవకాశముంటుందనే ఉద్దేశంతో నేను ప్రయత్నం చేస్తున్నాను తప్ప ఆరోపణల కోసం మాత్రం కాదు. సభాపతిగా తమరికి అసాధారణమైన అధికారాలున్నాయి. తమరి అనుమతితో అన్ని ఆలోచించిన తరువాతనే సంబంధిత బిజినెస్‌లో నేను పార్టిసిపేట్ అయి సమాధానం చెబుతున్నాను. నేను సమాధానం మధ్యలో ఉన్నాను. ఇప్పుడే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తే అంత అంశం కాదు. మేం అన్ని నియమ నిబంధనల ప్రకారమే నడుచుకుంటున్నాం. మిత్రులు భట్టి విక్రమార్క గారు అన్నట్లుగా..........

(శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

మీరు కొంచెం సహనంతో వినాలి. మనం చాలా విషయాలలో తెలంగాణ రాష్ట్రంగా, తెలంగాణ శాసనసభగా చట్టాలు చేసుకోవాల్సిన అవసరమున్నది. నేను, సెక్రటరీ, తమరు, శాసనసభ వ్యవహారాల మంత్రి కూర్చొని కమిటీల ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. అప్పుడే సంబంధిత అంశం గురించి కూడా చర్చ వచ్చింది. ఇది అతి ప్రాముఖ్యమైన అంశం. సమావేశాలు ఇవ్వాళే అయిపోవడం లేదు. ఇంకా యాభై రోజులైనా సమావేశాలను పొడిగించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. భట్టి విక్రమార్క గారిని వారి సూచనలను చెప్పమనండి. ఆ ప్రకారం తెలంగాణ శాసనసభ నిబంధనలను ప్రత్యేకంగా మార్చుకోవడానికి రూల్స్ కమిటీని వేసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి బడ్జెట్ సమావేశం కాబట్టి దాని ప్రకారం ముందుకు పోతున్నాం. భట్టి విక్రమార్క గారిని, ఇతర మిత్రులను తమరి ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నదేమిటంటే దయచేసి ప్రస్తుత చర్చను పూర్తి చేసుకుందాం. వాస్తవాలు ప్రజలకు తెలియనివ్వండి. అందరం కలిసి ప్రజల సమస్యలను ఎదుర్కొనే ప్రయత్నం చేద్దాం. మీరు సహకరించండి. నా సమాధానం పూర్తి చేసిన తరువాత ఎవరైనా మాట్లాడొచ్చని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఈ అంశంపైన ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మాకున్న సమాచారాన్ని, సూచనలను ప్రభుత్వానికిచ్చి, మాకు కావలసిన వివరాలను ప్రభుత్వం తరఫున తెలుసుకొని ఆ తరువాత తీర్మానం చేయడానికి అందరికీ అవకాశమివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షనాయకులు చెప్పినట్లుగా ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు కాబట్టి నా ప్రసంగం పూర్తి అయిన తరువాత ఉపన్యాసాల రూపంలో కాకుండా క్లారిఫికేషన్‌ల రూపంలో వంద క్లారిఫికేషన్‌లు అడిగినా నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. మనందరం కలిసి రాష్ట్ర రైతాంగానికి, రాష్ట్ర పారిశ్రామిక విధానానికి అవసరమైన విద్యుత్తును సమకూర్చుకోవాలి, దాని కోసం వాస్తవాలు తెలిస్తే సభ్యుల పార్టిసిపేషన్ కూడా యాక్టివ్‌గా ఉంటుంది. నేను ప్రసంగం మధ్యలో ఉండగానే దానిని ఇంటరప్ట్ చేసి ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదు. ఏడెనిమిది నిమిషాలలో నా ప్రసంగాన్ని ముగిస్తాను. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. ఇంతకంటే ఇంకొక ముఖ్యమైన సబ్జెక్టు మరొకటి లేదు. కాబట్టి ఎట్టి పరిస్థితులలో దీనికి న్యాయం జరగాలంటే మనందరం ఏకాభిప్రాయానికి రావలసి ఉంటుంది కాబట్టి దయచేసి సభ్యులు సహకరించాలని మరొక్కసారి కోరుతున్నాను.

(డా. కె.లక్ష్మణ్, శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్రసంగం పూర్తి అయిన తరువాత అందరి క్లారిఫికేషన్‌లను క్లారిఫై చేస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పారు కదా?

(అంతరాయం)

లక్ష్మణ్ గారూ అర నిమిషంలో మీరు చెప్పాల్సింది చెప్పి పూర్తి చేయండి.

డా. కె.లక్ష్మణ్ః అధ్యక్షా, రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి గారు మీకున్న విశేషాధికారాల ద్వారా సెక్షన్-344 కింద స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, దానికి మాకు అభ్యంతరం లేదు. కానీ తెలంగాణ ప్రజల లెజిటిమేట్ రైట్స్ కోసం మీ ప్రభుత్వానికి సహకరించడానికి మేం సిద్ధంగా ఉన్నాం కానీ స్టేట్‌మెంట్ ఇచ్చే విషయంలో మిగతా పార్టీల మీద చేస్తున్న విమర్శలను నివృత్తి చేయడానికి మాకు అవకాశమివ్వాలని కోరుతున్నాను లేదంటే స్టేట్‌మెంట్ ఇవ్వొద్దు. Ultimately, we are all for Telangana people's legitimate rights.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, వారికి అవకాశమివ్వండి. మాకు అభ్యంతరం లేదు. నేను సమాధానం చెప్పేది చెప్పిన తరువాత somebody may contradict, somebody may not

agree, somebody may dispute it. కానీ ప్రభుత్వం దగ్గర ఉన్న వాస్తవాలను నేను చెప్పాలి కాబట్టి చెబుతున్నాను. సభ్యులు కొంచెం ఓపిక పడితే వాస్తవాలు తెలుస్తాయి. లక్ష్మణ్ గారు మీరు క్లారిఫికేషన్ అడగడానికి సమయం తీసుకోండి.

ఈ మధ్యనే అనుకోకుండా వైజాగ్‌లో తుపాను వచ్చింది. అక్కడ ఉన్న సింహాద్రి పవర్ యూనిట్ ఉత్పత్తి తుపాను కారణంగా ఆగిపోయింది. అదే సమయంలో కొత్తగూడెంలో 500 మెగావాట్ల యూనిట్‌లో లోపం వచ్చి ఉత్పత్తి ఆగిపోయినందున చాలా కష్టతరమైన పరిస్థితులు ఎదుర్కోవలసి వచ్చింది. మనకు విత్ఇన్ ది సదరన్ గ్రిడ్ కనెక్టివిటీ ఉన్నది కానీ నార్త్, సౌత్ గ్రిడ్ కనెక్టివిటీ లేదు. దానికోసం ఇప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో ఈటెల రాజేందర్ గారు అప్పటి టి.ఆర్.ఎస్ శాసనసభా పక్ష నాయకునిగా అనేక పర్యాయాలు ధర్నాలు చేసి చివరికి రాయిపూర్ నుంచి షోలాపూర్ వరకు వేస్తున్న 1700 మెగావాట్ల లైను స్లాట్ కొనుగోలు చేయమని మేం ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాం. ఎందుకంటే అప్పుడు మేం ఉద్యమంలో ఉన్నప్పుడు తెలంగాణ విద్యుత్ అధికారులు మాదగ్గరికొచ్చి సంబంధిత విషయం గురించి ముఖ్యమంత్రి గారికి చెబితే వారు వినడం లేదు. కనీసం మీరైనా గొడవ చేసి ఈ స్లాట్ కొనుగోలు చేయకపోతే రాష్ట్రం అంధకారమయ్యే పరిస్థితి వస్తుందని చెప్పారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పర్యాయాలు అనేక పర్యాయాలు ఉత్తరాలు రాశాము, దాని కాపీలు కూడా మాదగ్గర ఉన్నాయి. ఈటెల రాజేందర్ గారి నాయకత్వంలో చివరికి ముఖ్యమంత్రి గారి ఛేంబర్ ముందు కూడా ధర్నా చేసినా వారు ఎందుకో స్లాట్ కొనుగోలు చేయలేదు. మొత్తం స్లాట్‌ను తమిళనాడు రాష్ట్రం బుక్ చేసుకోవడం జరిగింది. ఇప్పుడు దాని నుంచి మనం విద్యుత్ తీసుకునే పరిస్థితి లేదు. కేవలం విత్ఇన్ ద సదరన్ గ్రిడ్ తప్ప దక్షిణాది రాష్ట్రాలకు తప్ప ఉత్తర భారతదేశంలో ఎక్కడున్నా కూడా మనం తెచ్చుకునే ఆస్కారం లేదు. ఇది మన రాష్ట్రం ఎదుర్కొంటున్న విపత్కరమైన పరిస్థితులు.

1.00 మ. ఈ పరిస్థితిలో గత్యంతరం లేక నాగార్జున సాగర్‌లో ప్రొడక్షన్ మొదలు పెట్టాము. 19 సంవత్సరాలలో ఇది రికార్డు. నా రికార్డు కాదు. సిడబ్లు సి. ఇరిగేషన్ రికార్డు. తమరు ఆదేశిస్తే, టేబుల్ మీద పెడతాను. ఈ రికార్డు ప్రకారం ఒక్క సంవత్సరం కూడా, not even one year 834 ఫీట్ల మట్టం లేదు.. కొన్ని సందర్భాలలో 1996 నుంచి మొదలు పెట్టుకుంటె, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగావున్నప్పటి నుంచి నిన్న మొన్న కిరణ్‌కుమార్ రెడ్డి వరకు కూడా 812 - 799-809-802 కూాక్షంగా పోయింది.

(అంతరాయం)

2003-2004 లో 762 ఫీటక్కు కూడా పోయింది అధ్యక్షా. ఇది చరిత్రలో వున్న సత్యం . మట్టాలు ఇట్లా వుంటె, ఈ మట్టాలను, వెంబడిపడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రయివేటు విద్యుచ్ఛక్తి పునరుద్ధరించడం కాదు కేంద్రప్రభుత్వానికి లెటర్ వ్రాసి, శ్రీమతి ఉమాభారతితో ఫోన్లో మాట్లాడి ఎట్లా చేస్తారని అన్నారు. కృష్ణా ట్రిబ్యునల్‌ను పిలిపించి మీటింగు పెట్టించి, ఇన్‌ఫ్లుయెన్సు చేసి, ఆర్డర్ ఇచ్చి ప్రొడక్షన్ ఆపాలని చెప్పిస్తారు. దాని మీద ఇట్లా అంటారు, అట్లా అంటారు, ముందు చూపు లేదంటారు. అసలు చర్చ ఏమిటి? ఇదేనా మీ సంస్కారం మాట్లాడేది. వినడానికి ఓపిక లేదా?

(అంతరాయం)

ఇవాళ ముందు చూపు లేదు, వెనుక చూపు లేదు, రెండు రాష్ట్రాలకు కలిపి వుంది. ఆన్‌లైను వ్యవహారం . కథలు చెప్పడం లేదు. అబద్దాలను నిజాలుగా చెప్పడానికి లేదు. నా ఛాంబర్‌లో చూశాను. మినిట్ టు మినిట్ ఆన్‌లైనులో చూడవచ్చు. సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించి బెంగుళూరులో వుంటుంది. ఎవరూ అబద్దాలు చెప్పడానికి వీలు లేదు. నెరసి, ఈరోజు సప్లయి అయ్యేది మొత్తంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ షెడ్యూలు పవర్ , అన్ని రాష్ట్రాలకు కలిపి , థర్మల్, హైడల్, కథ కార్యానా కలిపి 5053 మె.వా. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూలు చేస్తే actually 4589. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు షెడ్యూలు చేస్తే 4516 మె.వా. వస్తున్నది. వాస్తవానికి 4744 మె.వా. అంటె, రెండు రాష్ట్రాలకు కలిపి మొత్తం పవర్ వచ్చేది ఎంత అంటె, షెడ్యూలు చేసింది 9569 మె.వా. రియల్‌గా సరఫరా అవుతున్నది. అసలు రావలసింది ఎంత? రియల్‌గా చెప్పితే ఆంధ్రలో లేదు, తెలంగాణలో లేదు. లేకపోవడానికి వేరే కారణం చివరలో చెపుతాను. మనకు installed caacity , thermal power 8595 మె.వా. ఆంధ్రప్రదేశ్‌లో వుంది. సెంట్రల్ షేర్ కలుపుకుని 8595 మె.వా. 80 పర్సెంట్ PLF రాలేదు.. ఉత్పత్తి అయ్యేది 80 శాతంకు మించదు. భూపాలపల్లిలో 94 పర్సెంటు ఒకే ఒకటి యూనిట్ వస్తుంది. కెటిపి మొన్న పెట్టింది. కొత్త మెషిన్ కాబట్టి 94 పర్సెంటు వస్తుంది. కెటిపిఎస్‌లో 84 పర్సెంటు వస్తుంది. విజయవాడలో, విటిపిఎస్‌కు 83-85 మధ్య మించి దాటే అవకాశం లేదు. ఆ ప్రకారంగా చూస్తే, రెండు రాష్ట్రాలకు కలిపి చూపింది. అందుబాటులో వున్న 676 మె.వా. థర్మల్ పవర్, హైడల్ పవర్

installed capacity మొత్తం 3817 మె.వా. వుంది. రియల్‌గా వచ్చేది 400 మె.వా. మాత్రమే . out of 3817 ఎందుకంటె, నీరు వుంటె, వస్తుంది లేకుంటె రాదు. నిబంధనలున్నాయి. కథకార్ఖానలు చాలా వున్నాయి. గ్యాసు ప్రొడక్షన్ ప్రైవేటులో వుంది. ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఈ పిపిఏ లపై సంతకాలు పెట్టారు. ఆ ఘనత వారికి దక్కుతుంది. స్పెక్ట్రం 200 మె.వా., ల్యాంకో 351, రిలయెన్సు 220 మె.వా. కోనసీమ 44 మె.వా. గౌతమి 465 మె.వా. విజ్జేశ్వరం1922 మె.వా. గ్యాసుతో 2766 మె.వా. ఉత్పత్తి అయ్యేది. పేరుకు మాత్రమే, వాస్తవానికి 880 మె.వా. మాత్రమే. పేరుకు 2765 మె.వా. వుంది. ఘనత వహించిన చంద్రబాబు పుణ్యమా అని, కరెంటు వాడుకున్నది ఆంధ్ర రాష్ట్రం అయినా, తెలంగాణ అయినా కేవలం 280 మె.వా. అయితే బిల్లులు కట్టేది మాత్రం 2076 మె.వా. బిల్లులు కడుతున్నాము, ఈ పుణ్యం చంద్రబాబునాయుడుగారు కట్టుకున్నారు. వారి పీరియడ్‌లో జరిగింది. మొత్తం భారతదేశం సఫర్ అవుతున్నది. దీనిని సమీక్షచేయాలి. అన్యాయంగా, రానిదానికి ఎట్లా కడతారండి? మీ గవర్నమెంటు ఒప్పుకున్నది అంటున్నారు. కోర్టుకు పోయారు, ఫిక్సుడు కాస్టు పే చేయాల్సిందే అని కోర్టుకు పోయారు. ఇవాళ పరిస్థితి ఇట్లా వుంటె, ఇంకొకటి, మనకు వున్న పవర్, మిని ప్రాజెక్టు వున్నాయి. శ్రీవత్సలో 17.2, ఎల్‌యుఎస్, 36.8, ఆర్‌విక్ 24.79, గ్యాసు వెల్స్ 27.04 installed capacity రియలైజేష్‌మాకు వచ్చేది. మాకు వచ్చింది సున్నా- జీరో. దీని తరువాత నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ ఇవాళ పేరుకు 1414 మె.వా. విండ్ మిల్స్ వున్నాయి. సంవత్సరం అంతా రాదు. ఎప్పుడు గాలి వస్తే అప్పుడు వస్తుంది. Zero అయిపోయింది. బయోగ్యాస్, బయోమాస్, ఇంకా వేరే వున్నాయి. ఇది చక్కర ఉత్పత్తి , క్రషింగ్ అయినప్పుడు అందుబాటులో వుంటుంది. ఎప్పుడూ zero వుంటుంది. ఆంధ్ర రాష్ట్రం గాని, తెలంగాణ రాష్ట్రం గాని ఈ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయంటె, గతంలో, అవలంభించిన నిర్లక్ష్యం కారణంగా మూడు దశాబ్దాల నుంచి ఎదుర్కొంటున్నాయి. వాస్తవాలను గుర్తించుకోవాలి. మేము అధికారంలోకి వచ్చి 5 నెలలు కంప్లీట్ కావచ్చింది. ఈ 5 నెలలో మేము సమీక్ష చేసి ఏ విధంగా ముందుకు పోవాలో, ఎట్లా కాపాడుకోవాలో అని ప్రయత్నం చేస్తున్నాము. ఎన్‌టిపిసితో నేను 10 సార్లు మాట్లాడాను. ఢిల్లీకి వెళ్లినప్పుడు మూడుసారు చైర్మన్‌గారితో మాట్లాడాను. వారు మూడుసార్లు మాట్లాడారు. వారు కోరిన లాండుగాని, సదుపాయాలు గాని కల్పించాము. కోల్ లింకేజి, వాటర్ లింకేజీ ఇచ్చి, ఆ ప్రాజెక్టు నుంచి 4000 మె.వా. కోసం పనులు ప్రారంభించారు. 36 నెలలలో ఇవ్వబోతున్నారు. ఈ పవర్ అంతా కూడా బయోగ్యాస్, బయో మాసు ఇవన్నీ వల్లమాలినవి. కరెక్టుగా రాదు. సౌర విద్యుత్తు పగలేవస్తుంది. రాత్రిపూట రాదు. ITIR పెడుతున్నాము. 24 గంటులు విద్యుత్తు సప్లయిచేయాలి. దీనిని, ఈ లోటును వెంటనే అధిగమించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మీద వుంది. ధైర్యంగా, నిర్ణయాలు తీసుకున్నాము. స్కాములకు తావు లేకుండా, బేషజాలకు పోకుండా, జి టు జి కు వెళ్లాము. ఒక మాట మనవి చేస్తున్నాను. భూపాలపల్లి, అది కూడా డబుల్‌పోతున్నది. కేవలం గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల జరిగింది. తాడిచెర్లకు సంబంధించి ఎప్పుడో 3 సంవత్సరాల నుంచి కోల్ మైన్ టెండర్లను ఫైనలైజ్ చేయలేదు. నా బందువుకా, నీ బందువుకా అంటూ చేయలేదు. వారు చేసిన పుణ్యమాయని, మొన్న సుప్రీంకోర్టు కొట్టేసన దానిలో దీన్ని కూడా కొట్టేశారు. ఎస్కలేషన్ వుంది, మిగులు వుంది. దాన్ని కూడా పోగొట్టారు. మళ్లీ అప్పీలు చేసి కోర్టుకు చెప్పి మళ్లీ తెచ్చుకోవలసిన దుస్థితికి పోయాము. బొగ్గ కేటాయించింది. తవ్వడం కూడా ప్రారంభించలేదు. పనులు అప్పచెప్పడం లేదు. మేము డెసిషన్ తీసుకున్నాము. 6000 మె.వా. ఎట్టి పరిస్థితిలో బిహెచ్‌ఇఎల్‌ద్వారా, ప్రొడ్యూస్ చేయాలని గవర్నమెంటు ఎగ్రిమెంటు చేసుకుని ముందుకు పోతున్నది. ఇది 10 వేల మె.వా. వుంది. చత్తీస్‌ఘడ్‌కు పోయి 1000 మె.వా. కు ఒప్పందం చేసుకున్నాము.. PGCIL వారు లైన్లు వేస్తున్నారు. గతంలో చత్తీస్‌ఘడ్ నుంచి లైను వుంది. భద్రాచలం నుంచి వుంది. 220 కి.మి . లైను వుంది. ఇంకో సర్క్యూట్‌వేసుకుని విద్యుత్తు తెచ్చుకునే అవకాశం వుంది. నేను మొన్న అధికారుల బృందాన్ని పంపించడం జరిగింది. రిపోర్టు వస్తుంది. ఇమ్మిడియేట్‌గా పవర్ వచ్చే అవకాశం వుంది. 10 + 1, 1100 మె.వా. వస్తుంది. సింగరేణి నుంచి 1200 మె.వా. భూపాలపల్లి నుంచి 600 మె.వా. ఇంకా 200 మె.వా. మొత్తం 2000 మె.వా. విద్యుత్తు వస్తుంది. 4000 NTPC ం 6000 1000 మె.వా. విద్యుత్తు చత్తీస్‌ఘడ్ నుంచి రాబోతోంది. సోలార్‌పవర్‌కు టెండర్లు పిలిచారు. 500 మె.వా. టెండర్లు పిలిచారు. చాలా బిడ్స్ వచ్చాయి. చాలా మంది పార్టిసిపేట్ అవుతున్నారు. 2000 మె.వా. కు ఎక్స్టెండు చేయాలని చెప్పడం జరిగింది. అనేక పద్ధతుల ద్వారా వస్తుంది. రాబోయేది కలిపితే మూడు సంవత్సరాలలో 21000 మె.వా. స్థాపితశక్తి తెలంగాణలో వస్తుంది. 5 నెలల కాలంలో అర్డర్స్ ఇచ్చాము. ఒప్పందాలు చేసుకున్నాము. ముందుకు పోతున్నాము. వీటిని పక్కన పెట్టి చంద్రబాబు నాయుడు మన వాటా ఇవ్వరు. వారి వైఖరి ఎట్లా వుందంటె, ఫీజులు పీకేస్తా, బస్సు యాత్రలు చేయండి? కరెంటు

లేకుండా చేస్తా అంటున్నారు.. మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఈ పద్ధతిలో ముంచే కార్యక్రమాన్ని చేశారు. ఈ ఎప్రోచ్ నుంచి బయట పడాలంటె, మేము తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నాము. BHEL నుంచి మెషిన్స్‌కు అర్డర్ ఇచ్చి తెప్పించుకోవడానికి సంవత్సరన్నర కాలం పడుతుంది. బాయిలర్స్ అవసరం పడుతున్నది. ఇమ్మిడియేట్‌గా 1080 మె.వా. కూడా పిలిపించి తెలంగాణాలో క్యాన్సిల్ అయింది కాబట్టి, ఒప్పందం చేసుకుని, రెండు సంవత్సరాలలో 1080 మె.వా. ఇచ్చే విధంగా ఎగ్రిమెంటు చేసుకున్నాము. కోల్‌మైన్స్ క్యాన్సిల్ అయింది కాబట్టి, కొన్ని మిగిలిపోయాయి. ఇంకా 1200 మె.వా. ఇవ్వడానికి BHEL ప్రామిస్ చేసింది. దాదాపు 2300 రెండు సంవత్సరాలలో క్యాన్సిల్ అయిన తరువాత ప్రామిస్ చేసిన తరువాత ఈ ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నది. ఎవరు మాట్లాడతారో మాట్లాడండి. అభ్యంతరం లేదు. వినడానికి సిద్ధంగా వున్నాం . కాని, దయచేసి, మన రైతాంగం ప్రయోజనాలుగాని, పారిశ్రామిక ఉత్పత్తులు రాష్ట్రంలో పెంచడానికి, రాష్ట్ర అభివృద్ధి ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుంది. ఆ దృష్ట్యా సభ్యులతో మనవి చేస్తున్నాను. దయచేసి, క్లారిఫికేషన్ తరువాత, ఒక యునానిమస్ తీర్మానాన్ని పాసు చేస్తే , Prime Minister ను అడిగి టైమ్ తీసుకుని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోతాను. నేను పీయూష్‌గోయల్‌గారికి మనవి చేశాను. ఆంధ్రప్రదేశ్ రి ఆర్గనైజేషన్ చట్టం అమలు చేయడం , రాజ్యాంగపరమైన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద వుంది. కేంద్ర ప్రభుత్వం యొక్క రాజ్యాంగ విధి . కాబట్టి, ఈ రకమైన పరిస్థితిలో, మమ్మల్ని ఆదుకోవాలని, కేంద్రాన్ని పలు సార్లు చెప్పాము. అయితే, సభ్యులతో ఒకటే చెప్పుతున్నాను. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలి. రాజకీయ పార్టీగా కాదు. రాజకీయాలను పక్కన పెట్టి, రైతుల ప్రయోజనాల కొరకు ఏకం కావాలి. ఖరీఫ్ వరకు ఎట్లాగో నెట్టుకొచ్చాము. గతంలో లాగా పెద్ద గొప్పగా లేదు. చాలావరకు, 6.12 ఇవ్వగలిగాము.

1.15 మ. క్లారిఫికేషన్ల తరువాత తీర్మానం పెట్టి, పాస్ చేసుకుని, ప్రధానమంత్రి గారిని కూడా సమయమడుగుదాము. అఖిలపక్షంతో కలిసి ఢిల్లీకి పోయి, సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేద్దాము, అందుకు అన్ని పక్షాల వారూ సహకరించాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభకు, ముఖ్యంగా ఎలక్ట్రిసిటీకి సంబంధించిన సమస్య చాలా గంభీరంగా ఉన్న విషయం వాస్తవం. దానికి ఎవరు కారణం, ఏమిటనే దానికి కారణాలు గానీ, ఎవరు బాధ్యులు అనే విషయంలో కూడా ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరముంది. దానికితోడు, ముందుగా మనం మాట్లాడుకునేది ఒకవేళ మీరు అధికారం కోల్పోయి, ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అంటున్నారు. లేక, మీరు అధికారంలో ఉండి, అధికార దర్పంతో మాట్లాడుతున్న అంశం గానీ పరస్పరం ఒకర్నొకరు మాటలు అనుకోకుండా, ప్రజలు తప్పుగా భావించకుండా చూడాల్సిన అవసరముంది. నిన్ననే కొన్ని ఛానల్స్‌లో చూశాను. మహారాష్ట్ర గవర్నరు విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ రాజకీయాల్లో అసూయా ద్వేషాలు లేకుండా, సమస్యల పరిష్కారం, సామాజిక అభివృద్ధి కోణంలో పార్టీలు, నాయకులు చూడడం చాలా అవసరమని అన్నారు. ఆ విధంగా మేము ద్వేషంతో ప్రవర్తించడం లేదు. మా పక్షం నుండి గానీ, మా పార్టీ నుండి గానీ లేదు. ఈ విషయంలోనే ఒకటి గమనించాలి. చేస్తున్నటువంటి క్రమంలో ఒకవేళ ఎంతవరకు బాధ్యతలు నిర్వర్తించగలిగాము, ఎంత వరకు సాధించగలిగాము, అందులో జరిగినటువంటి లోపాలు, అందులో ఇబ్బందులు మొదలైన లోపాలను దృష్టిలో పెట్టుకుని ఇవాళ మిమ్మల్ని ఇన్నాళ్లు నిర్లక్ష్యం చేసినందుకు, లేకపోతే విసుగెత్తించారనో, లేకపోతే ఇంకా ఏదైనా లోపం జరిగిందనో మా పార్టీని, మా ప్రభుత్వాన్ని పక్కనపెట్టి ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు, మిమ్మల్ని గౌరవించారు. అందుచేత, మీ బాధ్యతగా ఈ రోజు ఏదైతే జరిగిందో, వాటిని సరిచేసి, పూర్తి చేసి అభినందించబడటం మీ ధర్మం. కానీ, అదే పనిగా ప్రతిపక్షాలను దుయ్యబట్టడం లేక వారిపైనే వివిధ రకాలైన ఆరోపణలు, అభియోగాలు చేసి, క్రూరులు, దుర్మార్గులు, దుశ్శాసనులుగా చిత్రీకరించడం ధర్మం కాదు. మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరముంది. ఈ విషయాలను గమనించి మీరు దానికంటే ముందుగా ఈ పద్ధతిని మానుకోవడం మంచిదని మనవి చేస్తున్నాను. సమస్యలపైన పోరాటం చేసేందుకు ప్రజలు మాకిచ్చిన పాత్ర ప్రతిపక్షం పాత్ర. ఈ ప్రతిపక్షంలో ప్రజా సమస్యలు లేవనెత్తడమే మా పాత్ర. ఉద్యమ పార్టీగా మీ పాత్ర ఏమిటి? ఉద్యమం నాడు తెలంగాణా రాష్ట్రాన్ని సాధించే దిశలో ఆ సమస్యను అడుగడుగునా లేవనెత్తి, ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించడంలో మీ పాత్ర మీరు నిర్వహించలేదా? ఇవాళ మేం ప్రతిపక్ష పార్టీగా యాత్రలు జరిపి గాని, ధర్నాలు జరిపి గానీ ప్రజా సమస్యల్ని మీ ప్రభుత్వ దృష్టికి తెస్తే, ఇది విమర్శనా? లేక కుసంస్కారమా, వ్యతిరేక భావమా? ప్రజాసమస్యల్ని మీ ముందుకు తీసుకువస్తున్నట్టుగా మీరు భావించి ఒక సద్బుద్ధితో స్వీకరించాల్సిన అంశము. మా కోపము, మా బాధ మీపైన కాదు, ప్రభుత్వంపైన కాదు. ప్రజా సమస్యలు ఏవైతే ఇబ్బందికరంగా ఉన్నాయో, వాటిని

మీరే ఎందుకు తీర్చలేకపోయారని అంటున్నారు. మేము తీర్చలేకపోయామనే భావనతోనే ప్రభుత్వ పగ్గాలు మీకు అందించారని అంటున్నాను. ఇది వాస్తవం, షేమ్ కాదు. అర్థం లేకుండా, అవగాహన లేకుండా మాట్లాడటం కాదు, ఇది వాస్తవం. మీరు అంగీకరిసున్నటువంటి, గౌరవంగా మీరు చెబుతున్నటువంటి విషయం, చాలా హుందాగా స్వీకరించాల్సిన అవసరముంది. దీన్ని మీరు అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. అందుచేత, మీరు ఈ విషయాలను మర్చిపోయి, ప్రతిపక్షం పాత్ర మమ్మల్ని పోషించవద్దంటారా? మీరు ప్రభుత్వంలోనే ఉండండి, మమ్మల్ని వెళ్లిపోమంటారా? ప్రక్కన కూర్చోమంటారా? కానీ, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నటువంటి సమయంలో మేం ఒక పక్క ఆత్మవిమర్శ చేసుకుంటూనే, మరోపక్క ప్రజా సమస్యల్ని మీ ముందుకు తెచ్చి, వాటిని మీరు పరిష్కరిస్తుంటే ప్రజలు మిమ్మల్ని అభినందిస్తున్నారు. పరిష్కరించలేకపోతే, మా పాత్ర మేం నిర్వహించినట్టుగా చూస్తున్నారు. మీ పాత్రను మీరు నిర్వహిస్తున్నారా, లేదా అన్నది గమనిస్తారు. ఆ విధంగా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం, పాలక పక్షం అన్న విధానం జరుగుతుంటుంది. ఆ పరంపర కొనసాగుతుంది. కానీ, ఇది ఈ తరానికి కాదు. రాబోయే నూతన తరాలకు మనం నూతన ఒరవడిని ఈ సభ నుండి చూపించకుండా, కేవలం ఒకరిపైన ఒకరు న్యూనతా భావంతో, ఒకర్నొకరు కించపరుచుకుంటూ, అవమానపరుచుకుంటూ వ్యక్తిగతంగా నిందించుకోవడం గానీ, వ్యక్తిగతంగా మనం ప్రజల కొరకు ఉన్నాము. సమస్య సక్రమమైనదైతే స్వీకరించండి. సక్రమమైనది కాకపోతే ప్రజలకు తెలియజేయండి. అందరూ గమనిస్తారు. లేకపోతే, రాబోయే రోజుల్లో ప్రజలు మాకు ఏ విధంగానైతే తీర్పిచ్చారో, మనిద్దరికీ కలిపి మళ్లొక తీర్పిస్తారనే విషయాన్ని గమనించమని నేను మొదలుపెట్టేముందు మీకందరికీ మనవి చేస్తున్నాను. అయినా ఇది. ....

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. ప్లీజ్..

శ్రీ కె. జానారెడ్డి: అందుచేత, అధ్యక్షా, నేను చెప్పిన వాటిల్లో చాలా అంశాలు ఉన్నాయి. ఈ విషయాలన్నీ వాస్తవాలే. ఇది ప్రియాంబుల్. అందుచేత, వాస్తవ విషయాలతో మీ ముందుకు రావాల్సిన అవసరముంది. అందుకనే నేను చెబుతున్నాను. ఇదే పని వచ్చే ప్రభుత్వాలు గనుక చేస్తే, మీరు కూడా ఇప్పుడు చేయకూడదు. 1978లో కాంగ్రెస్ పార్టీ అమోఘంగా గెలిచింది. కానీ, 1983కు వచ్చేనాటికి 200 సీట్లున్న కాంగ్రెస్, 60కి పడిపోయి, ప్రభుత్వమే పోయింది. 1978 విషయం నేను చెప్పేది. 1989 వచ్చే నాటికి తెలుగుదేశం పార్టీ 200 సీట్లు ఉండి ఆఖరికి ఎన్టీ రామారావు గారు స్వయంగా ఓడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గమనించండి. This is the Democracy. అదేవిధంగా, 1994లో ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 24 సీట్లకు పడిపోయిన పరిస్థితి ఉంది. తరువాత, 10 సంవత్సరాలకు మళ్లీ కాంగ్రెస్ పార్టీ వచ్చి పదేళ్లు ఏలిన విషయం గుర్తుంచుకోండి. కానీ, ఎప్పుడు, ఏం చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నామా లేదా విషయాన్ని గమనించాలి. అందుకని హేళన చేసుకోవడం, గేలి చేసుకోవడం సమంజసం కాదు. నూతన ఒరవడిని సృష్టించండి. అదేవిధంగా 2 సీట్లున్న బిజెపి పార్టీ ఇవాళ ప్రభుత్వం పైపొచ్చిన పరిస్థితి. మేము 440 సీట్ల నుండి 44 సీట్లకు పడిపోయిన పరిస్థితి. ఆత్మ విమర్శ చేసుకుని, గమనించుకుని ముందుకు సాగాల్సిన విషయాన్ని మీరు గమనించాలి. That is the Democratic spirit. ప్రజాస్వామ్యం యొక్క స్ఫూర్తి. ప్రజా స్వామ్య స్ఫూర్తితో, ఈ పార్టీలు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. అందుకే ఈ సభ ఉన్నది. వాస్తవాలను మనం అర్థం చేసుకుని, మన వంతు పాత్ర మనం నిర్వహించాలి. ఆ తరువాత వాస్తవ విషయాలను మనం అర్థం చేసుకుని, మన వంతు పాత్ర మనం నిర్వహించాలని కోరుతున్నాను. ఒకసారి మనం ప్రతిపక్షంలో ఉండొచ్చు, ఒకసారి ప్రభుత్వంలో ఉండొచ్చు. ఒకసారి హోదాలో ఉండొచ్చు, లేకపోవచ్చు. అటువంటి విషయాలు చాలాసార్లు ఇక్కడ కూర్చున్నప్పుడు ముఖ్యమంత్రి గారిని చూస్తుంటే, ఆయన్ని మీరు అర్థం చేసుకోలేరా? బాధపడలేదా, ఇబ్బందిపడలేదా? అందుకని మిత్రులారా నేను చాలా క్లుప్తంగా చెబుతాను. ఇప్పటికే, ముఖ్యమంత్రి గారు ఎలక్ట్రిసిటీ విషయంలో చాలా విషయాలు చెప్పారు. నా దగ్గర కూడా వారి దగ్గరున్న సమాచారంతోపాటు, చాలా విషయాలున్నప్పటికీ వారికి తెలియజెప్పాల్సిన దాంట్లో జిస్ట్‌కు మాత్రమే నేను పరిమితమౌతాను. లేదా, అంశానికి మాత్రమే నేను పరిమితమౌతాను.

ఇందంతా మీకు ముందుగానే ఎందుకు చెబుతున్నానంటే...... ముందుచూపు లేని ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అనలేదు గానీ, చాలా సార్లు బయట కాంగ్రెస్ పార్టీ ఈ కరెంటు కష్టాలకు కారణమనే విషయాన్ని పలుసార్లు అనడం గమనిస్తూనే ఉన్నారు. కానీ, ఒక్కసారి గమనించాలి. ఇవాళ భారతదేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలు, ఇవాళ ఉన్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4 వ రాష్ట్రం, కరెంటు ఉత్పత్తి సామర్థ్యంలో ఉంది. అంటే, 28 రాష్ట్రాలు ఆనాడుంటే, ఇప్పుడు 29 వ రాష్ట్రంగా తెలంగాణా ఆవిర్భవించింది. తద్వారా, నాలుగవ స్థానంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రం కాస్తా, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు తరువాత స్థానంలో ఉండేది. 17 వేల మెగావాట్ల

సామర్థ్యంతో నింపినటువంటిది ఒక్క కాంగ్రెస్ పార్టీనే. పదేళ్లలో 1994 నుండి 2004లో చంద్రబాబు నాయుడి గారి పాలనలో కేవలం 1500, 2000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం మాత్రమే ఉండేది. ఆ తరువాత మేము శంకుస్థాపన చేసినవి పూర్తి కావడమో, లేక మేం మొత్తంగా పూర్తి చేయడం వల్లనో 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి 23,095 మిలియన్లు. 2003-2004 లో చంద్రబాబు నాయుడు గారు దిగిపోయే నాటికి కేవలం 34,446 మిలియన్ యూనిట్లు మాత్రమే విద్యుత్ ఉత్పత్తి జరిగింది. అంటే, ఆ పదేళ్ల కాలంలో కేవలం 11000 మిలియన్ యూనిట్లు మాత్రమే ప్రజలకు అందించారు నాటి చంద్రబాబు నాయుడు గారు. కానీ, ఆ తరువాత తిరిగి 2004-2014 మధ్య కాలంలో 83,000 మిలియన్ యూనిట్లు .. ఇప్పుడు మీ దగ్గర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సమాచారమున్నది. సుమారుగా ఇఆర్సి ఇచ్చిన సమాచారమున్నది. 83000మిలియన్ యూనిట్లు ఇవాళ ఉత్పత్తి అవుతున్నది. కాంగ్రెస్ పదేళ్లపాలనా కాలంలో 49,000 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకిచ్చాము. వివిధ కారణాల చేత డిమాండు-సప్లై మధ్య చాలా వ్యత్యాసమున్నది. అంత చేసినా కూడా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది......

1.30 మ. అంత చేసినా ఇబ్బందిగా ఉంది. ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోతున్నాయి. హైదరాబాదులో ఏసి వాడకం ఎక్కువ అయ్యింది. ఈ పరిస్థితులను ఏ విధంగా అధిగమించాలనుకుంటున్నారు? మేము కూడా మా సహాయ సహకారాలను అందిస్తాము. దీనికంతటికీ కారణం కాంగ్రెస్ పార్టీ అనడం మీకు తగునా? నూతన రాష్ట్రం ఏర్పడింది. ప్రజలు మీకు పరిపాలనను అప్పగించడం జరిగింది. ఇప్పటికీ మీరు చేసింది ఏమీ లేదు. మీరు ఏమైనా చేస్తే అభినందించేవాళ్లం. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 26 గ్రామాలకు, 34 శివారు గ్రామాలకు కరెంట్ ఇవ్వడం జరిగింది. యాభై వేల దళిత వాడలకు కరెంట్ ఇవ్వడం జరిగింది. పది గుడిసెలు ఉన్న గ్రామానికి కూడా కరెంట్ ఇచ్చాము. ఇది కాంగ్రెస్ పార్టీ చేసింది కాదా అని అడుగుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. మొదటి రోజే నేను సలహా ఇచ్చాను. సమస్య ఏ విధంగా మొదలయ్యింది? ఒక పక్క విద్యుత్ కొరత, మరొక పక్క రాష్ట్ర విభజన జరిగింది. పిపిఏలను రద్దు చేయాలని చంద్రబాబు నాయుడు కోరారు. విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్‌టిపిసి ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని మొదలుపెట్టి తెలంగాణ రాష్ట్రానికి ఈ పరిస్థితి రాకూడదని ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అడుగుతున్నాను. విభజన చట్టం ప్రకారం మనకు రావలసిన కరెంట్‌ను మనకు ఇవ్వవలసిందే. కృష్ణపట్నం, హిందూజ పవర్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే కరెంట్ నుండి మనకు వాటా రావలసిందే.

మిస్టర్ స్పీకర్ : ముగించండి.

శ్రీ కె. జానారెడ్డి : నేను సలహాలు చెబుతున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలని ప్రత్యేక చర్యలు చేపట్టింది. మనం కూడా మూకుమ్మడిగా ఆ విధంగా సాధించుకోవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇది ఎంతో అవసరం. కృష్ణపట్నం, హిందూజ పవర్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తయ్యే కరెంట్ నుండి మన వాటా మనకు ఇవ్వకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలలో వ్యతిరేకత వస్తుంది. ఆ విధంగా ఈ రాష్ట్ర వాటా ఎగ్గొట్టారనే విధంగా అపవాదు వారికి మిగిలిపోతుంది. కృష్ణపట్నం ప్రాజెక్ట్ ద్వారా ఉత్పత్తయ్యే కరెంట్ నుండి మనకు వాటా రావడం సమంజసం.

అధ్యక్షా, రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు లేకుండా ఉండాలి. ఈ ఇబ్బందులకు తొలగించడానికి కరెంట్‌ను రేషియో ప్రకారం వినియోగించుకోవాలి. రెండు రాష్ట్రాలు సక్రమంగా వినియోగించుకోవాలి. కేంద్రప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. మనం ప్రధానమంత్రి గారిని ఒప్పించి మన వాటా కరెంట్‌ను మనం తెచ్చుకొని, రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు లేకుండా ఉండేందుకు ప్రయత్నం చేద్దామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చాలా విచిత్రమైన సంఘటనలు జరిగాయి. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

(అంతరాయం)

ఈ విషయాన్ని గమనించాలి. 8 వేల మె.వా పవర్ విషయం గురించి మనకు తెలిసిందే. మిగిలిన పవర్ గురించి కూడా ప్రయత్నం చేస్తే మంచిది. అయిదు సంవత్సరాలలో ఎటువంటి ఏ ప్లాన్ ఇంతవరకూ రాలేదు.

1.45 మ. బి.హెచ్.ఇ.ఎల్‌తో ఒప్పందం చేసుకున్నారు, అది పూర్తిచేస్తే మంచిదే. ఛత్తీస్‌ఘడ్ నుండి అగ్రిమెంటు చేసుకుంటే వచ్చే ఉపయోగమేంటి అని అడుగుతున్నాను. ఛత్తీస్‌ఘడ్ నుండి అగ్రిమెంటు చేసుకుంటే మన రాష్ట్రానికి కరెంటు మూడు నెలలకొస్తుందా లేదంటే ఆరు నెలలకొస్తుందా అనేది చెప్పనప్పటికీ సాధ్యమైనంత త్వరగా అది పూర్తి చేసి రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రప్రయోజనం దృష్ట్యా విడిపోయిన అవశేషాంధ్రప్రదేశ్ మోసం చేస్తే కలిసి కొట్లాడుటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని చెప్పారు, చాలా సంతోషం. రెండవది వారు శ్వేతపత్రం కావాలని అడిగారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు మొత్తం చరిత్ర నేను చెప్పాను. దానినే ఒక పేపర్ మీద పెడితే అదే శ్వేతపత్రం అవుతుంది, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మూడవది ఛత్తీస్‌ఘడ్ నుంచి రాష్ట్రానికి విద్యుత్తును ఎలా తెస్తారనేది చెప్పాలని అడిగారు. సభ్యులు అర్థం చేసుకోవలసింది ఏమిటంటే సౌత్, నార్త్ గ్రిడ్‌కు కనెక్టివిటీ లేదు. గ్రిడ్ కనెక్టివిటీ అతి త్వరలో రాబోతున్నది. వాళ్లు టేకప్ చేశారు. మన రాష్ట్రంలోని డిచ్‌పల్లి దగ్గర 60 ఎకరాల భూమి కావాలంటే బి.జి.సి.ఐ.ఎల్‌కు 60 ఎకరాల భూమిని హ్యాండోవర్ చేశాం. వార్ధా నుంచి డిచ్‌పల్లికి, డిచ్‌పల్లి నుంచి మహేశ్వరంకు లైన్ వేచయడానికి నిర్ణయించుకొని ఆ విధంగా చర్యలు చేపడుతున్నాం. ఇది 4,500 మెగావాట్ల విద్యుత్తును తీసుకొచ్చే అల్ట్రా ట్రాన్స్‌మిషన్ లైన్. అదే విధంగా ఛత్తీస్‌ఘడ్‌లో ఉన్న హంగుల్ నుంచి పలాస వరకు 2,500 మెగావాట్ల విద్యుత్తుకు కనెక్టివిటీ రాబోతున్నది.

చత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకుంటే వచ్చే లాభమేమిటంటే బి.జి.సి.ఐ.ఎల్ దగ్గర మనం స్లాట్ బుక్ చేసుకోవాలంటే అడ్వాన్స్‌గా ఏదో ఒక కంపెనీతో గానీ, ప్రభుత్వంతో గానీ మనకు ఒప్పందం ఉండాల్సిన అవసరముంటుంది. పిపిఏ ఉంటే తప్ప బి.జి.సి.ఐ.ఎల్ మన దరఖాస్తును కూడా స్వీకరించదు. ఇది చాలా కీలకమైన లింక్ కాబట్టి పిపిఏ ఉంటే తప్ప సాధ్యం కాదు. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న లైన్‌లకు సంబంధించి 20 టవర్లను నక్సలైట్లు పేల్చేసినట్లుగా ఇంతకుముందే సమాచారం వచ్చింది. దానిని పునరుద్ధరించుకొని ఇప్పటికిప్పుడు ఎంత విద్యుత్తును తెచ్చుకోగలమన్నది ఒకటైతే, శాశ్వతంగా ఉత్తర భారతానికి దక్షిణ భారతానికి లింక్‌నిస్తున్న 4,500 మెగావాట్ల పవర్ లైన్‌కు సంబంధించి వార్ధా నుంచి డిచ్‌పల్లి లైన్ ద్వారా మన వాటాను తెచ్చుకోవడానికి ఉపయోగపడుతుంది కాబట్టి లాంగ్ టర్మ్ పిపిఏలను మనం చేసుకున్నాం. అది మనకు రావాలంటే అడ్వాన్స్ MOU, అడ్వాన్స్ పిపిఏ చేసుకోవలసిన అవసరముంటుంది.

పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లుగా గోదావరి బోర్డు చెప్పినా సిఇఏ డ్రాఫ్ట్ ఫైనల్ చేసినా, SLBC చెప్పినా, ఆంధ్ర ప్రదేశ్ ERC చెప్పినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్తును ఇచ్చే ప్రసక్తే లేదని చెబుతున్నారు. దీని గురించి అన్ని విధాలుగా పోరాడటానికి కాంగ్రెస్ పార్టీ తరపున వారు కూడా సిద్ధమేనని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు. ప్రభుత్వం ఎంత మేరకు పర్యూ చెయ్యాలో చేసి, ఈ మధ్యనే అడ్వకేట్ జనరల్‌తో సమావేశమై న్యాయపరమైన పోరాటం చేసి మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తు వాటాను సాధించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం, అందుకు సహకరిస్తామని చెప్పిన జానారెడ్డి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, ప్రధానంగా విద్యుత్తు అనేది చాలా కీలకమైన సమస్య. ఈ సమస్య ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు అలాగే మేం కొత్తగా చెబుతున్నది కాదు. దేశానికి స్వాతంత్ర్యం రావడం ఎంత నిజమో విద్యుత్తు సమస్య ఉన్నదన్నది కూడా అంత నిజం. అయితే దీంట్లో ప్రధానంగా రెండు అంశాలున్నాయి. సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతంలో నిర్మించిన ప్రాజెక్టులు, నిర్మించకుండా వదిలేసిన ప్రాజెక్టులు అదే విధంగా అక్కడ నిర్మించినా కూడా ఇక్కడి రైతులకు, హైదరాబాదుకు సరఫరా చేసిన విద్యుత్తు, అదే విధంగా విభజన చట్టంలో పొందుపరచిన అంశాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం వాటిని అమలు చేయాలి. అయితే ఈరోజు ముఖ్యమంత్రి గారు కొంత సమాచారాన్ని సభ ముందు ఉంచారు. అయితే దీనికంటే ముందు గత నాలుగు నెలలుగా మా నాయకుడు దయాకర్‌రావు గారు రాష్ట్రంలో విద్యుత్తు కోతలు తీవ్రంగా ఉన్నాయి, రైతులు వేసుకున్న పంటలు ఎండిపోతున్నందున వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి దయచేసి గత శాసనసభలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సమస్యలపైన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని పార్టీలను కలుపుకొని తెలంగాణను ఏ విధంగా సాధించుకున్నామో అదే విధంగా తెలంగాణ పునర్నిర్మించుకుందామని ముఖ్యమంత్రి గారు చెబితే ప్రభుత్వం ఆ దిశగా ప్రయాణం చేస్తుందని మాకు కూడా సంతోషం కలిగింది.

రాష్ట్రంలో విద్యుత్తు కోతలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు కాబట్టి అఖిలపక్షసమావేశాన్ని ఏర్పాటు చేసుకొని వాస్తవాలను అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకొచ్చి మా సహకారం కూడా తీసుకొని పక్క రాష్ట్రాలతో గాని కేంద్ర ప్రభుత్వానికి గాని విజ్ఞప్తి చేసి, అవసరమనుకుంటే న్యాయపోరాటమైనా చేసి లేదంటే అవసరమనుకుంటే ప్రధానమంత్రి గారినైనా కలిసి న్యాయంగా తెలంగాణకు రావలసిన విద్యుత్తును మనం సాధించుకుందామని మా నాయకుడు గత నాలుగు నెలలుగా చెబుతున్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా ఎప్పుడూ ముందుకు రాలేదు. ఇప్పటికైనా కొంత ఆలస్యమైనా, నాలుగు వందల మంది రైతులు పంటలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకున్నా ముఖ్యమంత్రి గారు అందరి సహకారం

తీసుకొని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసుకొని మన రాష్ట్రప్రజల హక్కును, న్యాయంగా మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తును రాబట్టుకుందామని ముఖ్యమంత్రి గారు ముందుకొచ్చినందుకు నేను వారిని అభినందిస్తున్నాను.

ఈ సందర్భంగా వాస్తవాలన్నింటిని కూడా ఈ సభలో చర్చించుకోవలసిన అవసరమున్నది. ఎందుకంటే ఈ సభ ద్వారా తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలకు న్యాయం జరగాలని ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొని ఇక్కడికి పంపించారు. కాబట్టి ప్రభుత్వానికి మేం చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడింది, పరిపాలన కొత్తగా మొదలైంది కాబట్టి కొంత ఒడిదుడుకులున్నా మీరు భేషజాలకు పోకుండా వాస్తవాలను సభ ముందు పెడితే సహకరించడానికి తెలుగుదేశం పార్టీ ఓపెన్ మైండ్‌తో ఉన్నది. మేం ఆ దిశగా ముందుకొస్తామని సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

అయితే రాష్ట్ర విద్యుత్తు గురించి, ఉత్పత్తి సామర్థ్యం గురించి, పెంచిన సామర్థ్యం గురించి చర్చ వచ్చింది. 1956లో సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి 1994లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి ఈ రాష్ట్రంలోని మొత్తం విద్యుత్తు సామర్థ్యం 5,634 మెగావాట్లు. అంటే నలభై సంవత్సరాల సుదీర్ఘ కాలంలో సమైక్య రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకున్నది 5,634 మెగావాట్లు. 1994లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు పెద్దలు చంద్రశేఖర్ రావు గారు కూడా ఆనాడు ఆ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి పరచిందో దాంట్లో పెద్దలు చంద్రశేఖర్ రావు గారికి కూడా ఎంత భాస్వామ్యమున్నదో నిర్లక్ష్యం చేస్తే కూడా దాంట్లో వారి భాగస్వామ్యం అంతే ఉంటుంది. అది వారు అంగీకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. 2004లో చంద్రబాబు నాయుడు అధికారంలో నుంచి దిగిపోయే నాటికి తెలుగుదేశం పార్టీ 5061 మెగావాట్లు అంటే నలభై సంవత్సరాలలో ఈ దేశంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 5,634 మెగావాట్లు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని ఈ దేశంలో సాధిస్తే కేవలం తొమ్మిది సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడు చంద్రబాబునాయుడు గారు దూరదృష్టితో తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు సమస్యను పరిష్కరిస్తేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతోనే తొమ్మిది సంవత్సరాలలో 5061 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి ఈ రాష్ట్రాన్ని దేశంలోనే నాలుగవ రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత మా నాయకుడిది.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please maintain silence.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, అధికారపక్ష సభ్యులు గానీ ముఖ్యమంత్రి గారైనా సరే నేను మాట్లాడిన అంశాలలో విభేదించాల్సింది ఉంటే విభేదించమనండి, లేదంటే అధికార పార్టీ సభ్యులకెవరికైనా మైకిచ్చి మాట్లాడమనండి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, దొరవారిని సంతోషపెట్టడానికి నామీద వారిని దాడి చెయ్యొద్దని చెప్పండి. నేను ఒక్క అన్‌పార్లమెంటరీ పదం వాడకుండా కేవలం సబ్జెక్టుకే పరిమితమవుతున్నాను. రాష్ట్రవిభజన ఎలాంటి ఒడిదుడుకుల సందర్భంలో జరిగిందనేది మనకందరికీ తెలుసు. దాని గురించి ఇక్కడ చర్చ అవసరం లేదు. విభజన చట్టం యాక్ట్‌లో ఏమున్నదనేది నేను చదివి వినిపిస్తాను. ముఖ్యమంత్రి గారు 10వ షెడ్యూల్‌లో ఉన్న 1, 2 పాయింట్లను మాత్రమే చదివి వినిపించారు. దీంట్లో 6వ పాయింట్ ఉన్నది. "The power of the central generating stations will be allotted in such ratio to the State of Telangana and State of Andhra Pradesh based on the actual energy consumption of the last five years of the relevant Discoms in the respective successor State". అని ఉన్నది. దీని ప్రాతిపదికన విభజన జరగాల్సిన అవసరమున్నది. దీని తరువాత ప్రభుత్వమేదైతే వాటాలున్నాయని చెబుతున్నదో ఆ జి.ఓ.నెం.20 ప్రకారం ఏయే డిస్కంలకు ఎంతెంత విద్యుత్తు వినియోగం చేయడానికి అవకాశమున్నదనేది ఇక్కడ ఇచ్చారు. G.O.Ms.No.20 dt. 08.05.2014 అంటే గవర్నర్ గారి పాలనలో ఉన్న సందర్భంలో మే నెలలో ఈ జి.ఓను జారీ చేశారు. దీని రెఫరెన్స్ ఏమిటంటే G.O.Ms.No.53 Energy Department dt.28th April, 2008. 2008లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఉండేది. డిస్కంల విభజన ఎక్కడా లేదు. ట్రాన్స్‌కోలు, జెన్‌కోలు లేవు. చంద్రబాబు నాయుడు గారు దూరదృష్టితో విద్యుత్తు ఉత్పత్తి చేసేవాటిని సరఫరా చేసేవాటికి సమన్వయం చేయాలనే ఉద్దేశంతో విద్యుచ్ఛక్తి రంగంలో సరళీకృత విధానాలను తీసుకొచ్చి డిస్కంలను ఏర్పాటుచేసి అందరికీ బాధ్యత పెంచారు.

అంతే కాకుండా డిస్కంలను సూపర్‌వైజ్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది కూడా తెలుగుదేశం పార్టీ నాయకుడే అన్న సంగతి సభ్యులు గుర్తుపెట్టుకోవాలి. 2006-07లో విద్యుత్తు వినియోగంలో ఉన్న ప్రకారం,

2007-08లో ఇచ్చిన జి.ఓ ప్రకారం, 2006-07లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంత విద్యుత్తు వినియోగంలో ఉన్నదో ఆ ప్రకారమే విభజన చేశారు. 1999 నుంచి 2002 సంవత్సరం వరకు చంద్రబాబు నాయుడు గారు హైదరాబాదును ఒకమహా నగరంగా, అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేయడానికే నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేయడం జరిగింది.

2.00 మ. తెలంగాణాలో 20 లక్షలు పంపుసెట్లు వున్నాయి. వాటికి 9 గంటలు విద్యుత్తు నిరంతరంగా అంధించడం వల్ల సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో ఏది అయితే ఉత్పత్తి జరుగుతుందో దానితో తెలంగాణకు అత్యధికంగా వినియోగం చేయడం జరిగిందని. ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఆస్థులుగాని, అప్పులు గాని జనాభా ప్రాతిపదికపై విభజించారు. 2011 జనాభా ప్రాతిపదికపై 42 శాంతం తెలంగాణాకు, 58 శాతం అప్పులు గాని, ఆస్థులుగాని, పంచారు. విద్యుత్తును అట్లా చేయలేదు. విద్యుత్తు ప్రకారం తీసుకున్నారు. చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ తెలంగాణకు నిజంగా వ్యతిరేకం అయితే, రైతుల చావులు కోరుకోకుండా చట్టప్రకారం ఆస్థులు, అప్పులు ఎట్లా అయితే సంచారో ఆరకంగా, వాటాలు పంచాలని అడిగేవారు. 53.89 తెలంగాణకు విద్యుత్తు వాటా ఇస్తే, దానికి అబ్జెక్షన్ చెప్పకుండా చంద్రబాబునాయుడు ఆమోదించారు . తెలంగాణకు అధికంగా విద్యుత్ వచ్చేట్లు చేశారు. వాస్తవాలు చర్చించుకోవాలి.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ రెండు నిముషాల్లో కంక్లూడ్ చేయండి? సభ మళ్లీ సాయంత్రం సమావేశం కావాలి.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి:- తమరిని అడిగి సమయం తీసుకున్నాను.. దయచేసి, సంయమనం పాటించాలి. తెలంగాణా రైతుల సమస్య పట్టి లేకుంటె, వారి ఇష్టం . నేను ఏమి అనడానికి లేదు . SRLDC గురించి ముఖ్యమంత్రిగారిని అడుగుచున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- మధ్యాహ్నం కూడా చర్చ వుంది. నారెక్వెస్టు ఒకటే. ఈ సబ్జెక్టు వుంది. Government is prepared to comply answer the issue. We are more concerned than them. లంచ్‌కు పోవాలి. ఇంకా మిగిలింది సాయంత్రం చెప్పుకోవచ్చు. ఉపన్యాసాలు చెప్పితే కష్టం అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ :- ఆర్గుమెంట్స్ కాదు, straight గా చెప్పండి? రేవంత్‌రెడ్డి గారు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:- నేను సభను తప్పుదోవ పట్టించను. సంబంధిత అంశాలను మాత్రమే మాట్లాడాను. ముఖ్యమంత్రిగారు ఏది అయితే చెప్పారో, దానికి సంబంధించిన దాంట్లో, ప్రధానంగా మాపై ఆరోపణ చేయడం జరిగింది. సభలో రికార్డు సరిచేయాల్సిన బాధ్యత నా మీ వుంది.

శ్రీ కె.చంద్రశేఖరరావు:- తప్పుదోవ పట్టించారంటున్నారు. నేను ఎందుకు ఆరోపణ చేశాను. గుమ్మడికాయ దొంగ అంటె, భుజాలు తడుముకున్నట్లు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీద ఆరోపణ చేశాను. I stand by it. మీ మీద చేయలేదు.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఆ మాటకు కట్టుబడి వుండాలి. రికార్డులలో వుంటె, ముఖ్యమంత్రిగారు హుందాగా ఒప్పుకుంటే చాలు. నేను, చెప్పింది నిజం కాకుంటే , ముఖ్యమంత్రిగారు విధించే శిక్షకు సిద్ధంగా వున్నాను. అక్కడ ఏమో ఫ్యూజులు పీకుతారు, బస్సు యాత్రలకు పోతున్నారు. మొసలి కన్నీరుకారుస్తున్నారు. ఇది ఆరోపణ కాదా? ముఖ్యమంత్రిగారు ఎందుకు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు? అధికారం వారి దగ్గర వుంది ....

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖరరావు:- బస్సు యాత్రచేసినది వాస్తము కాదా? ఫ్యూజులు పీకింది వాస్తవంకాదా?

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి:- సంబంధిత శాఖలకు అధికారులను నియమించుకోలేని అసమర్థ ప్రభుత్వం వుంది. ప్రజల దగ్గరకు వెళ్లకపోతే, ఎవరి దగ్గరికి వెళ్లాలి? ఆరోపణలు, ప్రత్యారోపణలు వద్దు. వాస్తవాలను చర్చించుకుందాము అధ్యక్షా.

శ్రీ కె.చంద్రశేఖరరావు:- సంబంధిత శాఖకు అధికారులను నియమించుకోలేని అసమర్థ ప్రభుత్వం అంటున్నారు వీరు. అధ్యక్షా, 5నెలలు గడిచింది. దాదాపు 50 ఉత్తరాలు ప్రధాన మంత్రికి వ్రాశాను. వర్కుటు ఆర్డర్ అనే దాని కింద కేవలం 35-36 IAS అధికారులతో తెలంగాణా ప్రభుత్వం నడుస్తున్నది. నిజంగా చెప్పుతున్నాను. వారిని అభినందించాలి. ఒక్కో అధికారి 3,4,5 శాఖలను చూస్తున్నారు. కష్టమైన పని చేస్తున్నారు.. మొన్నకూడా , ఫ్ సెక్రెటరిగారు ఇప్పటికీ దాదాపు 15 సార్లు ఢిల్లీలో మీటింగులో పాల్గొని రెక్వెస్టు చేశారు.. వెయిటింగు చేస్తున్నాము. అది అసమర్థత కాదు. అధికారుల అలోకేషన్ జరుగుతున్నది. జాప్యం తప్ప వేరే కాదు. నాయొక్క ఆవేదన తప్పు, మీ యొక్క అవివేకం తప్పు, మా అసమర్థత కాదు.

(అంతరాయం)

J-11-7

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి:- ఈ డాక్యుమెంటును సభలో పెడతాను. ముఖ్యమంత్రిగారు చూడవచ్చు. అభ్యంతరంలేదు. సదరన్ రీజియన్ నుంచి వచ్చే వాటా గురించిన డాక్యుమెంటు ఇది. జూన్ 18 నుంచి నవంబరు ఫస్టు వరకు విద్యుత్తు రెండు రాష్ట్రాలలో ఎంత ఉత్పత్తి అయింది, రెండు రాష్ట్రాలకు ఎంత సరఫరా జరిగింది, వాటాకు సంబంధించి వివరాలు ఆ డాక్యుమెంటులో వున్నాయి. ఎవరు అయినా దానిని చూసుకోవచ్చు . ఇందులో బొగ్గు ద్వారా వచ్చే విద్యుత్తుకు సంబంధించి ఆంధ్రకు రావలసిన వాటా11,525 మిలియన్ యూనిట్లు. ఉత్పత్తి అయింది. దీంట్లో, తెలంగాణకు రావలసిన వాటా 5314 మిలియన్ యూనిట్లు అయితే , 5440 మిలియన్ యూనిట్లు తెలంగాణకు వచ్చింది. అంటె, 47.3 శాతం వాడుకున్నారు. తెలంగాణ 52.7 శాతం వాడుకున్నది. థర్మల్‌లో తెలంగాణకు తక్కువ వచ్చిన మాట వాస్తవం . 132 మిలియన్ యూనిట్లు తక్కువగా వచ్చింది. నీటి విద్యుత్తు ఉత్పత్తి అయ్యేదాంట్లో, అక్టోబరు వరకు టోటల్‌గా 3798 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి అయింది. అందులో ఆంధ్రప్రదేశ్‌లో 1571 మిలియన్ యూనిట్లు వాడుకున్నది. 41.4 శాతం. అదే విధంగా తెలంగాణ 2226 మిలియన్ యూనిట్లు వాడుకున్నది. అంటే, 58.6 శాతం అంటె, 180 మిలియన్ యూనిట్లు. తెలంగాణా రాష్ట్రం నీటి ద్వారా ఉత్పత్తి అయిన దాంట్లో, అదనంగా వాడుకున్నది. ఇది కాకుండా, సిజిఎస్, సెంట్రల్ పూల్‌లో ....

(అంతరాయం)

శ్రీ కె.చంద్రశేఖరరావు:- తెలంగాణా శాసనసభలో, చరిత్రలో ఇది ఒక బ్లాక్ డే. మాతృ భూమికి ద్రోహం చేస్తున్నారు. మీరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జస్టిఫై చేస్తున్నారా? సమర్థిస్తున్నారా? ఏమి ఆర్గ్యూ చేస్తున్నారు. ఏమి మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు:- మన ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్నప్పుడు, ఎన్నో సందర్భాలలో చూశాము. కార్గిల్ యుద్ధం జరిగింది. నేను ముస్లిమును, హిందువును, సిక్కును అని కాకుండా, అంతాఒకటి అయి పోరాడడం జరిగింది. ప్రక్క రాష్ట్రం తమిళనాడులో కావేరి జలవివాదం వచ్చినప్పుడు AIDMK, DMK, రజనీకాంత్‌గారు మొదలుకొని అందరు ఒకటై , రాష్ట్రం అంతా రోడ్ల మీద వచ్చి పోరాడిన సందర్భం చూశాము. మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటె, మన రాష్ట్రానికి అన్యాయం జరిగితే, మన రైతులు ఇబ్బంది పడుతూ వుంటె, రాష్ట్రపారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతూ వుంటె, ఒక్కటై పోరాడవలసింది పోయి, ప్రక్క రాష్ట్రం తరఫున మాట్లాడడం ఇంత కంటె దురదృష్టం మరొకటి వుండదు. గౌరవ సభ్యులను సవినయంగా కోరుతున్నాను. ఇది రాష్ట్ర ప్రభుత్వాలతో ముడివడి వున్న అంశం . ఇది పార్టీల మధ్య పోరాటం కాదు. వ్యక్తుల మధ్య పోరాటం కాదు. యావత్తు తెలంగాణా ప్రజల యొక్క న్యాయమైన సమస్య ఇది. ప్రజలు మకు ఎన్నుకుని సభకు పంపించారు. ప్రజల పక్షాన నిలబడాలి. ప్రక్క రాష్ట్రం నాయకుని పాట పాడుతామా? ఇది మంచిది కాదు. ఆనాడు తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు కూడా ప్రజలు ఈ విధంగానే అడిగారు. వారు పోరాడలేదు. మేము ఏమి అనుకున్నామంటె, అక్కడి ప్రాంత నాయకునికి బానిసలుగా వున్నారని అనుకున్నాము. రాష్ట్రవిభజన తరువాత కనీసం పునర్నిర్మాణంలో అయినా కలిసి వస్తారని ఆశించాము. రాష్ట్రం ఏర్పడిన తరువాత మార్పు వస్తుందని అనుకున్నాము. రాష్ట్రం ఏర్పాటు తరువాత కూడా ప్రక్క రాష్ట్ర నాయకుని కనుసన్నలలో మెలగుతూ, వారి ఎజెండాను అమలు చేసే విధంగా వుండడం చాలా దురదృష్టకరం, బాధాకరం. అన్యాయం జరుటగుతుంటే మీరు వ్యతిరేకించరు. సీలేరు మొదలగు మొత్తం కరెంటు అంతా తీసుకుంటె, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షెడ్యూలు చేయాలని గోదావరి బోర్డు చెప్పింది. రాష్ట్రం అంతా అడుగుతుంటె, మీరు మాట్లాడరు? హైదరాబాదులో గవర్నరు పాలన పడుతుంటె, మొత్తం రాష్ట్రం అంతా వ్యతిరేకిస్తున్నా, మీరు దానిని వ్యతిరేకించరు. శ్రీశైలం విద్యుత్తు ఉత్పత్తి ఆపండి, తెలంగాణ రైతుల పంటలు ఎండిపోనీ అని చంద్రబాబునాయుడు అడ్డు పడితే, రాష్ట్రం అంతా వ్యతిరేకిస్తున్నా, మీర వ్యతిరేకించరు. మా నాయకుడు గొప్పవాడు, చంద్రబాబు నాయుడు చేసే ప్రయత్నం చాలా గొప్పగా కనిపిస్తున్నది మీకు. కృష్ణపట్నంలో 4,5 లేదా 7,8 నెలలు దాటిన ట్రయల్ రన్ చేయడం లేదు. ఎందుకు ఇవ్వరని అడుగరు? చంద్రబాబు నాయుడును ప్రశ్నించాల్సింది పోయి, బస్సు యాత్ర పెట్టి ప్రజలను కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేశారు. మీరు కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా వున్నారు.. ఎందుకు తెలంగాణకు 54 శాతం వాటా ఇవ్వలేదు? కేంద్ర ప్రభుత్వాన్ని నిలదేసే ప్రయత్నం చేయలేదు? కిరణ్ కుమార్ రెడ్డిగారు ఇదే శాసనసభలో ఒక్క రూపాయి కూడా ఇవ్వను అని చెప్పినప్పుడు ఆరోజు కూడా మాట్లాడని పరిస్థితి. నేను ఒక్కటే కోరుచున్నాను. బేషజాలకు పోవడం లేదు. వేరే ఉద్దేశ్యంతో మాట్లాడడం లేదు. ఇక్కడి సొమ్ము తింటూ అక్కడి పాట పాడితే బాగుండదు. ప్రజలు గమనిస్తున్నారు. తిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టె ప్రయత్నం చేయకూడదు. బావిస సంకెళ్లు తీసివేయండి?

స్వతంత్రంగా పోరాడండి? తెలంగాణా బిడ్డలుగా వుండి మీ గొంతు వినిపించండి? తెలంగాణా సమాజానికి సహకరించండి? రాష్ట్ర ప్రజలను కాపాడడానికి ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలను, వాస్తవాలను మాట్లాడారు. సభముందు పెట్టారు. ఒక కుట్రతో వ్యవహరిస్తున్నారు. అందరు కలిసి పోరాడవలసిన సందర్భం ఇది ఇప్పటికైనా కలిసి రండి? అవసరమైన చర్చలు జరిపి, సూచనలు, సలహాలు వుంటె, చెప్పండి? ఇప్పటికే రెండున్నర గంటల సమయం ఇచ్చాము. ఇంకా, బిజెపి, ఇతరులు మాట్లాడాలి .

(అంతరాయం)

2.15 మ. మిమ్ములను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. వీళ్లనా మనం ఎన్నుకున్నదని సిగ్గుపడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః ప్రభుత్వం వైపు నుండి ఎంత రెచ్చగొట్టినా, దూషించినా దారి తప్పదలచుకోలేదు. తెలంగాణా రైతాంగానికి వాస్తవాలు తెలియాలి. ఈ రోజు తెలంగాణా రైతుల చావుకు అసమర్థ ప్రభుత్వం కారణం అయింది. ఆ కారణాన్ని ప్రక్క రాష్ట్రాల ముఖ్యమంత్రుల మీద నెట్టడం భావ్యం కాదు. సెంట్రల్ జనరేషన్ స్టేషన్ నుండి 12625 మిలియన్ యూనిట్సు ఉత్పత్తి అయితే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేసరికి 5821 మిలియన్ యూనిట్లు వస్తే తెలంగాణాకు 6804 మిలియన్ యూనిట్స్ వచ్చింది. ఇక్కడ కూడా 2000 మిలియన్ యూనిట్సు ఎక్కువ వచ్చింది. టోటల్‌గా ....

(అంతరాయం)

శ్రీ కె. చంద్ర శేఖర్ రావుః సమస్య ఏమిటో అందరికీ తెలుసు. పెద్దలు జానారెడ్డిగారు కూడా మాట్లాడారు. కాని వీరు ప్రక్క రాష్ట్రాన్ని సమర్థిస్తున్నారా? ప్రక్క రాష్ట్రాల గురించి ఎందుకు చెప్పడం?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః తప్పయితే తప్పని చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః వంద శాతం తప్పు. మిత్రుడు రేవంత్‌రెడ్డి మాట్లాడేది ఒక్క మాట కూడా కరెక్ట్ కాదు. ఇంత దుర్మార్గమా? ఇదెక్కడి పద్ధతి?

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః నాకు ఇచ్చిన సమయంలో నేను మాట్లాడిన సమయం ఎంత? వేరే వాళ్లు ఎంత సమయం మాట్లాడారో చూడండి. ఇదెక్కడి న్యాయం. మొత్తానికి 27948 మిలియన్ యూనిట్స్ టోటల్‌గా జనరేట్ అయితే తెలంగాణ కు 15108 మిలియన్ యూనిట్సు, ఆంధ్రప్రదేశ్‌కు 12839 మిలియన్ యూనిట్సు కేటాయించడం జరిగింది. అంటే తెలంగాణకు 2071 మిలియన్ యూనిట్సు ఎక్కువ వచ్చింది. 53.89 కాదు. తెలంగాణకు ఒక శాతం విద్యుత్‌ను అక్కడి నుండి తెచ్చుకుంది. ఈ ప్రభుత్వ అసమర్థతను చంద్రబాబుగారి మీద నెట్టి కాలయాపన చేస్తుంది. ఈ రకమైన పద్ధతి మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ః కంక్లూడ్ అన్న తరువాత స్పీచెస్ ఇస్తే ఎలా? ఒకరిద్దరితో సభ నడపడం అంటే బయటకు మంచి సంకేతాలు వెళ్లవు. సాయంకాలం మరల సెషన్ ఉంది. మీకు అప్పుడు సమయం వస్తుంది.

డా. కె. లక్ష్మణ్ః హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః నన్ను కంప్లీట్ చేయనివ్వండి. ....

వినే ఓపిక లేకపోతే ఎలా? ముఖ్యమంత్రిగారు శ్రీశైలంలో నీటి నిల్వలకు సంబంధించి చెబుతున్న విషయానికి సంబంధించి కారణం ఎవరు? ప్రభుత్వ సలహాదారు ఆర్. విద్యాసాగర్‌రావు గారు, జూపల్లి కృష్ణారావుగారు 2012లో హైకోర్టులో ఎమ్‌పి నెం. .361/2012 పిల్ వేశారు. వారిద్దరూ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. ఈ రోజు విద్యుత్ ఉత్పత్తి చేయకుండా 854 అడుగులలో నీటిని ఆపమని ఆర్. విద్యాసాగర్‌రావుగారు, జూపల్లి కృష్ణారావుగారు పిల్ వేయడం జరిగింది. వారు హైకోర్టుకు వెళ్లినందువల్ల ఈ సిగ్గులేని ప్రభుత్వంలో ఉన్న వారు మమ్ములను అంటారా? అదే విధంగా ....

MR.SPEAKER: The House is adjourned to meet again at 4.00 p.m. today.

(The House then adjourned at 2.24 p.m.)

4.00 సా.

(THE HOUSE RE-ASSEMBLED AT 4.00 PM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

సంతాప ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్: 3 సంతాప ప్రతిపాదనలు మన ముందున్నాయి.

సంతాప ప్రతిపాదన

సికింద్రాబాద్ కంటోన్మెంటు శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యురాలు శ్రీమతి వల్లూరి మంకమ్మ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీమతి వల్లూరి మంకమ్మ గారు 1969-1972, 1972-1978 లో సికింద్రాబాద్ కంటోన్మెంటు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు స్థానిక పేద ప్రజలకు ఇళ్ళ పట్టాలను ఇప్పించడం కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

వీరు 2014, ఆగస్టు 22వ తేదీన మరణించారు.

సంతాప ప్రతిపాదన

నల్గొండ జిల్లాలోని చిన్నకొండూరు శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ కొండవీటి గుర్నాథరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ కొండవీటి గుర్నాథరెడ్డి గారు 1962-1965 లో నల్గొండ జిల్లా చిన్నకొండూరు శాసన సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

వీరు 2014, ఆగస్టు 31వ తేదీన మరణించారు.

సంతాప ప్రతిపాదన

నిజామాబాదు శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ సతీష్ పవార్‌గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ సతీష్ పవార్ గారు 1994-1999 లో నిజామాబాద్ శాసన సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు సినిమా రంగములో నిర్మాతగా మరియు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేసారు. నిజామాబాద్ పట్టణంలో అనేక మంది పేద ప్రజలకు ఇళ్ళ పట్టాలు ఇప్పించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

వీరు 2014, అక్టోబర్ 10వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని కొద్ది సమయం పాటు మౌనం పాటిద్దాం.

(అనంతరం సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం (కొనసాగింపు)

రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి గురించి

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : సార్, ముఖ్యమైన సమస్యపై సభలో ఎలాబరేట్ డిస్కషన్ జరగడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈరోజు విద్యుత్ సమస్యపై మనం ఎంతసేపు మాట్లాడుకున్నా ఇంకా కొన్ని సమస్యలు మిగిలే ఉంటాయి. తెలుగుదేశం పార్టీ బేషజాలకు వెళ్లదలచుకోలేదు. గతంలో రకరకాల ఆలోచనలతో, విధానాలతో కొంత మంది సభ్యులు ముందుకు వచ్చినప్పుడు, ఇప్పుడు అవే అంశాలు తిరిగి మనకు ప్రతిబంధకమవుతున్నాయి. మిత్రులు వేసిన అఫిడవిట్‌ను నేను చదివి వినిపిస్తాను. The order of priority for use of river water was given in the following order. Drinking water and domestic water + power generation. పవర్ జనరేషన్ మూడువది. నేషనల్‌వాటర్ పాలసీ ప్రకారం విద్యుత్ ఉత్పత్తి చేయడం అనేది మూడవ ప్రాధాన్యత క్రమంలో ఉంది. కాబట్టి 2006లో జీఓ నెం. 69, జీఓ నెం. 103, జీఓ నెం. 3 ఇచ్చినవి కోట్ చేశారు. చంద్రబాబు నాయుడి గారిపై ఆరోపణ చేస్తే రాజకీయంగా ప్రయోజనం ఉండొచ్చు, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వొచ్చు. కాని సమస్య పరిష్కారం కాదు. మేము బేషజాలకు పోవడం లేదు. ఇంతకు ముందు మంత్రియ్యలు చెప్పారు. కావేరి జల వివాదంలో అందరూ ఒకటయ్యారని హరీష్‌రావు గారన్నారు. పులిచింతల ప్రాజెక్టు కట్టొద్దు, పులిచింతల ప్రాజెక్టులో నీళ్లు నింపొద్దని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు పోరాటం చేశారు. తెలంగాణాను ముంచి, ఆంధ్రాకు నీళ్లు ఇస్తున్నారని పోరాటం చేశారు. అదే విధంగా కృష్ణా జిల్లాకు సంబంధించిన లగడపాటి రాజగోపాల్, దేవినేని నెహ్రూ గార్లు పులిచింతల కట్టాల్సిందే, కృష్ణా డెల్టాకు నీళ్లు ఇవ్వాల్సిందే అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నవాళ్లు, అక్కడిచ్చిన అధికారుల సమాచారం మేరకు, ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడడానికి ప్రయత్నం చేస్తుండొచ్చు. వాళ్లకు వచ్చిన సమాచారం కాని, వాళ్లవాదన వాస్తవమని, అవాస్తమని తేల్చవలసింది ఎవరు? తెలంగాణా ముఖ్యమంత్రి గారు మా సహకారం తీసుకుంటే మేము కచ్చితంగా సహకరిస్తాం. తెలంగాణా హక్కులను కాపాడడానికి నూటికి నూరు శాతం మేము సహకరిస్తాం. రెండు రాష్ట్రాల మధ్యన విద్యుత్ వివాదం తలెత్తింది. దీనిని కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి గారు పరిష్కరించాలి. ఆయన అపాయింట్ చేసిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ దగ్గర శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ఫైల్ పెండింగ్‌లో ఉంది. మాథూర్

గారి దగ్గర ఫైల్ ఉంది. ఇరు రాష్ట్రాల మధ్య సమస్య వచ్చినప్పుడు ఏ రాష్ట్రప్రజలు ఆ రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహిస్తారు. ఏ రాష్ట్రనాయకులు ఆ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడటం కోసం పోరాటం చేస్తారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణా రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడటం కోసం పోరాటం చేస్తుంది. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల మధ్య సమస్య వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలి. మనకు న్యాయస్థానాలున్నాయి. ఈ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. చంద్రశేఖర రావు : సార్, మిత్రులు రేవంత్‌రెడ్డి గారు తమ సుదీర్ఘ ప్రసంగంలో కొన్ని విషయాలను చెప్పడం జరిగింది. దాంట్లో 2-3 విషయాలు out of context మెన్షన్ చేశారు. మిలియన్ యూనిట్లు అని కోట్ చేస్తూ తెలంగాణాకి ఇంత వచ్చింది, ఆంధ్రాకి ఇంత వచ్చింది అని చెప్పారు. మిత్రులు ఒక విషయాన్ని విస్మరించారు. సీలేరు కాంప్లెక్స్ అధ్యక్షా. అప్పర్ సీలేరు, లోయర్ సీలేరు, డొంకరాయ కలిపి 725 మె.వా విద్యుత్‌ను ప్రొడ్యూస్ చేసే దానిని మనం సీలేరు కాంప్లెక్స్ అని పిలుస్తాము. అక్కడ 725 మె.వా విద్యుత్ ఉత్పత్తయ్యే సామర్థ్యం ఉంది. దాని పూర్తి స్థాయి సామర్థ్యం వర్షాలు పడినప్పుడు ఉంటుంది. ఇప్పుడు 390 మె.వా విద్యుత్ ఉత్పత్తవుతుంది. విద్యుత్ అధికారులు ల్యాప్‌టాప్ పట్టుకొని కూర్చున్నారు. అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ చెయ్యడం లేదు. కృష్ణపట్నంలో వస్తున్న పవర్ 500 మె.వా ఇప్పుడు ప్రొడ్యూస్ అవుతుంది. ఆన్‌లైన్‌లో డీటెయిల్స్ ఉన్నాయి. ఇది మా కవిత్వం కాదు. అది కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ చేయడం లేదు. అందువల్ల రేవంత్‌రెడ్డి గారు చెబుతున్న ఫిగర్స్ కనబడుతున్నాయి. అది ఒక కారణం. జూన్ నుండి ఇప్పటివరకూ తెలంగాణా ప్రభుత్వం 4889 మె.వా పవర్‌ను పర్చేస్ చేసింది, at the cost of 2572 crores. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఖర్చుపెట్టింది. ఇది అఫీషియల్ రికార్డ్. ఇంతముందు రేవంత్‌రెడ్డి గారు చెప్పిన దాంట్లో ఈ కరెంట్‌ని కూడా కలిపి చెప్పారు. అందువల్ల వారు చెప్పిన ప్రకారం ఎక్కువ కనబడుతుంది. వారు కాపీని మీకు పంపిస్తామన్నారు. తమరికి పంపమనండి. వారు చెప్పిన ఫిగర్స్ గురించి మేము హౌస్ అడ్జర్న్ అయిన తరువాత వెతికాము. అవి ఎక్కడా అందుబాటులో లేవు. పబ్లిక్ డొమెయిన్‌లో ఉందని వారు చెప్పారు. వారు తమ టేబుల్ మీద పెడితే సభ్యులందరూ చూస్తారు. అన్ని విషయాలు బయటకి వస్తాయి. దానితో తేలిపోతుంది. వారు ఇంకొక విషయాన్ని కోట్ చేశారు. జూపల్లి కృష్ణారావు గారు, విద్యాసాగర్ రావు గార్లు రిట్ పిటీషన్ వేశారన్నారు, వేశారు. ఏప్రిల్, మే నెలల్లో నారు మళ్లు పోసుకోవాలని దాని కాంటెక్స్. దాని పై వెదిరె వెంకట్‌రెడ్డి గారు అదే విధంగా గోపాల కృష్ణగారు, నల్గొండ జిల్లాకు సంబంధించిన రైతాంగం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. నాగార్జునసాగర్ నుంచి రిలీజ్ చేయడానికి లేదు, 510 కంటే బిలో వెళ్లడానికి లేదని కోర్టు గవర్నమెంట్‌ని ఆదేశించింది.

4.15 సా. అధ్యక్షా, కొల్హాపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలోని అనేక ప్రాంతాలకు త్రాగునీరు కూడా రాదేమో అని జూపల్లి క్రిష్ణరావుగారు, విద్యాసాగర్ రావు గారు నీటి మట్టం 834 అడుగుల కన్నా తగ్గకూడదని పిటిషన్ వేసిన మాట వాస్తవమే. మహబూబ్‌నగర్ బిడ్డగా, తెలంగాణా బిడ్డగా జూపల్లి క్రిష్ణరావుగారు నీటి మట్టం 834 అడుగుల కన్నా తగ్గకూడదని పిటిషన్ వేసిన మాట వాస్తవమే. ఇందులో డౌట్ లేదు. వారికి విద్యాసాగర్ గారు సహకరించిన మాట కూడా నిజమే. దాని మీద కోర్టు స్టే ఇచ్చినమాట కూడా నిజమే. ఈ విధంగా అవుట్ ఆఫ్ కాంటెక్స్ట్ మాటలు మాట్లడం కరెక్ట్ కాదు. వారు కోర్టుకు పోయిన సందర్భం ఏమనగా తెలంగాణా ప్రజల, రైతుల ప్రయోజనాలు కాపాడటానికి, మంచినీటి ప్రయోజనాలు కాపాడటానికి ఆ రోజు పిటిషన్ వేసిన మాట నిజమే. ఆ రోజు కోర్టు నాగార్జున సాగర్ విషయమై స్టే ఇచ్చింది. ఒక్క జూపల్లి క్రిష్ణరావుగారే కాక, డా. గోపాలకృష్ణ, వీరవెంకటరెడ్డిగారు, నల్లగొండ జిల్లా రైతాంగం కూడా నాగార్జునసాగర్ విషయమై కోర్టుకు వెళ్లారు. శ్రీశైలంకు నీటి విషయంలో కూడా వీరు పోయారు. దయచేసి ఇలా దీనిని తిమ్మిని బమ్మిని చేసి చెప్పడం కరెక్ట్ కాదు. రేవంత్ రెడ్డి గారు చెప్పినట్లుగా వారు రైతుల ప్రయోజనాల కోసం మాతో కలిసివస్తామని చెప్పినందుకు ధన్యవాదములు, రాష్ట్రప్రయోజనాలకు కూడా కలిసివస్తామని చెప్పారు, దీనికి తప్పకుండా అందరు కూడా అభినందిస్తారు, ప్రజలందరూ కూడా అభినందిస్తారు, మేము కూడా వెల్‌కం చేస్తాము. మేము వారిని గౌరవిస్తాము. మేము కోరుకునేది ఏమనగా ఒక్క విషయం సభ్యులు గుర్తుపెట్టుకోవడం మంచిది, నేను ఇక్కడ చెప్పిందంత 100శాతం నిజం, నాకు అబద్ధాలు చెప్పే కర్మ పట్టలేదు.

ఈ రోజు తెలంగాణకైన, ఆంధ్రాకైన ఫర్మ్‌గా వచ్చే విద్యుచ్ఛక్తి కేవలం సుమారు 9500 మెగవాట్లు మాత్రమే. ఆంధ్రప్రదేశ్ వాళ్లకు కూడా విద్యుత్ కొరత ఉన్నది, అక్కడ గొప్పగా ఏమీ లేదు, ఒట్టిగా మాటలు చెప్పడం వేరు, వారు కూడా విద్యుత్‌ను విపరీతంగా కొంటున్నారు, మనం కూడా కొంటున్నాము, రెండు రాష్ట్రాలు కూడా ఇబ్బందుల్లో ఉన్నాయి. మనం కష్టాలను అధిగమించాలనే విషయమై నేను చంద్రబాబు నాయుడు గారిని, ఆ ప్రభుత్వాన్ని మేము కష్టాల్లో ఉన్నాం, నిన్న గాక మొన్న మనం విడిపోయాము, మానవత్వంతో

ప్రవర్తించమని కోరుతున్నాను. కొన్ని విషయాలు చెప్పుకోము, డంభాచారం కొట్టుకోము. అలా చెప్పుకోవడం కొందరికి ఇష్టం ఉండదు. 7 మండలాలను చాలా క్రూరంగా, కర్కశంగా, అప్రజాస్వామికంగా లాగేసుకున్నారు, నేను ఆ సబ్జెక్ట్‌కు పోవాలనుకోవడం లేదు. ఈ రోజు వరకూ ఆ ఏడు మండలాలకు తెలంగాణా ప్రభుత్వమే విద్యుత్‌ను సప్లై చేస్తున్నది. మేము ఆ ఏడు మండలాలకు పవర్ సప్లై కట్ చేయవచ్చు. కానీ, మేము మానవత్వంతో ఈ రోజు వరకు కూడా పవర్ కట్ చేయకుండా సప్లై చేసున్నాము.

నిన్నగాక మొన్న ఆంధ్రలో తుఫాన్ వస్తే 1100 కిలోమీటర్ల కండక్టర్స్, 856 ట్రాన్స్‌ఫార్మర్స్, ఎక్కడ ఉంటే అక్కడ నుండి, జిల్లాల్లోని రోలింగ్ స్టాక్ నుంచి కూడా తెప్పించి మానవత్వంతో అక్కడికి పంపించాం. దాని ప్రకారమే మేము అడిగాము, "ఇరుగు పొరుగు రాష్ట్రాల వారం కలిసిమెలిసి పనిచేసుకొని రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని మేము రిక్వెస్ట్ చేశాం". మాకు భేషజాలు లేవు. ఇంతకు ముందు పెద్దలు జానారెడ్డి గారు చెప్పినప్పుడు కూడా తమరికి ఈ విషయాన్ని మనవి చేశాను. రాజ్‌భవన్‌లో గవర్నర్ గారిని కలిసినప్పుడు నేను ఇనిషియేషన్ తీసుకొని చంద్రబాబు నాయుడు గారితో కమల్‌నాథన్, ప్రత్యూష్‌సిన్హా వాళ్ల కమిటీలో ఉన్న వారు కూడా ఐఏఎస్ అధికారులే, మీ ముఖ్య కార్యదర్శి, మా ముఖ్యకార్యదర్శి రాజీవ్ శర్మ కంటే వారేమైనా గొప్పవారా? వారేమైనా ఆకాశం నుంచి వచ్చిన్రా? వారు కూడా అధికారులే, మనోళ్లు మాట్లాడుకొని మనం చేసుకుందామని, ఎందుకీ రాద్ధాంతం అని నేనే ఆఫర్‌జేసిన, మాకు తీరిక కూడా లేదు, పంచాయతి పెట్టుకునే అవసరం కూడా మాకు లేదు.

మిత్రులు రేవంత్ రెడ్డి వారు మాతో కలిసివస్తామని చెప్పారు, వారు ఇంకా ఏమైనా సూచనలు ఇస్తే హుందాగా స్వీకరిస్తాం, డెఫినెట్‌గా వారు చెప్పింది టేకప్ చేస్తాము. రాష్ట్ర ప్రయోజనాల కొరకు అందరం కలిసి పోట్లాడుదాం, మీరూ భాగస్వాములు కాండి, These are all facts. Nothing is hidden. ప్రతి దానికి రికార్డ్ ఉన్నది, ప్రతిదానికి పిటిషన్స్ ఉన్నాయి. ప్రత్యూష్ సిన్హా రిపోర్ట్ కూడా ఉన్నది. టైమ్ తీసుకోవాలనుకోవడం లేదు. ఇదే చంద్రబాబు నాయుడు గారు 2008లో కోర్టులో వేసిన పిటిషన్ ఉన్నది. గవర్నమెంట్ ఎంతకైనా పోవచ్చు, ఇది అసలు అర్థం లేని వాదన, ఈ లెవల్‌కు ఉండాలని అనకూడదని చంద్రబాబు నాయుడు హైకోర్టులో వాదించారు, ఆ విషయం కూడా నా దగ్గర ఉన్నది. తమరికి కావాలంటే పంపిస్తాను, సభ్యులకు కూడా ఇస్తాను. ఇవన్నీ కూడా సమయ సందర్భాలకు అనుగుణంగా ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను బట్టి ఉంటాయి. నా రిక్వెస్ట్ ఏమనగా జి.ఓ.నెం.69లో చాలా విషయాలున్నాయి. నాగార్జునసాగర్ నీళ్లున్నాయి, మద్రాస్ మొదలైనవి ఉన్నాయి. నేను అనేది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు వారి ఇష్టమున్నట్లు చేసుకున్నారు, అదంతా గతించిన గతం, తొవ్వుకున్నా లాభం లేదు, నేను ఎందుకు చెప్పానంటే సభ్యుల బెనిఫిట్ కోసం, వారసత్వంగా, చారిత్రకంగా తెలంగాణకు ఏమి వచ్చిందో అది చెప్పాను. మాట్లాడే మాటలు నిర్మాణాత్మకంగా ఉండాలి. సలహాలు ఇవ్వండి, లాసెస్ ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటాం. ఇంతకుముందు చంద్రబాబు నాయుడు గారు, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ఏలి చందమామను తెచ్చిపెట్టినట్లు, ఏకదమ్ కెసిఆర్ వచ్చి దానిని మాయం చేసినట్లు, కృష్ణసి భోంజేసినట్టు, కరెంటు పుష్కలంగా ఉన్నట్లు ఇదేమి అన్యాయం, ఇవేమి ఆరోపణలు.

50 సంవత్సరాలలో సాధ్యం కానిది కేవలం 5 నెలల్లో సాధ్యం చేసేందుకు అల్లాఉద్దీన్ అద్భుత దీపం ఏమైనా తెకపోయినమా? కోర్కెలు ఉండాలి. కానీ, గొంతెమ్మ కోరికలు ఉండొద్దు. ఈ రోజు ఉదయం మేము విద్యుత్ విషయంలో చెప్పిన దాని గురించి జానారెడ్డి గారు మాట్లాడుతూ మీరు అలా చేస్తే ఒక విచిత్రమని చెప్పారు. "మూడు పూర్తి సంవత్సరాలు గడిచిన తరువాత 24గంటలపాటు రైతంగానికి కరెంట్ సప్లై చేసే బాధ్యత నాది" అని ఖచ్చితంగా ఈరోజు మరల కూడా శాసనసభ పూర్వకంగా చెబుతున్నాను. We are here. వంద శాతం రాత్రింబవళ్లు కష్టపడ్డం, పనిచేసి చూపిస్తాం, మాటను నిలబెట్టుకుంటాం. మొదలు హౌస్ ప్రొసీడింగ్స్ జరగాలి, ఇతర సబ్జెక్టులపై కూడా చర్చించాలి.

(అంతరాయం)

MR. SPEAKER: Revanth Reddy garu, you have taken sufficient time.

SRI A. REVANTH REDDY: Sir, I am not raising any question. I am going to conclude. I will conclude in single sentence.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మణ్‌గారు మీరు దయచేసి కంటిన్యూ చేయండి. (తెలుగుదేశం సభ్యులను ఉద్దేశించి మీకు ఇస్తామని చెప్పిన సమయం కంటే అధిక సమయం ఇచ్చాము.)

SRI A. REVANTH REDDY: Only one minute. Within one minute I will conclude.

MR. SPEAKER: Lakshman garu, please speak.

డా కె.లక్ష్మణ్ః అధ్యక్షా, తెలుగుదేశం సభ్యులను కూర్చోమని చెప్పండి సార్. What is this? Sir, you have to protect our rights.

మిస్టర్ స్పీకర్ : లక్ష్మణ్ గారు మీరు తెలుగుదేశం సభ్యులు మాట్లాడే సమయంలో కూర్చొని ఉన్నారు. కానీ, వారు మీకు సహకరించడం లేదు.

శ్రీ ఈ. దయాకర్ రావు (మైక్ లేకుండా)ః అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి, ఒకే ఒక్కమాట చెబుతాను, సిఎమ్ గారు మధ్యలో మైక్ తీసుకున్నారు.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి (మైక్ లేకుండా)ః అధ్యక్షా, ఒకే ఒక్కమాట చెబుతాను, సజెషన్స్ చెబుతాం, మాట్లాడే అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. చంద్రశే ఖర్ రావుః అధ్యక్షా, కొద్దిసేపట్లనే తరువాతి మీట్ కూడా పవర్, రైతులకు సంబంధించిన కష్టాలు, రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన విషయాల గురించే ఉంటుంది. అప్పుడు ఈ విషయం గురించి చర్చించవచ్చు. లక్ష్మ ణ్ గారు ఇప్పటికే 5సార్లు లేచి కూర్చున్నారు, మినిట్ టు మినిట్ ఇది కరెక్ట్ కాదు గదా. I answered Revanth Reddy fully.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మ ణ్ గారు సమయం ఇచ్చాము మాట్లాడండి.

డా కె. లక్ష్మణ్ః అధ్యక్షా, మేము మాట్లాడే సమయంలోనే తెలుగుదేశం సభ్యులు లేచి మట్లాడుతున్నారు. వారిని కూర్చోమని చెప్పండి సార్. సభను ఆర్డర్‌లో పెట్టండి.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మణ్ గారు మీరు వారు మాట్లాడే సమయంలో కూర్చోని ఉన్నారు. కానీ, వారు మధ్యలో లేచిమాట్లాడుతున్నారు.

శ్రీ ఈ. దయాకర్ రావు (మైక్ లేకుండా)ః రేవంత్ గారు మాట్లాడుతుంటే మధ్యలో సిఎమ్ గారు లేస్తే వారికి మైక్ ఇచ్చారు.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి (మైక్ లేకుండా)ః అధ్యక్షా, బిలో వన్ మినిట్, మాట్లాడే అవకాశం ఇవ్వండి, మీరు టైమ్ చూడండి సార్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః లక్ష్మ ణ్ గారూ ఒక్క నిమిషం ఆగండి.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, ప్రతిసారీ ఈ విధంగా గొంతు చించుకుంటేనే మైక్ ఇస్తానంటే ఎలా సార్, మా పద్ధతి కూడా మారుతది, వాట్ ఈజ్ దిస్? స్పీకర్‌గా యు హావ్ టు ప్రొటెక్ట్ అవర్ రైట్.

(అంతరాయం)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మూడు సంవత్సరాలలో 21,000మెగావాట్ల విద్యుత్‌ని తెస్తామన్నారు. 21,000 మెగావాట్లు కాదు అదనంగా 15,000 మెగావాట్లు తెచ్చిన వారికి ఇదే శాసనసభలో, అదే కుర్చీలో ముఖ్యమంత్రిగారికి పాలాభిషేకం చేస్తాను. ఒకవేళవారు మూడు సంవత్సరాలలో అలా తీసుకరాకపోతే సభకు వారు క్షమాపణ చెప్పాలి.

శ్రీ కె. చంద్రశే ఖర్ రావుః అధ్యక్షా, మొత్తం మేము ప్రోగ్రామ్ చేసుకున్నది 21,000 మెగావాట్లు కాదు 24,000 మెగావాట్లు. 21,000 మెగావాట్లకి ఒక అవగాహన వచ్చింది. నేను చెప్పేది ఏమనగా, ఉదయం చెప్పిన, నిన్న చెప్పిన, బయట కూడా చెప్పిన on completion of two to three years రెప్పపాటు సమయం కూడా కరెంటు పోకుండా కరెంట్ సప్లై చేస్తామని చెప్పినం, చేసి చూపిస్తాం .

MR. SPEAKER: No comments please.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరికి సంబంధించిన ప్రధానమైన కరెంట్ సమస్య గురించి సి. ఎమ్ గారుచాలా విషయాలను ప్రస్తావిస్తూ లాంగ్ టర్మ్ ప్రణాళికల గురించి మాట్లాడారు. 3సంవత్సరములు గడిచినరైతులకు, ప్రజలకు పూర్తి సమయం కూడా విద్యుత్‌ను అందిస్తామని చెప్పారు. భారతీయ జనతా పార్టీ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు రావాల్సిన విద్యుత్ వాటా కానీ, ఇతోధికంగా కేంద్రం నుంచి వచ్చే సహాయంలో కూడా మేము తెలంగాణా ప్రజల పక్షాన, ప్రభుత్వం తీసుకునే చర్యలకు అనుగుణంగా బిజెపి పార్టీ ఎల్లప్పుడు మద్ధతిస్తుంది.

నూతనంగా ఏర్పడిన తెలంగాణాలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత వలన ఇప్పటివరకు దాదాపు 350 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది పెద్ద ఎత్తున ఆందోళనకు గురిచేస్తోంది. తెలంగాణాలో డిమాండ్, సప్లై విషయంలో చాలా వ్యత్యాసం ఉన్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా సప్లై కన్నా 30శాతము అధిక డిమాండ్ మన తెలంగాణరాష్ట్రంలో ఉంది. ఉన్నపళంగా డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సప్లై చేయలేకపోవడం, ప్రభుత్వం మధ్యస్తంగా తీసుకుంటున్న చర్యల వలన ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం వైపు నుంచి సరైన ముందస్తు సమాచారం రైతులకు లేకపోవడం, ప్రభుత్వానికి ముందుస్తు ప్రణాళిక లేకపోవడం వలన వారు అప్పులు చేసి పంట పండించాలని ప్రయత్నం చేస్తే, ఆ అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక, వర్షాభావ పరిస్థితుల వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు

దాదాపు 19లక్షల మంది రైతులు పంపుసెట్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు రబి సీజన్‌లో వరి పంట వేయకూడదని, పంట మార్పిడి చేయలని చేసిన ప్రకటనను పేపర్‌లో మనందరం కూడా చూడటం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే 350 మంది రైతులు చనిపోయే వారు కాదు. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం, రైతులకు రుణ మాఫీని సకాలంలో ఇవ్వకపోవడం వారిలో సరైన ఆత్మస్థైర్యాన్ని కలిగించకపోవడం మొదలైన చర్యల వలన దాదాపు 350 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. లాంగ్‌టర్మ్ ప్లాన్స్ ద్వారా, వివిధసంస్థల ద్వారా, కేంద్రం ద్వారా 3 సంవత్సరముల తరువాత 21,000 మెగావాట్ల విద్యుత్ వస్తుందని చెబుతున్నారు. ఈ రోజు మన డిమాండ్ దాదాపుగా 160 మిలియన్ యూనిట్లు ఉండగా 130-140 మాత్రమే సప్లై చేస్తున్నాము. ఈ లోటును భర్తీ చేయాలి. ఈ రోజు దాదాపు 50లక్షల ఎకరాల భూమి పంపుసెట్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసే పరిస్థితి తెలంగాణలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు ముఖ్యమంత్రి గారు తానే స్వయంగా కేంద్ర విద్యుత్ శాఖా మంత్రిగారిని కలవడం జరిగిందని చెప్పారు.

4.30 సా. నేను స్వయంగా కేంద్ర మంత్రి గారిని కలిశాను. కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌గారు వెంటనే నీరజా మాథుర్ కమిటీని వేయడం జరిగింది. సంబంధిత కమిటీ కూడా చాలా స్పష్టంగా పిపిఏలను ఏకపక్షంగా రద్దు చేయడం కరెక్ట్ కాదని చెప్పింది. కాబట్టి ఒప్పందాల ప్రకారం అవన్నీ అమలు జరగాలని మేం కోరుతున్నాం. ముఖ్యమంత్రి గారు చెప్పిన దానికి అంతకు ముందు సభ్యుడు మాట్లాడిన దానికి వ్యత్యాసమున్నది. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గారిని, NTPC ఛైర్మన్‌ను కలిశాను వారు 4000 మెగావాట్ల విద్యుదుత్పత్తి పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అదే విధంగా 6000 మెగావాట్లు బిహెచ్‌ఇఎల్ సంస్థ ద్వారా, అదే రకంగా ఛత్తీస్‌ఘడ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేసుకోవడానికి ఒప్పందం చేసుకున్నామని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన రెండు రాష్ట్రాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర బిందువుగా ఉంటూ ఎటువంటి ఉల్లంఘనలు జరిగినా ఇరువురికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా కమిటీల ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఇటువంటి సందర్భంలో NDA ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదనే విమర్శనాత్మకమైన వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి గారి మాటలకు విరుద్ధంగా స్టేట్‌మెంటు ఉన్నదనే విషయాన్ని వారు గమనించాలి.

వాస్తవానికి విద్యుత్ అంశం రాష్ట్ర పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర విభజన జరిగింది కాబట్టి రాష్ట్రవిభజనలో తెలంగాణలో ఉన్న విద్యుత్ లోటును భర్తీ చేయడానికి ఏ మేరకైతే ఒప్పందం జరిగిందో దానిని అమలు చేయాలని కోరుకునే విషయంలో మాకు రెండవ ఆలోచన లేదు. షార్ట్ టర్మ్ ప్లాంట్ల గురించి ప్రభుత్వాన్ని స్పష్టంగా అడగదల్చుకున్నాను. త్వరలో రబీ సీజన్ వస్తున్నది కాబట్టి విద్యుత్ సరఫరా పరిస్థితులు ఏ రకంగా ఉన్నాయి, ఎంత విద్యుత్తును వ్యవసాయానికి ఇవ్వగల్గుతాం, మిగతా రంగాలకు ఏ రకంగా సరఫరా చేయగల్గుతామనేది ఒక స్పష్టమైన అవగాహన కల్పిస్తే బాగుంటుంది. ప్రభుత్వ చర్యల వల్ల ఇబ్బంది పడేది తెలంగాణ రాష్ట్రప్రజలు, తెలంగాణ రైతాంగం అనేది మనం గుర్తుపెట్టుకోవాలి.

ఎలక్ట్రికల్ పవర్, పొలిటికల్ పవర్ రెండూ మిక్సప్ చేస్తే జరిగే నష్టం తెలంగాణ ప్రజలకే. కాబట్టి మనకు రావలసిన విద్యుత్తు వాటాను సాధించుకోవడానికి ప్రయత్నం చేయాలి కానీ రాజకీయ కోణంలో ఆలోచించి ద్వేషించి, దూషిస్తే మనకు జరిగేది, ఒరిగేది ఏమీ లేదు. చివరికి నష్టపోయేది తెలంగాణ ప్రజలు మరియు తెలంగాణ రైతులే. అందువల్ల మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తును రాబట్టుకోవడానికి స్వతహాగా కూడా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవడానికి హైడల్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకోవాలి. ప్రధానంగా హైడల్‌కి సంబంధించి జూరాలలో 234 మెగావాట్లలో ఇప్పటికే 118 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లుగా, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌లో 900 మెగావాట్లకు 1,307 మిలియన్ యూనిట్లు, నాగార్జునసాగర్‌లో 815 మెగావాట్లలో 873 యూనిట్లు ఉత్పత్తి చేయడం జరిగింది. ఈ రకంగా మొత్తం తెలంగాణ రాష్ట్రం జెన్‌కో ద్వారా 2,298 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసినట్లైతే, అదే విధంగా శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు ద్వారా 854 అడుగుల వరకు విద్యుత్ ఉత్పత్తి కోసం రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇందులో ఏ మేరకు వ్యవసాయానికి సంబంధించిన రైతులకు కేటాయించడం జరిగిందనేది చెప్పాలి. ఉత్పత్తి చేసిన ప్రతి మిలియన్ యూనిట్ రైతులకు దోహదపడే విధంగా గత మూడు నాలుగు మాసాల నుంచి అటువంటి చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను. విద్యుత్తుకు సంబంధించి మనకున్న సమాచారం మేరకు హైదరాబాదులో ట్రాన్స్‌మిషన్ లాస్ ఏ మేరకు జరుగుతున్నది ప్రభుత్వం చెప్పాలి. హైదరాబాదు సౌత్ జోన్‌లో 538 మెగావాట్లు రోజుకు సరఫరా చేస్తుంటే 289 మెగావాట్ల రెవెన్యూ మాత్రమే వస్తున్నది. నిజంగా ఇది వ్యవసాయానికి

ఉపయోగపడి ఉంటే రైతు ఆత్మహత్యలు ఇంత పెద్దఎత్తున ఉండేవి కావు. కాబట్టి రాజకీయ కోణంలో కాకుండా రాష్ట్రప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40,000 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. ఏ మేరకు వీటి రిపేర్లు కాని మార్పిడి కాని గత నాలుగు మాసాలలో ప్రభుత్వం చేపట్టిందనేది చెప్పాలి?

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి రెగ్యులర్ చర్చ ఉన్నది. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు విభజన చట్టం ప్రకారంగా ఇవ్వాల్సిన 54 శాతం ఇవ్వడం లేదనే అంశం మీద చర్చ జరుగుతున్నది కాబట్టి దాని మీద సూచనలు, సలహాలు చెబితే తీర్మానం చేసుకున్న తరువాత విద్యుత్తు, రైతుల ఆత్మహత్యల అంశం గురించి మాట్లాడుకోవచ్చు.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, చర్చ అంతవరకే పరిమితమై ఉంటే అంతవరకే మనం మాట్లాడేవాళ్లం. సభ్యుడు చర్చ మొదలుపెట్టడమే NDA ప్రభుత్వం వివక్ష చూపిందని చెప్పారు. ముఖ్యమంత్రిగారేమో కేంద్ర ప్రభుత్వమిచ్చిన సహకారానికి స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ అనేక సందర్భాలలో మా పార్టీ సభ్యులు కూడా ప్రధానమంత్రి గారిని కలవాలని చెప్పారు. మేం తప్పకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కలుస్తాము. అదృష్టవశాత్తు మన తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయ గారు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు కాబట్టి ఈ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. మీరు కూడా ఆ విధమైన ఆలోచనతో వెళ్లండి తప్ప వారిని ధూషించి, ద్వేషిస్తే నష్టపోయేది మనమే. మనకు రావలసిన నిధులను రాబట్టుకునే ప్రయత్నం చేయాలి.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన పాపాలు, తప్పిదాలు మనకు వారసత్వంగా వచ్చాయని అన్నారు. గత ప్రభుత్వంలో టి.ఆర్.ఎస్ పార్టీ భాగస్వామిగా ఉన్నప్పుడు రైతులకు విద్యుచ్ఛక్తి విషయంలో జరిగిన నష్టం గురించి ఒకసారి మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఆరోజు 854 అడుగులకు ఈ ప్రభుత్వం శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం చేపట్టిందో దాంట్లో అంతర్భాగంగా ప్రస్తుత ప్రభుత్వం అందులో భాగస్వామి కాదా అని అడుగుతున్నాను. కాబట్టి మనకు తోచిన విధంగా సమయాన్ని బట్టి మాట్లాడుకుంటే సరిపోదు. చేసిన దాంట్లో తప్పిదాలుంటే వాటిని సరిదిద్దుకొని ముందుకెళ్లే ప్రయత్నం చేయాలి తప్ప జరిగిన తప్పిదాలను సాకుగా తీసుకొనే ప్రయత్నం చేయొద్దు. ప్రజలు టి.ఆర్.ఎస్‌ను నమ్మి అధికారంలోకి తీసుకొచ్చారు. మనం బంగారు తెలంగాణ కోసం అడుగులు వేయాలనుకునే సందర్భంలో తొలి అడుగులోనే తప్పటడుగులు పడుతున్నాయి కాబట్టి సరిదిద్దుకోవలసిన అవసరమున్నది. రాష్ట్రంలో విద్యుత్తు కొరత వలన చిన్న చిన్న పరిశ్రమలు చాలా మూతపడుతున్నాయి. కాబట్టి విద్యుత్ గురించి దృష్టిసారించాలి. విద్యుత్ శాఖ గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర ఉన్నది. వారి దగ్గర అనేక శాఖలు ఉన్నందున ఈ శాఖ మీద ఎక్కువ సమయం కేటాయించలేకపోవచ్చు. కాబట్టి ఎవరైనా సరే ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా మనకు రావలసిన వాటా రాబట్టుకోవడానికి అవసరమైతే కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలి. కేంద్రం కూడా అన్ని రాష్ట్రాలను సమ దృష్టితో చూసేందుకు సిద్ధంగా ఉన్నది కాబట్టి ఆ రకమైన ఆలోచనతో మనం ముందుకు వెళ్లే ప్రయత్నం చేద్దాం.

విద్యుత్ సంక్షోభం గురించి గతంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక స్పష్టమైన లేఖ రాశారు. 2014లో మనకు సంబంధించిన అంశాలు కూడా అనేకమైనవి ఈ లేఖలో ఉన్నాయి. మనం లేఖలో ప్రస్తావించిన అంశాల గురించి గత అయిదు మాసాలలో ఏ మేరకు అమలుపర్చామనేది కూడా ఆలోచన చేయాలి. ఈ లేఖను కూడా ముఖ్యమంత్రి గారికి మీద్వారా పంపించే ప్రయత్నం చేస్తాను. ఈ లేఖలో ఉన్న అంశాలను తప్పనిసరిగా పరిగణనలోనికి తీసుకోండి. మనకు హైడల్, థర్మల్ మాత్రమే కాకుండా సోలార్ విద్యుదుత్పత్తిపైపు కూడా ఆలోచన చేయాలి. సోలార్ ఉదయం పూట పెద్దగా ఉపయోగపడదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. But it is one of the alternative sources. కేంద్ర ప్రభుత్వం సోలార్‌కు 30 శాతం సబ్సిడీ ఇస్తామని ముందుకొచ్చింది. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సోలార్ గురించి ప్రస్తావన వచ్చినప్పుడు దాని విధి విధానాలు ఏమిటి? ఏ రకంగా వర్కవుట్ చేస్తాము అనే అంశంపై ఆలోచన చేయడం జరిగింది. 2,000 వరకు పంపుసెట్లను సోలార్ ద్వారా ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఆ రకంగా కాకుండా మీరు తీసుకోవలసిన పొదుపు చర్యల గురించి మాట్లాడాల్సిన అవసరమున్నది. సోలార్ ద్వారా 2,000 పంపుసెట్లను ఏర్పాటు చేసుకుంటే సుమారు రూ.150 కోట్లు ఆదా అయ్యే అవకాశమున్నది. అంతే కాకుండా పవర్‌ను ఆదా చేసుకోవడానికి ఏ రకంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు? పవర్ దుర్వినియోగం అవుతుంటే దానిని అరికట్టే ప్రయత్నాలు చేయాలి.

మనం గృహ అవసరాల కోసం వాడే బల్బులు తక్కువ విద్యుశ్చక్తి అవసరమయ్యే ఇన్‌క్యాండిసైంట్ బల్బులు వాడితే చాలా విద్యుత్తు ఆదా అవుతుంది కాబట్టి వీటి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటనేది చెప్పాలి. అంతే కాకుండా రాబోయే రెండు సంవత్సరాలలో తీసుకోబోయే షార్ట్‌టర్మ్ ప్లాంట్ల గురించి కూడా చెప్పాలి. ప్రభుత్వం విద్యుత్ సమస్యను ప్రధానంగా పరిగణనలోనికి తీసుకొని సమస్య పరిష్కారం చేస్తే బాగుంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మనకు రావలసిన 54 శాతం విద్యుత్ వాటా రావాలి, అందులో రాజీ పడే ప్రసక్తే లేదు. తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ రైతుల కోసం కచ్చితంగా బి.జె.పి పార్టీ కట్టుబడి ఉన్నది. అదే విధంగా ఇందులో ఏదైనా ఉల్లంఘన జరిగితే ప్రభుత్వంతో మేం కలిసొస్తాము కానీ ఎలక్ట్రికల్ పవర్‌ను పొలిటికల్ పవర్‌తో మిక్స్ చేయొద్దు. విద్యుత్తు లేకపోతే కనీస అభివృద్ధి కూడా ఉండదు. విద్యుత్తు కొరత వలన పరిశ్రమలు మూతపడుతున్నాయి. అటువంటి తెలంగాణను మనం కోరుకోలేదు. కాబట్టి మనకు రావలసిన విద్యుత్తు వాటా, మనకు రావలసిన హక్కులు మొదలైనవి రాష్ట్రవిభజన చట్టం, రాజ్యాంగానికి లోబడి ఉన్న అంశాలను రాబట్టుకునే ప్రయత్నం చేయాలి. ఉల్లంఘనలు జరిగితే వాటిని అరికట్టేందుకు మనకు అనేక రకాల అపెక్స్ బాడీలున్నాయి. ఏ రకంగా కేంద్రాన్ని సంప్రదించి కృష్ణా, గోదావరి బోర్డులను ఏర్పాటు చేసుకున్నామో అదే రకంగా విద్యుత్తు విషయంలో కూడా సమస్యలొస్తే పరిష్కారం కోసం కేంద్రంతో సంప్రదిస్తే తప్పనిసరిగా అటువంటి బోర్డును ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు సమస్యలు వివాదాస్పదం కాకుండా పరిష్కారం చేసుకొని ఒక పాజిటివ్ కోణంలో వెళ్లడానికి అవసరమైన సలహాలు కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం ఇచ్చినట్లైతే తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కేంద్రం తన సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మిత్రులు లక్ష్మణ్ గారు ప్రజల పక్షాన పోరాడితే తప్పకుండా సహకరించి మాతో కలిసొస్తామని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా సభ్యుడు మాట్లాడినా నేను మాట్లాడినా కేంద్రం వివక్ష చూపిందని కాదు. కేంద్రం స్పందించాల్సిన సమయంలో స్పందించలేదనే మాట చెప్పాం. రెండుసార్లు అఖిలపక్షాన్ని పిలిచి వారిని ప్రధానమంత్రి గారి దగ్గరికి తీసుకెళ్లాలని చాలా సీరియస్ ప్రయత్నం చేశాము. ఎందుకో అక్కడి నుంచి స్పందన రాలేదని చెప్పాము. విద్యుత్తు విషయంలో కేంద్ర మంత్రి గారు స్పందించారు కాకపోతే ఇంకొంచెం స్పీడ్ పెంచాల్సిన అవసరమున్నది. వచ్చే సంవత్సరం చివరి నాటికి అంటే జనవరి, 2016 వరకు మన తెలంగాణ రాష్ట్రానికి దాదాపు 2000 మెగావాట్ల విద్యుత్తు మనకు యాడ్ అవుతుంది. 1200 యూనిట్లు సింగరేణి నుంచి 600 మెగావాట్లు భూపాలపల్లి నుంచి 300 మెగావాట్లు సి.ఇ.ఏ నుంచి అంటే దాదాపు 2,100 మెగావాట్లు మన రాష్ట్రానికి అందుబాటులోకి వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కృష్ణపట్నం, హిందూజా నుంచి కూడా సుమారు 1400 మెగావాట్లు మనకు రావలసి ఉన్నది. లక్ష్మణ్ గారు చెప్పినట్లుగా రైతులకు ఖరీఫ్ పంటల విషయంలో విద్యుత్తు కొరత వలన ఇబ్బంది జరిగింది. వర్షాభావ పరిస్థితుల వలన కూడా కొంత వరకు ఇబ్బంది జరిగింది. రబీలో పంటలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో షార్ట్ టర్మ్ టెండర్లను కూడా పిలవడం జరిగింది.

4.45 సా.

SRI AKBARUDDIN OWAISI (Chandra yana gutta): Hon'ble Speaker Sir, the Telangana State is facing severe power shortage due to erratic allocation by the Government of India and invalid power sharing formula incorporated under the Andhra Pradesh Reorganization Act. We are not saying it today. We have been saying it much before the State of Telangana came into existence. The power sharing formula between the two states is in favor of Andhra Pradesh and it is detrimental to Telangana State. The reasons for shortage of power in Telangana State are that it is not getting its due share from Andhra Pradesh on the one hand and it is preventing Telangana State from generating hydel power at Srisailam Hydro Electric Power Station.

As the Hon'ble Chief Minister has pointed out, the Andhra Pradesh Reorganization Act, 2014, Schedule 12 © clearly stipulates that the respective Discoms (i.e., Distribution Companies) shall continue for both the on-going projects and the projects under construction. After bifurcation of Andhra Pradesh State, the Discoms are supposed to allocate power in the ratio of 53.89% and 46.11% between Telangana and Andhra Pradesh states respectively. This is made evident from the G.O.Ms.21, issued during May, 2014. But suddenly the residuary State of Andhra Pradesh violated sharing of power from 18th June, 2014. Consequently, the Telangana State is denied its rightful share of power from Spectrum, Non Conventional Energy (NCE) (i.e., wind mill generated power from Kurnool and Anantapur districts), Lower and Upper Sileru Hydro Electric Power Stations, Machkund Dam etc. The Hinduja Power Plant is likely to commence its operations within two or three months. The Southern Load

Dispatch Center had ordered the Andhra Pradesh State Load Dispatch Center to schedule power supply to Telangana State as per the G.O.Ms.No.21. Further, the High Level Committee Draft Report Dt. 31st July, 2014 directed the Andhra Pradesh State to honour the PPAs and schedule power from all its thermal power stations to Telangana State.

In this connection, I want to bring it to the notice of this august House that the High Level Committee has clearly pointed out vide para Nos. 8, 5 and 2 that the Telangana State can have its share from thermal power generated from Krishnapatnam and Hinduja Power Plants in future. Further, the High Level Committee has ordered the Central Electricity Authority to provide the unallocated power to Telangana State. The High Level Committee vide Para No.2.4 ordered that the PPAs of respective Discoms shall continue for both the on-going projects and the projects under construction. Para 8.5 of the High Level Committee also stated that the action of Andhra Pradesh State not to honour the PPAs between Genco and Discoms is not correct.

The Godavari Water Management Board in its order to Andhra Pradesh State had stated that it should make available the hydel power generated from Lower and Upper Sileru to Telangana State. But the Andhra Pradesh State has denied the legitimate share of Telangana State, thereby causing severe power crisis in the State. At present Telangana State is facing severe power crisis not only due to the present situation but also due to lopsided policies adopted in the past by both TDP and Congress Governments in the undivided Andhra Pradesh State. Both the parties had adopted the polices in favour of Andhra Pradesh, which are detriment to the Telangana State.

The total estimated installed capacity of Telangana State is 4367 MWs as against the demand of 4659 MWs., (with power cuts). The total estimated installed capacity of Andhra Pradesh is 5233 MWs., as against the demand of 4983 MWs. (without power cuts). Thus, the shortage of power in Telangana State is 400 MWs as against 250 MWs in Andhra Pradesh in peak hours. When I say that there is shortage of 400 MWs in Telangana State, it is with power cuts. The power shortage in Telangana State is acute because the farmers depend on bore well irrigation and we have over 20 lakh agriculture pump sets, which is highest in the country. Adding to the owes, this year we have experienced failure of monsoon.

As per the statement of energy demand for 2014-15 tabled by the Andhra Pradesh Chief Minister, Sri N. Chandrababu Naidu in their Legislative Assembly, the installed capacity will be increased after commissioning the Krishnapatnam Unit I & II and Hinduja Unit I & II. The trial run operations at Krishnapatnam has already started. Sir, I have Andhra Pradesh power demand note with me. In that note the Andhra Pradesh Government has accepted this. These are not my sentences. The Andhra Pradesh Chief Minister has disclosed the energy demand of the State of Andhra Pradesh. More over, the Andhra Pradesh State along with the State of Rajasthan has been selected for 24/7 uninterrupted power supply programme by the Government of India.

4.55 సా. I do not know whether our Hon'ble Chief Minister has noticed this or not. The objective of this programme is to supply 24/7 quality, reliable affordable power to all domestic, commercial and industrial consumers within a fixed time frame. Not only the Hon'ble Chief Minister knows this, I am sure my learned and educated politicians belonging to BJP might be knowing about the Government of India agreeing for implementation of power for all programme. My question is that when Andhra Pradesh has been included, Rajasthan has been included, why was Telangana not included in that? I would urge the Hon'ble Chief Minister to take up the issue with the Central Government to include Telangana State also in the power for all programme. This will compel the NTPC and the BHEL to set a project on a fast track. I request the Hon'ble Chief Minister Mr. Chandra Sekhar Rao saab to include this point in the proposed Resolution, which the House will be moving and circulate a copy of the Resolution to all the political parties so that we could go through the Resolution and if we feel that anything is missed out or anything is needed to be included in the Resolution, we can give our suggestions and advises.

The Hon'ble Chief Minister Mr. Chandra Sekhar Rao saab also told the House that 20,000 MWs of power generation capacity would be added in Telangana State in the next five years; the NTPC is setting up 4000 MWs power plant at Ramagundem

and BHEL has agreed to set up 6000 MWs power plant in EPC where Telangana has signed MOU with Chattisgarh for purchase of 1000 MWs of power. Sir, through you I would like the Hon'ble Chief Minister Mr. Chandra Sekhar Rao saab to please clarify the same and table a copy of MOU in the House so that we all can know what the MOU says.

I was really surprised and shocked when I saw in the internet that the total hydel and thermal capacity of Chattisgarh as of now is only 1924.7 MWs, I may be subject to correction. Sir, I need a clarification from the Hon'ble Chief Minister...........

SRI K. CHANDRA SEKHAR RAO: (urdu) That may kindly be corrected. That is 10,000 MWs not 1000 Mws..

SRI AKBARUDDIN OWAISI : I have got it from the Internet from Chattisgarh site. That is why I said subject to correction. At the same time, I also have the details of the ongoing projects in Chattisgarh. There are 2 projects, Corba Unit- I, which was supposed to be completed in June 2014 but not yet been completed and Unit -II which was again supposed to be completed in October, 2014 it is again not yet completed and that is 1000 Mws. Secondly, I would like to come on record and give the details. Bodhgadh which is 500 MWs, is proposed to be completed by 2017; Matnar, which is of 60 MWs is supposed to be completed in 2016, Kalahar, Sarguja are supposed to be completed in 2016, Rehar which is of 96 MWs is supposed to be completed in 2016.

Sir, we have to know what would be the demand of Chattisgarh after five years and where they would be standing and what does the MOU say. If they are going to be surplus State then only they will be in a position to supply the power to the State of Telangana if not, again we will be suffering. However, as the Chief Minister has pointed out, the new projects of NTPC and BHEL will take at least three years for completion. Power from Chattisgarh will start coming only when the transmission lines are completed for evacuation of power to Telangana.

Sir, I would also like to have one more clarification when the Hon'ble Chief Minister rises to give reply and that is what would be the amount that is required for laying a transmission line and what is the budget allocation for that? Have we made that allocation in power demands? Is it there in our budget? Sir, subject to correct creation of 1 MW power would require Rs.6 crore. For adding 20,000 MWs as promised by the Hon'ble Chief Minister, the massive investment requirement would be Rs.1.2 lakh crore.

However, the Government has provided only Rs.1000 crore for Telangana Genco in the current budget. As far as BHEL is concerned, after the completion of the project, the BHEL would be handing over the entire power plant and the power project to the State Government. For that if I am right, subject to correction, 6000 MWs would be produced by BHEL. For 1 MW, Rs.6 crore are required that means for 6000 MWs, Rs.36,000 crore are required only for BHEL. So, what is the provision made in the Budget and how are we going to do this? This is a major question which needs to be answered. Sir, for 4000 power plant project about 4000 acres of land would be required. I am repeating Hon'ble Speaker again. it is subject to correction, for 4000 MWs project about 4000 acres of land would be required and for 20,000 MWs capacity plant about 20,0000 acres of land would be required.

The requirement of coal and water would be colossal. The augmentation of production capacity of Singereni Collieries would also require massive investment. About Ramagundem Power Project, I have all the details. I will spell out then.

5.00 సా. Most of the Irrigation Projects in Telangana State are Lift Irrigation Projects. I don't know whether the quantum of power required for Lift Irrigation Projects was calculated. When the Hon'ble Chief Minister raises for reply, I would like to have an answer on this question of mine. If I am wrong, again I am saying, it is subject to correction. As most of the Irrigation Projects in Telangana are Lift Irrigation Projects, it requires as much as 7150 MW power.

The Power demand in Telangana is expected to grow substantially with rapid industrialization, more consumption by Farm Sector, and by Commercial and Domestic consumers. Hence the estimation of additional capacity of 20,000 MW would not be enough after five years. Am I right or not? What is the Plan that we have? It is very important. We all know pretty well. Ours is a new State. It is only recently that it has come into emergence. Hon'ble Sri Chandrasekhara Rao has achieved the State of Telangana. But at the same time, don't take me wrong, don't judge me wrong.

To run an agitation is different. To run the Government is also different.

جس طریقہ سے آپ نے کامیاب تحریک چلائی تھی، ایک کامیاب ریاست بھی چلائیں گے، اور اگر کامیاب ریاست چلانا ہے تو میں یہ بھی ضرور کہوں گا کہ

our State is supposed to become a Power Surplus State after five years.

ٹھیک ہے، آپ ایک خواب ہم کو دکھا رہے ہیں، ہم آپ کے خواب کو دیکھ رہے ہیں، اور انتظار کر رہے ہیں کہ یہ خواب حقیقت میں تبدیل ہوگا یا پھر یہ خواب ٹوٹ کر چکنا چور ہوگا۔

The State desperately needs power now. So, the problem of power supply after five years.

میں پھر سے کہوں گا کہ اس کو غلط نہ سمجھیں، لیکن بھوک آج لگ رہی ہے، پیاس آج ہے۔ I am thirsty now, I am hungry now. آپ یہ بولیں گے کہ پانچ برس کے بعد I will feed you biryani. تو میں بریانی پانچ برس کے بعد نہیں کھاؤں گا صاحب، مجھے سوکھی روٹی ہی کم از کم آج دے دیجئے۔

Power is required now. I hope that the Government would take serious note of it and also spell out as to whether we are able to quench the thirst of the people of the Telangana State, in particular farmers of Telangana.

In conclusion, we totally support the stand of the Government of Telangana for demanding its rightful share of power from the existing Power Projects and also from the Power Projects under construction. We will join All Party Delegation to Delhi. As the Hon'ble Chief Minister said, it is the responsibility of the Central Government to ensure that the provisions of the State Reorganization Act are followed in letter and spirit.

I would also request my Colleagues from TDP side to kindly go and pursue their Leader who is also the Chief Minister of Andhra Pradesh, rather than just criticizing each other as it will not help and solve the problem that people of Telangana is facing today.

Sir, it was an Agitation launched by Hon'ble Sri Chandrasekhar Rao and after that many followed it and it is the efforts of all, participation of all, we are successful in achieving Telangana State.

ٹھیک ہے ریونتھ ریڈی صاحب، اگر آپ وہ credit بھی بابو صاحب کو دینا چاہتے ہیں تو دے دیجئے اور بول دیجئے کہ بابو صاحب لائے تلنگانہ، کوئی بات نہیں، بول دیجئے، کوئی بات نہیں۔ آپ اٹھ کے بول دیجئے، آپ کے بابو صاحب آپ کے statement سے خوش ہوں گے کہ ہاں، ان کی وجہ سے تلنگانہ آیا، بول دیجئے۔ اگر کانگریس بھی کہنا چاہتی ہے کہ تلنگانہ ان کی وجہ سے آیا ہے، تو ٹھیک ہے بول دیجئے کہ آپ کی وجہ سے آیا ہے، میں اس بات پر بحث کرنا نہیں چاہتا۔ میری اس بات کو میں سارے ایوان کو سمجھانا چاہتا ہوں کہ ایک نئی ریاست وجود میں آئی ہے، اور نئی ریاست کے وجود میں آنے کے بعد کئی مسائل ہیں، اور اس حقیقت سے کوئی انکار نہیں کر سکتا کہ دو مہینے پہلے تک جتنے آئی اے ایس اور آئی پی ایس اور جتنے آفسرس ہیں، ان کو اس بات کا بھی پتہ نہیں تھا کہ وہ تلنگانہ میں رہیں گے یا آندھرا پردیش میں جائیں گے۔ لیکن ان حالات میں بھی ریاست چلی ہے، آگے بڑھنے کی کوشش کر رہی ہے، تو اس کوشش میں ہم سب کو مل کر یہ کوشش کرنا ہے کہ ہم سب مل کر جس طریقہ سے بھی تعاون کر سکتے ہیں اور جس طریقہ سے بھی حکومت کو طاقت دے سکتے ہیں، ہم کو دینا چاہئے تاکہ ہماری ریاست مصائب سے نکلے، مصیبتوں سے نکلے، پریشانی سے نکلے، کسانوں کی خودکشی کا خاتمہ ہو اور برقی کی جو قلت ہے، وہ بھی ختم ہو۔ اس کے ساتھ ہی ساتھ---

Telangana has been subjected to injustice. The Central Government should immediately take steps to undo this injustice.

I lastly thank you very much for giving me this opportunity.

Thanking you very much.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, Prime Minister garu Power for all 24x7 programme ఇచ్చారు. వారు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే అనువర్తించే విధంగా వచ్చిందని అన్నారు. మన తెలంగాణాకు రాలేదని అన్నారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అలా అనలేదు.

డా. కె.లక్ష్మణ్: ఆయన అన్నారు. అక్కడి నుండి జూన్ 1న అన్ని రాష్ట్రాలకు ఉత్తరాలు వ్రాశారు. అందులో మీ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏముందో అన్ని రాష్ట్రాల వాళ్లు తెలియపరచమని వ్రాశారు. Our National Government is prepared to give 24 x 7 Power for all States in future. When Letters were addressed on 1st June, భవిష్యత్తు కోసం, మిగతా అన్ని రాష్ట్రాల వారు స్పందించారు. కాని మన రాష్ట్రం చాలా లేట్‌గా స్పందించడం జరిగింది. Ours is a 19th State to respond. ఇప్పటికైనా our National Government will extend its helping hand to our State in this programme

5.15 సా.

جناب کے چندرشیکھر راؤ (Hon'ble CM): اکبر صاحب! آپ نے جو کہا وہ حقیقت نہیں ہے۔ ان کے پاس ابھی 10,500 installed capacity ہے، اور ملک میں آگے چل کر اگر surplus power ہوگا تو چھتیس گڑھ ایک ہی ریاست ہے کیونکہ ان کے پاس بہت زبردست کوئلہ کانیں ہیں، اس کے بعد ہی کسی کے پاس ہو سکتی ہیں، اس کے بارے میں ہم لوگ بے فکر رہ سکتے ہیں۔ اسی طرح پیسوں کی بات آپ نے کہی ہے کہ کہاں سے آئیں گے؟ چار ہزار تو این ٹی پی سی produce کر رہا ہے، وہ ہم دیکھ لیں گے، وہ تو بہر حال اپنی ہی کمپنی ہے، اس کے بارے میں کوئی فکر نہیں ہے۔ بی ایچ ای ایل کے ذریعہ جو چھ ہزار میگاواٹ پاور ہے جو تلنگانہ حاصل کرنا چاہتا ہے، اس کے لئے Power Finance Corporation سے already tie up ہو چکا ہے، ان سے کم از کم میری چار بار میٹنگ ہو چکی ہے، اور جلد ہی Power Finance Corporation کے صدر مجھ سے ملنے والے ہیں، MoU میں enter ہو رہے ہیں، اور power evacuation کرنے کے لئے 12,400 کروڑ چاہئے، اس کے لئے بھی ان ہی کے ساتھ انتظام کیا جا رہا ہے، اس کے لئے اتنی فکر کرنے کی ضرورت نہیں ہے، جہاں تک ہماری کمپنی کو ریاستی حکومت guarantee دے سکتی ہے، وہاں ہم کو آسانی سے پی ایف سی وغیرہ سے لون ملتا ہے، ان سے بات کرنے کے بعد ہی ہم نے وہ کام شروع کیا ہے، اس میں کوئی اڑچن نہیں ہے، وہ آرام سے ہو جائے گا۔ اسی طرح دوسری بات جو زمین کے بارے میں آپ نے کہی کہ کتنی زمین آپ فراہم کریں گے؟ Already این ٹی پی سی کے ذریعہ جو برقی تیار کرنا ہے، 16,000 میگاواٹ کے لئے ان کو پرانی دی ہوئی جگہ میں زمین تیار ہے، وہ کام ان لوگوں نے شروع بھی کر دیا ہے، اس سے پہلے ہم نے جو زمین دوسروں کو الاٹ کی تھی، ان سے واپس لے کر ان کو دے رہے ہیں، ان لوگوں نے کورٹ کو جا کر اسٹے لا لیا ہے، ہم نے اڈوکیٹ جنرل کو کہہ دیا ہے، وہ جلد سے جلد vacate ہو جائے گا، وہ زمین بھی این ٹی پی سی کو دی جائے گی۔ چھ ہزار میگاواٹ کے بارے میں ضلع کھمم میں چھ ہزار ایکڑ زمین لینے کے بارے میں حکومت نے طے کیا ہے، جس میں سے 1100 ایکڑ زمین already منگور کے پاس مل گئی ہے جو گوداوری کے بالکل قریب ہے۔ گوداوری میں کافی پانی بہتا ہے، اس کا انتظام ہے۔ کتا گوڑم کے بازو منگور میں ایک اور جگہ زمین حاصل کرنے کی کوشش جاری ہے۔ آج ہی میری کھمم کلکٹر سے بات ہوئی، کچھ ہی دنوں میں اس زمین کا بھی انتظام ہو جائے گا۔ اسی طرح lift irrigation کے بارے میں آپ نے جو بات کی ہے، وہ صحیح ہے۔ تلنگانہ کا جو geographical condition ہے، اس کے مطابق آگے چل کر اگر پورے lift irrigation schemes مکمل ہو جائیں، تو سات ہزار میگاواٹ برقی اس کے لئے چاہئے، جس میں سے ہمارے پاس ڈھائی ہزار میگاواٹ ہائیڈل پاور ہے، جس کا آج میں نے ذکر نہیں کیا۔ میں نے صرف تھرمل پاور کے بارے میں ذکر کیا تھا، ہائیڈل پاور اس کے علاوہ ہے۔ اگر پانی اچھا برسے، بھگوان کی مہربانی ہو، floods ہوں تو پانی بھی ملے گا اور ساتھ ہی ساتھ ہم کو برقی بھی ملے گی۔ ہائیڈل کے ساتھ اور کچھ پاور بھی جوڑ دیا جائے تو آرام سے ہم پانی اٹھا سکتے ہیں۔ اس کے لئے بھی پروگرام تیار ہے۔ اس کے بارے میں اتنی فکر کرنے کی ضرورت نہیں ہے۔ Industry کے لئے آپ نے جو بات کی ہے، جتنا آپ کہہ رہے ہیں، اتنا پاور ان کے لئے نہیں چاہئے۔ آج بہت مشکل سے manage کیا جا رہا ہے، کبھی کبھی ان کو کاٹنا بھی پڑ رہا ہے، کسانوں کے لئے بھی ہم نے کاٹ دیا تھا، دو دو دن ان کو پاور نہیں دیا تھا

J-11-10

لیکن ابھی لوڈ ڈاؤن ہوگیا، اس لئے ان کو سپلائی کر رہے ہیں، لیکن آگے چل کر جب ہم 20,000 کا مارک پار کریں گے، تلنگانہ میں جتنی چاہئے industries آجائیں، ہم لوگ دے سکتے ہیں۔ گزشتہ جو غلطیاں ہوئی ہیں، ان کا نتیجہ آج ہم بھگت رہے ہیں۔ آگے چل کر ایسا نہیں ہوگا۔ Time to time پاور کیا generate ہونا چاہئے، اس کا requirement کیا ہوگا، year to year اسمبلی میں ہم discuss کرتے رہیں گے۔ آگے جو بھی سرکار ہوگی، ہم رہیں تو ہم کریں گے، دوسرے رہے تو وہ کریں گے، لیکن اگر time schedule کے ساتھ پابندی کی جائے تو صحیح عمل ہوگا۔ پہلے جو کام صحیح نہیں ہوا تھا، اس کا نتیجہ آج ہم کو بھگتنا پڑ رہا ہے۔ ایسی غلطیاں آگے نہ ہوں، اس کی ہم برابر احتیاط کریں گے۔ اس طرح سے ہم پاور کو balance کرتے ہوئے آگے بڑھیں گے۔ آپ نے جو مشورہ دیا کہ چوبیس گھنٹے برقی سبھی ریاستوں کو سربراہ کرنا چاہئے، resolution کا کاپی ابھی circulate کیا گیا، اس میں اس کو شامل نہیں کیا گیا۔ اگر آپ کہیں تو تھوڑا سا amendment کرکے اس میں اس کو شامل کر سکتے ہیں۔ جب میں resolution پڑھوں گا، اس میں اس کو بھی ہاؤز کے سامنے رکھ کے شامل کر دیا جائے گا۔ آپ نے جو مشورے دئے ہیں، وہ بہت ہی اچھے ہیں، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ محترم چیف منسٹر جناب چندر شیکھر راؤ صاحب کا شکریہ ادا کرتا ہوں کہ ایک زمانہ کے بعد ہم نے کسی چیف منسٹر کو اردو میں جواب دیتے ہوئے سنا۔ اس کے لئے بھی میں شکریہ ادا کرتا ہوں کہ آپ نے اردو میں جواب دیا اور امید کرتا ہوں کہ اسی طریقہ سے اردو میں ہم جواب ملتا رہے گا اور آپ کی قیادت میں تلنگانہ میں اردو پھلے گی اور پھولے گی۔ شکریہ۔

డా.జె. గీత : సార్, మైక్ ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

شریمتی گیتا ریڈی (Smt.Geeta Reddy): ابھی ہمارے اکبرالدین اویسی صاحب جوبات کر رہے تھے، انہوں نے پوری طرح سے کہہ دیا کہ تلنگانہ کے قیام کا credit پورا ہمارے چیف منسٹر چندر شیکھر راؤ جی کو جاتا ہے۔ آپ کو یہ سمجھنا چاہئے، آپ مانیں یا نہ مانیں یا کوئی مانے یا نہ مانے، حقیقت حقیقت ہی ہوتی ہے، کیونکہ تلنگانہ جو دیا ہے، ہماری سونیا گاندھی نے دیا ہے۔ انہوں نے چودہ سال agitation کیا ہوگا، مگر ultimate decision of Telangana came from Sonia Gandhi, I want to come on record correcting that.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! گیتا ریڈی میڈم نے میرا نام لیا، اس لئے rules and regulations کے حساب سے آپ کو مجھے مائیک دینا پڑے گا۔ صاحب، جس نے بھی تلنگانہ حاصل کیا، جس نے بھی تلنگانہ کے لئے جدوجہد کی، میری بات غلط ہے یا صحیح ہے، کوئی فرق نہیں پڑتا۔ جمہوریت میں عوام سب سے بڑی ہوتی ہے جو فیصلہ کرتی ہے۔ اب عوام نے کس کے حق میں فیصلہ کیا، وہ ریاست جانتی ہے کہ عوام نے تو فیصلہ ٹی آر ایس ہی کے حق میں کیا۔ عوام نے فیصلہ نہ تلگو دیشم پارٹی کے حق میں کیا، نہ کانگریس کے حق میں کیا تو میں یہ بات ہرگز نہیں کہوں گا کس نے تلنگانہ دیا ہے، عوام نے تو فیصلہ کر دیا کہ کس نے قربانی دی، اس کے حق میں فیصلہ کر دیا اور امید لگائی ہے کہ وہ کچھ کریں گے۔

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): گیتا ریڈی میڈم! تلنگانہ کے بارے میں ہمارا stand اس وقت جو تھا، آج بھی وہی ہے۔ ہم پچھلی اسمبلی میں جہاں تھے، آج بھی وہیں ہیں، لیکن آپ وہاں سے یہاں آگئے۔

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంక్షోభంపై అనేక మంది పెద్దలు మాట్లాడడం జరిగింది. మేము ఇచ్చే సలహాలు మీకు ఉపయోగపడతాయని అనుకుంటున్నాను. జానారెడ్డి గారు చక్కగా మాట్లాడారు. ప్రభుత్వాన్ని దీవించడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా మంచి పని చేస్తే ప్రజలు మెచ్చుకుంటారు, అయిదు సంవత్సరాల పాటూ ఇలాగే అధికారంలో ఉండాలని కోరుకుంటారు. జానారెడ్డిగారు ఇటు వైపు ఉన్న పెద్దలను దీవించారు, మీరు కూడా సమన్వయంతో ఆ దీవెనలను అందుకోవాలని కోరుకుంటున్నాను. మన రాష్ట్రంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. గ్రామాలలో, పట్టణాలలో ఒక్క నిమిషం కరెంట్ పోయినా సామాన్యుడు బతికే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అటువైపున్న రాష్ట్రం, ఇటువైపున్న రాష్ట్రాలు, కేంద్రం, మనకు విద్యుత్ ఆటంకాన్ని కలిగిస్తుందని మనం చర్చించుకుంటున్నాము. తెలంగాణలో పుట్టిన బిడ్డగా నేను బాధ పడుతున్నాను. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు అయిదు నెలలు అయ్యింది. ఈరోజు వరకూ మనకు రావలసిన వాటాని మనకు ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ఇతర రాష్ట్రాలతో విభేదించకుండా మనకు రావలసిన వాటా గురించి అడుగుదామని ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మనకు రావలసిన హక్కులను కాపాడాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. సంతోషం అధ్యక్షా. ఈ ఒక్క విషయంలోనే కాదు. ఏ విషయంలోనైనా సరే, తెలంగాణా బిడ్డలుగా, తెలంగాణా ప్రజాప్రతినిధుల తరపున అందరం కూడా కలసికట్టుగా పోరాడాలి. మనకు రావలసిన హక్కులను కాపాడాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఆనాడు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్‌ని అందించారు. ఎస్.సి, ఎస్.టి గ్రామాలకు ఉచిత విద్యుత్‌ని ఇచ్చారు. రాష్ట్రంలో అనేక చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. విద్యుత్ లేకపోవడంతో సదరు పరిశ్రమలు మూతపడడం వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, నేను నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఇప్పుడే నాకు అవకాశం వచ్చింది. అనేక విషయాలలో ప్రభుత్వం ముందడుగు వేసుంటే ఇలాంటి సంక్షోభం వచ్చేది కాదని మనవిచేస్తున్నాను.

5.30 సా. శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, పవర్ డిమాండ్ వచ్చినప్పుడు సభ్యులు చాలా చెప్పవచ్చు. క్లారిఫికేషన్ అడిగితే బాగుంటుంది. ఇక్కడ సిపిఎమ్, సిపిఐ వారు కూడా ఉన్నారు. ఒకటి లేదా రెండు క్లారిఫికేషన్‌లు ఇవ్వండి, అంతవరకే అడిగితే సమాధానం చెప్పడానికి వీలుంటుంది.

శ్రీ తాటి వెంకటేశ్వర్లుః అధ్యక్షా, ఈ రోజున చంద్రబాబు నాయుడే ఈ కరెంటు కష్టాలకు కారణమని అంటున్నారు. ఈ విధంగా అభియోగాలు మోపి, మనం ఏమి చేయలేకపోతున్నామనే అభిప్రాయం రాష్ట్ర ప్రజలలోకి పోకుండా, వారి కంటే సమర్ధవంతంగా చేసినట్లయితే తెలంగాణా రైతులకు, ప్రజలకు ఉపయోగపడుతుంది. రైతుల రుణ మాఫీ విషయమై ఈ రోజు ఉదయమే ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు ఒక క్లారిఫికేషన్ ఇచ్చారు. అదేవిధంగా రైతులకు, పరిశ్రమలకు కూడా సరైన విద్యుత్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు.

శ్రీ ఎస్. రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యుత్ సమస్యలపైన అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధాన మంత్రి వద్దకు తీసుకువెళ్తామని చెప్పినందుకు నేను వారిని సిపియమ్ పార్టీ తరపున అభినందిస్తున్నాను. ఈ రోజు విద్యుత్ సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. ఎన్నికలప్పుడు ఈ ప్రభుత్వం వ్యవసాయానికి రోజుకి 8గంటలు విద్యుత్ ఇస్తామని చెప్పారు. కానీ, గ్రామాలలో కనీసం 4 గంటలు కూడా విద్యుత్ లేని పరిస్థితి ఉంది. రైతులకు , గృహ అవసరాల విద్యుత్ కొరత వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేక చొరవ తీసుకొని వ్యవసాయానికి విద్యుత్ కొరత లేకుండా చూడాలని కోరుతున్నాను. ముఖ్యంగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కండక్టర్‌లను కూడా మార్చివేయాల్సిన పరిస్థితి ఉంది, లైన్ లాస్‌ను కూడా నివారించాల్సిన పరిస్థితి ఉంది. నా భద్రాచలం నియోజకవర్గం ఈ రోజు రెండు ప్రాంతాలుగా విడిపోయింది. ఎందుకనాగా తెలంగాణరాష్ట్రవిభజనలో 119.

ఆంధ్ర ప్రాంతంలోకి వెళ్లిన 4 మండలాలకు ఈ రోజు వరకు కూడా తెలంగాణా రాష్ట్రం విద్యుత్, నీటి సరఫరా, మౌలిక సదుపాయాలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదములు. ఈ రోజు ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఆ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన చేసేవరకు ఈ ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నందుకు తెలంగాణా ప్రభుత్వానికి ధన్యవాదములు. కానీ, ఈ రోజు విడిపోవడానికి కారణం ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వం, ఈనాడు కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం వీరిద్దరు కుట్రపన్ని మా ప్రాంతాన్ని విడదీయడం వలన ఈ రోజు మాకు తీవ్రమైన అన్యాయం ఉన్నది. అక్కడ ఉన్న ప్రభుత్వం మౌలిక సదుపాయాలు అందించేవరకు కూడా మన తెలంగాణా ప్రభుత్వం మౌలిక సదుపాయాలను అందించాలని, రైతులకు ఇచ్చిన హామిని కూడా నెరవేర్చాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ః అధ్యక్షా, ఈ రోజు 344 నిబంధన ప్రకారం కరెంటు సమస్య మీద గౌరవసభ్యులు లేవనెత్తిన సమస్యపై ముఖ్యమంత్రిగారు ముందు గానే మాట్లడి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం మన తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ వాటా 53.89శాతం మనకు రానివ్వకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మొండిగా వ్యవహరిస్తోంది. ఈ విషయమై మనమందరిపైన తెలంగాణా శాసనసభ్యులుగా భాద్యత ఉన్నది, "తప్పకుండా మనం అఖిలపక్షంగా వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మనకు రావాల్సిన వాటాను తీసుకరావటానికి ఒక తీర్మానాన్ని కూడా ప్రవేశపెడుతున్నాము, మీరందరు కూడా ఆలోచన చేయండని" చెప్పిన గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. గత ఖరీఫ్ సీజన్‌లో 5-6గంటలు కూడా సరైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వలన తెలంగాణాలో వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఇది ఆలోచించాల్సిన విషయం. ఈ సంవత్సరం సగటు వర్షపాతం నమోదు కాకపోవడం వలన ఖరీఫ్‌లో పంపుసెట్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసే దాదాపు 20లక్షల మంది రైతులకు సకాలంలో సరైన, నాణ్యమైన విద్యుత్ లేకపోవడం వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అలాంటి రైతులను ఆదుకోవడం కోసం కృషిచేస్తూనే, మనకు న్యాయబద్ధంగా రావాల్సినవాటా విషయాన్ని కేంద్ర దృష్టికి తీసుకెళ్లి న్యాయంగా మనకు రావాల్సిన విద్యుత్ వాటా ను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది, దీర్ఘకాలికంగా ఉన్నటువంటి కరెంట్ కొరతను నివారించడానికి సూచనలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. విద్యుత్, రైతుల ఆత్మహత్యల విషయమై షార్ట్ డిస్కషన్‌లో మా పార్టీ తరుపున వివరంగా, లోతుగా సలహాలు, సూచనలు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు గత శాసనసభ సమావేశాలలోనే రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా అఖిలపక్షాను ఏర్పాటు చేసి, సూచనలు, సలహాలు తీసుకొని మా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పడం జరిగింది. కానీ, ఇప్పటివరకు ఈ 5 మాసాల కాలంలో కేవలం ఫీజు రియంబర్స్‌మెంట్ విషయమై అఖిల పక్షాన్ని ఏర్పాటు చేశారు. కానీ,

మిగతా ఏ సమస్యలపైన అఖిలపక్షాన్ని ఏర్పాటుచేయకపోవడం విచారకరం, మళ్లీ అఖిలపక్షం అంటున్నారు, ఈ సారైన అఖిలపక్షాన్ని పిలుస్తారా? లేదా. ఇచ్చిన మాటకు కట్టుబడి..... మనందరం కూడా తెలంగాణా రాష్ట్రంలో ఉన్నాము, తెలంగాణా రాష్ట్రం కోసం సిపిఎమ్ పార్టీగా మేము కూడా పోరాటంలో పాల్గొన్నాము. మన రాష్ట్రం అభివృద్ధికి కావాల్సిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మనందరం కూడా కలిసి ఐక్యంగా పోరాడాలని కోరుకుంటున్నాను. రానున్నటువంటి సమావేశంలో మనకు కావాల్సిన విద్యుత్ ఎంత, మనకు ఉన్న విద్యుత్ ఎంత, మనకు ఎంత లోటు ఉన్నదనే విషయాలపైన ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేసి రానున్న కాలంలో కరెంట్ కష్టాలు రాకుండా ముందుకు పోవాల్సిన అవసరం ఉన్నది.

ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్‌నుంచి మనకు న్యాయబద్ధంగారావాల్సిన వాటాను రాకుండా చేస్తున్న విషయమై జాగ్రత్తగా ఆలోచన చేసి మనందరం కూడా అఖిలపక్షంగా కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మన వాటాను తెచ్చుకోవడానికి సిపిఎమ్ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, శాసనసభ్యులు రవీందర్ రెడ్డి గారు లేవనెత్తిన అంశం మీద చాలా సుదీర్ఘంగా ఉదయం నుంచి జరిగిన చర్చలో కొన్ని విమర్శలున్నప్పటికి, అల్టిమేట్‌గా అన్ని పక్షాల సభ్యులందరూ కూడా రైతుల, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చాలా విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతిపక్ష నాయకులు పెద్దలు జానారెడ్డి, మిత్రులు రేవంత్ రెడ్డి, బిజెపి శాసనసభ్యులు లక్ష్మణ్, అక్బరుద్దీన్ ఓవైసి, తాటి వెంకటేశ్వర్లు, సున్నం రాజయ్య, రవీంద్ర కుమార్ గార్లు కూడా ముక్త కంఠంతో ఇచ్చిన అభిప్రాయాన్ని శుభసూచకంగా భావిస్తున్నాను, రాష్ట్రప్రయోజనాలను కాపాడటానికి యునానిమస్‌గా అందరం కలిసిపోరాడుదామని చెప్పారు. ఈ స్పిరిట్ కూడా చాలా మంచిది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి, ప్రజలకు కూడా భరోసా ఇస్తది. ఆ రకంగా ముందుకు పోదామనుకుంటున్నాము. ఒకరెజెల్యూషన్ మూవ్ చేస్తున్నాను. మీరు అనుమతి ఇస్తే రేవంత్ రెడ్డిగారికి ఒక విషయం చెబుతానన్నారు. రేవంత్ రెడ్డి గారు ఆ విషయం చెప్పిన తరువాత చిన్న సవరణ చేసుకొని రిజల్యూషన్‌ను మూవ్ చేసుకుందాం. ఆ తరువాత తరువాతి విషయానికి పోయే ఆస్కారం ఉంటుంది. అఖిలపక్షం విషయమై రవీంద్రకుమార్ గారు చెప్పారు.

వచ్చే రబీ క్రాప్ కానీ , భవిష్యత్‌దృష్ట్యా కానీ, కృష్ణపట్నం–హిందూజా నుంచి మనకు రావాల్సిన వాటా గురించి కానీ, పిపిఎలను ఆనర్ చేసి మనకు రావాల్సిన వాటాను ఇప్పించాల్సిన బాధ్యత రాజ్యాంగపరంగా కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. కావున మనము వారికి మొర పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ప్రధాన మంత్రిగారిని నేను వ్యక్తిగతంగా కలిసాను, లాస్ట్ టైమే అఖిలపక్షాన్ని తీసుకొని వెళ్లాలనుకున్నాను. కానీ, వారికి ఉన్న సమయాభావం వలన మనకు సమయం ఇవ్వలేదు. కానీ, ఈసారి వారు విదేశాలకు వెళ్లుతున్నారు, అవకాశం ఉంటే పోవడానికి ముందు కానీ, వచ్చిన తరువాత గానీ, ఇది దీర్ఘకాల సమస్య కావున మనందరం అఖిలపక్షంగా వెళ్దాం. వ్యక్తిగతంగా కలిసి సమయాన్ని ఇవ్వాలని కోరుతాను. ముఖ్యంగా ఒక విషయం ఏమనగా అఖిలపక్షసమావేశాలకు అందరిని పిలుస్తాం, అది అందరు కూడా ఇష్టపడుతారు, ముఖ్యమైన నిర్ణయాలు అందరి సలహాలు, సూచనలతో తీసుకుంటే మంచిగా ఉంటుంది, అందరికి కూడా బాధ్యత ఉంటుంది.

మనది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, కొత్త ప్రభుత్వం కావడం వలన అధికారులు లేరు, పాలసీ ఫార్మేషన్ చేసుకోవాలి, చట్టాలు మనవి కావు, మన రాష్ట్రానికి చట్టాలు చేసుకోవాల్సిన అవసరం ఉంటది, రాజకీయాలలో సహనశీలత అనేది ఉంటుంది. అది లేకుండా ప్రతిపక్షాలు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఢిల్లీకి పోయిన, 4వరోజే నా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు, టిఆర్ఎస్ దిమ్మలు కూలగొడుతున్నారు. ఇది ఏ రకమైన సహనశీలత. లేని అపోహలు సృష్టించి, తప్పుడు వార్తలు సృష్టించి, రాయడం మంచి పద్ధతి కాదు. ఈ రోజు జరిగిన చర్చలో వచ్చిన సూచనలను ప్రభుత్వం హుందాగా స్వీకరిస్తది, మా దృష్టిలో లేనిది ఏదైనా ఉంటే మేము దానిని అమూల్యంగా భావిస్తాం. ప్రతిపక్షాలు ప్రభుత్వం మంచిగాచేయాలనే నిర్మాణాత్మకంగా చెబుతాయి. కొంచెం సహనశీలత దృష్టితో మనము ముందుకు పోతే కొత్త రాష్ట్రానికి మంచి బాటలు పడుతాయి. ఆ ఉద్ధేశ్యం తప్ప మాకు వేరేది ఏమీ లేదు. భవిష్యత్‌లో వచ్చే సమస్యలమీద ఫ్రీక్వెంట్ టైమ్‌లోనే ఆల్ పార్టీస్ మీటింగ్ పిలుచుకుందాం. మీరు ముందే స్టాండ్ తీసుకుంటే కష్టం అవుతది, మీరు అడగండి, మాట్లాడండి, చెప్పండి, మాట్లాడుకుందాం, కన్సెన్స్ చేసుకునే ప్రయత్నం చేద్దాం. అధ్యక్షా, మీరు మిత్రుడు రేవంత్ రెడ్డి గారికి సమయం ఇవ్వండి. వారేమో చెబుతామన్నారు, దానిని బట్టి మనం ముందుకు పోదాం .

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు సభలో సమస్య పట్ల వాడిగా, వేడిగా చర్చ జరిగినా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయినా,

అంకెలు, సంఖ్యలు వేరైనా ఒక అంశంలో ఏకాభిప్రాయం వచ్చింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రానికి కేంద్ర పునర్విభజన చట్టం ప్రకారం ఎంతైతే విద్యుత్తు రావాలో అది కేంద్రం నుంచి కానివ్వండి, ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచైనా కానీ, ఇతర రాష్ట్రాల ఒప్పందాల నుంచి మనకు ఏది రావాలన్న రాష్ట్రం కోసం సమైక్యంగా కష్టపడి రాబట్టుకుందాం. అదే సమయంలో రాజకీయపరమైన అంశాలను ఈ తీర్మానంలో చేర్చడం మంచిది కాదు. సమస్యను పరిష్కరించడానికి ఎంతైతే ఆలోచన ఉన్నదో అదేవిధంగా ఇతర పార్టీలను రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలనే భావం కూడా ఈ పదజాలంలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మొండి వైఖరి వలన విద్యుత్ సరఫరా లేక తెలంగాణా రాష్ట్ర రైతాంగం తీవ్రమైన విద్యుత్ కొరతతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రి స్పష్టంగా గారు చెప్పారు. నూటికి నూరు శాతం దీనిపైన మాకు అభ్యంతరం ఉన్నది. ఏకగ్రీవ తీర్మానానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు, సహకరిస్తాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నే, టిడిపి పార్టీనో, మమ్మల్ని నిందించినట్లు చేర్చడం మాకు అభ్యంతరకరం.

చట్టపరంగా మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవడానికి సభ మొత్తం ముఖ్యమంత్రిగారికి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇందులో మాకు కేవలం తీర్మానం మాత్రమే ఇచ్చారు, ఎక్కడ ఎంతెంత సరఫరా అవుతుంది, ఎంత మొత్తం మనకు రావాలో, వేరువేరు ప్రాజెక్టుల్లో తెలంగాణకు రావాల్సిన వాటాల గురించి వివరంగా ఇవ్వలేదు. ఈ తీర్మానం ద్వారా ముఖ్యమంత్రిగారు సభలో చెప్పిన విషయాల ద్వారా సభ్యులకు సరైన సమాచారం రాదనుకుంటున్నాను, కొద్దిగా అనుభవం ఉన్న నాకే ఇందులో కొన్ని సందేహాలున్నాయి. ముఖ్యమంత్రిగారు అందరిని కలుపుకొని వెళ్తానంటూనే తొడపాషం పెట్టి అబ్బో, అబ్బో అంటున్నాడు చూడు అంటున్నారు. మేము ఓపెన్ మైండ్‌తో ప్రభుత్వానికి సహకరించాలని వస్తే, కాలికేసి, మెడకేసి చేసే ప్రయత్నం వద్దు.

దయచేసి ముఖ్యమంత్రిగారిని హుందాగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. మీకు మెజారిటి ఉంది, మేము లేకపోయిన మీరు పాస్ చేసుకోవచ్చు, మీకు ఎటువంటి ప్రాబ్లమ్ లేదు. కానీ, అలా చేయడం స్ఫూర్తికి విరుద్ధం. కావున, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సిఎమ్ గారు రిజొల్యుషన్‌ను మూవ్ చేయాలని కోరుతున్నాను.

5.45 సా. శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, రెండు విషయాలను ఇక్కడ స్పష్టం చేయాల్సిన అవసరమున్నది. రెండు రాష్ట్రాలకు కలిపి ఎంత విద్యుత్తు ఉన్నదనేది కూడా నేను చెప్పాను. విద్యుత్తు సమస్య రెండు రాష్ట్రాలలో ఉన్నదని చెప్పాను. మిత్రులు రవీందర్ రెడ్డి గారు లేవనెత్తిన ప్రశ్న చూస్తే అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పునర్విభజన చట్టం, 2014 ప్రకారం విద్యుత్తు వాటా నిరాకరించినందువల్ల తెలంగాణ రైతాంగానికి కష్టాలు వచ్చాయన్నది ఈనాటి అంశం. దాని మీదనే ఈ చర్చ మొత్తం జరిగింది.

నేను రాష్ట్రముఖ్యమంత్రిగా చాలా బాధతో చెబుతున్నదేమిటంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మనకు ధర్మబద్ధంగా రావలసిన 980 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఇవ్వడం లేదు. నిన్న గాక మొన్న పరకాల ప్రభాకర్ గారిచ్చిన స్టేట్‌మెంటును కూడా మనందరం చూశాం. వారిచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటంటే తెలంగాణ ప్రభుత్వానికి తెలివే లేదు, వాళ్లకు చదువే రాదు అని మాట్లాడారు. అసలు సమస్య తీవ్రత పెరిగిందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించడంవలన. ఇది నేను చెప్పడం కాదు, నీరజా మాథుర్ కమిటీ చెప్పింది. సదరన్ లోడ్ డిస్పాచ్ సెంటర్ చెప్పింది. చివరికి ఆంధ్రప్రదేశ్ ఇ.ఆర్.సి. కూడా చెప్పింది. సంబంధిత డాక్యుమెంట్లన్నీ నా దగ్గర ఉన్నాయి. డాక్యుమెంట్లన్నీ తమరి టేబుల్ మీద పెడతానని చెప్పాను. ఒక ముఖ్యమంత్రిగా బాధతో నేను చెబుతున్నాను తప్ప చిల్లర రాజకీయాల కోసం చెప్పడం లేదు. This is because of the reluctance of the Government of Andhra Pradesh. ఇక్కడ పార్టీ పేర్లు, వ్యక్తుల పేర్లు ఎక్కడా మెన్షన్ చేయకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమనే మేం మెన్షన్ చేశాం. ఈ తీర్మానం బాగా ఆలోచించి పెట్టిందే తప్ప ఎవరినీ ఇరుకున పెట్టే ఉద్దేశం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పంచాయతీ ఉన్నప్పుడు దానిని దాచిపెట్టుకోమంటే సాధ్యం కాదు. కాబట్టి దయచేసి రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తీర్మానాన్ని చదవడానికి అనుమతినిస్తే నేను సభలో చదువుతాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు జానారెడ్డి గారికి ఒక నిమిషం మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: జానారెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను. సామరస్య వాతావరణంలో సమస్యను పరిష్కరించుకునే విధంగా తీర్మానంలో మొండి వైఖరి అనే పదం బదులుగా వారికి అర్థం కావడానికి వీలుగా విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారనే పదం పెట్టండి. విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఆ ప్రభుత్వాన్ని వెంటనే ఆదేశించి నిర్ణయించాలంటే సరిపోతుంది.

J-11-11

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చాలా సీనియర్ నాయకులు. వారు సూచించిన విధంగా తీర్మానంలో మొండి అనే పదాన్ని తొలగించి ఉన్నది ఉన్నట్టుగా తీర్మానాన్ని చదువుతాను.

ప్రభుత్వ తీర్మానము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం, 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి రావలసిన న్యాయమైన విద్యుత్ వాటా గురించి

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం, 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వవలసిన 53.89% విద్యుత్‌ను అవశేషాంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వడంలేదు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం జరిగింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, సదరన్ లోడ్ డిస్పాచ్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కూడా తెలంగాణ రాష్ట్రానికి చట్ట ప్రకారం విద్యుచ్ఛక్తి సరఫరా చేయకపోవడం పొరపాటని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం సరఫరా చేయవలెనని సిఫారసు చేసినవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం, 2014 అమలుచేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై కలదు. వర్షాభావంవలన, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వలన సరైన విద్యుచ్ఛక్తి లేక తెలంగాణ రైతాంగం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ నుంచి న్యాయమైన విద్యుత్ వాటాను అందించేలా ఆదేశించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించినచో ఆ రాష్ట్రానికి కేంద్రం సరఫరా చేస్తున్న కోటానుంచి విద్యుత్‌ను మళ్లించి తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అందరికీ విద్యుచ్ఛక్తి పథకం కిందకు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా తీసుకురావాలని తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది."

MR.SPEAKER: The question is:

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం, 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వవలసిన 53.89% విద్యుత్‌ను అవశేషాంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వడంలేదు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం జరిగింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, సదరన్ లోడ్ డిస్పాచ్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కూడా తెలంగాణ రాష్ట్రానికి చట్ట ప్రకారం విద్యుచ్ఛక్తి సరఫరా చేయకపోవడం పొరపాటని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం సరఫరా చేయవలెనని సిఫారసు చేసినవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం, 2014 అమలుచేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై కలదు. వర్షాభావం వలన, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వలన సరైన విద్యుచ్ఛక్తి లేక తెలంగాణ రైతాంగం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్‌నుంచి న్యాయమైన విద్యుత్‌వాటాను అందించేలా ఆదేశించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించినచో ఆ రాష్ట్రానికి కేంద్రం సరఫరా చేస్తున్న కోటానుంచి విద్యుత్‌ను మళ్లించి తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అందరికీ విద్యుచ్ఛక్తి పథకం కిందకు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా తీసుకురావాలని తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది."

(Pause)

The motion was carried and the Resolution was adopted.

శ్రీ కె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, గౌరవసభ్యులందరూ చర్చలో పాల్గొని విలువైన సూచనలివ్వడమే గాకుండా రాష్ట్ర ప్రభుత్వ పక్షాన నిలబడి శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయడం చాలా మంచి విషయం. అందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముందుగా నిర్ణయించినట్లు ఈ రోజు సాయంత్రం చేపట్టే అంశాన్ని కూడా తీసుకొంటే బాగుంటుంది.

లఘు చర్చ

రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి మరియు రైతుల సమస్యల గురించి

MR.SPEAKER: Now Short Discussion on Power Situation and the problems of Farmers in the State. Sri T. Jivan Reddy garu.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః అధ్యక్షా, భవిష్యత్ విద్యుత్ అవసరాలను, రాష్ట్రానికి రావలసిన విద్యుత్ వాటాను పొందడానికి ఉదయం నుంచి ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించడం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రంపై వత్తిడి తెచ్చే విధంగా ముందుకు కదలడం హర్షించదగ్గ విషయం. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ఫలాలను అనుభవిస్తూ మరొకవైపు రాష్ట్రంలో విద్యుత్ కొరతకు కాంగ్రెస్ పార్టీనే కారణమని

నిందిస్తూ పేర్కొనడం కొంత బాధాకరంగా అనిపిస్తుంది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగ డిమాండ్‌కు తోడు రాబోయే రెండు సంవత్సరాలలో దాదాపు రెండు వేల మెగావాట్లు అదనంగా అందుబాటులోకి రానుందని గౌరవ ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. రెండు వేల మెగావాట్లు రెండు సంవత్సరాలలో అదనంగా అందుబాటులోకి రానుందో అది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చర్యలవల్ల కాదా అని గౌరవసభ్యులను, ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. సింగరేణి సంస్థ నిర్మిస్తున్న పవర్ ప్రాజెక్ట్ వల్ల 1200 మె.వా, భూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి రాబోయే 600 మె.వా., జూరాల జలవిద్యుత్ కేంద్రం నుంచి 200 మె.వా.తోబాటు పులిచింతల ప్రాజెక్ట్ నుంచి కూడా విద్యుత్ వస్తుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రఏర్పాటునే కాకుండా రాష్ట్రం ఎదుర్కొనబోయే విద్యుత్ సమస్యను ముందుగానే ఊహించి, రాష్ట్ర ఆస్తులు, అప్పులలో తెలంగాణ వాటా 42 శాతం, ఆంధ్రప్రదేశ్ వాటా 58 శాతం ఉంటే విద్యుత్ విషయంలో విద్యుదుత్పత్తి ప్రాజెక్టులు ఏ ప్రాంతంలో ఉన్నా ఉత్పత్తిలో 53.89 శాతం తెలంగాణకు అందించేందుకు చట్టపరంగా హక్కు కల్పించినది సోనియా గాంధీ గారి నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వమని చెప్పక తప్పదు. పునర్విభజన చట్టంలో 53.89 శాతం విద్యుత్‌ను తెలంగాణకు చట్టపరంగా కల్పించడంవలనే తెలంగాణ శాసనసభలో ఈ తీర్మానం చేయడానికి వీలు కలిగింది. భవిష్యత్తులో తెలంగాణలో పూర్తిగా విద్యుత్ కొరతను తొలగించాలని ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4000 మె.వా. విద్యుదుత్పత్తి చేయాలని చట్టంలో పొందుపరుస్తూ మనకు వీలు కల్పించింది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో త్వరలో 1600 మె.వా. విద్యుదుత్పత్తి చేస్తామని చెబుతున్నారో దానిని గత యూపీఏ ప్రభుత్వ హయాంలోనే ఆమోదించారు. రామగుండంలో గతంలో బిపిఎల్ కంపెనీతో విద్యుదుత్పత్తి కేంద్రాన్ని స్థాపించడానికి ఒప్పందం కుదుర్చుకొన్నా కొన్ని కారణాల వలన బిపిఎల్ వెనక్కు తగ్గింది. ఆ స్థలం ఇపుడు విద్యుదుత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పడానికి మనకు ఉపయోగపడుతుంది. ఎవరైనా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన హక్కులను రాకుండా చేస్తే వారిని మీరు విమర్శించండి, బాధ్యులను చేయండి. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షపాతిగా, వారి హక్కులను కాపాడేలా తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకొనేలా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీని నిందించడం సమంజసం కాదని తెలియజేస్తున్నాను.

గత చాలా కాలం నుంచి తెలంగాణ ప్రజలు వివక్షకు గురయ్యారు. ఆ వివక్షకు తెలంగాణ రాష్ట్ర అవతరణతో ముగింపు వచ్చింది. రైతులు, రైతు కూలీలకు ప్రయోజనం కలిగి రాష్ట్రం సస్యశ్యామలంగా వర్ధిల్లాలి. కానీ దురదృష్టమేమెంటే ప్రకృతి సహకరించక వర్షాభావ పరిస్థితులు ఏర్పడినపుడు రైతాంగానికి ఇబ్బందులు ఎదురుకాకుండా దృష్టి సారించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుంది. వ్యవసాయానికి కావలసింది పెట్టుబడి. కొత్త రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పడటంతో రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో కొత్తగా మళ్లీ అందరికి అప్పులు వస్తాయసని భావించారు. ఎన్నికల సమయం కాబట్టి ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతుల రుణాలను మాఫీ చేస్తుందనే భావనతో రైతులెవ్వరూ రుణాలను చెల్లించలేదు.

6.00 సా. గతంలో కొంతమేరకు చెల్లించే పరిస్థితి వుండవచ్చు. ఏమైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. జీవో ఇచ్చింది. till end of September వరకు మీ ప్రభుత్వానికి ప్లాను లేదు. ఈ సంవత్సరం ఎప్పుడు బ్యాంకులకు పోతారు, 4250 కోట్లు ఎప్పుడు రిలీజ్ చేస్తారు? రైతాంగానికి అంతా మొత్తం 17000 కోట్లు నుంచి 19 వేల కోట్లు అని మీరు చెప్పారు. ఎన్నికల సందర్భంగా తెలుగు మేనిఫెస్టోలోనో, ఇంగ్లీషు మేనిఫెస్టోలోనో లక్ష రూపాయలు రుణాలు మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. అంటె, ఎల్‌టి లోన్లు, షార్టుటరమ్ లోన్సు అన్ని రుణాలు మాఫీ చేస్తారని వారు భావించారు. కొత్త నినాదాలు ఇచ్చి తెలుగు మెనిఫెస్టోలో పొరపాటు పడింది, వి విల్ గో బై ఇంగ్లీషు మెనిఫెస్టో అని లాంగ్ టరమ్ లోన్సును పక్కకు జరిపారు. షార్టుటరమ్ లోన్లు, పంట రుణాలు ఇచ్చారు. 19-17 వేల కోట్లకు వచ్చింది. ఖరీఫ్ పంటకు కూడా పెట్టుబడి కావాలి. మీరు కూడా రైతు కుటుంబం నుంచి వచ్చారు. జూలైలో పెడతామని, చివరకు జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు, ఖరీఫ్ సీజన్ ముగిసేవరకు కూడా రైతులకు అప్పు ఇచ్చారు. మీరు బ్యాంకులకు 25 శాతం రుణాలు మాఫీ చేసి రూ.4250 కోట్లు సెప్టెంబరు 28-29 తేదీ వరకు చేస్తూ, అక్టోబరు 15 తేదీని డెడ్‌లైనుగా పెట్టుకున్నారు. ఉదయం గౌరవ వ్యవసాయశాఖ మంత్రి గారు ఇదే అంశం పై చెపుతూ, మా ప్రభుత్వం 8 వేల కోట్లతో అప్పులు ఇచ్చింది అన్నారు. మళ్లీ వారే చెప్పారు. ఈ అప్పుతో లబ్ది పొందేవారు దాదాపు 36 లక్షలు పైచిలుకు వుంటే, ఇంతవరకు 19 వేల పైచిలుకు మాత్రమే బ్యాంకు నుంచి అప్పు పొందడం జరిగిందని చెప్పారు. నేను చెప్పడం లేదు, ఇది వున్నది వున్నట్లుగా మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. అక్టోబరు వరకు కూడా రైతాంగానికి కల్పించే రుణ సౌకర్యం 50 శాతం కూడా లేదు. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు కాలంలో వ్యవసాయానికి పెట్టుబడులు అవసరం వున్న రైతు బ్యాంకు నుంచి అప్పు లభించక విధిలేని పరిస్థితిలో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్లి వడ్డీకి 3-4 శాతంతో పెట్టుబడులు సమకూర్చుకున్నారు. కనీసం రెండు

రూపాయల చొప్పున వడ్డీకి రుణాలు తీసుకున్నారు. నెలకు రెండు రూపాయలు వడ్డీ, కాదు నూటికి 5 రూపాయల వడ్డీ చొప్పున అప్పు తెచ్చుకుని పెట్టుబడులు పెట్టారు. దాని పరిస్థితి ఏమైంది? విద్యుత్తు, ఇవాళ శ్రీశైలం ప్రాజెక్టులో నీరు చేరుకోలేదు. ఒక్కచుక్క లేదు. త్రాగడానికి మాత్రమే ఇచ్చారు. పూర్తిగా విద్యుత్తుపై ఆధారపడే పరిస్థితి వుంది. విద్యుత్తు అంతారాయం గాని, వాటి వేళలో కుదింపుగాని గత ప్రభుత్వంలో కంటె, గత దశాబ్దం కాలం , 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వంలో 7 గంటలపాటు విద్యుత్తు సరఫరా చేయడం జరిగింది. ఖచ్చితంగా, పగలు 4 గంటలు, రాత్రి 3 గంటలు అంతరాయం లేకుండా ఇవ్వడం జరిగింది. రైతాంగం దానికి అలవాటు పడ్డారు. విద్యుత్తు సరఫరా చేస్తుందనే విశ్వాసంతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు. గతంలో ఎ,బి,సి, అని మూడు గ్రూపులు వుండె. అందరికి తెలుసు.

(అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, కరెంటు విషయంలో వాస్తవాలు మాట్లాడకుండా ఏదో మట్లాడారు. నేను చెప్పిన మాట వాస్తవం. అందరికి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు రాయలసీమ, ఆంధ్రలో 4870 ఇండస్ట్రీస్ వుంటె, కేవలం 60 ఫీడర్సు మాత్రమే వుండేవి, 7 గంటలు కరెంటు అందరికి ఇచ్చామన్నారు. 4300 ఫీడర్సు వున్న తెలంగాణాలో కేవలం ఒక 60-70 ఇచ్చారు. మేము ఇచ్చాము, మీరు ఇవ్వలేదు అన్నారు. మేము అందరం కలిసి వెళ్లాము. కేవలం బోర్ల మీద ఆధారపడిన ప్రాంతం, వ్యవసాయం మీద ఆధారపడి వుంది. వారి దగ్గర ఏడు గంటలు ఎట్లా ఇస్తారు? చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపూర్, ఇతర జిల్లాల్లో ఇచ్చారు. నిజంగా కరెంటు అవసరం వున్న 7 గంటలు ఇస్తలేరు. దయచేసి, 7 గంటలు ఇప్పించండని అడిగితే, ఈ సమచారం ఎవరు ఇచ్చారని అనగా మేము వెబ్సైటులో చూశాము అన్నాను. విద్యుత్ సౌధకు వెళ్లాము. ముఖ్యమంత్రిగారిని కూడా కలిశాము. తమరు పరిష్కారం చేయాలని చెపితే, మా మాట వినిపించుకోలేదు. తప్పించుకున్నారు. ఇది వాస్తవం కాదా? దయచేసి, నేను అవాస్తవాలు మాట్లాడడం లేదు. ఆ సమాచారాన్ని రికార్డు తెప్పించుకుని చూడండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- సభ్యులు చేసిన సూచనలకు సంపూర్ణ సమధానం చెప్పే అవకాశం వారికి వుంది. రాయలసీమలో ఏవిధంగా ఇచ్చారో నేను వెరిఫై చేయలేదు. నేను వాస్తవం చెప్పుతున్నాను. తెలంగాణ ప్రాంతంలో 2004 నుంచి 2009 వరకు నేను సభ్యుడిగా వున్నాను. 2009 తరువాత లేకున్నా కూడా ప్రజా జీవితంలో, ఒక రైతుగా ప్రజల మధ్యలో వున్నాను. గతంలో 7 గంటలు ఖచ్చితంగా రావడం జరిగింది. తెలంగాణ జిల్లాలలో, ఇక్కడ రికార్డు తెప్పించుకోండి. రెండవది, ఎబిసి, మూడు గ్రూపులతో 24 గంటలో పగలు 4 గంటలు రాత్రి 3 గంటలు విద్యుత్తు సరఫరా చేయడం జరిగింది. నాలుగు గంటలు సరఫరా చేయడంతో డ్రైక్రాప్సు పండించుకోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వరి పంట పెట్టుకోకండని చెప్పారు. వాస్తవంగా ఆరుతడి పంటలను పెట్టుకోవాని దినంలో నాలుగు గంటలు కరెంటు వస్తుందన్నారు. గత జూలై, ఆగస్టులలో ఏమి జరిగింది? ఎబిసి మూడు గ్రూపులు వున్నవాటిని ఎబిసిడిగా, 5 గ్రూపులుగా చేశారు. రెండు గ్రూపులకు పూర్తిగా రావడం లేదు. ఆరుతడి పంటలకు వినియోగించే అవకాశం వుండదు. పెట్టుబడులు సమకూర్చుకోవడంలో ఇబ్బందులు, అధిక వడ్డీతో అప్పులు తెచ్చుకోవడం విద్యుత్తు సరఫరా లేకపంటల దిగుబడి తగ్గడం, తడి ఆరిపోయి పూర్తిగా పంటలు కోల్పోవడం వల్ల రైతాంగం కుదేలు అయింది. అందులో డిస్‌ప్యూట్ లేదు. ప్రభుత్వం రైతాంగాన్ని కాపాడాలి. విద్యుత్తు కొనుగోలు చేశామంటున్నారు. అధికారంలో వున్నారు కాబట్టి దయచేసి, జూన్ నుంచి అక్టోబరు వరకు ఎంత కరెంటు కొన్నారు? ఆ వివరాలు కావాలి. ఇంత ప్రధానమైన చర్చ జరుగుతుంటె మీరు నోటు ఎప్పుడు ఇచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు ఇచ్చారు. ఇంత ప్రధాన్యమైన అంశం సభలో చర్చ చేస్తుంటె, ప్రభుత్వంపై ఆరోపణ చేయడం కాదు. వాస్తవంగా విద్యుత్ ప్రతి నెల ఎంత విద్యుత్ కొంటున్నారు? చెప్పాల్సిన బాధ్యత మీ మీద వుంది. ఆ వివరాలు సభలో పెట్టాలి. జూలై, ఆగస్టు, సెప్టెంబరు మూడు మాసాలలో పూర్తిస్థాయిలో కొరత ఏర్పడింది. అందువల్ల తడి ఆరిపోయి, దానికి తోడు ట్రాన్స్‌ఫారములు కాలిపోవడం, వాస్తవంగా ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో 24 గంటల్లో ట్రాన్స్‌ఫారములు రెస్టోర్ చేయాలి. వారంలోపల రిపేర్ చేయాలి. ముఖ్యమంత్రిగారు కరింనగర్‌లో రెవ్యూ చేసినప్పుడు రోలింగు స్టాకు ఎంత వుందని అడిగారు.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్‌రావు:- కాంగ్రెసు జమానాలో వుంది. కరెంటు నేను చూస్తున్నాను. తప్పనిసరిగా నేను సమాధానం చెపుతాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి :- మీ మంత్రిగారు చెపుతారుగా? ..

మేడమ్ డిప్యూటీ స్పీకరు:- ఒక్క నిముషంలో ముగించండి?

శ్రీ టి.హరీష్‌రావు:- వారం రోజులలో ట్రాన్స్‌ఫారమ్ రాలేదు అంటున్నారు. స్పెసిఫిక్‌గా కేసు వుంటె చెప్పండి? రెవ్యూ చేయడం జరుగుతుంది. వారం రోజులలో చేయడం జరుగుతుంది. ఈ ప్రభుత్వంలో అట్లా జరగడానికి వీలు లేదు. ప్రభుత్వం స్పష్టంగా డైరెక్షన్ ఇచ్చింది. 24 గంటల్లో ఇవ్వాలని చెప్పాము. రెక్టిఫై చేస్తుంది. 1-2 చోట్ల స్పెసిఫిక్‌గా వుంటె చెప్పండి? దయాకరరావుగారు కరెంటు లేదని, పంటలు పండడం లేదని బస్సు యాత్ర చేశారు. పంటలు పండడం లేదని మీరే అంటారు, పండిన పంటకు ధర రావడంలేదని మీరే అంటారు. ఏమి మాట్లాడతారో అర్థం కావడం లేదు. దానిని నాలుక అనాలో తాటి మట్ట అనుకోవాలో వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. నేను శాసన సభలో విద్యుత్తు వ్యవహారా లు చూస్తున్నాను.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క :- ఏమి మాట్లాడుతున్నారు? ""నాలుకను తాటిమట్ట'' అంటున్నారు.

శ్రీ టి.హరీష్‌రావు:- ఒక మినిష్టరును , సభను మీరు తప్పుదోవ పట్టిస్తున్నారు. మీరు ఏమి మాట్లాడతారో మాట్లాడండి?

(అంతరాయం)

(మేడమ్ డిప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ డిప్యూటి స్పీకర్:- గవర్నమెంటు సైడు నుంచి క్లారిఫై చేశారు. జీవన్‌రెడ్డిగారు మీరు మాట్లాడండి?

శ్రీ టి.జీవన్ రెడ్డి:- మీరు ఇక్కడ ఉధ్యమ నాయకుడు కాదు. మంత్రిగా వున్నారు. కాబట్టి మంత్రిగా బిహేవ్ చేస్తే బాగుంటుంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్:- మీరు సబ్జెక్టు మీద మాట్లాడండి?

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- రైతులు సమస్యల వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉత్పన్నం కాకూడదు.

6.15 స్తా. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం చాలా ఇబ్బంది పడింది. పెట్టుబడులు సమకూర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. రుణ మాఫీపై స్పష్టత లేదు. అవసరం ఉన్న సమయంలో పెట్టుబడి లభించక ప్రయివేటు వడ్డీవ్యాపారస్తులను ఆశ్రయించడంతో రైతులకు అప్పుల భారం పెరిగిపోయింది. విద్యుత్ అంతరాయంతో పంట తడి ఆరిపోయి దిగుబడి తగ్గిపోవడం వల్ల రైతాంగం కుదేలైంది. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం నిజంగా దురదృష్టకరం . రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించాలి. వారికి ఏ విధంగా ధైర్యం కల్పించాలి, ఆ కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలనే ప్రయత్నం చేయాలి. రైతాంగానికి భరోసా కల్పించాలి.

2004కు పూర్వం కూడా ఆత్మహత్యలు ఉండేవి. 2004లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతాంగానికి ఆత్మవిశ్వాసం కల్పించే విధంగా పని చేసింది. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఉద్యమం చేస్తే కాల్పులు జరిపింది. కాని కాంగ్రెస్ పార్టీ రైతు పక్షాన నిలిచి రాజశేఖర్ రెడ్డిగారు మొట్ట మొదట ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం పెట్టడం జరిగింది. దానితోపాటు విద్యుత్ బకాయిలు, విద్యుత్‌కేసులు అన్నీ రద్దు చేయడం జరిగింది. 2004 నుండి 2014 వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని సంపూర్ణంగా అమలు చేసింది. రైతాంగానికి బాసటగా నిలిచింది. రైతు సంక్షేమానికి అండగా నిలబడడానికి ఎవరైనా రైతులు ఆత్మహత్య చేసుకుంటే జి.ఒ. నెం .421 జారీ చేసి, ఆ జిఒ ద్వారా రూ.1.50 లక్షలు ఇచ్చే విధంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది. కష్టకాలంలో రైతాంగానికి అండగా నిలబడండి. 400 మంది రైతులు అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.

(అంతరాయం)

మెదక్ జిల్లాలో 76మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి (విద్యాశాఖ మంత్రి) : గౌరవ సభ్యులు మాట్లాడడం మొదలు పెట్టిన దగ్గర నుండి ఇప్పటి వరకు ఒకటే భావాన్ని తిప్పి తిప్పి ఉటంకిస్తూ చెబుతున్నారు. రైతుల ఆత్మహత్యలు రైతుల ఆత్మహత్యలు అని అంటున్నారు. దాని గురించి చర్చ పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎన్ని గంటలైనా చర్చిద్దామని అన్నాము. మా ప్రభుత్వం వచ్చి నాలుగైదు నెలలైంది. ఇంతకు ముందు చేసిన అప్పుల వల్ల వాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటే చేసుకొని ఉండవచ్చు. పంట అయి పోయిన తరువాత అప్పుల వాళ్లు అడగడానికి వస్తారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులు అప్పటి ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల అలా జరిగింది. ఏ నెలలో ఎంత మంది చనిపోయారో లెక్క చెప్పండి. మీరు ఎంత సబ్సిడీ ఇచ్చారు? ఒకటే వాక్యాన్ని అర్థ గంట నుండి మాట్లాడుతున్నారు. అది పూర్తి చేస్తే వేరే సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి: గౌరవ మంత్రిగారు లిస్టు అడిగారు. లిస్టు ఉంది. మీకు పంపిస్తాను. వెరిఫై చేయించండి. ముఖ్యమంత్రిగారి నియోజక వర్గం గజ్వేల్‌లో 19 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వారికి ఏ విధంగా భరోసా ఇస్తారు? వారిని ఎలా ఆదుకుంటారు? రైతు ఆత్మహత్య చేసుకుంటే ఆయనకు కౌలుకు ఎవరు ఇచ్చారని బెదిరించడం, కౌలుకు ఇచ్చిన వాడిని బెదిరించడం, అప్పు ఇచ్చిన వాడికి లైసెన్స్ ఉందా అని బెదిరించడం లేదంటే నీ భూమి పోతుందని

J-11-12

బెదిరించడం జరుగుతుంది. బాధ్యత నుండి వైదొలగుతున్నారు తప్ప ఇంకొకటి కాదు. గతంలో ఆత్మహత్యలు జరిగాయి. జరగలేదని అనడం లేదు. గతంలో తీసుకున్న చర్యలకు తోడు ఆత్మహత్యలు జరిగినప్పటికీ ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి చర్యలు చేపట్టడం జరిగింది. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాము. 2004కు పూర్వం వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం అమ్ముదామంటే మిల్లర్లు కొనకుండా క్వింటాల్‌కు రూ.50లు తక్కువ చేయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఐకెపి ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనడం జరిగింది. కరీంనగర్‌లో హయ్యెస్ట్ ప్రొక్యూర్‌మెంట్ చేయడం జరిగింది. 2004 నుండి 2006 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. అది అంత గొప్పగా లేకపోవడం వల్ల వారికి అదనంగా క్వింటాల్‌కు రూ.50లు ఇవ్వడం జరిగింది.

బిటి కాటన్ విత్తనానికి ధర క్వింటాల్ రూ.1800 ఉంటే దానిని ఇప్పుడు రూ.1000లు తగ్గించి, రూ.800లకు అందించే విధంగా చర్యలు చేపట్టాము. Fact is fact, it is on record.

వాస్తవం చెబుతున్నాను. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆర్థికంగా సహాయం చేయాలి. గతంలో మేము రూ. 1.50 లక్షలు ఇచ్చాము. మారిన పరిస్థితుల దృష్ట్యా రూ.5 లక్షలు ఇవ్వాలి. ఆత్మహత్యలు చేసుకున్న 400 మంది రైతులకు ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతాంగానికి గిట్టుబాటుగా లేదు. నూనె గింజలకు గిట్టుబాటు లేదు. వరిధాన్యానికి రూ.1400, మొక్కజొన్నకు రూ.1310, పత్తికి రూ.4050లు ఉంది. వాటికి గిట్టుబాటు ధర లేదు. పంట దిగుబడి తగ్గిపోయింది. అది ప్రభుత్వం బాధ్యత.తక్కువ దిగుబడి వచ్చింది కాబట్టి క్వింటాల్‌కు కనీసం రూ.100లు బోనస్ ఇవ్వండి. రైతాంగానికి ఉపయోగం ఉంటుంది. తెలంగాణా ప్రాంతం కరువుతో తల్లడిలుతుంది. 355 మండలాలను కరువు మండలాలని జిల్లా కలెక్టర్లు నివేదిక పంపినట్లుగా పేపర్‌లో వచ్చింది. వాటిని కరువు మండలాలుగా ప్రకటిస్తే రాబోయే కాలంలో అయినా ఆ రుణాలను రీషెడ్యూల్ చేయడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు మెంటనే స్పందించి కరువు మండలాలను గుర్తించి, కేంద్రానికి పంపాలని కోరుతున్నాను.

మీరు రైతులకు ఏడు గంటలు విద్యుత్ ఇవ్వాలని అనుకుంటున్నారు. ఎ,బి,సి అనే మూడు గ్రూపులుగా గుర్తించి విద్యుత్ ఇస్తే ఆరుతడి పంటలను ప్రోత్సాహించినట్టు అవుతుంది. రైతులకు రాత్రి పూట కరంటు ఇవ్వకుండా, కరంటు వినియోగం తక్కువ ఉంటుంది కాబట్టి పగటి పూట కరంటు ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వల్ల తెలంగాణాకు రావలసిన విద్యుత్ 53.89 శాతం రాలేకపోతుంది. మొత్తం హౌస్ అంతా మీ వెనుక ఉంది, శాసనసభ్యులంతా మీ వెనుక ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వకుంటే ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదా? పోరాటం చేసి తెలంగాణా రాష్ట్రం సాధించుకున్న చరిత్ర తెలంగాణా ప్రాంతానికి ఉంది. విద్యుత్ సరైన నిష్పత్తిలో రావడం లేదంటే అది ఈ ప్రభుత్వ వైఫల్యం తప్ప ఇంకొకటి కాదు. ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి భుజస్కంధాలపై ఉందా?

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు విద్యుత్ కొనుగోలుపై రూ.2572 కోట్లు ఖర్చు పెట్టి కొన్నట్టుగా చెప్పారు. ఏ నెలకు ఎంత కొన్నారని అన్నారు. దానికి సమాధానం జూన్ నెలలో రూ.396.55 కోట్లు, జూలై నెలలో రూ.469.38 కోట్లు, ఆగస్టు నెలలో రూ.483.25 కోట్లు, సెప్టెంబర్ నెలలో రూ.389.54, అక్టోబర్ నెలలో రూ.833.52 కోట్లు మొత్తం రూ.2572.24 కోట్లు విలువ గల కరెంటును రాష్ట్రప్రభుత్వం కొన్న విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా మీరు చెప్పింది విన్నాము. ఆత్మహత్యల గురించి పదే పదే చెప్పారు. ప్రకృతిని శాసించే అధికారం ఎవరికీ లేదు.

6.30 సా.

కరెంట్ కొనుగోలుకు సంబంధించి గౌరవ ముఖ్య మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. కరెంట్ ఎక్కడ దొరికినా కొనాలి, డబ్బు కోసం చూసుకోకూడదు, రైతుల సంక్షేమం, శ్రేయస్సు కోసం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చైనా పరవాలేదు అన్నారు. మనకు రావలసిన వాటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రాకపోవడం వల్ల, విద్యుత్ కొరత ఏర్పడడం వల్ల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కరెంట్ కొనడం జరిగింది. ఇది రైతుల పంటను రక్షించుకోడానికి చేసిన నిర్ణయం తప్ప మరొకటి కాదు. ప్రకృతిని శాసించే అధికారం మనకు లేదు. ఇప్పుడు నైరుతి రుతుపవనాల యొక్క సగటు వర్షపాతం 31 శాతం. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా ఆత్మహత్యలు పెరిగిపోయాయనడం సమంజసం కాదు. ఇది బాధాకరం అధ్యక్షా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి చూసినట్లయితే, 2004-05 లో -28 శాతం వర్షపాతం నమోదయ్యింది అదే విధంగా ఆత్మహత్యలు 816 జరిగాయి. అదే విధంగా 2005-06 లో +25 శాతం వర్షపాతం నమోదయ్యింది, ఆత్మహత్యలు 360 జరిగాయి, 2007-08 లో వర్షపాతం +5, ఆత్మహత్యలు 275, 2008-09 లో -7 పర్సెంట్ వర్షపాతం, 259 ఆత్మహత్యలు,

2009-10 లో -26 శాతం వర్షపాతం, 96 ఆత్మహత్యలు, 2010-11 లో +22 శాతం వర్షపాతం, 132 ఆత్మహత్యలు, 2011-12 లో -26 శాతం వర్షపాతం, 151 ఆత్మహత్యలు, 2012-13 లో +1 శాతం వర్షపాతం, 116 ఆత్మహత్యలు, 2014-14 లో +25 శాతం వర్షపాతం నమోదుకాగా 60 ఆత్మహత్యలు జరిగాయి. ఇది మనకు అధికారులిచ్చిన సమాచారం. ఈ సంవత్సరం ప్రకృతి మనకు సహకరించలేదు. వర్షపాతం సరిగ్గా నమోదు కాలేదు, ఆత్మహత్యలు జరిగాయి, కాదనడం లేదు. ఆత్మహత్యలు కేవలం ఇప్పుడే జరిగాయి, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా జరిగాయి, కేసీఆర్ గారు వచ్చాకా జరిగాయి అని మాట్లాడడం సరైనది కాదు. ఆ కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలో, ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నాము. అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అంటున్నారు. మేము అధికారంలోకి వచ్చి అయిదు నెలలు అయ్యింది, అంతకు ముందు మీరే కదా అధికారంలో ఉన్నారు. ఎక్స్‌గ్రేషియాని సకాలంలో ఇచ్చారా? పదేళ్ల కింద జీఓ ఇచ్చారు, దానిని సక్రమంగా అమలు చేశారా? కాబట్టివాస్తవాలు మాట్లాడుకుందాము. రాజకీయ ఆరోపణలు చేయడం మంచిది కాదు. జీవన్‌రెడ్డి గారు కొనుగోలు కేంద్రాల గురించి ప్రస్తావించారు. నేను వాస్తవాలు చెబుతున్నాను. ఈ సంవత్సరం మార్క్‌ఫెడ్ ద్వారా 157 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసాము. గత సంవత్సరం 104 కేంద్రాలను కొనుగోలు చేశారు. మేము ఇప్పటివరకూ 6.57లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొన్నాము. గత సంవత్సరం కేవలం 1.64 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. కాటన్ ప్రొక్యూర్‌మెంట్‌కి సంబంధించి ఈ సంవత్సరం 56 సెంటర్లను ఓపెన్ చేయడం జరిగింది. గత సంవత్సరం జీరో అధ్యక్షా. ఈరోజుకి 5.44లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసాము, గత సంవత్సరం జీరో అధ్యక్షా. ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్‌కి సంబంధించి, గత సంవత్సరం 702 ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్స్‌ని ఓపెన్ చేసాము. గత సంవత్సరం ఇదే సమయానికి 377 సెంటర్స్‌ని ఓపెన్ చేయడం జరిగింది. ఇప్పటికీ మేము 1.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం 0.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇది వాస్తవం. కొనుగోలు విషయంలో మార్కెటింగ్ శాఖా మంత్రి గారితో, సివిల్‌సప్లైస్ మినిస్టర్ గారితో, నాతో ముఖ్యమంత్రి గారు ప్రతిరోజు మాట్లాడుతూ కనీస మద్ధతు ధర లేకుండా రైతులకు అందించకూడదు, తప్పని సరిగా కనీసమద్ధతు ధర కల్పించాలని ఏ రోజుకారోజు మానిటర్ చేస్తున్నారు. మాది రైతు ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం. ఈ సంవత్సరం లక్షకోట్ల రూపాయల బడ్జెట్‌లో సుమారు రూ. 8511 కోట్లు కేవలం అగ్రికల్చర్ రంగానికి కేటాయించారు. అంటే 7.06 శాతం అన్నమాట. గతంలో, సమైక్య రాష్ట్రంలో బడ్జెట్‌లో 2.8 శాతం మాత్రమే వ్యవసాయ రంగానికి కేటాయించారు. మా ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంది. ఎట్టి పరిస్థితులలో రైతుల విషయంలో రాజీ పడేది లేదు. రైతులను కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. మార్కెటింగ్ మినిస్టర్, సివిల్ సప్లైస్ మినిస్టర్, నేను ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడైనా లోపాలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి, వ్యక్తుల వల్ల లోపాలు జరుగుతాయి, తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, రైతాంగానికి రుణమాఫీ పథకాన్ని అమలు చేయడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఈనాడు ముప్పై ఆరు లక్షల మంది రైతులకు రూ. 17,000 కోట్ల మేరకు రుణ మాఫీ చేసాము. మా ప్రభుత్వం జూన్ 2వ తేదీన అధికారంలోకి వచ్చింది. మేము ఆ రోజు బాధ్యతను స్వీకరించడం జరిగింది. జూన్ 4వ తేదీన ముఖ్యమంత్రి గారు బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. 30 రకాల బ్యాంకులు ఇన్‌వాల్వ్ అయ్యాయి. రైతులు ఏ బ్యాంకు నుండి ఎంత అప్పును తీసుకున్నారనే సమాచారాన్ని బ్యాంకర్లు ఇవ్వడంలో జాప్యం జరిగింది. దానికి సంబంధించి G.O.Rt.No. 401, dated 19th July, 2014 ద్వారా ఒక కమిటీని వేయడం జరిగింది. అప్పుల మాఫీకి సంబంధించి ఒక జీఓను ఇష్యూ చేయడం జరిగింది. దీనికి సంబంధించి 592 జీఓ ద్వారా కేబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. సెప్టెంబర్ 17న వేయడం జరిగింది. రైతుల ఇంట్రస్ట్‌ని కాపాడడం కోసం వారి మాదిరిగా మూడు సంవత్సరాలు కాకుండా, నవంబర్ నెల లోపు, టార్గెట్‌ను ఫుల్‌ఫిల్‌చేసే విధంగా రైతులను ఆదుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, నాలుగు మాసాలైనా ఇప్పటికీ రైతుకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. రుణమాఫీని సకాలంలో చేయకపోవడంతో రైతాంగం ప్రైవేట్ వ్యక్తుల దగ్గరకు వెళ్లి అధిక వడ్డీకి అప్పుతెచ్చుకొని, రుణాలు సకాలంలో చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు అయిదు వేల రూపాయలను ప్రోత్సాహకం కింద ఇచ్చారు. ఆత్మహత్యలు మా హయాంలో జరగలేదని నేను అనడం లేదు. మీ మాదిరిగా బాధ్యత లేకుండా మేము వ్యవహరించలేదు. రైతులు నమ్మి ఓట్లేశారు. ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.

6.45 సా. శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులకు రిక్వెస్ట్ ఏమంటే మేము కూడా 10 సంవత్సరములు శాసనసభలో కూర్చున్నాము. వారు కూడా కూర్చున్నారు. 10 సంవత్సరాల కాలంలో ప్రజల గొంతుకై అన్ని సమస్యలు గురించి మాట్లాడము. ఆ మాటను మర్చిపోకండి. ప్రజల గొంతుకై, ప్రజల పక్షాన ఉన్నటువంటి పార్టీ ప్రభుత్వానికి వస్తే ఎంత concern ఉంటదో గుర్తెరిగి మాట్లాడమంటున్నాను. అడ్డగోలుగా కాకుండా గుర్తెరిగి మాట్లాడమని అంటున్నాను. గౌరవసభ్యులు ఈ 5నెలల కాలంలో ఎన్ని డబ్బులు విడుదల చేశారని అడుగుతున్నారు. జీవన్ రెడ్డి గారు మీరు మంత్రిగా కూడా పనిచేశారు. దేశ చరిత్రలో రూ.17వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రభుత్వానిది కాదా? మీ యుపిఏ సర్కార్ ఆనాడు ఎవరి బకాయిలు రద్దు చేశారంటే ఎవరైతే కట్టలేక బ్యాడ్ అకౌంట్స్ ఉంటాయో అలాంటివి మాత్రమే మాఫీ చేశారు. ఆ రోజు బాగా డిమాండ్ వస్తే పూర్తిగా చెల్లించిన వారికి రూ.5వేలు మాత్రమే తిరిగి చెల్లించారు. మీ యుపిఏ సర్కార్ తెలంగాణ10 జిల్లాలకు మొత్తం కలిపి రూ.3,376కోట్లు మాత్రమే ఇచ్చింది.

తెలంగాణా ప్రభుత్వం రూ.17వేల కోట్లల్లో మొదటి Installmentగా రూ.4250కోట్లు ఒకే జి.ఓ.లో ఇచ్చింది. మీరు మంచి చేసినప్పుడు అప్రిషియేట్ చేసే ప్రయత్నం చేయండి. కొత్త రాష్ట్రమైనా, డబ్బులకు ఇబ్బంది ఉన్నప్పటికి కూడా బాధ్యతతో ఇచ్చిన మాటకు కట్టుబడి హామి అమలు చేస్తున్నదీ ప్రభుత్వం. మీరు అనాడు రూ.3వేల కోట్లిస్తేనే మిమ్ముల్ని పొగిడినాం, మీ మీటింగ్‌లో పాల్గొన్నాం కదా. రూ.4250కోట్లు ఇచ్చి కూడా ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. మాది చేతల ప్రభుత్వమే కానీ, ప్రచారం చేసుకోం. రెండవది ఖచ్చితంగా ఈరోజు మా గౌరవ సహచర మంత్రిగారు అనేక రకాల విషయాలు చెప్పారు. ఈ రోజు మేము ఐకెపి సెంటర్స్‌ను, మార్కెట్ సెంటర్‌లను, సిసిఏ సెంటర్‌లను ఓపన్ చేయలనుకుంటే వాళ్లు ఇప్పుడు తేమ ఎక్కువ ఉంటుదని, నవంబర్ మాసంలో ఓపన్ చేస్తే బాగుంటదని చెప్పారు. మా ప్రభుత్వం చాలా concernలో క్రియేటివిటీతో కూడుకున్న ప్రభుత్వం కాబట్టి అందరికన్నా ముందే మేము ఓపెన్ చేశాము.

మొక్క జొన్నల విషయంలో కూడా మేమిచ్చిన లెక్క తప్పా? ఈ రోజు బయటి మార్కెట్‌లో 1000 రూపాయలున్నప్పటికి కూడా రూ. 1310కు మక్కలు కొన్న చరిత్ర ఏ ప్రభుత్వానిదని అడుగుతున్నాను. దయచేసి నేను చెప్పేదేమంటే మీరు ఆగమాగం కాకండి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం అయ్యింది. నిన్న మా ముఖ్యమంత్రి గారు ఎంతో గొప్పగా చెప్పారు. 50 రోజులు కాదు 100రోజులైనా సభలో మాట్లాడుకుందామని ముఖ్యమంత్రి గారు చెప్పినప్పుడు మాకేమి concern ఉన్నట్లు మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చించిన పాపాన పోలేదు.

మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాడు వందల సార్లు ఈ సమస్యలపై సభలో అడిగినప్పటికి అప్పటి ముఖ్యమంత్రి స్పందించిన పాపాన పోలేదు. అటాక్ చేసే ప్రయత్నం చేశారు. కానీ, మా ముఖ్యమంత్రి గారు ప్రతి విషయాన్ని మేమే చెప్పాలని, నెగిటివ్ ఉండొద్దని, ప్రజల పక్షాన ఉండాలని చేస్తున్నప్పుడు అప్రిషియేట్ చేసే ప్రయత్నం చేయండి. చివరిగా ఒక విషయాన్ని చెబుతున్నాను. ప్రసంగం ఏమీ చేయడం లేదు. బడ్జెట్‌పై వంద గంటలైనా మట్లాడకుందాం. మీరు అయినదానికి, కాని దానికి మాట్లాడే ప్రయత్నం చేయకండి. ఇవ్వాళ నాలుగుకోట్ల ప్రజలు ఆశిస్తున్నది Constructive Support. ఇప్పుడున్నటువంటి గందరగోళ పరిస్థితుల్లో నవ్వే వాడి ముందు జారిపడే పరిస్థితి తేవద్దు. బాధ్యత గల ప్రతిపక్షంగా ఉండి రైతుల ఆత్మహత్యలు నివారించే ప్రయత్నం చేయాలి, రైతులకు ధైర్యం, ఆత్మస్థైర్యం కలిగించే ప్రయత్నం చేయాలి. రైతులకు ఏమి కావాలో అది చేయాలి. కేంద్రం నుంచి, ఇతరత్ర బయటనుంచి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయాలి. అంతే గానీ ఎప్పుడు రాజకీయాలు మట్లాడి ప్రజల ముందు పలచన బడే ప్రయత్నం చేయవద్దని మీకు విజ్ఞప్తి సూచిస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: జీవన్ రెడ్డి గారు, ఆల్‌రెడి మీరు కంక్లూడ్ చేశారు. వ్యవసాయ శాఖా మంత్రి గారు, మీరు 2నిమిషాలలో కంప్లీట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: గౌరవ శాసనసభ్యులు జీవన్ రెడ్డి గారు ఒక్క రూపాయి కూడా రైతులకు రుణ మాఫీ చేయలేదని చెప్పడం వలన నేను మరొకసారి మాట్లాడుతున్నాను. రాష్ట్రంలో 8312 కోట్ల రుపాయలు మాఫీ చేయగా జీవన్‌రెడ్డి వారి సొంత జిల్లా కరీంనగర్‌లో జరిగిన రుణ మాఫీ వివరాలు నా దగ్గర బ్యాంకుల వారిగా ఉన్నాయి. SBH రూ.284కోట్లు, Andhra Bank రూ.356 కోట్లు, దక్కన్ గ్రామీణ బ్యాంకు రూ.169కోట్లు, సిసి బ్యాంక్, అదర్ బ్యాంక్స్ రూ.285కోట్లు ఈ విధంగా చాలా బ్యాంకుల్లో కలిపి మొత్తం రూ.1,218కోట్లు కరీంనగర్ జిల్లాలోని రైతులకు చెల్లించడం జరిగింది.

తెలంగాణాలో వడగండ్లు పడితే, ఆంధ్రప్రాంతంలో తుఫానులు వస్తాయి. 2009-14లో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు తెలంగాణాలో ఎటువంటి ఇన్‌పుట్ సబ్సిడి చెల్లించలేదు. ఈ ప్రభుత్వం ఆంధ్రాలో మాత్రం నీలం తుఫాను పేరుతో చెల్లించుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రి గారి కేసీఆర్ గారి దృష్టికి తీసుకువెళితే ఒకే ఒక్క జి.ఓ.తో రూ.480కోట్ల ఇన్‌పుట్ సబ్సిడిని విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా కొనుగోళ్ల విషయంలో మార్కెట్ intervention కోసం రూ. 400కోట్లను ప్రవేశపెట్టిన తొలి ప్రభుతం టిఆర్ఎస్ ప్రభుత్వం.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు కంక్లూడ్ చేయలేదు, మధ్యమధ్యలో మంత్రిగారికి మైక్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు చెప్పిన విషయంపై మాట్లాడటానికి నా దగ్గర చాలా వివరాలు ఉన్నాయి. కానీ, అది చాలా సమయం తీసుకుంటుంది. నేను కాంట్రాడిక్ట్ చేయదల్చుకోలేదు. కానీ, ఏ విధంగా నిర్లక్ష్యం జరిగింది చెపుతాను. ఆత్మహత్యలు గత 1998 నుండి జరుగుతున్నాయనేది వాస్తవం. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని 2004లో వచ్చిన మా ప్రభుత్వం వెంటనే ఒక లక్ష రూపాయలు పరిహారం, రూ.50 వేల రుణమాఫీ చేయడానికి జి.ఓ.ను ఇచ్చి 1998 నుంచి ఆత్మహత్యలు చేసుకున్నవారికి అమలు చేయడం జరిగింది. 2004 తరువాత జరిగిన ఆత్మహత్యలకు మీ నిర్లక్ష్యం, మీ బాధ్యత అని అనలేము. కానీ, పరిస్థితుల ప్రభావం వల్ల రైతులను ఆదుకోవడానికి ఉన్నటువంటి జి.ఓ.నెం.421 అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడాన్ని మేము అనేక సార్లు ధర్నాలు చేసిన తరువాత నివేదికలు నిన్నటి నుండి తెప్పిస్తున్న మీరు చేసేది నిర్లక్ష్యమా, కాదా? ఒకసారి ఆలోచించండి. రుణ మాఫీ విషయానికి కూడా నేను పోదల్చుకోలేదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః జీవన్ రెడ్డిగారు మీరు సీనియర్ గౌరవసభ్యులు మీకు కూడా తెలుసు ఒకసారి అలో చేయనని చెప్పిన తరువాత మళ్లీ అలో చేసే పరిస్థితి ఉండదు. మీరు క్లారిఫికేషన్‌తో మాట్లాడండి. I don't allow you.

శ్రీ ఈ. దయాకర్ రావుః అధ్యక్షా, సభను కంట్రోల్ చేయండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ముఖ్యమైన అంశం కావడం వలన లేటైనా మాట్లాడుదామని అనుకున్నాం. ఆల్ మోస్ట్ పవర్ పార్ట్ అయిపోయింది. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇప్పటికే సమయం రాత్రి 7 గంటలయ్యింది, ఎనిమిది తొమ్మిదింటి వరకైనా కూర్చుందాం. రైతుల ఆత్మహత్యలపై అందరికి concern ఉంది. కొన్ని మీరు మంచి చేశారు, కొన్ని మేము మంచి చేశాము. మీరు విస్మరించినవి కూడా మేము చేశాము. ఆవిషయాలను కూడా మంత్రి గారు చెప్పడం జరిగింది. జవాబు చెబుతామండి. అంత తొందరపాటెందుకు, మాకు మాటలు రావా చెప్పడానికి? మీరు పెండింగ్ పెట్టిన రూ.480కోట్ల ఇన్‌పుట్ సబ్సిడిని మేం ఇవ్వలేదా? ఇది ఫ్యాక్ట్ కాదా? మేము వందల సార్లు అనేక ధర్నాలు చేశాము. 4సంవత్సరములు మీరు పెండింగ్‌లో పెట్టింది మేము ఒక్క స్ట్రోక్‌లో ఇచ్చామండి. ఫ్యాక్ట్ కాదా? ఆర్మూర్‌లో ఎర్రజొన్నల రైతులను కాల్చి చంపిన్రు. 5సంవత్సరాల తరువాత వాటిని మేము ఇప్పుడు క్లియర్ చేశాం. ఇవన్నీ వాస్తవాలు కాదా. అనవసరమైనా వివాదం వద్దు, సబ్జెక్ట్ మీద క్రిస్ప్‌గా మాట్లాడుదాం. దయాకర్ గారు, మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి. జీవన్ రెడ్డి గారు 2,3 నిమిషాలలో మీరు కంక్లూడ్ చేయండి, సభను సాఫీగా జరుపుకుందాం.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇన్‌పుట్ సబ్సిడి గురించి మాట్లాడారు. వారు వాస్తవాన్నే మాట్లాడారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడిపై వస్తున్న ఒత్తిడితో అప్పటి ప్రభుత్వం మార్చి, 2014లో ఫైనాన్స్ క్లియరెన్స్ ఇస్తే, అంతలో ఎన్నికలకు నోటిఫికేషన్ రావడం, గవర్నర్ పరిపాలనలో............

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, రిప్లైలో వ్యవసాయ శాఖ మంత్రిగారు బ్రహ్మాండగా చెబుతారు. జీవన్ రెడ్డి గారిని కంక్లూడ్ చేయమని చెప్పండి.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, మే 2014లో గవర్నర్ పాలనలో అవశేష ఆంధ్రప్రదేశ్‌లో డిజాస్టర్‌కు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడికి క్లియరెన్స్ విషయం చెప్పడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి జి.ఓ. 153, 154, 155 లు ఇవ్వడం జరిగింది. హార్టికల్చర్‌కు సంబంధించిన రూ.39కోట్లకు అవశేష ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వులను గవర్నర్ గారి పరిపాలనలో మే, 2014 జారీ చేసింది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు కరీంనగర్ పర్యటనకు వచ్చినప్పుడు నేనే స్వయంగా వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రెస్పాండై వెంటనే ఆదేశాలు ఇప్పించి రివ్యాలిడేషన్స్ ఇప్పించడం జరిగింది. కానీ, హార్టికల్చర్‌కు సంబంధించి ఇంతవరకు రివ్యాలిడేషన్ రాలేదు. ఆ జి.ఓ.ల కాపీలను మీకు పంపిస్తాను. దయచేసి మీరు వెరిఫై చేయండి. హార్టికల్చర్‌కు సంబంధించి డబ్బులు ఇప్పించమని అడుగుతున్నాను. ఏ ప్రభుత్వమైనా రైతాంగం కొరకు పనిచేయాలి. ఇవ్వాళున్న రైతు ఆత్మహత్యలకు ఈ ప్రభుత్వానిదే బాధ్యత కాదు. ఏ ప్రభుత్వం ఉన్న బాధ్యత తీసుకోవాలి. ఆనాడు కాంగ్రెస్ పార్టీ

J-11-13

ఎ-యింల జంగిన ఆత్మహత్యలకు ఆనాడు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను తీసుకుంది. మేము మా బాధ్యతలను మీలాగా మేము డిజ్ ఓన్ చేయలేదు.

7.00 రా. నేను ఏమంటున్నానంటే మీరు భేషజాలకు పోకుండా రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలి. గతంలో ఏ విధంగా వరి ధాన్యంపై బోనస్ ఇచ్చారో అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తులపై రూ.100 బోనస్‌నిస్తే రైతాంగానికి కొంత ఆసరాగా ఉంటుంది. అట్లాగే కరవు మండలాలను సత్వరమే ప్రకటిస్తే మిగిలిపోయిన రుణమాఫీని రీ-షెడ్యూల్ చేసుకొని పూర్తి స్థాయిలో కొత్త రుణాలను కల్పించే అవకాశం ఏర్పడుతుందని సూచిస్తున్నాను. విద్యుత్తుకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఆరుతడి పంటలు వేసుకోమని రైతులకు సూచిస్తున్నారు. రాత్రి సమయాలలో కరెంటు సరఫరా ఇస్తున్నందున ఆరుతడి పంటలు వేసుకోవడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. గత ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి పగటిపూట నాలుగు గంటలు, రాత్రి పూట మూడు గంటల కరెంటు సరఫరా ఇచ్చి ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా తెలంగాణ రాష్ట్రానికిసంబంధించి, ప్రజలకు సంబంధించి నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తున్నది. మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తు వాటా గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు మేం కూడా ప్రభుత్వానికి సహకరిస్తాము. గతంలో కూడా పోలవరం ప్రాజెక్టు కింద ఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలుపుకున్నారని మన ముఖ్యమంత్రి గారు శాసనసభలో తీర్మానం ప్రవేశపెడితే మేం కూడా దానికి సహకరించినప్పటికీ మమ్మల్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదు. దయచేసి ఇప్పుడు కూడా ఆ విధంగా కాకుండా మన హక్కులను కాపాడటం కోసం క్రిష్ణపట్నం, హిందూజా ప్రాజెక్టులలో 53.89% వాటా తెలంగాణ రాష్ట్రానికి రావలసి ఉన్నది. దీని గురించి టి.ఆర్.ఎస్ ప్రభుత్వం విస్మరించినా మేం మాత్రం ఒక బాధ్యత కలిగిన జాతీయ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన పార్టీగా ఈ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మా బాధ్యత మేం నిర్వర్తించడం జరుగుతుందని తెలియజేస్తూ, సంబంధిత జీ.ఓలను మంత్రి గారికి పంపిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, రైతు ఆత్మహత్యలు, విద్యుత్తు గురించి మాట్లాడేందుకు నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రైతు ఆత్మహత్యల గురించి సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత మూడు నెలల నుంచి సుమారు 499 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒక్క మెదక్ జిల్లాలోనే 82 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి గారి ఫామ్ హౌస్ దగ్గర ఉన్న గ్రామంలోనే రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల ఆత్మహత్యలను ఆపడానికి అందరం కలిసి ప్రయత్నం చేద్దాం. దాని లోపాలను ఈ ప్రభుత్వం సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తే మేం సూచనలు చెబుతాం. విద్యుత్తుకు సంబంధించి ముఖ్యమంత్రి గారు *••

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ** చేశారనడం ఏం సంస్కారమండీ? మేం వాస్తవాలను చెబితే ** చేసినట్లుగా ఉంటుంది. అది మీ ఖర్మ, దానికి మేం ఏం చేయాలి? తెలుగుదేశం పార్టీలో ఉండటమే మీ ఖర్మ. దానికి ఎవరేం చేస్తారండీ. Either you should withdraw or remove from the record.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: ఎక్స్‌పంజ్ చేస్తున్నాం.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఎన్ని చెప్పినా ప్రభుత్వ పొరపాట్లు ఉన్నాయి. నేనొక రైతు బిడ్డగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రభుత్వమిచ్చిన స్టేట్‌మెంట్లలోనే ద్వంద్వ వైఖరి ఉన్నది. ఎన్నికల ముందు టి.ఆర్.యస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకే రైతులు నాట్లు వేసుకున్నారు. కానీ గతంలో ఏడు గంటలు ఇచ్చే విద్యుత్తు సరఫరా ఇప్పుడు మూడు గంటలకు మాత్రమే పడిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా కూడా...........

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: దయాకర్ రావు గారు రైతు బిడ్డనేమో కానీ నేను స్వయంగా రైతును. డెప్యూటీ స్పీకర్ గారు కూడా రైతే.

శ్రీ ఇ. దయాకర్‌రావు(మైకు లేకుండా): అధ్యక్షా, నేను ఫామ్ హౌస్ రైతును కాదు.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, విద్యుత్తుకు సంబంధించి ఇబ్బందులొచ్చిన మాట వాస్తవం. విద్యుత్తు గురించి ఈరోజంతా చర్చించుకున్నాం. మళ్లీ అదే చర్చ మొదలు పెడితే ఎలాగండీ? కేవలం ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడమే తెలుగుదేశం పార్టీ కర్తవ్యమని భావిస్తే ఆ విధంగానే చేస్తామని చెప్పండి.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, మేం ఏం మాట్లాడాలనేది ముఖ్యమంత్రి గారినే రాసివ్వమనండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: దయాకర్ రావు గారూ రైతులకు సంబంధించి మాట్లాడండి.

Expunged as ordered by the Chair.

శ్రీ ఇ. దయాకర్‌రావుః అధ్యక్షా, రాష్ట్రంలో కరెంటు కొరత వల్లనే రైతు ఆత్మహత్యలు మొదలయ్యాయి. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగింది. రెండవది విత్తనాలు కూడా సరైన సమయంలో రైతులకు అందించలేదు. ఎరువులు కూడా సరిగా అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ పొరపాట్లు చాలా ఉన్నాయి. విత్తనాలు, ఎరువుల గురించి రైతులు ధర్నాలు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే ఇరవై నాలుగు గంటలలో వాటిని రెక్టిఫై చేశారని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారు చెప్పారు, అది సత్యదూరమైనది. మేం చేసిన రెవ్యూ మీటింగ్‌లోనే ఏ.ఇ గారు చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దానిని రెక్టిఫై చేయడానికి వారం రోజుల సమయం పడుతుందని చెప్పారు. ఏది ఏమైనా ప్రభుత్వం రైతు ఆత్మహత్యల గురించి బాధ్యత వహించాల్సిందే. మేం ఢిల్లీ వెళ్లినప్పుడు పవర్ గురించి పవర్ మంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పిందేమిటంటే................. (మైకు కట్ అయింది)

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, పవర్ గురించి కొన్ని గంటలపాటు చర్చ జరిగింది. దానికి నేను పూర్తి సమాచారంతో సమాధానం చెప్పాను. నేను స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి గారిని రిక్వెస్ట్ చేసినప్పుడు పవర్ మినిస్టర్ పీయూష్‌గోయల్‌గారు లేనందున ప్రధానమంత్రి గారికి ఇచ్చిన ప్రతినే సంబంధిత మంత్రి గారి ఆఫీసులో ఇచ్చి వచ్చాను. మళ్లీ రెండవసారి ఢిల్లీ వెళ్లినప్పుడు సుమారు రెండున్నర గంటల సేపు పవర్‌కు సంబంధించి వారితో మాట్లాడాను. నేను ఢిల్లీ వెళ్లి వచ్చిన చాలా రోజుల తరువాత దయాకర్‌రావు గారు ఢిల్లీ వెళ్లారు. విద్యుత్తు శాఖ మంత్రిగారేమో నేను ఆ విధంగా చెప్పలేదని చెబుతున్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు సమస్యల గురించి ఏ ముఖ్యమంత్రి కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లకుండా ఉండరు. తప్పనిసరిగా రాష్ట్రానికి అదనపు విద్యుత్తును ఇవ్వమని కోరుతాం. ఇంకొక విషయమేమిటంటే గత ప్రభుత్వాల హయాంలో రైతు ఆత్మహత్యలే జరగనట్లు, ఇప్పుడే రాష్ట్రంలో కొత్తగా రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నట్లుగా ప్రతిపక్ష సభ్యులు చెప్పడం కరెక్ట్ కాదు. మీకు రెతుల పట్ల ఎంత సానుభూతి ఉన్నదో మాకు కూడా అంతే సానుభూతి ఉన్నది.

నేషనల్ క్రైం భ్యూరో వారు ఇచ్చిన రికార్డ్ (NCRMB)ప్రకారం 1995 నుంచి 2012 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 35,895 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా కూడా 2,84,694 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇటువంటివి చాలా బాధ కలిగించే సంఘటనలు. రైతు ఆత్మహత్యలు నివారించే చర్యలు చెబితే మేం తప్పనిసరిగా పాటిస్తాం. గత ప్రభుత్వాల వారసత్వం వల్లనే ఇప్పుడు కూడా రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం అయిదు నెలలే అయిందన్న సంగతి ప్రజలకు తెలుసు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః దయాకర్ రావు గారూ రైతు సమస్యల గురించి మాట్లాడండి.

శ్రీ ఇ. దయాకర్‌రావుః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి గారు కూడా అప్పటి కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. చంద్రబాబునాయుడు గారి తొమ్మిది సంవత్సరాల పాలనలో కరవు వచ్చినప్పటికీ రైతులకు తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరా చేసి చరిత్ర సృష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేవలం ఏడు గంటల విద్యుత్తు మాత్రమే రైతులకు సరఫరా చేసింది. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే రైతులకు కేవలం అయిదు గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నది. పవర్ మినిస్టర్ గారు మీడియా ముందుకొచ్చి చెప్పిన మాటలనే నేను ఇక్కడ చెప్పాను తప్ప నా సొంతంగా ఒక్క మాట కూడా అదనంగా చెప్పలేదు. కేంద్ర మంత్రి గారు మీడియా ముందు చెప్పిందేమిటంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆహ్వానం మేరకు నేను హైదరాబాదు వచ్చాను. నన్ను తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు ఆహ్వానించకపోయినా వారి దగ్గరికెళ్లి అగ్రికల్చర్‌కు సంబంధించి ఎటువంటి సహాయం కావాలన్నా నా సహాయం తీసుకోమని చెప్పినప్పటికీ నాకు ఇప్పటివరకు తెలంగాణ ముఖ్యమంత్రి నుంచి ఒక్క రిప్రజెంటేషన్ కూడా రాలేదని మీడియా ముందుకొచ్చి చెప్పారు.

7.15 రా.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినప్పుడు పదె పదే ఉదయం నుంచి మనం చూస్తున్నాము . నిమిషం, నిమిషం మంత్రులు లేస్తే ఎట్లా? వారు మాట్లాడిన తరువాత సమాధానం ఇవ్వండి? సమాధానం వృధా అవుతోంది . వాస్తమే, ప్రజలు వాస్తవాన్ని గమనిస్తున్నారు . వాస్తవాలు, అవాస్తవాలకు పోవడం లేదు . ఎవరు అయినా మాట్లాడుతున్నప్పుడు ప్రతి నిమిషం మంత్రులు లేచి మాట్లాడడం మంచిది కాదు. ఏదైనా సరే, టైమ్ వుంటే , చెప్పండి. ప్రతిపక్ష సభ్యులు మట్లాడకుండా అడ్డుకోవడం మంచిది కాదు . ఉదయం నుంచి ముఖ్యమంత్రిగారు ఎన్నిసార్లు లేచికూర్చున్నారు? ముఖ్యమంత్రిగారికి హక్కు వుంది . సభానాయకుడుగా మాట్లాడవచ్చు . మంత్రులకు మాటిమాటికి లేచి మాట్లాడే హక్కులేదు.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు:- మంత్రిగా బాధ్యత వుంది . సరైన సలహాలు చెప్పడానికి , వాస్తవాలను వివరించడానికి , మీ అనుమానాలను నివృత్తి చేయడానికి, తప్పుడు రికార్డులను సరిచేయడానికి, వున్నాము . అందుకు మీరు సంతోషపడాలి . ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పి విశదీకరించి చెప్పితే..... డిఫెన్సులో పడిపోయి సమాధానం చెప్పుతూ వుంటె, ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుకుంటున్నది . సమాధానం చెప్పే బాధ్యత ప్రభుత్వం మీద వుంది .

(అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసినప్పుడు వారు అన్నారో లేదో తెలియదు . కాని, రాష్ట్రప్రభుత్వం తరపున వచ్చి కలవాలి అన్నారు . గౌరవ కేంద్రమంత్రిగారు హైదరాబాదు కురావడం నిజమే. నేను వారిని కలిశాను. వారు వచ్చి ముఖ్యమంత్రిని కలిశారు ఆయన అక్కడ నోవోటెల్‌హోటల్‌లో వున్నప్పుడు అక్కడికి వెళ్లాను . తరువాత 16 సెప్టెంబరు నాడు ఢిల్లీలో రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో సమావేశం జరిగింది . అదే రోజు నేను కూడా 8 రిప్రజెంటేషన్స్ తీసుకెళ్లి, సమావేశం కంటె, ముందు నేను వారిని కలిశాను. అవి మీకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్:- ఛైర్‌కు పంపించండి.....

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- పంపిస్తాను . ఇవన్ని వ్యవసాయ శాఖ మంత్రిగా నేను మీటింగులో వారిని కలిసి, పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది . వారికి కలిసి రాష్ట్రప్రభుత్వం తరపున మాకు కావలసిన అవసరాలతోపాటు దరఖాస్తు రూపంలో సమర్పించడం జరిగింది. .....

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు:- నేను ఇంతవరకు మాట్లాడడం మొదలు పెట్టలేదు. నలుగురు సభ్యులు మాట్లాడారు. నేను మినిష్టరుగారిని అనడం లేదు. కేంద్ర మంత్రులు స్టేటుమెంటు ఇచ్చారు. మీరు చూడండి? ఫుడ్ ప్రాసెసింగు మినిష్టరుగారు , జితేందర్‌రెడ్డిగారు వచ్చారు. ఆ రెడ్డిగారు మీ రాష్ట్రప్రభుత్వం నుంచి ఏమి ప్రపోజల్స్ వస్తాలేవు, పంపించండి నేను చేస్తాను అన్నారు. పంపించండని జితేందర్‌రెడ్డిగారికి చెప్పడం జరిగింది. సెంట్రల్‌లో మనకు సపోర్టు చేయడానికి సిద్దంగా వున్నారు. మీరు సపోర్టు తీసుకోండి, రైతుల ఆత్మహత్యలకు పాలుపడకుండా కాపాడడానికి రాష్ట్రప్రభుత్వం చొరవ చూపితే తప్పకుండా సక్సెస్ అవుతారు అని నా రెక్వెస్టు. ఎవరి మీదనో నెట్టేసి, ప్రధాన మంత్రి, చంద్రబాబు , సెంట్రల్‌మంత్రుల మీద మాటలు అంటే, నోరు నొప్పి పెడుతుంది. మనకు చిప్ప చేతికి వస్తుంది. రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు.. అది తెలుసుకోవాలని రిక్వెస్టు చేస్తున్నాను. రెండవది, వరంగల్ జిల్లా మార్కెట్‌యార్డులో రైతులు రోజూ ఇబ్బంది పడుతున్నారు. పేపర్లలో, మీడియాలో చూస్తున్నారు. భూపాలపల్లిలో కరెంటు కొరత 50 శాతం వుంది. ఒక పక్క కరెంటు కొరత వుంది. కరెంటు కొరత వుండడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. మక్కలు, కాటన్ పంటలు ఎండిపోతున్నాయి. తెలంగాణ జిల్లాలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, అదిలాబాదు జిల్లాలలో కాటన్ వేస్తారు. వరి వేస్తారు. ఆ పరిస్థితి స్వయంగా మీరు చూశారు. ప్రభుత్వాన్ని నిందించడం కాదు. ప్రభుత్వాన్ని చక్కదిద్దాలనే ఆలోచన వుంది. 5 నెలల్లో ఎంతో చేస్తారని అనుకున్నాం . సక్రమంగా చేయలేకపోతున్నారని బాధ వుంది. నేను ఒకటే రెక్వెస్టు చేస్తున్నాను. పంటలు ఎండిపోయాయి వాస్తవం . కరెంటు కొరత వల్ల, మీ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయాయి. హరీష్‌రావుగారు జీవన్‌రెడ్డిగారితో వాదన పడుతున్నారు. పంట రాలేదు అంటారు, మార్కెటుకు ఎట్లా వస్తున్నాయని అంటున్నారు. పంట ఎండిపోయింది వాస్తవం . 50 పర్సెంటు వచ్చింది వాస్తవం . దాంట్లో మీరు పోయిన సంవత్సరం రేట్లు, ఇప్పుడున్న రేట్లను చూడండి. 15-20 రోజులలో ఆత్మహత్యలు పెరిగాయి. మూడు రోజులలో 350 మంది, 400 మంది పైచిలుకు దాటింది. తమరి అశ్రద్ధ వల్ల జరిగింది. ఇప్పుడు శ్రీనివాసరెడ్డి గారన్నారు, పోయిన సంవత్సరం మార్కెట్‌యార్డులో సిసిఐ కొనలేదు అన్నారు. సిసిఐ రు. 4050 రేటుకు కొనాలి, బయట కాటన్ అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వంలో బయట 5,500 తో వుంటె, 4000 లకు ఎవరు కొంటారు? సిసిఐ దగ్గర కొనలేదని గొప్పగా చెప్పుతారు. మార్కెట్ యార్డులో ధరపడిపోతే, మొత్తం పత్తిని కొనే ఏర్పాటు చేశారు. మంత్రిగారు మార్కెట్‌యార్డులోకి పోయారు, హరీష్‌రావుగారు కూడా పోయారు, స్టేటుమెంటు ఇచ్చారు. రాజేందర్‌గారికి తెలియదు. రేట్లు మొత్తం కూడా పడిపోయాయి.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్‌రావు :- పెద్దలు దయాకరరావుగారు వాస్తవాలు చెపితే, ప్రభుత్వం రిసీవ్ చేసుకుంటుంది. నిజంగా, పొరపాటు చేస్తే, ఇట్లా చేయండి, ఈరకంగా చేయండి, రైతులకు లాభం అవుతుందని, సూచనలు ఇస్తే స్వీకరించడానికి సిద్దంగా వున్నాము. కాటన్‌కార్పొరేషన్

పోయిన సంవత్సరం ధర ఎక్కువ వుందన్నారు. మేము, మా ప్రభుత్వం ఢిల్లీ వెళ్లాము. వాళి శాఖ మంత్రిగారిని కలిసి సెంటర్సును పెట్టాలని కోరాము. సిసిఐ ఛైర్మన్‌ను తొందరగా పెట్టాలని కోరాము. 2011లో ఎక్కడా జరగలేదు. ఈ టైమ్‌లో ఒక్క సెంటరు కూడా ఓపెన్ కాలేదు. 2012-2013 లో 35 సెంటర్సు ఓపెన్ అయ్యాయి. 203-2014లో ధర ఎక్కువగా వుంది అంటున్నారు. ఒక్క సెంటరు కూడా ఓపెన్ కాలేదు. 2014-2015 నిన్నటికి 50 సెంటర్సు ఓపెన్ చేసి దాదాపున 5 లక్షల 44 వేలు పత్తి కొన్నది. ఈ ప్రభుత్వం క్లోజుగా మానిటర్ చేస్తున్నది. రు. 4050 తో 5 లక్షల 44 వేల క్వింటాళ్లు పత్తి కాటన్ కార్పొరేషన్ ద్వారా కొనడం జరిగింది. 2011-2012లో, ఈ తేదీకి ఐకెపి సెంటర్సు ప్రారంభం కాలేదు. 2013-2014 లో 104 కేంద్రాలను ప్రారంభించి, ఒక లక్ష 64 వేలు క్వింటాళ్లు కొన్నారు. ఈ సంవత్సరం నిన్నటికి 156 సెంటర్సును ప్రారంభం చేసి 6 లక్షల 57 వేల క్వింటాళ్లమక్కలు కొనడం జరిగింది. ఈ రోజు, ఈ సంవత్సరం పంట సరిగా రాక మక్కలు అమ్మడం లేదని మా దృష్టికి తీసుకువచ్చినప్పుడు first time B grade చేసి, 80 రూపాయలు తగ్గించి మక్కలు నాణ్యత లేకున్నా ఖరీఫ్ వచ్చిందనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం కొనిపిస్తున్నది.

(అంతరాయం)

చాలా వాటికి క్లారిఫై చేస్తున్నాను. 702 పాడి ప్రొక్యూర్‌మెంటు సెంటర్సు ఈ ప్రభుత్వం నిన్నటికి ప్రారంభం చేసింది. గతంలో ఈ తేదీకి 377 సెంటర్సు మాత్రమే ప్రారంభం చేసి 38 వేల క్వింటాళ్లు కొన్నారు. గతంలో వున్న ప్రభుత్వం ఒక లక్ష 25 వేలు క్వింటాళ్లు వడ్లు కొనుగోలు చేసింది అని అర్థం చేసుకోవాలి. ఎంతో సీరియస్‌గా మద్దతు ధర ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాము. గత నాలుగేళ్లలోని వివరాలను చెప్పడానికి ప్రయత్నం చేశాను. కాంగ్రెసు పార్టీ, బిజెపి, బిఎస్‌పి, సిపిఐ, సిపిఎం వారు మాట్లాడితే బాగుంటుంది. వ్యవసాయం దండగ అన్న పార్టీ, కరెంటు బిల్లులను తగ్గించాలంటె, రైతులను పిట్టలను కాల్చినట్లు కాల్చిన పార్టీ. చివరకు కరెంటు తీగలు బట్టలు ఎండబెట్టుకోవడానికి పనికి వస్తాయన్నారు. ఎక్సుగ్రేషియా ఇవ్వాలంటె, వారు అధికారంలో వున్నప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వనటువంటి పార్టీ రైతుల గురించి మాట్లాడితే ఎట్లా? 100 ఎలుకలను తిన్న పిల్లి యాత్రలకు పోయినట్లుగా వుంది. ప్రజలు నవ్వుతున్నారు. మీరు మా గురించి మాట్లాడతారా? 5 నెలల్లో మా ప్రభుత్వం ఎన్నో చర్యలను తీసుకున్నది. ఒక మాట హామి ఇస్తున్నాను. మా ప్రభుత్వం వ్యవసాయం దండగ కాకుండా పండగ చేసి చూపిస్తుంది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత పంట రుణాలు మాఫీ చేశాము. మంత్రిగారు చెప్పారు, 4750 కోట్లు విడుల చేసి, 8000 పైగా పంట రుణాలు ఇచ్చామన్నారు. ఖమ్మం జిల్లాలో మొండి చేయి చూపారు. వరంగల్‌లో మేము తిరిగాము. రాజేందర్‌గారి నాయకత్వంలో పంట పొలాలలో తిరిగాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖమ్మం మండలంలో మొండి చేయి చూపింది. మా ముఖ్యమంత్రిగారు 480 కోట్లు పెండింగులో వున్న బిల్లులను ఇచ్చారు. ఈ రోజు రైతులకు తక్షణ రిలీఫ్ కావాలి. రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి. భవిష్యత్తులో జరగకుండా చూస్తాము. నీరు లేక సాగునీరు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు గత దశాబ్దకాలంలో ప్రభుత్వం పట్టించుకోలేనటువంటి చెరువుల పునరుద్ధరణ, పూర్వవైభవం తీసుకురావాలి అని ఆలోచన చేస్తున్నారు. సాగు నేరు రావడం ద్వారా వ్యవసాయ రంగానికి తక్షణం ఆదుకోవడానికి 2000 కోట్లతో చెరువుల పూడికి తీయడానికి "కాకతీయ మిషన్'' పెట్టారు. దానికి అనుగుణంగా పంటల ప్రణాళికలను రూపొందించి ప్రయత్నం చేస్తున్నాము. సబ్సిడీలు అందచేసే ప్రయత్నం చేస్తున్నాము.

(అంతరాయం)

మీకు ఓపిక లేకుంటె ఎట్లా? మాట్లాడకుంటె ఎట్లా? మీరు అడగండి? నాకు టైమ్ వుంది చెప్పడానికి, మీరు ఎంత మాట్లాడినా సమాధానం చెప్పే సహనం వుంది. మీరు ఆత్మహత్యల గురించి మాట్లాడితే ఎట్లా? బాధ ఏమి వుంది. చనిపోయిన అమర వీరులను , శవాల దగ్గరికి వెళ్లి, భుజాల మీద పెట్టుకుని మోసినటువంటి పార్టీ మాది. ఇంత ఓపిక తెలిసిన వారము. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదు. చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటె, బిక్షం ఎత్తి సహాయం చేశాము. పోచంపల్లి లో 50 వేల చొప్పున ఆర్థిక సహాయం ఇచ్చిన పార్టీ మా పార్టీ. చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకోవడానికి 50 లక్షల రూపాయలు ఆనాడు మా పార్టీ ఇచ్చింది. రైతులకు అందుబాటులో వుండడానికి రాష్ట్ర వ్యాప్తంగా 4442 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించే ప్రయత్నం చేస్తున్నాము. రైతులను ఎట్లా కాపాడాలో మాకు తెలుసు, వారి ప్రయోజనాలు మాకు ముఖ్యం . మా ముఖ్యమంత్రి మొదటి నుంచి కూడా ఒకటే చెప్పుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దయాకరరావుగారు మీరు మాట్లాడిన క్రమంలో వారు క్లారిఫై చేస్తున్నారు. దయాకరరావుగారు మాట్లాడండి? లేకుంటె, ఇంకొకరికి అవకాశం ఇస్తాను.

J-11-14

శ్రీ ఇ. దయాకరరావు :- బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిగినప్పుడు కేసిఆర్ ఎక్కడ వున్నారు. డిప్యూటి స్పీకరుగా వున్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వంలో వున్నారు. అది మర్చిపోకూడదు. మెదక్ జిల్లాలో మొన్న రైతులు ధర్నా చేస్తే, రాస్తా రోకో చేస్తే ఉరుకులు పెట్టించి కొట్టారు. అది మర్చిపోకండి. ఎన్నడు కూడా చంద్రబాబునాయుడుగారు రైతుల పంటలకు నష్టం కలిగించలేదు. ఎక్కడ కూడా హేళన చేయలేదు. చంద్రబాబునాయుడుగారు రైతు సంక్షేమాలు చేయలేదని చూపితే తెలుగు దేశం ఎం ఎల్ ఏలు రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాము. దమ్ము వుంటె చెప్పండి. స్పీకర్‌గారు, హరీష్‌రావుగారు ఎన్నో ఆరోపణలు చేశారు. వారు మాట్లాడేటప్పుడు ఓపికతో వున్నాం . హరీష్‌రావుగారు మాట్లాడుతూ, పోయిన సంవత్సరం కాటన్, సిసిఐ వారు కొన్నది జీరో అన్నారు. మక్క జొన్నను మార్కెట్ ద్వారా కొనలేదు, వరిని కూడా కొనలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యంచేసుకోవాలి. అప్పుడు సిసిఐ వారు కొనకపోవడానికి కారణం ఆరోజు కాంగ్రెసు పార్టీలో అప్పుడు వున్న రేట్లు 5500 పత్తికి క్వింటాలు అమ్మింది. ఇది మార్కెట్ రిపోర్టు, పంపిస్తాను.

7.30 రా. నేను వరంగల్ మార్కెట్ గురించి చెబుతున్నాను. తెలంగాణాలోనే అతి పెద్ద మార్కెట్ వరంగల్ మార్కెట్. అన్ని మార్కెట్లుతో సమానంగా వరంగల్ మార్కెట్‌కు కూడా సరుకు వస్తుంది. వరంగల్ రిపోర్టు చెబుతున్నాను. వరంగల్ మార్కెట్‌కు 2,52,805 క్వింటాల్సు సరుకు వచ్చింది. 2016 క్వింటాళ్లపత్తి కొంటే గొప్పగా చెబుతున్నావు.

శ్రీ టి. హరీష్‌రావుః ఒకసారి క్లారిఫై చేయాలి.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్‌రావుః నేను మాట్లాడిన తరువాత మాట్లాడమనండి. రూ.5500లకు అమ్మిన పత్తి రూ.3700లకు అమ్ముడౌతోంది. అది మీకు కూడా తెలుసు. మార్కెట్‌లో పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మార్కెటింగ్ మంత్రిగారు కర పత్రాలలో వాళ్లఫోటోలు వేయించుకున్నారు. మంత్రిగారు ఎన్నడైనా మార్కెట్‌కు వెళ్లారా?

(అంతరాయం)

నన్ను మాట్లాడనివ్వరా? ఇది మంచి పద్ధతి కాదు. లేదంటే మేము వాకౌట్ చేయవలసి వస్తుంది. ఇప్పటికే నేను మాట్లాడుతుంటే మధ్యలో నాలుగు సార్లు లేచారు.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఇప్పటికే సమయం చాలా అయింది. గౌరవ మంత్రిగారిని సహకరించమనండి. ఆఖరికి సమాధానం చెప్పమనండి. పాయింట్, పాయింట్‌కు సమాధానం కాకుండా ఒకేసారి సమాధానం చెప్పాలి. లేదంటే మరొక రోజు పొడిగించుకుందామంటే వేరే సంగతి.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్ రావుః మధ్య మధ్యలో మైకు తీసుకుని మాట్లాడితే ఎలా? నన్ను మాట్లాడనిస్తే కదా. వరంగల్ మార్కెట్‌కు ఇప్పటి వరకు మొక్కజొన్నలు 77వేల క్వింటాల్స్ వచ్చాయి. మీరు కొన్నది 22 వేల క్వింటాళ్లు. గత సంవత్సరం క్వింటాల్ రూ.1500లకు కొన్నారు. ఇప్పుడు మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1310లకు కొంటున్నారు. బయట రూ.1000లకు కొంటున్నారు. మార్క్‌ఫెడ్‌లో గత సంవత్సరం కొన్న మొక్క జొన్నలు ఉన్నాయి. అవన్నీ ఒకేసారి మార్క్‌ఫెడ్ వారు రిలీజ్ చేశారు. మార్క్‌ఫెడ్ వారు క్వింటాల్ రూ.1000ల చొప్పున అమ్ముతుంటే రైతుల దగ్గర ఎవరు కొంటారు? అది మీ పొరపాటు.

శ్రీ ఇ. రాజేందర్ః పౌల్ట్రీ ఫార్మర్స్ అంతా కలిసి ముఖ్యమంత్రిగారిని కలిసి, కొత్త రాష్ట్రం వచ్చింది, పౌల్ట్రీ ఇండస్ట్రీ వాళ్ల నష్టపోతున్నారు, ముఖ్యమంత్రిగారు ఏమైనా సహాయం చేస్తారా? అని అడిగారు. ఎగ్ బాస్కెట్ ఆఫ్ ఇండియా అని పేరు గాంచిన సంగతి అందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు కిలో రూ.10ల చొప్పున 2 లక్షల క్వింటాల్సు వారికి ఇచ్చారు. ఆ ప్రాసెస్ అంతా పూర్తి అయ్యే వరకు 15 రోజులు పట్టింది. మేము అనాలోచితంగా చేశామని చెప్పకండి. పౌల్ట్రీ రంగానికి రూ.100కోట్లు మద్దతు ఇచ్చామని చెప్పకుండా, కిలో రూ.10లకు అనాలోచితంగా ఇచ్చారని అంటే ఎలా?

శ్రీ ఇ.దయాకర్ రావుః పౌల్ట్రీకి ఇవ్వడానికి నేను వ్యతిరేకం కాదు. రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నలు అయిపోయిన తరువాత మీరు పౌల్ట్రీ రంగానికి ఇస్తే తప్పు లేదు. మేము కూడా సహకరిస్తాము. రైతులు మొక్కజొన్నలు అమ్మే సమయంలో, మార్క్‌ఫెడ్ వారు గత సంవత్సరం కొన్న మొక్కజొన్నలను రిలీజ్ చేస్తే ఎలా?

7.45 రా. మొక్కజొన్నల రేటు పడిపోయింది. మొత్తం సరుకును మార్క్‌ఫెడ్ వాళ్లు నాలుగు వందల కోట్ల రూపాయలకు అడిగారు. మీరు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మొక్కజొన్న రేటు పడిపోవడానికి మీరే కారణం.

(ట్రెజరీ బెం౦ల నుండి అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మార్క్‌ఫెడ్‌కు నాబార్డ్ ద్వారా రూ.300 కోట్లు మంజూరు చేయించాము. డబ్బు ఆల్‌రెడీ విడుదలయ్యింది. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దయాకర్ రావు గారు అంటున్నారు. మీరు వాస్తవాలు చెబితే వింటాము. ఇప్పటికే రూ. 78 కోట్లు మేరకు మొక్కజొన్నలు కొన్నాము. అన్నీ అబద్ధాలు చెబుతున్నారు.

(అంతరాయం)

పోయిన సంవత్సరం రేటు చెప్పమంటే కూడా చెబుతాము. వారు చెప్పిన దాంట్లో ఏ మాత్రం నిజం లేదు. రికార్డులను సరి చెయ్యాలని నేను కోరుతున్నాను. వాస్తవాలు చెబితే డెఫినెట్‌గా వినడానికి మేము సిద్ధంగా ఉన్నాము. సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడారు. రికార్డులను రెక్టిఫై చెయ్యాలి. I would like to rectify the record.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్ రావు : రైతుల సమస్యలపై డైవర్ట్ అవ్వకూడదని నేను ఓపిక పడుతున్నాను. మీరు రైతులను ఆదుకుంటే చాలు. రేపు వరంగల్ మార్కెట్‌కి వెళ్దాము. మొక్కజొన్న రైతులు తృప్తిగా ఉన్నామని చెబితే నేను ఎంఎల్‌ఏ పదవికి రాజీనామా చేస్తాను. పత్తి విషయంలో కూడా అలాగే ఉంది. రైతుల ఆత్మహత్యలకు వంద శాతం కారణం మీరే. మేము రైతుల వద్దకు వెళ్లాము.

శ్రీ టి. హరీష్ రావు : గౌరవ సభ్యులు స్వీపింగ్ రిమార్క్స్ చేయడం మంచిది కాదు. నల్గొండలో 11, 040 క్వింటాళ్లు, పరకాలలో 17,855 క్వింటాళ్లు, చేర్యాలలో 14,064 క్వింటాళ్ల పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది.

(అంతరాయం)

వరంగల్‌లో కొంత ఇబ్బంది వచ్చిన మాట వాస్తవం.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి "we want justice "అంటూ నినాదాలు చేశారు)

ప్రతిరోజూ సాయంత్రం 6-8 గంటల మధ్య సిసిఐ ఛైర్మన్‌తో మాట్లాడుతున్నాము. పత్తి కొనుగోలుకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నాము.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా మీరు మా జిల్లాకు చెందినవారు. రైతుల సంగతి మీకు తెలుసు. మీరు ప్రెస్, మీడియా ద్వారా వార్తలు చూసారు. మీ నిర్ణయం వల్లే రైతుల ఆత్మహత్యలు జరిగాయి. నిన్న రాత్రి 7.30 గంటలకు నెల్లూట్ల దగ్గర నుండి వస్తుంటే ఒక మహిళ నడుచుకొని ఎదురు వచ్చింది. ఏంటి సంగతి అమ్మా అని అడిగితే, క్వింటాల్ పత్తిని రూ. 3700/- కు అమ్మడం జరిగింది, ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేశాను, పోయిన సంవత్సరం క్వింటాల్ పత్తిని రూ.5200/- కు అమ్మడం జరిగింది అని చెప్పింది. రేపు అసెంబ్లీకి వెళ్తున్నాను, ఈ విషయం గురించి ప్రస్తావిస్తాను అని చెప్పాను.

(ట్రెజరీ బెం।ల నుండి అంతరాయం)

మీకు తెలియకపోతే వెళ్లి చూసిరండి. సిసిఐ ఛైర్మన్ గారు, కేంద్రమంత్రి అక్కడకి రావడానికి సిద్ధంగా ఉన్నారు.

8.00 రా. అధ్యక్షా, మొత్తం పత్తిని కొనే ప్రయత్నం చేయండి. రైతుల ఆత్మహత్యలు ఆగుతాయి. మొత్తం మక్కలను, ధాన్యాన్ని కొనే ప్రయత్నం చేయండి. రైతుల ఆత్మహత్యలు ఆగే అవకాశం ఉంటుంది. దయచేసి రైతుల ఆత్మహత్యలు ఆపే ప్రయత్నం చేయండి. మొన్న మేము బస్సు యాత్ర చేసి రైతులకు ధైర్యం చెప్పాం. నల్లగొండలోని మా పార్టీ కార్యాలయం ధ్వంసం చేయడం, టిఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా మా కార్ల అద్దాలను పగలగొట్టడం జరిగింది. అయినా మేము బాధ పడటం లేదు. మీరు తిట్టండి మాకేమీ ఇబ్బందేమీ లేదు. మా ఎమ్మెల్యేలందరము మొన్న గజ్వేల్ నియోజకవర్గంలోని జగధ్‌పూర్ మండలానికి వెళ్లడం జరిగింది. అక్కడున్న గ్రామాల్లోని ప్రజలు మీ పార్టీకే ఓటేశారు. ఆ ప్రజలు ప్రెస్‌మీడియాకు చెప్పిన మాటలు వినండి. కేసీఆర్ గారి ఫామ్ హౌస్‌లో ఎకరాల కొద్దీ బావులు తవ్వి ఆ బావుల్లో బోర్లు వేస్తే 5 ఊర్లోళ్ల కూడా నీళ్లు పేర్కుపోయినయంటా. చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మిమ్మల్ని వ్యవసాయం చేసుకోవద్దని చెప్పడం లేదు. మీరు ఆ బోర్లు పుణ్యానికి వస్తే వేసుకున్నరో.

(అంతరాయం)

ప్రభుత్వ విధానాల వల్ల, విద్యుత్ సరిగా సరఫర చేయక పోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రెండవది మద్దతు ధర ఇవ్వకపోవడం వలన ఆత్మహత్యలు జరుగుతున్నాయి. లక్ష రూపాయలు మాఫీ చేశామని మీరు చెబుతున్నారు. రైతులు మీరు మాఫీ చేసిన దానికన్నా ఎక్కువగా నష్టపోయారు. ఈ రోజు పత్తి రేటు క్వింటాకు రూ.1500 తగ్గాయి. ఉదాహరణకు నాకే 100 క్వింటాళ్ల పత్తి పండితే ధరలో రూ.1,50,000 లు ఈ సంవత్సరం నాకు

తగ్గుతాయి. మీరు మాఫీ చేసింది కేవలం లక్ష రూపాయలే. మీరు మాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ, రైతులకు కూడా ఎంత నష్టమొచ్చిందో చూడండి. దీర్ఘకాలిక లోన్లను మీరు తీసేశారు. దీర్ఘకాలిక లోన్లే రైతులకు బోర్లు, బావులు తవ్వుకున్న చాలా లాభం జరుగుతది. దీర్ఘకాలిక లోన్లు రూ.32వేలకోట్లు అవుతాయి. అందుకే మీరు వాటిని తీసేశారు. క్రాప్‌లోన్‌లు ఎకరానికి సుమారు రూ. పదిహేను వేల చొప్పున రెండెకరాలకి రూ.30వేలవుతది. ఎన్నికల మానిఫెస్టోలో దీర్ఘకాలిక లోన్లను మ్యానిఫెస్టోలో పెట్టి మీరు తీసేశారు. ఇమ్మీడియేట్‌గా దీర్ఘకాలిక లోన్లను మాఫీ చేయాలి. ప్రభుత్వ విధానాల వల్లనే పంట నష్టం జరిగింది. కావున, ప్రతి ఎకరానికి కూడా రూ.30వేలు ఇచ్చే ఏర్పాటు చేయండి. మీరు జిద్దుకు పోకండి. రైతుల ఆత్మహత్యలన్నీ కూడా ప్రభుత్వ హత్యలే. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రూ.10లక్షల చొప్పున ఇచ్చి రైతుల్లో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేయండి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవసభ్యులు కిషన్ రెడ్డిగారు పదేపదే అడ్డుకోవద్దని, సభ సాంప్రదాయాలకు భంగం కలిగించొద్దని మంచి సూచన చేశారు. కానీ, మాట్లాడేటప్పుడు ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడొద్దో కూడా తెలుసుకోవాలి.

(అంతరాయం)

అధ్యక్షా, ఇన్ని సంవత్సరాలు పార్టీలను లీడ్ చేస్తున్నవాళ్లు, పార్టీలో ఉన్నవాళ్లు వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తి ధరలు ప్రతి సంవత్సరం కూడా కాన్‌స్టాంట్‌గా ఉంటయా? ఇవ్వాళ దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులన్నీ కూడా డిమాండ్ సప్లై మీద ఆధారపడుంటాయా? ప్రభుత్వాల మీద ఆధారపడుంటాయా? చెప్పండి. మీకు అవగాహనుండాలి. ఇవ్వాళ ఒక వంద రూపాయలు తేడా ఉంటే ఒకరాష్ట్రం నుంచి ఒకరాష్ట్రంకు పోయే అవకాశం ఉంటుంది. ఈ క్వాలిటీ ఉన్న పత్తి ఈ రాష్ట్రంలో క్వింటాకు 4వేలు అమ్ముతుంటే వేరే రాష్ట్రంలో రూ.5వేలు అమ్మితే చెప్పండి. పదే పదే మీరు ముఖ్యమంత్రి నియోజకవర్గానికి పోయినమని అంటున్నారు. ముఖ్యమంత్రి గారి ఫామ్‌హౌజ్ ఎర్రబెల్లిలో ఉంది, వెళ్దాం రండి. ముఖ్యమంత్రి గారి బాయి ఎంత లోతు తవ్వింద్రు, ఏమున్నది చూద్దాము. బోర్లు వేశారుంటున్నారు. బోర్లు వేస్తే ఎవరేసింద్రో అంటున్నారు. పచ్చకామెర్లవాడికి లోకమంతా కూడా పచ్చగానే ఉన్నట్లు నీకు తెలుసా విద్య. మాకా విద్య తెలువదు. స్వయంగా మేము మా సొంత డబ్బులతో పని చేసుకుంటాం, కానీ మాకా కల్చర్ లేదు. మీకు బాబు గారు ఏమైనా నేర్పితే మీ దగ్గరుంచుకోండి. పదే పదే లెక్కలేస్తున్నారు.

వ్యవసాయం గురించి మీరు చేస్తరా? మేము చేస్తామా? అనే దానిని గురించి చూద్దాం. ఇవ్వాళ ఎంత పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారంటే.. జూన్ 2వ తేదీన మా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. జులై నెలలో అందరూ వచ్చి అభినందనలు తెలియజేస్తూ వాళ్ల డిమాండ్‌లు చెప్పారు. ఆ డిమాండ్స్‌లో భాగంగా 57సంవత్సరాల సమైక్య రాష్ట్రచరిత్రలో హైదారాబాద్‌లో పౌల్ట్రీ ఇండస్ట్రీ గొప్పదైనప్పటికి ఒక్కరోజైనా ఒక్క రూపాయి సహాయం చేసిన పాపాన పోలేదు కదా. మీకు తెలువదా. నేను స్వయంగా చూశాను. మీరు జన్మభూమి కార్యక్రమంలో చార్మినార్ నుంచి ఏదో మానహారం పెడితే గుడ్లు ఇస్తమని పోతే 2రోజుల వరకు కూడా మీ ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. అలాంటిది మేము రాగనే పౌల్ట్రీ ఫార్మర్స్ కోసం ఎంత ఖర్చైనా సరేనని రూ.100కోట్ల సబ్సిడీ భరించి వెయ్యి రూపాయల కోసం ప్రాసెస్ చేసి 15రోజుల్లో ఇస్తే రైతులకు ముక్కల్సినప్పుడు ఇచ్చినారంటే ఏం చేస్తాం. ఈ రోజు రైతుల దగ్గర నుంచి కూడా ఆ ముక్కలను రూ.1310 కన్నా తక్కువకొనడం లేదు.

ఈ రోజు వర్షాలు లేకపోవడం వల్ల పత్తికి స్టేబుల్ సైజ్, నాణ్యత రాలేదు. మొక్కజొన్నలకు కూడా క్వాలిటీ రాలేదు. అయినప్పటికి మా ప్రభుత్వం, మా వ్యవసాయ శాఖమంత్రి, మార్కెటింగ్ శాఖా మంత్రి గారు మనం ప్రశ్నించే వాళ్లం, మనకు మాట రాకుడదని, ఎంత ఖర్చయినా ఫర్వాలేదని మొట్టమొదటి సారిగా మార్కెటింగ్ intervention కోసం రూ.400కోట్లు పెట్టిన ఘనత మా ప్రభుత్వానిదే. ఒకవేళ మీరు ఆ ప్రయత్నం చేస్తే మేము ముక్కు నేలకు రాస్తాం. మీరడగక ముందే, డిమాండ్ చేయక ముందే ఈ రంగాన్ని కాపాడాలనుకున్నది మేమే.

ఎద్దేడ్చిన వ్యవసాయం బాగుపడదని, రైతేడ్చిన రాజ్యం బాగుపడదన్న సిద్ధాంతాన్ని నమ్మి పనిచేసే వాళ్లం. వ్యవసాయం దండగ అన్నది మీ పార్టీ. ఆరోజు మీ ముఖ్యమంత్రికి బిల్‌గేట్స్, బిల్‌క్లింటన్‌లు మాత్రమే దోస్తులు. ఆరోజు మీ ముఖ్యమంత్రి కేవలం సాఫ్ట్‌వేర్ మాత్రమే ముఖ్యమన్నారు. ఈ రోజు ఏ ఇజం లేదు, టూరిజమే గొప్పని మాట్లాడారు. ఈ రోజు వ్యవసాయం లేదు, ఏది లాభసాటిగా ఉంటే దానిని చేయాలని చెప్పి దానిని ఆచరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కాదా? వ్యవసాయం గురించి ఆ విధంగా మాట్లాడినప్పుడు అన్నం తినటానికి ఇంటికి పోతే వారి భార్య ప్లేట్‌లో అన్నం కాకుండా కంప్యూటర్‌నే పెట్టింది. జోక్ నేనేసిందేమీ కాదు, ఈనాడు కార్టూన్‌వేసిన సందర్భం. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఈ రోజు మొసలి కన్నీరు కార్చుతున్నారు. ఖచ్చితంగా ఏనాటికైనా

వ్యవసాయం ఉంటది. దానికి అనుగుణంగా కరెంట్ ఉంటది దానికి ఖర్చుపెడుతున్నాం. వ్యవసాయానికి అనుబంధంగా నీళ్లుంటాయి. దానికి ఖర్చు పెడుతున్నాము.

వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగానికి రూ.20వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వం మా ప్రభుత్వం. రైతుల ఆత్మహత్యలు ఆగాలని, దేశంలో తెలంగాణా రాష్ట్రమే వ్యవసాయంలో నెం.1 స్టేట్‌గా ఉండాలని కోరుకునే వాళ్లము మేము. మేము ఈ నాటికి కూడా నూటికి 70శాతం మంది గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి నివసిస్తున్నారని నమ్ముతున్న పార్టీ, ప్రభుత్వం మాది. మమ్ముల్ని పట్టుకొని బుల్‌డోజ్ చేసే ప్రయత్నం చేస్తే, ఇన్ని అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తే చరిత్ర మిమ్ముల్ని క్షమించదనే మాత్రమే కోరదల్చుకున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, ఇప్పుడే ఆర్థిక శాఖామాత్యులు చెప్పినట్లు ఎద్దేడిస్తే రైతేడిస్తుడు, రైతేడిస్తే రాజ్యం ఏడుస్తది. దేశానికి రైతే వెన్నుముక.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరందరూ కోరడం వలన దయాకర్ గారికి ఒక నిమిషం సమయం కేటాయిస్తున్నాను.

8.15 రా. శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయం దండగ అని ఎప్పుడూ అనలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ వాళ్లు సృష్టించారు. చంద్రబాబునాయుడు గారు పక్క రాష్ట్రంలో రూ.1600 కోట్లు వెచ్చించి విద్యుత్తును కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్నారు. మన రాష్ట్రంలో కేవలం రూ.600 కోట్లు వెచ్చించి విద్యుత్తును కొనుగోలు చేసి రైతులకు వ్యవసాయానికి విద్యుత్తు సరిపడినంత సరఫరా చేయనందున ఆత్మహత్యలు పెరిగాయి. మేం ఒక్క మాట మీద నిలబడేవాళ్లం. రోజుకు పది మాటలు మాట్లాడి తప్పించుకునే వారు మీరు. అధికారపక్షంతో ఎన్ని మాటలైనా పడటానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉన్నది. మేం పార్టీ రైతులకు వ్యతిరేకం కాదు. మొక్కజొన్న పంటను పండించే రైతులు ఇబ్బందులు పడుతున్నారు............

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషంలో కంక్లూడ్ చేస్తానని మీరే చెప్పారు కదండీ. దయచేసి కూర్చోండి. రాంచంద్రారెడ్డి గారూ మీరు మాట్లాడండి.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, రైతుల కరెంటు కష్టాలపైన మనం మాట్లాడుకుందామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నా క్వశ్చన్ విద్యకు సంబంధించినది కాబట్టి మొట్టమొదటిసారి విద్య గురించి మాట్లాడే అవకాశమొస్తుందని భావించాను. ఇదే మాట నా నియోజకవర్గ ప్రజలకు కూడా చెప్పాను కానీ ఒక్క ప్రశ్నతోనే ఇవ్వాళ సమయం వృథా అయింది. ఈ సభలో అన్ని పక్షాలకు చెందిన సభ్యులు బాగా అనుభవం ఉన్నవారు. రైతు ఆత్మహత్యలకు సంబంధించి చర్చిందుకుందామనుకున్న మనం ఒకరు మాట్లాడగానే ఇంకొకరు లేచి కౌంటర్‌గా చెప్పి ఒకరినొకరు విమర్శించుకుంటున్నారు. కాంగ్రెస్, బి.జె.పి పార్టీల చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనేది ఎవరూ మరవకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు సీమాంధ్రులు మన కరెంటును, నీళ్లను దోచుకున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్తు సమస్య ఉండదు కేవలంఒకవైరు ద్వారా కరెంటును రాష్ట్రానికి తెచ్చుకోవచ్చని కేసీఆర్ గారు చెప్పారు. ఎందుకు ఇప్పుడు ఆ విధంగా విద్యుత్తను రాష్ట్రానికి తీసుకరాలేకపోతున్నారని ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు రూ.600 కోట్లు వెచ్చించి విద్యుత్తును పక్క రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి రైతులకు సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పుడు ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? 20 మంది మహిళా రైతులు చనిపోతే వారి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఎంతమంది రైతులు చనిపోయారనే సంఖ్య ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదు? పత్రికలలో వచ్చే సంఖ్య తప్పు అయితే అది తప్పని చెప్పండి. మంత్రులు ఎన్ని గంటలు మాట్లాడారనేది ఒకసారి రికార్డులను పరిశీలిస్తే తెలుస్తుంది. 450 మంది రైతులు చనిపోయారని పత్రికలలో వచ్చింది.

ఆర్థికమంత్రి గారు బడ్జెట్ ప్రసంగంలో మాట్లాడుతూ బడ్జెట్‌లో లేని విషయాన్ని చెప్పారు. 1984 నుంచి ఈనాటి వరకు 25 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, దానిపైన కూడా చర్చ చేద్దామని చెప్పారు. ఇది సాంప్రదాయమా? బంగారు తెలంగాణగా మారుస్తారనే ఆశతో ఉన్న రైతులను మీ ప్రభుత్వం నీరు గారుస్తున్నది. మీ ప్రభుత్వం రైతులను లాఠీచార్జీ చేయించింది. ఉప సభాపతి గారి నియోజకవర్గంలోని బాదర్‌లో ఒకరైతు మీద లాఠీచార్జీ జరిగితే మీరు పరామర్శించారా అని అడుగుతున్నాను. నేనొక ఎమ్మెల్యేగా హైదరాబాదు నుంచి వెళ్లి పరామర్శించడంతోబాటు వారిని హైదరాబాదుకు తీసుకొచ్చి ట్రీట్‌మెంటు చేయించాను. నేను చెప్పింది తప్పయితే నాకు ఎటువంటి శిక్ష వేసినా నేను భరిస్తాను. రాష్ట్రంలో రైతులు ఇంత మంది ఆత్మహత్యలు చేసుకుంటుంటే అధికారపక్షం సింపుల్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మనకు రావలసిన 54% కరెంటు వాటా రావడంలేదని చెబుతున్నారు. దానితో పూర్తిగా మన కరెంటు కష్టాలు తీరుతాయా అని అడుగుతున్నాను.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం మనకు రావలసిన విద్యుత్తు వాటా మనకు తప్పనిసరిగా వస్తుంది. గత శాసనసభలో పోలవరం ప్రాజెక్టు కింద ఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం గురించి ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపించినప్పుడు మమ్మల్ని ఢిల్లీ తీసుకెళ్లి సంబంధిత శాఖ మంత్రితో ఎందుకు మాట్లాడించలేదని అడుగుతున్నాను. మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తు వాటా గురించి న్యాయస్థానంలో పోరాటం చేస్తామని చెప్పారు. కోర్టులో మన ప్రభుత్వానికి ఎన్ని సార్లు వాట్లు పెట్టిందనేది ఒకసారి గుర్తు చేసుకోండి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు జరిగిన విషయం వాస్తవమా కాదా? ఒకవేళ కాదంటే మీరు అధికారికంగా కాదని చెప్పండి. ఏ గ్రామంలో ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనేది రికార్డు ఉన్నది. కేవలం అధికారులిచ్చిన సమాచారాన్ని తీసుకొచ్చి ఇక్కడ చెబుతున్నారు. 1977లో శ్రీమతి ఇందిరాగాంధీ గారు కూడా ఇలాంటి అధికారులతోనే ఒక సంవత్సరం ముందు ఎన్నికలు పెడితే ఏం జరిగిందనేది ఒకసారి గుర్తుచేసుకోవాలి. అధికారుల మీద ఆధారపడి పరిపాలన నడపకండి. స్వశక్తితో మీరు పాలనను నడిపించి ఎక్కడ ఏం జరుగుతుందనేది మీరు ప్రాక్టికల్‌గా వెళ్లి చూడండి.

కేంద్రంలో మా పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టే ఎక్కడ ఏం జరిగినా మేం ప్రాక్టికల్‌గా వెళ్లి చూస్తున్నాము. ఇందాక మంత్రిగారు మాట్లాడుతూ సిసిఏ ఛైర్మన్‌తో మాట్లాడి కావలసినవన్నీ కొనుగోలు చేయించామని అన్నారు, అది కేంద్ర ప్రభుత్వమా రాష్ట్రప్రభుత్వమా అనేది చెప్పండి. . 702 సెంటర్లలో 1 లక్ష 25 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వమైనా, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వమైనా ప్రజల గురించి పని చేయాలి. ప్రజలు మనను నమ్మి అధికారంలోకి తెచ్చారనేది గుర్తు పెట్టుకోవాలి. అధికారులిచ్చిన లెక్కలను.

(శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ గారి నుంచి అంతరాయం)

శ్రీనివాస్ గౌడ్ గారూ మీరు కూడా మొన్నటి వరకు అధికారే, దయచేసి కూర్చోండి. ఉదయం నుంచి ఇప్పటివరకు ముఖ్యమంత్రి గారి నుంచి మొదలు పెడితే గౌరవ శాసనసభ్యుల వరకు మాట్లాడుతూ రైతులకు గురించి టి.ఆర్.ఎస్ ప్రభుత్వం రూ.4,250 కోట్లు కేటాయించిందని, రూ.17 వేల కోట్లు రైతుల రుణమాఫీకి మా ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: రాంచంద్రారెడ్డి గారూ మీరు పాయింట్స్ చెప్పండి.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, అధికార పక్షానికి గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుముకున్నట్లుగా ఉన్నది. రైతుల గురించి ఇన్ని కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రైతు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయని అడుగుతున్నాను.

(అంతరాయం)

రైతు ఆత్మహత్యలకు సంబంధించి ఈ దేశంలో తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో ఉన్నది. అయిదు మాసాలలో 410 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు కాబట్టే టి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి అపవాదు రావద్దనే మేం కోరుకుంటున్నాము. కేంద్రం నుంచి మన రాష్ట్రానికి ఎటువంటి సహాయం కావాలో చెప్పండి.

(అంతరాయం)

నేను మాట్లాడిన తరువాతనే వారిని సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: మీరు కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలన్నా చేయిస్తామన్నారు కాబట్టి మంత్రి గారు లేచారు.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, రైతుల గురించి ఇంత బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ రైతు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి, దీనికి కారణం ఎవరు? ఎంతసేపూ ఇంకొకరి మీద నిందారోపణలు చేయడమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పెట్టుకున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదయం మాట్లాడుతూ కేంద్రంలో మీ ప్రభుత్వం(బి.జె.పి) ఉన్నందున ఇలా జరిగిందని అనొచ్చా? 30 సంవత్సరాల అనుభవం ఉన్నదని చెప్పిన ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల వల్లనే ఇప్పుడు రాష్ట్రం ఈ పరిస్థితిలో ఉన్నదని అనొచ్చా?

మిస్టర్ స్పీకర్: రాంచంద్రారెడ్డి గారూ మీరు సబ్జెక్టు నుండి డీవియేట్ కావద్దు. మీరు సూచనలు చేయదల్చుకుంటే ఒకటి, రెండు నిమిషాలలో కంక్లూడ్ చేయండి.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్ని గంటలైనా చర్చించుకోవడానికి అభ్యంతరం లేదని చెప్పారు. సరైన సమయంలో రైతులకు నీటిని ఎందుకు అందించలేకపోతున్నాము? ఏ రాష్ట్రంలో లేని విధంగా 19 లక్షల 30 వేల బోరు కనెక్షన్లతో తెలంగాణ రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేస్తున్నారు. 19 లక్షల 30 వేల బోర్లు ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ ద్వారా సోలార్ సిస్టం ఏర్పాటు చేయలేకపోతున్నాము. హరీశ్‌రావు గారు మాట్లాడుతూ కడుపు కోత అంటే ఏమిటో మాకు తెలుసు అని అన్నారు. శవాలను

భుజాన వేసుకొని తిరిగామన్నారు. వారు శవాలను భుజాన వేసుకొని తిరుగుతుంటే మేం కూడా బాధ పడ్డాం. ఇటువంటి సందర్భంలో రైతులవి శవాలు కావా అని అడుగుతున్నాను. రైతు చనిపోతే ఏ ఒక్క శాసనసభ్యుడైనా వెళ్లి పరామర్శించారా అని అడుగుతున్నాను. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం రైతు రాజ్యమని మీరు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ఉపయోగమేంటి?....................

మిస్టర్ స్పీకర్: రాంచంద్రారెడ్డి గారూ దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: నేను పూర్తిగా మాట్లాడేంతవరకు మీరు ఎవ్వరికీ అవకాశం ఇవ్వకండి. వ్యవసాయం లాభసాటిగా లేదని.........

8.30 రా.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- విలువైన సూచన ఇచ్చారు. వారు వయసులో పెద్దవారు. వారి పట్ల చాలా గౌరవం వుంది . వారిని కించపరచడం లేదు . నేను సెప్టెంబరు 26 న వ్యవసాయశాఖ మంత్రిగారికి ఎనిమిది దరఖాస్తులు ఇచ్చాను . కావాలంటె మన మందరం కలిసి వెళదాము , నేను కూడా వస్తాను . దరఖాస్తులలో ఏది కూడా వ్యక్తిగతం కాదు . రాష్ట్రం రైతాంగ ప్రయోజనాలు ఆశించి దరఖాస్తులు ఇచ్చాను . దయచేసి, వాటికి కూడా మంజూరు ఇప్పించండి. బ్రహ్మాండంగా మీకు ధన్యవాదాలు చెపుతాను రెండవది, సోలార్ పంపులు గురించి మాట్లాడారు అది మంచి విషయమే. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం భారత దేశానికి మొత్తం లక్ష పంపుసెట్లను ఇస్తున్నది. మన తెలంగాణ రాష్ట్రానికి 277 ఇచ్చారు . గౌరవ ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కూడా పంపుసెట్లకు లక్షరూపాయలు చొప్పున 200 పంపుసెట్లు ఇవ్వడాని ఇంకా 1500 సోలార్ ప్లాంట్సు , ఇన్‌సెంటివ్‌లు ఎంతమందికి ఇప్పిస్తారు . రాష్ట్రప్రభుత్వం సోలార్ పంపుసెట్టుకు లక్ష రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా వుంది .

(అంతరాయం)

శ్రీ టి.హరీష్‌రావు:- కేంద్రప్రభుత్వం నుంచి సహకారం, అందిస్తామని అన్నారు . దానికంటె, ఒక విషయం వారు మాట్లాడిన పదాలను విరమించుకుంటె మంచిది . కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన అధికారుల వలన నడుస్తున్నది. మన రాజ్యాంగ ప్రకారంగా కొన్ని వ్యవస్థలు ఇవ్వాళ బ్యూరోక్రాట్ల వ్యవస్థ వుంది. ఆ ప్రకారంగా జరుగుతున్నది . అధికారులను అవమానించే విధంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో వుండె, అధికారులను అవమాన పరచవద్దు. ఉపసంహరించుకోవాలని మీ ద్వారా వారిని కోరుచున్నాను. రెండు రోజుల క్రితం గుజరాత్ సుప్రీం కోర్టులో ఒక అఫిడవిట్ ఫైలు చేయడం జరిగింది. గత 13 సంవత్సరాల కాలంలో అనేక ఆత్మహత్యలు జరిగాయి. ఆత్మహత్యల విషయాలు దేశవ్యాప్తంగా పత్రికల్లో చూశాము . మా రాష్ట్రంలో హత్యలు జరుగలేదు, కేవలం 13 సంవత్సరాల కాలంలో ఒకే ఒక ఆత్మహత్య జరిగిందని సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ని నరేంద్రమోడి గారు ఫైలు చేయడం జరిగింది. ఆత్మహత్యలు జరుగలేదని అనడం చాలా బాధాకరంగా వుంది. ఛీఫ్ సెక్రటరి అధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటిని వేశాము . ఏమి జరిగిందో ఒకసారి తెలియాలని మనవి చేస్తున్నాను...........

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- నేను అధికారులను ఏమి అనలేదు . దయచేసి వారు ఇచ్చే ఫిగర్సు తప్పుగా వున్నాయి. ఇప్పటికి కూడ నేను ఛాలెంజ్ చేసి చెప్పుతున్నాను, దాని మీద స్టాండు అవుతున్నాను. అది, 60-70 శాతం తప్పు వుంది, ఛాలెంజ్ చేస్తున్నాను. దేనికైనా సిద్ధం రండి, రెడీగా వున్నాను. మీకు ఓపిక లేదు. మీరు అధికారంలో 5 సంవత్సరాలు వుంటారు, భయపడకండి? గుజరాత్ ప్రభుత్వం వారు ధైర్యంతో చేసినటువంటి, జరుగుతున్నటువంటిది కోర్టులో అఫిడవిట్ వేశారు. మీకు ధైర్యం వుంటే చేయండి? ఇక్కడ అవసరం లేని చర్చ చేసి మమ్మల్ని రెచ్చకొడుతున్నారు. ఇది రైతుల ఆత్మహత్యలు కావని అఫిడవిట్ ఫైలు చేయండి? సభలోచెప్పండి? ముఖ్యమంత్రిగారిని ఇవి రైతుల ఆత్మహత్యలు కావని చెప్పమనండి? గుజరాత్ ప్రభుత్వం లీగల్‌గా కాదని చెప్పినటువంటి ధైర్యం వున్న ప్రభుత్వం అని నరేంద్ర మోడిగారు ఆఫిషల్‌గా లీగల్‌గా కాదని చెప్పారు. మీకు ఆ ధైర్యం వుందా చెప్పండి? ఇది కాదని చెప్పండి? మేము ఏది చేస్తామో అది చెపుతాము. ఆత్మహత్యల గురించి మీరు చెప్పుతున్నారు, దానిని కోర్టులో చెప్పండి? ఏది అయితే మంత్రిగారు 500 అంటున్నారో కోర్టులో ఛాలెంజ్ చేయండి? ఇది కాదని చెప్పండి? మీరు ఎక్కడ మాట్లాడమంటె అక్కడ మాట్లాడుతాము. మీ ఉద్యమంలో ఎంతో మంది చనిపోయారు. ప్రతి చోట వారి శవాలదగ్గరికి పోయారు. వారి కుటుంబసభ్యులతో కలవడం జరిగింది. మనం మర్చిపోకూడదు. చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.. చనిపోయిన కుటుంబాలను స్థానిక శాసనసభ్యులు కలవాలి.

మిస్టర్ స్పీకర్ :- మీరు జనరలైజేషన్ చేసి మాట్లాడుతున్నారు. రెండు నిమిషాలలో కంక్లూడ్ చేయాలి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- పేపర్లో వచ్చింది. సభలో మేము పోయి చూశామంటున్నారు. కరీంనగర్ జిల్లాలో 58 మంది రైతులు, 2 మహిళలు చనిపోయారని ఆర్థిక మంత్రిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- పేపర్సు వుంటె పంపించండి? కంక్లూడు చేయండి? క్లారిఫికేషన్స్ వున్నాయి. రైతు ఆత్మహత్యల మీద డిబేటు చేయాలంటే, చెప్పమనండి సిద్ధంగా వున్నాము. జిల్లావైజ్ వారి పేర్లతోసహా చర్చించడానికి సిద్ధంగా వున్నాం . మీరు సిద్ధంగా వున్నారా చెప్పండి? ప్రతి గ్రామం, ప్రతి జిల్లా, ప్రతి మండలం పేరుతో సహా చెపుతాము.

8.45 రా. మీకు ధైర్యం, దమ్ము ఉంటే చెప్పండి. రైతుల ఆత్మహత్యలు తగ్గించడానికి ప్రభుత్వం తీసుకునేటువంటి చర్యల ద్వారా, పనుల ద్వారా రైతులకు మనోధైర్యం కల్పించాలి. లేదంటే రాబోవు రోజులలో రైతులు కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి ప్రతి జిల్లాకు అధికారులను పంపించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించాలి. వారి కోసం ఇన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాము. రైతుల మనోధైర్యం దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అన్ని రాజకీయ పార్టీలతో ఒక కమిటీ వేసి వారిని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, before going into the short discussion on power supply and the problems of farmers, I would like to bring to your kind notice one thing which is necessary. We have some parliamentary practices; we have rules and procedures which we follow. Sir, this is my fourth term as legislator. Thrice I have been legislator in Andhra Pradesh Assembly and now in the Telangana Assembly. Whenever a notice has been given (previously it was 304 now it is called as 344) it is brought to the notice of the House or if not, notice given is been brought to the leader of the political parties or the Members of BAC. That procedure and practice was not followed and also there is a parliamentary practice that whenever a notice has been given under 304 (which was before and now 344) only the Members whose name is enlisted in the 344 are permitted and allowed to speak. I would like to say that when we have a BAC, we all need to understand the importance of the Business Advisory Committee which is being chaired by the Hon'ble Speaker, the Leader of the House, the leader of the Opposition and leaders of other political parties and the decision taken in the BAC is supposed to be the final decision. It is unfortunate that BAC meetings are called, issues are discussed but the decisions of BAC do not get implemented.

Sir, we need to show to the people that we know how to run the Legislative Assembly; we know how to run the Government we also know how to make the State of Telangana a 'Bangaru Telangana'. As a senior Member, I am really sad to see the way in which the proceedings of the House are going and the way in which serious issues are being discussed. We need to look upon each other. I am not criticizing any one political party because I am also part of this House and I also equally take the responsibility for what is happening in this House. At the same, I am trying to bring to the notice of the Chair as to what are the Rules, what are the Parliamentary practices and how we need to follow. When we were having short discussion, I fail to understand what was the necessity to move 344 notice and what was the necessity for the 344 to be accepted. It was decided in the BAC that we would be discussing about the power situation but now we are not discussion on power situation but we are cornered to discuss only on the problems faced by the farming sector. When we are speaking on the power, the Legislative Affairs Minister rose and said 'let us discuss only the power and the rightful share of power which is being snatched and taken away by the Andhra Pradesh Government' and now when we want to discuss on this subject about the power situation, I am really saddened to see the statement given to us by the Government which shows the un-seriousness towards the most important issues, burning issues of the State of Telangana as of now. The power problem is the major problem. When we discuss about the power problem, we are also discussing about the suicide of farmers and the affects of the power crisis in farming sector but we are not debating that the power is also affecting the industrial sector of the State. When we are discussing about 300 odd suicides of farmers, we should also not forget that 3000 industries have been closed in the State because of the power crisis. We should also not forget that when 3000 industries have been closed there is a health industry which is getting affected. We should also not forget that the Multi National Companies are not coming forward to invest in the State of Telangana because of power shortage. We should also not forget that power crisis is also affecting the IT sector and software industry. All these issues are there but when the note comes from the Government side about the power situation of the State of Telangana, all these issues have not been addressed. When we have issues/ problems of power, the replies given to us say the power situation will be better after three years or the State of Telangana would become surplus state after 5 years. I really do not understand this. Now the

question arises that for 3 years or 5 years, are we going to see the farmers suicides, are we going to see more industries closing down, are we going to see health industry getting affected, are we going to be a silent spectator seeing that the IT and Soft ware industries going away, are we going to be quiet for 3 years or 5 years? This is a major issue which we all need to take seriously. I hope that I get a serious reply from the Government. We have been successful in achieving our dream of Telangana but we have also to achieve Bangaru Telangana for which I will lend all my support to the Government but the Government also needs to understand and realize and really need to act upon the immediate reliefs that we would be doing for the sectors which are getting affected due to power crisis.

Coming now to the major issue faced by the people of Telangana, I will recall the sorry plight of the farmers in the State. As the Finance Minister rightly pointed out in the Budget Speech, agricultural sector is dependant on vagaries of nature particularly erratic rainfall and depleting ground water making the State vulnerable to frequent droughts, low productivity, rising input cost and stagnating public investment in this sector making farming un-remunerative and very risky. The farmers are in distress due to the falling farm income, rising debt burden and frequent crop failure. As the Finance Minister has pointed out, these have driven a large number of farmers to suicides. The TRS Government has taken up farm debt relief scheme for waiver of farm loans up to Rs.1,00,000 per family. Despite the announcement of loan waiver scheme, some desperate farmers have committed suicide. The farmers must be told to go for alternative crop during rabi season such as dry crop. This is very important. I would urge the State administration to take urgent pro- active steps to prevent the farmers' suicide. A message has to be given loud and clear to the farmers that there is no need to despair as the Government is determined to help them. Though the media figures 350 farmers' suicides as mentioned by the opposition parties, and if the figures are really over a few dozens even then it is a matter of serious concern because 350 lives or 1 life, life is important. Life should not go like this. It is the responsibility of the Government to see that each and every life is protected; each and every farmer's interest is protected. It is the responsibility of the Government to see that the farmers do not resort to suicide.

Sir, I would say the menace of the private money lenders and micro finance companies is still prevalent in the rural areas and this is another cause for the sorry plight of farmers. It is not only power crisis I would say the money lenders are the major reason for the suicide of the farmers.

I request the Government to enact a legislation putting ban on private money lenders as was done some years ago in the undivided Andhra Pradesh. The banking and cooperative sector should take care of all the credit needs of farmers and this will obviate them from turning to private money lenders.

8.50 రా.

However, the suicides of farmers have been taking place for the last two decades i.e., under the regimes of both Telugu Desam Party and Congress Party. In the erstwhile Andhra Pradesh, we have seen a number of suicides of farmers during the rule of Chandrababu Naidu and TDP Government denied exgratia to the families of the farmers. But Dr. Y.S. Rajasekhara Reddy along with their Party President Smt. Sonia Gandhi visited the families of farmers, who had committed suicide and provided exgratia on behalf of their party.

After Dr. Y.S. Rajasekhara Reddy became the Chief Minister of undivided Andhra Pradesh, the farmers' suicides continued and the Congress Government had announced an amount of Rs.1.50 lakhs towards exgratia. Jayathi Ghosh and L.Ramchandra Reddy experts committees have been constituted and asked to cause inquiry and submit a detailed report for taking measures to stop farmers' suicides in future.

Sir, the undivided State of Andhra Pradesh has enacted a legislation banning the activities of private money lenders and yet the problems of farmers have been continuing due to erratic power supply, farmers not getting input subsidy and non-remunerative prices for agriculture produce etc. Sri Pocharam Srinivas Reddy Garu, the Minister for Agriculture is a senior legislator and he disclosed several measures that have been taken by the Telangana Government, which includes the release of Rs.4250 crores towards crop loan waiver. The Minister for Agriculture has further listed out several measures initiated by the Government such as allocation of Rs.50 crores for making Telangana State as seed bowl of the country, raising the input subsidy, farm mechanism, establishment of Green House Hubs, implementation of micro irrigation and Minimum Support Price and financial assistance to Markfed for market intervention operations etc. All these measures are welcome. At the same time, I urge the Telangana State Government to see that

not a single farmer takes the drastic step of ending his life.

In respect of power situation in G.H.M.C., jurisdiction, I would like to bring to the notice of the august House that there are nearly 16 lakh HT/LT consumers, requiring 1500-2000 MWs of power per day and during the last financial year the metro zone of Telangana State received Rs.9000 crores revenue. We have 220 KV sub stations at Sivarampally and Shapurnagar and we have severe power shortage at 132 KV sub stations, due to which the Government has announced two days power holiday for industries.

In order to tide over the power crisis, long back the Government contemplated to set up 2000 MWs, Gas based power project at Shankarpally but due to non-allocation of gas to the Shankarpally Power Project, it could not commence its operations. The Government should now at least seek clearance for thermal power project at Shankarpally. As we have to provide 24/7 power supply to the I.T.I.R. Software Project, which is going to become operational very soon in Hyderabad, I request the Government to take steps for establishing more number of 132 KV and 33/11 KV sub stations in the twin cities of Hyderabad and Secunderabad. Further, 440 KV or 800 KV sub stations need to be set up at Maheshwaram for dedicated power supply to the Old City of Hyderabad.

The Government needs to draw a contingency plan to provide drinking water to the people of twin cities of Hyderabad and Secunderabad by drawing waters from Nagarjunasagar under Krishna Phase I & II.

As far as farmers' suicides are concerned, I do not believe in criticizing the Government. I would like to give few advices and suggestions. The report given by the Jayathi Ghosh Committee pertains to the erstwhile Andhra Pradesh and hence a new expert committee needs to be appointed to study the problems of farmers in Telangana State, particularly farm distress during the last 15 years. Let the new expert committee submit its report in a time bound manner because this is very important. The Jayathi Ghosh expert's committee report is a very old one submitted keeping in view the situations prevailing in the erstwhile Andhra Pradesh State. We have experts in Telangana State and we have knowledgeable people in Telangana State. We have people, who can study the reasons for the farmers' suicide and then they can submit their report in a time bound period to the Government. The Government in turn can take action based on the report submitted by the experts committee.

Secondly, the Government need to set up 24/7 Help Line Centers at the Mandal and District Levels so as to advise the farmers and extend helping hand to the farming community, which would definitely stop the farmers from committing suicides. The mandal level and district level farmers cell had to be constituted immediately for providing assistance to the farmers. I hope that the Government is making note of it.

Another important issue is that the Government had to curb and control the influence of private money lenders in the rural areas. We need a strong legislation to stop the activities of these private money lenders. Further, an awareness programme need to be undertaken to sensitize the farmers on shortage of power and need to cultivate dry crops etc. This is very important. Lastly, there is every need to announce the Minimum Support Price one year before the crops are raised.

9.00 రా.

Why not? Why cannot? I am not a farmer. But, I think it is important that MSP announcement should be made in advance, one year before. This will help the farmers to know what is the rate of the crop and how much money they get back from the crops. This is very important. Recruitment of agricultural extension workers is a major event for farmers. Absence of extension workers is a serious set back and it is causing farmers' distress. In the past we had extension workers. But those extension workers were abolished and finished by the TDP Government. Unfortunately, the Congress Government also did nothing to revive the extension workers. I hope that the TRS Government would do something by appointing the extension workers and see that the recruitment takes place soon.

Sir, it is very important that compulsory crop insurance for all crops in all the districts of Telangana should be there. Why cannot we insure the crops of the farmers? How long we are going to give to the farmers? An amount of Rs. 17,000 crores is needed to be given to the farmers. To waive their loans Rs. 4,000 crores are released by the Government. Instead of this, why cannot we insure the crops of the farmers? If it is done it will benefit them if they lose their crops because of climatic conditions and because of any other natural disaster. If the crops of the farmers are insured they will get insurance. The Government need not give them money and the insurance companies will

give them the money for the crops. It is very important thing which has to be taken care of by the Government.

Sir, one more thing is single window societies and regional rural banks have to be opened in the rural areas. I repeat that the regional rural banks and single window societies are to be opened. I say this because the main bank is there at the district headquarters. At the mandal level there is no branch of the bank. If we have branches in the rural areas our farmers can have an easy access and if they go to the regional rural banks they will get loans. The farmer will get financial assistance there and he need not go to the private money lenders. If we are going to have these regional rural banks it will be good and this is very important.

Sir, the State Bank of Hyderabad which is designated as State Level Bankers' Committee shall have to play a pro-active role of facilitating the farmers in getting credit. I am really surprised when I have been to the Office of the State Bank of Hyderabad. Recently we had a meeting and I asked them to give me details. But they said that they did not have the details and that they did not have the facts and figures. When we went to Andhra Bank we have obtained all the details. We need to pull up the SBH which is designated as State Level Bankers' Committee to play a pro-active role of facilitating in getting credit for the farmers.

Sir, another point is a time-bound contingency plan for power supply for farmers for the Rabi crop has to be drawn up. We are going to be here. During the months of February and March we are going to have a peak season and the power demand would be at the peak. To raise Rabi crop by the farmers, need for water is there and the need for power is there. At that time because of summer the demand of power will increase. We need to study the situation and the Government needs to discuss and take measures before the commencement of the season.

Lastly, establishment of a separate power corporation for farming sector and revival of rural electric co-operative societies is required. This is very important. I said establishment of separate power corporation for farming sector because it is the need of the hour and the Government should look into it. Keeping in view the demands of the farmers a separate power corporation should be there for the farming sector and revival of rural electric co-operative societies is also required. In the past in the State of Andhra Pradesh we had rural electricity co-operative societies and all those co-operative societies have been shut down and closed. Now, it is time for the Telangana Government to revive all these. Contingency plan for power supply for domestic consumers, industrial consumers, hospitals, schools and colleges has to be chalked out. Students and Software companies are suffering due to power cuts. Alternate measures to ensure uninterrupted power supply for them are required. We should also have a separate meeting to look into the reasons as to why more than 3,000 industries are closed in the State of Telangana and also a meeting should be called to see that no industry is shifted from the State of Telangana to any other State. If it is done industrial growth will give employment to the youth. Industrial growth will also give livelihood for the local youth and it will be done by ensuring proper power supply.

During examinations period during February, March and April the students will get affected due to power cuts and why I am saying this now is at the time of examinations I do not think the Assembly Session will be there and I would not be able to speak. Hence, before hand I am requesting to see that the problem is addressed to now, itself. We know that we have shortage of power and kindly make announcement that we are going to impose three hour or four hour power cut and also make sure that timing is followed at least in the urban areas. Because of power cuts the students are suffering, schools and colleges are getting affected, hospitals are having problems. In a hospital in the middle of surgery if power goes away the surgeon has to stop the operation. This is the problem which has been faced. We need to see that dedicated power projects will come up in Hyderabad and metropolitan areas.

I once again thank you very much for giving me this opportunity and also I thank all my colleagues for patiently listening to me. If I have said anything which has hurt anybody I say that my intentions are not to hurt anybody. But my intentions are we should all come together and make Telangana as Bangaru Telangana. Thank you very much.

SRI K. TARAKA RAMA RAO(Minister for I.T.): I thank my learned friend, Akbar for his very constructive inputs and I am sure our Agriculture Minister would take most of his inputs into consideration and would definitely respond in a co-operative manner. I just want to touch upon two things which he has mentioned. The first thing is

he has mentioned that a lot of industries are suffering in general and the I.T industry in particular. I want just to respond to these issues and the rest of the issues will be responded by the Hon'ble Agriculture Minister. I just wanted to bring to the notice of Akbaruddin Saab that as our Chief Minister made it very clear in the morning this is unfortunate legacy which we have inherited from the previous regime. That is one thing that we have been able to say very clearly. This is definitely unfortunate thing which we wanted to tide over the crisis. Any sort of input from anybody from here would definitely help us. He has responded very positively and if all the Opposition members respond in similar fashion I think it will be easier. But, at the same time, two more things are added to our toes. While we have inherited the unfortunate legacy simultaneously we have had bad monsoon season. As a result, the power demand is really high this year and the demand and supply gap has really become very huge and there is very, very severe power crisis this year. I assure you, Sir that while it is true that certain small and medium scale industries have, definitely, been affected the fact remains that Telangana really made some rapid strides of progress in attracting new industries to Telangana. I will give just a couple of examples. The Coco Cola Company has come forward to set up a bottling unit in Telangana with thousand crores of rupees investment. Skoda Ikea. In fact, Ikea is a Swedish Furniture Store and it is known very well across the world and it is a popular one and they have decided to come to India and they have chosen Hyderabad as their destination. With the result a lot of local furniture stores will come up. We are also attracting multi national giants. We are attracting wonderful investors. The beautiful thing about Ikea is that they will be sourcing locally and as a result, a lot of local employment will be generated. We also inaugurated Johnson & Johnson and Procter and Gamble in Mahabubnagar. Also ITC has come forward to invest in order to expand their Paper Mill with an investment of more than three thousand crore rupees.

9.10 రా. They are also setting up 5 star hotel in Hyderabad and they are also talking to us about setting up of food processing industry in the areas adjacent to Hyderabad. So, lots of interesting investment ideas are pouring in. Lots of investors are coming in with a lot of confidence that this State would provide wonderful administration, agile decision making and also as our Hon'ble Chief Minister has been saying repeatedly 'a graft free State' which was not the case in the last 10 years in Andhra Pradesh. At the same time, I would like to address another issue that Mr. Owaisi saab has mentioned. While we have been saying repeatedly that this is an unfortunate legacy that we have inherited we have not left it at that. We have approached the whole power issue, as our Hon'ble Chief Minister explained, in three pronged approach. As a short term measure, we have decided to purchase power and we have spent more than Rs.2800 crore so far in procuring power. To save the farmers in the farming community from distress, we have declared temporary power holiday for industries. Now that is also taken off after the harvest. We have also started encouraging solar. We have invited bids for about 500 MWs and it will be opened tomorrow. As a medium term strategy, as our Hon'ble Chief Minister has explained in the morning, we are building transmission lines to the northern grid and we have entered into MOU with Chattisgarh and also planning the possibility of buying more power from anywhere wherever it is available in the northern grid.

As a long term strategy obviously as our Chief Minister has dwelt at length this morning, we are looking at the possibility of building our own thermal power generating stations through Telangana GENCO and also pursuing the case with NTPC to generate about 4000 MWs. All in all, we welcome your constructive inputs and criticism. I would like my Cabinet colleague, Agriculture Minister to respond to the suggestions you have given with regard to Agriculture but, rest be assured, we are as concerned as you are and definitely we are seized of the matter.

I will mention one last thing. With regard to IT, I am very proud to say that in the last four months in fact, we have made some rapid strides of progress. We had some big multinational giants announcing their expansion plants which had not happened in the last 4 or 5 years. We had Azim Premji of Wipro here. He met our Hon'ble Chief Minister. He announced that they are actually going to have more than 5000 jobs in the next 1 or 2 years. So is the case with Cognizant. They are going to hire 8000 people and so is the case with Google . Google is likely to set up its campus in Hyderabad itself. TCS is opening the biggest facility in globe with 28,000 people in Hyderabad. ITIR is happening. Lot more jobs will be created. Lot of skilled and lot of semi skilled opportunities will be given to our Telangana children. Let's be assured this Government

completely has the interest of Telangana citizens at heart and we are doing everything in our capacity to ensure that Telangana really becomes Bangaru Telangana and we look forward to your support and we look forward to your cooperation.

SRI AKBARUDDIN OWIAISI: Sir, I welcome the reply given by the Hon'ble Minister Mr. K.Taraka Rama Rao I thank him for giving a complete reply. I have read in the newspaper that 3000 industries are closed down or shifted to other States. (might not be 3000. Might be more or might be less) please look into this issue also and see that no further industries are closed; and see that no other industry is shifted to another State and also see that with this new investment the old industries which are closed or whose operations are shifted to another State should come back to the State of Telangana. That is very important. Sir, even though new industries like Coca Cola etc, are coming, let us not forget that power is most important. I hope that the Government would take all measures which are needed to protect the interest of all these companies which are coming forward to set up the industries in the State of Telangana. I thank the Hon'ble Minister once again and I hope and pray that more and more foreign investments come into our State and our State prospers. I would like to come on record and say that we are always there supporting the good and right decisions of the Government. We will lend all our support because we want to see that the State of Telangana emerges as number one State in the country.

9.15 రా. శ్రీ పి. అజయ్ కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, మిత్రులు మంత్రివర్యులు పదేపదే ఒక లెగసి గురించి, అది unfortunate లెగసి గురించి.. ఒక వేళ unfortunate లెగసీనే అయితే మీరు 15రోజుల కింద ఢిల్లీకి వెళ్లి బ్రహ్మాండమైన Infrastructure ఉన్నటువంటి హైదారాబాద్‌కు అవార్డు తీసుకొచ్చారు. అది unfortunate లెగసీనా, ఒకవేళ మీరు unfortunate లెగసీ కోసం డిల్లీకివెళ్లి అవార్డు తీసుకొచ్చారా? లేదా బెస్ట్ Infrastructure ఉన్నటువంటి హైదారాబాద్ కోసం అవార్డు తీసుకొచ్చారా. మీరు ఒక విషయం తెలుసుకోవాల్సిందేమంటే స్వర్గీయ ఇందిరాగాంధీ గారు మెదక్ ఎం.పి. గా ఉన్నప్పుడు BHEL, BDL, Ordinance factory's, పటాన్ చెరువు, హైదరాబాద్ చుట్టూ ఉన్నటువంటి ఇండస్ట్రియల్ గ్రోత్ అదేవిధంగా యూపిఏ గవర్నమెంట్‌లో వచ్చిన IITR, IT సెక్టార్ హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్ధి, అలాగే అంతర్జాతీయ స్థాయిలో విమానాశ్రయం, రింగ్‌రోడ్లను అభివృద్ధి పరిచింది. ఇదంతా unfortunate లెగసీనా అని అడుగుతున్నా.

గత 10 సంవత్సరాల కాలంలో ఒక అద్భుతమైన లెగసీని ఇస్తే మీరు పదే పదే unfortunate లెగసీ అంటున్నారు. పవర్‌కు సంబంధించి చాలా ఓపికగా రైతులకు సంబంధించిన విషయమని..... MIM శాసనసభ్యులుగానీ, ఆ శాసనసభా పక్షనేత గానీ చాలా కేర్‌ఫుల్‌గా ఆ గవర్నమెంట్‌కు భజన చేస్తు, ఒక విపక్ష శాసనసభ పక్షమెంబర్‌గా ఉండి అపోజిషన్ సభ్యులను సస్పెండ్ చేయమని వారు రెండురోజుల క్రితం చెప్పడం జరిగింది. అలా చెప్పిన చరిత్ర గతంలో ఎప్పుడూ లేదు. మీరు ఒకవేళ ప్రభుత్వానికి భజన చేయాలనుకుంటే మీరు చేయండి. Constructive criticism చేసి సరైన దారిలో నడిపించడానికి Constructive opposition party కాంగ్రెస్ ఉన్నది. మీకు మేము సలహాలు ఇస్తున్నాము. పవర్ క్రైసిస్‌కు సంబంధించి, రైతుల సమస్యలకు సంబంధించి చర్చ చేయాలి.........

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యుడు అజయ్‌కుమార్ గారు మొట్టమొదటి సారి శాసనసభకు వచ్చారు, మొదటి సారిగా మాట్లాడుతున్నానంటే సావధానంగా విని అర్థం చేసుకుంటారనుకున్నాను. నేను ఈ రోజు కాంటెక్స్ట్‌లో మాట్లాడాను. కరెంట్ ఇష్యూ మీద పవర్ ఇష్యు మీద మాట్లాడుతున్నాను. నేనేమి చెప్పానంటే It is an unfortunate legacy that we have inherited. దురదృష్టకరంగా వారసత్వపరంగా సంక్రమించే సమస్య అని చెప్పాను. నూటికి నూరు శాతం I stand by that. గత ప్రభుత్వాల వారు ముందు చూపుతో, ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి ఉంటే ఈ క్రైసిస్ వచ్చేది కాదనేది మా స్పష్టమైన అభిప్రాయం, మేము దానికి 100శాతం కట్టుబడి ఉన్నాము. వారు మొన్ననే మీరెళ్లి అవార్డు తీసుకొచ్చుకున్నారని అన్నారు.

హైదారాబాద్‌ను మేమే కట్టాము, హైటెక్‌సిటీని మేమే డెవలప్ చేశాము, చార్మినార్‌ను మేమే కట్టినామనే ప్రముఖులు చాలామంది అక్కడ కూర్చున్నారు. మా హైదారాబాద్ గౌరవమంత్రి గారు ఇక్కడున్నారు. వారిప్పుడే గుర్తుచేశారు. ప్రాగా టూల్స్, HMT, ఆల్విన్, ఒకటి కాదు వీరి ప్రభుత్వాల్లో ఎన్ని ప్రభుత్వ రంగ సంస్థలు హైదారాబాద్‌లో మూతపడ్డాయో చెప్పుకుంటూ పోతుంటే ఈ రాత్రి చాలదు. మొక్కలను ఒకరు నాటుతారు ఫలాలు వేరొకరు తింటారనేది వాస్తవం. కులికుతుబ్‌షాహీలు మొదలుపెట్టిన నగరమిది.

హైదారాబాద్ నగరానికి 425 సంవత్సరాల చరిత్ర ఉన్నది. మేమే హైదారాబాద్‌ను, హైటెక్‌సిటీని కట్టినమని బయట ఢంకాబాజా వేసి

J-11-17

చెప్పుకుంటున్నారు. కానీ, పైన హైటెక్‌సిటీలు కట్టారు కానీ కింద మోరీలు కట్టడం మరిచిపోయారు. ఈ నెలల సమయంలో మేము ఇండస్ట్రీకు ఎన్ని పెట్టబడులు ఆకర్షించాము, IT కు మేము ఏం చేశాము, హైదరాబాద్‌కు మేము ఏమి తెచ్చిపెట్టినామనేది చర్చించాలనుకుంటే వారిని ఇంకో ఫామ్‌లో రమ్మనండి మేము మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు మేము పవర్ గురించి మాట్లాడాము. 100కు వంద శాతం ఈ రోజు కరెంట్ క్రైసిస్‌కు కారణం గత కాలంలో పాలించిన రెండు పార్టీలే. ముందు చూపు లేని తనం, ప్రణాళికబద్ధంగా వ్యవహరించే నాయకత్వం లేకపోవడం, ధృడ చిత్తం లేని నాయకత్వం, పూర్తిస్థాయి ఆంధ్ర పక్షపాత ప్రభుత్వం. ఈ రోజు జానారెడ్డి గారు ఉదయం మాట్లాడుతూ 16వేల మెగావాట్లన్నారు. రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ 25వేల మెగావాట్లన్నారు. ఎక్కడ పెట్టారో చెప్పలేదు. బొగ్గు, నీళ్లున్న తెలంగాణా చోట విద్యుత్ కేంద్రాలు పెట్టలేదు. బొగ్గు, నీళ్లు లేని ఆంధ్రా రాయలసీమలో పెట్టిన ఘనులు వీళ్లు. ముమ్మాటికి I stand by what I said. వీళ్ల వల్లనే తెలంగాణాకు ఈరోజు కరెంట్ కష్టాలు. ఖచ్చితంగా దురదృష్టకరంగా వారసత్వంగా సంక్రమించినది. we stand by them.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, my learned new Member from the Congress was criticizing that MIM should come on record and say that MIM believes in playing the healthy opposition role. When a Government does anything good and for the better of the people of the State, we are here to encourage the Government and say that this is a good decision. At the same time, we believe in playing the healthy opposition role. If there are any wrong doings or wrong decisions which would affect the growth of the State, we are here to criticize the Government also. The records are very clear that in Andhra Pradesh and in Telangana many companies were closed. HCL is closed it is a history. HMT is closed, it is a history. Allywyn Watches is closed. IDPL is closed, it is a history. Praga tools is closed. Nizam Sugars is closed. DBR Mills is closed. Siripur Khagaznagar is closed. Azam Jahi Mills is closed. Sir, like that, I have a list of industries that have been closed. But, I am not here to criticize anybody. I am saying, please stop this criticism. Let us all come together and develop the State of Telangana. We were the first party who said that we are going to support the Telangana Government. Why? because we want to strengthen the secular forces and secular farbric of this country. The people are fed up of the false secularism of some political parties. I do not want to name them. I am not here to take any certificate from anybody. We are here supporting the Government and we are going to lend the support and we have strong belief and faith in the Government that this Government will do justice not only to the farmers, to the power sector but this Government has shown how sincere and committed to the minorities of the State, by allocating more than Rs.1000 crore. We appreciate all these and with our support we ensure that the minorities of the State will prosper, the sick industry will be revived and the State will become a 'Bangaru Telangana' in the coming future. Thank you Sir.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ రోజు తెలంగాణా రాష్ట్రంలోని విద్యుత్ పరిస్థితి , విద్యుత్ సమస్యలపైన మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదములు. ఈ రోజు ఈ అంశంపై గౌరవసభ్యులు చాలా మంది చాలా విషయాలు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. తెలంగాణాలో విద్యుత్ డిమాండ్ ఎంతైతే ఉన్నదో అంతే కొరత ఉండటాన్ని మనందరం చూస్తున్నాం. ఈరోజు రైతులకు సంబంధించి కూడా వర్షాలు సకాలంలో పడిపడకపోవడం వలన, రైతులు వేసిన పంటలకు సరైన కరెంట్ కూడా లేకపోవడం కేవలం మూడునాలుగు గంటలు కరెంట్ ఇవ్వడం వలన పంటలు ఎండిపోయి రైతులు పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయారు. దీనిగలకారణాలు ఒకటి వర్షాలు పడకపోవడం, కరెంట్ లేకపోవడం, రుణమాఫీ. రైతులకు బ్యాంకులు సకాలంలో రుణాలు ఇవ్వడం లేదనే విషయాన్ని రోజూ పేపర్లల్లో చూస్తున్నాం. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సకాలంలో లక్షరూపాయల రుణమాఫీపై సరైన సమయంలో స్పష్టత ఇవ్వకపోవడం, కమిటీ వేసి 25శాతం నిధులను రూ.4250కోట్లను రైతులకు బ్యాంకుల్లో జమ చేయడం చెప్పుకోతగ్గ విషయమైనప్పటికి ఈ చర్య కొద్దిగా ముందుగా తీసుకుంటే తెలంగాణా రాష్ట్రంలో 400మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండేది. నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సమీక్షలు చేసి ముందస్తు చర్యలు తీసుకొని కరెంట్ ఇచ్చి ఉండుంటే రైతుల ఆత్మహత్యలు నివారించబడి ఉండేవని సభ దృష్టికి తీసుకవస్తున్నాను. పంటలు ఎండిపోయిన రైతులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం, రైతులకు మేలు చేయాల్సిన ప్రధాన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రూ.5లక్షల నష్ట పరిహారాన్ని, ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

9.30 రా. అదే సందర్భంలో ఆగస్టు నెలలో పై ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల వలన గోదావరి పొంగి తీవ్రంగా పంటలు ముంపుకు గురై రైతులు రోడ్డున పడ్డారు. ఈ గోదావరి పరీవాహక ప్రాంతంలో పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్రమైన నష్టం జరిగింది. దానికి సంబంధించి కూడా రైతులను ఆదుకోవడం కొసం నష్ట పరిహారం చెలించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

పత్తికి సంబంధించి తెరిచిన సిసిఐ గోదాములు మనం ఊహించిన విధంగా ఉపయోగపడటం లేదు. రైతులు సిసిఐ గోదాములకు పత్తిని తీసుకెడితే సమయానికి సిసిఐ గోదాములలో పత్తిని కొనుగోలు చేసేవారు అందుబాటులో లేక వారు మధ్య దళారీల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్య ప్రధానంగా మా ఖమ్మం జిల్లాలో కూడా ఉన్నది. అదే విధంగా పత్తికి మద్దతు ధర కల్పించడంతోబాటు రైతులు పండించిన పత్తిని మొత్తానికి మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి మనోధైర్యం కల్పించాలి. రాష్ట్రంలో వర్షాభావం, విద్యుత్తు కోతల వల్ల రైతు ఆత్మహత్యలు పెరిగాయి. అంతే కాకుండా వ్యవసాయదారులు కూడా కూలీ పనికి వెళ్లాల్సి వస్తున్నది. రాష్ట్రంలో అనేక మండలాలలో కరవు దాపురించింది కాబట్టి అటువంటి మండలాలను వెంటనే కరవు మండలాలుగా ప్రకటించాలి. వివిధ రంగాలలో, సంస్థలలో పనిచేసే వారిని పెన్షన్ రూపంలోనో ఇంకొక రూపంలోనో ప్రభుత్వం ఆదుకుంటుంది. రైతు వయసులో ఉన్నప్పుడు వ్యవసాయం చేసి ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి అన్నం పెట్టే రైతు వయసు మళ్లిన తరువాత వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. రైతులకు సంబంధించి ఇవ్వాళ సభలో చాలా సుధీర్ఘమైన చర్చ జరుగుతున్నది కాబట్టి ఆరోపణలు, ప్రత్యారోపణలకు పోకుండా పంతాలు, పట్టింపులు విడనాడి చట్టాలు చేసే ఈ శాసనసభలో ప్రతి అంశంపైన సుధీర్ఘమైన చర్చ జరిగి తెలంగాణ ప్రాంత ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మన తెలంగాణ రాష్ట్రానికి రావలసిన విద్యుత్తు వాటా 53.89% కోసం సాధ్యమైనంత త్వరగా అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్తు వాటాను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఈరోజు రైతు ఆత్మహత్యలు, విద్యుత్తు, కరవు అంశాల మీద మనం సాయంత్రం నుంచి చర్చించుకుంటున్నాము. ఎద్దు విడిచిన వ్యవసాయం, రైతు విడిచిన రాజ్యం ముందుకు వెళ్లదు. ఎందుకంటే గత అయిదు మాసాల కాలంలో పత్తి, వరి, మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులకు పంటలు చేతికి రావు, అప్పులిచ్చినవారు ఒత్తిడి తీసుకొస్తారనే బాధతో 415 మంది వివిధ గ్రామాలలో వివిధ రకాల పంటలు వేసుకున్న రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్నారు. వారంతా సన్నకారు, చిన్నకారు రైతులు. సామాజికంగా చూస్తే ఎస్.సి, ఎస్.టి, బి.సి బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులు. రైతులు ప్రైవేటు వ్యాపారస్థుల బారిన పడి వారి ఒత్తిడి వలన చనిపోతున్నారని అనేక మంది శాస్త్రవేత్తలు, నిపుణులు చెప్పారు. సన్నకారు, చిన్నకారు రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరమున్నది. ఎందుకంటే వీరందరూ అయిదెకరాలలోపు భూమిలో వ్యవసాయం చేసుకునే వారు కాబట్టి వన్ టైం సెటిల్‌మెంటు చేయాల్సిన అవసరమున్నది. ప్రభుత్వం నివారణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. పంటల మార్పిడికి కావలసిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వ్యవసాయాధికారులను గ్రామాలకు పంపించి రైతులు ఏ రకమైన పంటలు వేస్తున్నారు, ఎందుకు నష్టం వస్తున్నదనేది క్షుణ్ణంగా పరిశీలిస్తేనే రైతులను మేలుకొల్పేందుకు, ధైర్యమిచ్చేందుకు వీలుంటుంది కాబట్టి సి.పి.యం పార్టీ తరఫున మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదేమిటంటే ఇప్పటి వరకు ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. అంతే కాకుండా వారు చేసిన అన్ని రకాల ప్రైవేటు, ప్రభుత్వ రుణాలన్నింటిని ప్రభుత్వమే భరించాలి.

విద్యుత్తుకు సంబంధించి పట్టణాలలో తెల్లవారుజామున 5 గంటలకే విద్యుత్తు సరఫరా కట్ చేస్తున్నారు. గ్రామాలలో అసలు కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో అనే భయాందోళనలో రైతులు ఉంటున్నారు. అందువల్ల ప్రభుత్వం అప్రకటిత విద్యుత్తు కోతలను వెంటనే ఎత్తివేయాలి. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు విద్యుత్తుకు సంబంధించి ఇచ్చిన హామీ ప్రకారం ఎనిమిది గంటల విద్యుత్తు సరఫరా పగటి పూట రెండు దఫాలుగానైనా సరే ఇచ్చి రైతులను ఆదుకోవాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కరెంటు సమస్య మీద, రైతు ఆత్మహత్యల మీద ఈరోజు సుధీర్ఘమైన లఘు చర్చ జరిపి ఈ రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ ఉపయోగపడే పద్ధతిలో మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలనే ఆలోచనతోనే ఈ లఘు చర్చను తీససకోవడం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం

ఏర్పడిన తరువాత రాష్ట్రంలో విద్యుత్తు సమస్య వస్తుందని అనుకున్న ప్రకారమే ఇప్పుడు సమస్య తీవ్రంగా ఉన్నది. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా విద్యుత్తు సమస్యను అధిగమించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాం. దీర్ఘకాలికంగా మన రాష్ట్రం మూడు సంవత్సరాల తరువాత విద్యుత్తు సమస్యలు రాకుండా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం. అదే విధంగా తాత్కాలికంగా కూడా రైతులను ఆదుకోవడానికి, రైతులు వేసుకున్న పంటలను ఎండిపోకుండా కావలసినన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతున్నదని చెప్పారు, చాలా సంతోషం. ఎందుకంటే ఇప్పటికే ఖరీఫ్ సీజన్ అయిపోయింది. మన రాష్ట్రంలో ఈ సంవత్సరం చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. పెద్ద పెద్ద ప్రాజెక్టులు, నదులలో నీళ్లు వచ్చాయే తప్ప బోర్ల ద్వారా వ్యవసాయం చేసుకునే రైతులకు సంబంధించి సరిపడా వర్షాలు పడకపోవడం వలన 13 శాతం రైతులు పంటలు వేయకుండా భూములు ఖాళీగా మిగిలిపోయాయి. అందువల్లనే కొంత చాలీ చాలని కరెంటు ఉండటం వల్ల, ఉన్న కరెంటులో కొంత డిమాండు ఉన్నా పూర్తి స్థాయిలో వ్యవసాయం చేయకపోవడం వల్ల ఈ ఖరీఫ్ సీజన్‌లో మనం గట్టెక్కడం జరిగింది. ఈ రాష్ట్రంలో తలసరి వినియోగం 985 యూనిట్లు ఉండగా ఇది జాతీయ తలసరి వినియోగం కంటే ఎక్కువ అని మన లెక్కలు చెబుతున్నాయి. అదే విధంగా ఈ రాష్ట్రంలో దాదాపుగా 19 లక్షల 13 వేల 522 పంపుసెట్ల ద్వారా వ్యవసాయం చేసుకున్న రాష్ట్రం కాబట్టి మనకు అత్యధికంగా కరెంటు ఉండాల్సిన అవసరమున్నది.

అదే విధంగా వ్యవసాయానికి ఉదయం పూట నాలుగు గంటలు, రాత్రిపూట మూడు గంటలు కరెంటు సరఫరా ఇస్తామని చెప్పినప్పటికీ మధ్య మధ్యలో కోతలు విధిస్తున్నందున పారిన మడే మళ్లీ పారి పంటలు ఎండిపోతున్నాయి కాబట్టి దీని గురించి జాగ్రత్తగా ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 4,316.33 మిలియన్ యూనిట్ల కరెంటు అవసరముండగా ఇందులో 710 మిలియన్ యూనిట్ల లోటు ఉన్నదని తెలంగాణ ఇంధన శాఖకు సంబంధించిన అధికారులిచ్చిన లెక్కల ప్రకారం మనకు తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో గడచిన అయిదు మాసాల కాలంలో కరెంటు సమస్యను అధిగమించడానికి ఇప్పటివరకు రూ.600 కోట్లు వెచ్చించి వివిధ రకాలు కరెంటును కొనుగోలుచేసి రైతుల సమస్యలను అధిగమించడానికి ఒక ప్రయత్నం జరిగింది. అదే విధంగా ఇంకా మనం ముందు పోవలసిన అవసరమున్నది. రానున్న రోజులలో కూడా మనకు కరెంటు సమస్యలున్నాయని తెలిసి కూడా ఈ సంవత్సరం మన బడ్జెట్‌లో చాలా తక్కువ నిధులు కేటాయించడం జరిగింది. కాబట్టి బడ్జెట్‌ను పెంచి ఉన్న కరెంటు సమస్యను అధిగమించడానికి ఆలోచన చేయాలి.

అదే విధంగా రానున్న రోజులలో హైదరాబాదుకు సంబంధించి మెట్రోరైలు రాబోతున్నది కాబట్టి కరెంటు వాడకం పెరగడానికి అవకాశమున్నది. అలాంటివాటిని దృష్టిలో పెట్టుకొని కరెంటు ఉత్పాదన గానీ కొనుగోలు గానీ చేస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. గడచిన మూడు సంవత్సరాల నుంచి 5 నుచి 12 శాతం వరకు కరెంటు లోటు ఉన్నదని తెలుస్తున్నా 2013-14 సంవత్సరానికి 47,425 మిలియన్ యూనిట్లు మనకు లభిస్తుందని తెలుస్తున్నది. అదే విధంగా ప్రభుత్వ అంచనాల ప్రకారం 5 సంవత్సరాలకొకసారి ఒక నిర్దిష్టమైన అంచనాతో రాబోయే అయిదు సంవత్సరాల కాలంలో మనకు ఎక్కడెక్కడి నుంచి వనరులున్నాయి, అదే విధంగా కరెంటు సమస్యను అధిగమించడానికి కావలసిన దీర్ఘకాలికమైన ప్రాజెక్టులను చేపట్టి మనం ముందుకు వెళ్లాలి. అంతే కాకుండా గతంలో చేసుకున్న పిపిఏల అగ్రిమెంట్లకు సంబంధించి కూడా జాగ్రత్తగా ఆలోచించాలి. ఎందుకంటే కొన్ని పిపిఏలు ఆరు మాసాలకో, సంవత్సరానికో ముగుస్తుండొచ్చు. భవిష్యత్తులో మనకు కరెంటు కొరత ఉన్నది కాబట్టి పిపిఏ అగ్రిమెంట్ల విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి వాటిని మళ్లీ ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనేది ఆలోచించి చర్యలు చేపట్టాలి.

డిస్కంలకు సంబంధించి టెక్నికల్‌గా చాలా నష్టాలు ఉన్నాయి. చాలాచోట్ల లూజు లైన్లు ఉండటం వల్ల కరెంటు లాస్ చాలా అవుతున్నది. దీని మీద కూడా ప్రభుత్వం ఆలోచించి కరెంటు లాస్‌ను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అదే విధంగా డిస్ట్రిబ్యూషన్ లాసెస్ కూడా చాలా ఉన్నాయి. పెద్ద పెద్ద వాళ్లు పెద్ద పెద్ద ఇండస్ట్రీలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వానికి సంబంధించిన కరెంటును ఉపయోగించుకొని డబ్బులు ఎగ్గొట్టడంలో కూడా వారే ముందుంటున్నారు. అలాంటి వారి మీద కూడా శ్రద్ధ వహించాల్సిన అవసరమున్నది. గ్రామాలకు సంబంధించి గ్రామ పంచాయతీలలో వీధిలైట్లకు ఆన్, ఆఫ్ సిస్టం లేనందున రాత్రి, పగలు అనే తేడా లేకుండా లైట్లు వెలుగుతున్నందున కరెంటు లాస్ అవుతున్నది కాబట్టి పగలు వీధిలైట్లు వెలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

9.45 రా. కరెంటును జాగ్రత్తగా పొదుపు గా వాడుకోవడానికి ఆలోచన చేస్తే మంచిది. గౌరవ ముఖ్యమంత్రిగారు 3 సంవత్సరాలలో సరిపడ కరెంటు వస్తుందని చెప్పారు. 25 వేల

మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి అన్ని చర్యలు చేపట్టి ముందుకు పోవలసిన అవసరం వుందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ప్రభుత్వం వచ్చి 5 మాసాలు అయిన తరువాత రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 1998లో ప్రారంభమైన ఈ రైతు ఆత్మహత్యలు 2004 లో వివిధ ప్రజా సంఘాలు, రైతు సంఘాలు అనేక ఉద్యమాలు చేసిన తరువాత 421 జీవో తెచ్చి రైతులను ఆదుకోవడానికి అప్పటి ప్రభుత్వం ఆలోచన చేసినా, ఇప్పటివరకు కేవలం 17 శాతం రైతులను మాత్రమే ఆర్థికంగా ఆదుకోవడానికి ఉపయోగపడింది తప్ప పూర్తిస్థాయిలో అమలు చేసిన సందర్భాలు లేవు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 421 జీవోను అమలు చేయడానికి ఆలోచన చేయాలి. 1998 లో ప్రారంభమైన ఈ ఆత్మహత్యలు 2005 నుంచి పెరిగాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 375 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ లెక్కలు చెప్పుతున్నాయి. ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచన చేసి ఈ రైతుల ఆత్మహత్యలను గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఆత్మహత్యలకు గల కారణాలు రుణ మాఫీ పూర్తిస్థాయిలో చేయలేకపోవడం, 17 వేల కోట్లు ప్రకటించిన తరువాత 4250 కోట్లు, బ్యాంకులకు ఇవ్వడం, అధికారులు కూడా అప్పులు తీసుకుని తరువాత రిషెడ్యూలు చేయకపోవడం, కొత్త అప్పులు ఇవ్వకపోవడం రైతు హత్యలకు కారణాలుగా భావించవచ్చు. రైతు ఆత్మహత్యలు ఈ విధంగా జరుగుతూ వుంటె, ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వం పై ఉంది. కనీసం, వ్యవసాయశాఖ మంత్రిగారు కొంచెం ఆలోచన చేసి చనిపోయిన 375 మంది రైతుల కుటుంబాలను పరిశీలించి , క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి సహాయం చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఆర్థిక శాఖా మంత్రిగారు పెద్ద బడ్జెట్, అంటే, లక్ష కోట్లకు పైగా బడ్జెటును ప్రవేశపెట్టారు. కాని రైతు అత్మహత్యల గురించి ఎక్కడ కూడా స్పందించక పోవడం చాలా విచారకరమైనదిగా భావిస్తున్నాను. కౌలు రైతులు, మహిళా రైతులు చనిపోతున్నారు. కౌలు రెతులు వారికి కూడా కొత్త రుణాలు ఇవ్వవలసిన అవసరం వుంది. అలాంటి కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులు కలుగచేస్తున్నారు. ఇది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఎంతో కష్టపడి, కరెంటు లేక, వర్షాలు లేక కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈ బడ్జెట్‌లో ఇంటర్‌వెన్షన్ కొరకు 400 కోట్లు కేటాయించడం చాలా సంతోషం . 400 కోట్లు మధ్య దళారీలు, ఇతరులు లాభం పొందకూడదు. మార్కెటుకు సంబంధించి సిబ్బంది లేక ఆ రకంగా నష్టపోకుండా జాగ్రత్తగా ఖర్చు చేసి, రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది. అందుకని ఈరోజు మేము చెప్పినట్లు 375 మంది రైతులు ఎవరైతే ఆత్మహత్యలు చేసుకున్నారో, వారందరి కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించేటట్లుగా ఆలోచన చేయాలి. 375 మంది అని మేము అంటున్నాము. సోదరులు 470 అంటున్నారు. ఇంకా కొంత మంది 400 అంటున్నారు. ఆత్మహత్యలకు నివారించడానికి స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక నిజ నిర్దారణ కమిటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వం మీద వుంది. ఈ కమిటిలో వ్యవసాయ శాస్త్రజ్ఞులను నిపుణులను, రైతు సంఘం ప్రతినిధులను వేసి, వాస్తవంగా ఎంత మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారో తెలియచేయాలి. దీంట్లో వాస్తవం ఎంత? ఇతర కారణాలతో కొంత మంది చనిపోయారని అంటున్నారు. ఆ కారణాలు ఏమిటి? ఈ రోజు వ్యవసాయ రంగానికి ప్రత్యేకమైన నిధులను కేటాయించడం కాని, కరెంటు గాని, మద్దత్తు ధర గాని, వీటిని కూడా ప్రభుత్వం ఆలోచన చేసి, తెలంగాణ ప్రభుత్వంలో రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

శ్రీపోచారం శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు, మొదటి స్పీకరుగా మాట్లాడిన జీవన్‌రెడ్డిగారు ఒక విషయం అడిగారు. సమాధానం చెప్పుతాను. ఇన్‌పుట్‌సబ్సిడి చాలా కాలంగా ఇవ్వలేదని చెప్పారు. దీని విషయంలో 15వ తేదీన ఫైలుపై సంతకం అయింది. 15 రోజులలో ఇన్‌పుట్ సబ్సిడి నిధులు విడుదల చేయడం జరుగుతుంది. "డ్రౌట్" గురించి కూడా అడిగారు. దానికి కూడా జీవో నెం.24 , తేదీ 30-10-2014న ఇవ్వడం జరిగింది. అధికారులతో కమిటి వేశాము. వారి గైడ్‌లైన్సు ఆధారంగా చేసుకుని ఈ "డౌట్" మండలాలను డిక్లేర్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వారు, ఇంకొకటి కూడా అనేక మంది మాట్లాడుతూ అన్నారు . క్రాప్‌లోన్ ఇది, చాలా పెద్ద కార్యక్రమం . 36 లక్షల రైతులలో 33 లక్షల మంది రైతులకు మేము ఇచ్చిన 25 పర్సెంటు మంది రైతుల ఖాతాలో జమ అయింది. 20-25 పర్సెంటు మంది రైతులు ఒక లక్ష పైన అప్పులు వున్న వారున్నారు. ఒక లక్ష పోయినా మిగతా డబ్బు కట్టాలి. రెన్యువల్ కాలేదు. 75 పర్సెంటు కవర్ అయింది. మరొక ముఖ్య విషయం, చాలా మంది పెద్దలు చాలా సలహాలు ఇచ్చారు. వాటిని పాజిటీవ్‌గా స్వీకరిస్తున్నాము. ప్రభుత్వం రైతు పక్షపాతి. సానుకులంగా వుంది. 2013-2014 లో రాష్టవార్షిక బడ్జెట్ ఒక లక్షకోటి 61 లక్షలు వుంటె, సంయుక్తరాష్ట్రంలో అగ్రికల్చరుకు , రెండింటిని కలుపుకుని 6 కోట్ల 60 లక్షలు వుంది.

J-11-18

మొత్తం, సంయుక్త రాష్ట్రానికి అనుకున్న ప్రకారం 42 పర్సెంటు తెలంగాణకు చేసినప్పుడు 273 కోట్లు అధ్యక్షా. 2014-2015 లో మన ఆర్థికశాఖామాత్యులు సిఎం గారి సలహాతో ఈరోజు వ్యవసాయ రంగానికి, అల్లైడ్ సబ్జెక్టుకు కలుపుకుని 8511 కోట్లు ఇచ్చారు. ఒక లక్ష కోట్లలో దీని శాతం దాదాపు 8 శాతం పై వుంది. గతంలో ఒక్క శాతం లేని బడ్జెట్ ఈ రోజు 8 శాతానికి పెంచింది. వ్యవసాయ రంగానికి బడ్జెట్ పెంచడం జరిగింది. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మేము కాదు అనడం లేదు. అనేక సంవత్సరాల నుంచి జరుగుతున్న కార్యక్రమం . ఒక్క కేసిఆర్, టిఆఆర్ ఎస్ వచ్చిన తరువాతనే ఆత్మహత్యలు జరగడం లేదు జరుగుతున్నాయి. అనేక కారణాలున్నాయి. అప్పులు వున్నాయి. పంటలు ఎండిపోతున్నాయి. బోర్లలో నీరు ఎండిపోతోంది. అప్పులు ఎక్కువై చనిపోతున్నారు. రైతు ఆత్మహత్యలను నివారించడానికి ప్రయత్నం చేస్తున్నాము, ఇవన్ని చర్యలు చేస్తూ, బడెట్‌లో వ్యవసాయ రంగానికీ, అనుబంధ రంగాలకు కేటాయింపులు పెంచడం జరిగింది. వ్యవసాయదారులను ఆదుకోవడానికి ఇన్‌పుట్స్ ఇవ్వడం కావలసిన అవసరాలను పెంచడం జరుగుతున్నది. గతంలో మాదిరిగా కాకుండా , పంచపాండవులు , మంచంకాళ్లు లాగా ఇచ్చి, ఇచ్చింది కొంత, రిలీజ్ అయింది కొంత, ఖర్చు అయింది కొంత అట్లా కాకుండా ప్రతి పైసా ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఈ బడ్జెట్ లో 8511 కేటాయించడం జరిగింది. ఇది 10 మాసాల బడ్జెట్. కాబట్టి, ఇది సభ్యులు గమనించాలి. రాష్ట్రంలో వ్యవసాయదారులకు గ్రామీణ ప్రాంతాలలో అగ్రికల్చరు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులు తక్కువగా వుండడం వల్ల ఆదర్శరైతుల పేరుతో నడిపించారు. ఈరోజు రాష్ట్రప్రభుత్వం కేసిఆర్ 4442 పోస్టులను మంజూరు చేయడానికి అంగీకరించారు. త్వరలోనే భర్తీ చేస్తాము. దయాకరరావుగారు చెప్పారు. 30 ఏళ్ల స్వంతవూరిలో రాజకీయ జీవితం 1977లో బ్యాంకు ఛైర్మన్‌గా స్టార్టు అయింది. ఒక్క పార్టీలో వున్నాను. ఎన్నికలు వచ్చాయి మీరు అక్కడ వున్నారు. నాకు పరిచయం వుంది, కాదు అనడం లేదు. దయాకరరావుగారు చెప్పిన దానికి క్లారిఫై చేశాను. కేంద్ర మంత్రిగారిని రాష్ట్రం నుంచి ఎవరు వచ్చి కలువ లేదు అని అన్నారు. దానికి సమధానం చెపుతాను. 16 సెప్టెంబరున వారిని కలిసి ఇచ్చాను. నేను మన గౌరవ జీతేందర్‌రెడ్డిగారు, అక్కడ వున్న ఎంపి గారు, (నిజామాబాదు) అందరికి నేను ఇచ్చిన దరఖాస్తుల కాపీలను కవర్‌లో పెట్టి ఇచ్చాను. ఢిల్లీలో పర్యా్య చేయాలని ఇచ్చాను. శ్రీ రాంచంద్రారెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సమిష్టి బాధ్యత వుంది. మీరు అక్కడ వున్నారు కదా, కేంద్రంలో తప్పనిసరిగా సహకరించాలి. దరఖాస్తు కాపీలు తమరికి పంపిస్తాను. మీరు వారు ఇద్దరు కలిసి ఢిల్లిలో కూర్చోండి, సహాయం చేస్తే ఇంకా ఎక్కువ బడ్జెట్ పెట్టి రైతులను ఆదుకునే పరిస్థితి వుంటుంది.

10.00 రా. ప్రస్తుత పరిస్థితులలో పెద్దలు రామచంద్రారెడ్డిగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మంచి అంశం లేవనెత్తారు. మా ప్రభుత్వం కూడా రైతుకు పంపుసెట్లకు సంబంధించి రూ.1 లక్ష ఇన్‌సెంటివ్‌గా ఇవ్వడానికి అంగీకరించింది. కేంద్రం నుండి 15000 పంపుసెట్సుకు టార్గెట్ ఉంటే మేము 20000 పంపుసెట్సుకు అని ఇనీషియల్ టార్గెట్ పెట్టుకున్నాము. రూ.18500 సబ్సిడీ క్రింద సోలార్ కోసం ఇన్సెంటివ్. కేంద్రం ఎన్ని పంపుసెట్సుకు ఇప్పించగలిగితే అన్ని పంపుసెట్సుకు రూ. లక్ష చొప్పున ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలుపుతున్నాను.

రైతు ఆత్మహత్యల గురించి ప్రస్తావించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జిఒ. నెం .421 ప్రకారం సబ్‌కలెక్టర్ లేదా ఆర్‌డిఒ నాయకత్వంలో డిఎస్‌పి ప్లస్ ఎయిడెడ్ అగ్రికల్చర్ కమిటీ సభ్యులుగా విచారణ జరిపి, ఇంతవరకు జరిగిన ఆత్మహత్యల గురించి నిర్ధారించి పంపిస్తున్నారు. ఇప్పటికి 49 మంది రైతులకు రూ.57 లక్షలు పేమెంట్ చేశాము.

అక్బర్‌గారు ఇన్స్యూరెన్స్ గురించి మాట్లాడారు. ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి అందరం కలిసి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలి. ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేని అంశం . అందులో రకరకాల నిబంధనలున్నాయి. వాటిని సడలించి పంట నష్టపోయిన రైతుకు ఇన్స్యూరెన్స్ కంపెనీ వారు నష్టపరిహారం చెల్లించాలి. ఒక వ్యక్తికి నష్టం జరిగితే ఆ వ్యక్తికి ఎలా భీమా సొమ్ము చెల్లిస్తామో అలాగే రైతు పంట నష్టపోతే ప్రీమియం కట్టిన రైతు అయినా, లోను తీసుకున్న రైతు అయినా, నాన్ లోన్ ఫార్మర్ అయినా వ్యక్తిగతంగా నష్టపరిహారం ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చే విధంగా మనందరం కలిసి పని చేయాలి. ఇన్స్యూరెన్స్ కంపెనీ లోపభూయిష్టంగా ఉంది. అందువల్ల వారు తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. డబ్బులు కట్టించుకొని క్లెయిమ్స్ ఇవ్వడం లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2012వ సంవత్సరంలో ఖరీఫ్ పంట కోసం దాదాపు 42 వేల మంది రైతులకు ఇన్స్యూరెన్స్ కంపెనీ మీద వత్తిడి తెచ్చి నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా రూ.17.53 కోట్లు పేమెంట్ చేసే అవకాశం కల్పించాము. 2013వ సంవత్సరంలో వెదర్ బేస్డ్ స్కీమ్ ద్వారా రూ.29.85 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగింది. ఇది చాలా

కష్టతరమైంది. మా అధికారులు, ముఖ్యమంత్రిగారు కూడా చాలా ప్రయత్నం చేశారు. అంత ఈజీగా రాలేదు. కాబట్టి వాటి రూల్సును మార్పించాలి.

భూసార పరీక్షల కోసం రూ.21 కోట్లు కేటాయించాము. మన రాష్ట్రంలో భూసార పరీక్షా కేంద్రాలు 12, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో భూసార పరీక్షా కేంద్రాలు 28 ఉన్నాయి. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా 74 వేల శాంపుల్సు తయారు చేశాము. ఎమ్‌జిబిఎస్ సంస్థకు రూ.21 కోట్లు ఇచ్చాము. ప్రతి ఒక్క రైతుకు ఉన్న భూమికి సాయిల్ టెస్ట్ చేసి సాయిల్ హెల్త్ కార్డ్ ఇవ్వాలనేదే మా లక్ష్యం . ఫెర్టిలైజర్స్ వాడకం వల్ల భూసారం అంతా తగ్గిపోతుంది. ఇంజక్షన్స్ చేయించుకొని, టానిక్ త్రాగితే నా లాగా ఏ మనిషి అయినా లావుగా ఉంటాడు. రొట్టెతిని, గటక త్రాగిన వ్యక్తి ఎంత గట్టిగా ఉంటాడో అలాగే భూమిని కూడా గట్టిగా తయారు చేయాలి. రాబోయే రోజులలో కెమికల్ ఫెర్టిలైజర్స్ స్థానంలో ఆర్గానిక్ పెస్టిసైడ్స్‌ను వాడాలి. పురుగు మందుల కోసం రైతు సుమారు 5 వేలు ఖర్చు పెడుతున్నాడు. నేను స్వంతంగా మా పొలంలో చెరకు, వరి పండించాను. చెరువులో మట్టి కొట్టేవాడిని. స్వంతంగా ట్రాక్టర్ నడిపేవాడిని. నా పొలంలో పిల్లిపెసర, జీనుగు వేసి పొలంలో మురగపెట్టి దున్నుతుంటే కంపుకొట్టేది. ఆ వాసన భరించలేక ముక్కుకు బట్ట కట్టుకొని దున్నేవాళ్లము. అటువంటి పొలంలో పంట పండిస్తే యూరియా కూడా అవసరం లేదు. పంట బ్రహ్మాండంగా పండుతుంది. మామూలు పొలానికి 6 బస్తాలు యూరియా వేస్తే, పిల్లిపెసర, జీనుగు వేసిన పొలానికి అర బస్తా యూరియా వేస్తే సరిపోతుంది. కెమికల్ ఫెర్టిలైజర్స్‌ను తగ్గించి గ్రీన్ మాన్యూర్‌ను పెంచి రైతుకు ఆత్మస్థైర్యం కలిగించాలి. రైతులకు వ్యవసాయ పనిముట్ల కోసం ఈ సంవత్సరం రూ.200 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. యంత్రాలు అడ్డగోలుగా కొనకుండా వ్యవసాయ యాంత్రీకరణ క్రింద ఈ సంవత్సరం బడ్జెట్‌లో పది నెలల కోసం రూ.200 కోట్లు కేటాయించడం జరిగింది. వ్యవసాయ యాంత్రీకరణను ఎంకరేజ్ చేస్తే రైతులకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే అంత పెద్దమొత్తంలో కేటాయించడం జరిగింది. మన రాష్ట్రాన్ని సీడ్ బౌల్ స్టేట్‌గా మార్చడం కోసం రైతుకు సీడ్ పెంచడాన్ని ఎంకరేజ్ చేస్తున్నాము. దాని కోసం రూ.50 కోట్లు కేటాయించాము. ఈ సంవత్సరం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ క్రింద రైస్, పల్సెస్, ఆయిల్‌సీడ్ ప్రొడక్షన్ కోసం రూ.81 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

(అంతరాయం)

గ్రీన్ హౌస్ కల్టివేషన్ ద్వారా కూరగాయలు పండించే రైతులు మన తెలంగాణాలో 17 శాతం మంది రైతులే పండిస్తున్నారు. 85 శాతం కూరగాయలు మధ్యప్రదేశ్, కర్నాటక నుండి తెచ్చుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యమేమిటంటే రాబోయే రోజులలో తెలంగాణాలో వాడే కూరగాయలన్నీ తెలంగాణా రైతులే పండించాలని, వారికి మంచి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ఆ విధంగా తెలంగాణాలో ప్రొడక్షన్ పెంచాలని ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పువ్వాడ అజయ్‌కుమార్ నుండి అంతరాయం)

వినే ఓపిక ఉండాలి. రేపు తెల్లవారే వరకు సభ్యుల నుండి సలహాలు తీసుకొని మాట్లాడుతాము. మాకేమి అభ్యంతరం లేదు. హార్టీ కల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కూరగాయల పెంపకం కోసం గత 2003 నుండి 2014వ సంవత్సరం వరకు గ్రీన్ హౌస్ కల్టివేషన్ క్రింద రూ.22 కోట్లు ఖర్చు పెట్టి తెలంగాణాలో 128 ఎకరాలు మాత్రమే సాగు చేశారు. ఈ సంవత్సరం దానిని 1000 ఎకరాలకుగాను రూ.250 కోట్లు కేటాయించాము. చిన్నకారు, సన్నకారు రైతులకు అందరికీ అవకాశం కల్పిస్తాము. మాగ్జిమమ్ 3ఎకరాలకు అవకాశం కల్పిస్తాము. ఎంత చిన్న రైతుకు అయినా 75 శాతం సబ్సిడీ ఇస్తాము. గతంలో 50 శాతం మాత్రమే సబ్సిడీ ఉంది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పువ్వాడ అజయ్‌కుమార్ నుండి అంతరాయం)

కూర్చోవయ్యా రైతు గురించి నీకేమి తెలుసు? ఈ రోజు చిన్న, సన్నకారు రైతుకు 75 శాతం సబ్సిడీ ఇస్తాము. తెలంగాణా ప్రాంతంలో మైక్రో ఇరిగేషన్ క్రింద ఎన్నో బోర్లు వేశాము. ప్రతి ఒక చుక్క నీరు సద్వినియోగం చేయడానికి మైక్రో ఇరిగేషన్ క్రింద ఎక్కువ నిధులు ఇచ్చాము. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.401 కోట్లు మైక్రో ఇరిగేషన్ క్రింద డ్రిప్, స్ప్రింకర్లకు కేటాయించాము. ఎస్‌సి, ఎస్‌టిలకు 100 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. గతంలో సీలింగ్ ఉంది. ఇప్పుడు వారికి సీలింగ్ లేదు, ఎక్కువ హోల్డింగు ఉన్నా 100 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. అదర్ దాన్ ఎస్‌సి, ఎస్‌టి స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు 90 శాతం, మిగిలిన ఫార్మర్సుకు 80 శాతం చొప్పున సబ్సిడీ ఇస్తున్నాము. రైతుల ఆత్మహత్యలు నివారించాలని వ్యవసాయం పైన, వ్యవసాయ అనుబంధ రంగం పైన ఆధారపడ్డ రైతులు బాగా బ్రతకాలని, వారికి నష్టం లేకుండా, కష్టం రాకుండా వారిని స్ట్రెంగ్తెన్ చేయాలని చూస్తున్నాము. గత 13 సంవత్సరాలుగా

J-11-19

పాల ఉత్పత్తిదారులు లీటరుకు రూ.4లు ఇన్సెంటివ్ పెంచమన్నారు. కాని ఎవరూ పెంచలేదు. ఆ విషయం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాగా రెండు నిమిషాలలో వారికి లీటరుకు రూ.4ల చొప్పున పెంచారు.

అదే విధంగా యానిమల్ హజబెండరీ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతి మహిళకు పది లీటర్లు పాలు ఇచ్చే గేదెను రూ.40వేల చొప్పున రెండు గేదెలకు ఏ అంగడిలో అయినా కొనుక్కోవడానికి డ్వాక్రా గ్రూప్ ద్వారా సహాయం అందించాలని చూస్తున్నాము. ఒక గేదెను రూ.40 వేల చొప్పున కొన్న తరువాత ఆ గేదె ఆరు నెలల్లో ఎండిపోతుంది, పాలు ఇవ్వదు, మరల ఆరు మాసాలలో ఇంకొకగేదెను అంటే రెండు గేదెలను అందచేయాలని చూస్తున్నాము. ఆ విధంగా మహిళలకు మా ప్రభుత్వం స్టార్ట్ చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తకోట మండలంలో నేను వెళ్లి రూ.1.30 కోట్లతో మొదలు పెట్టాను. ఆ పథకాన్ని అన్ని నియోజక వర్గాలకు, అన్ని మండలాలకు విస్తరిస్తాము. మా దగ్గర గొర్రెల పెంపకం దార్లు ఉన్నారు.

10.15 రా. రూ.1.30 కోట్లతో అన్ని నియోజక వర్గాలకు అన్ని మండలాలకు విస్తరిస్తాము. మన దగ్గర గొర్రెల పెంపకందార్లు ఉన్నారు. షీఫ్ యూనిట్లు ఉన్నాయి. వారికి ఎన్సిడిపి ప్రోగ్రామ్ ద్వారా 20గొర్రెలను, ఒక పొట్టేలు రూ.1లక్ష, 50 గొర్రెలు, రెండు పొట్టేళ్లు, రూ.2.65 లక్షలతో, 100 గొర్రెలు, 40 పొట్టేళ్లు, రూ.5 లక్షలు ఈ విధంగా ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము. గొర్రెల పెంపకం దార్లకు వంద శాతం లోను, 20 శాతం సబ్సిడీ, 20 శాతం మార్జిన్ మనీతో మహబూబ్‌నగర్‌లో రూ.13 కోట్లు ఎన్సిడిపి ప్రోగ్రామ్ ద్వారా రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాలకు విస్తరిస్తాము. ఆ విధంగా ఈ వృత్తిపై ఆధారపడ్డ వారికి సహాయం అందిస్తాము.

రాష్ట్రంలో 35 లక్షల మంది చేపల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి గవర్నమెంట్ సీడ్ ఇవ్వడం లేదు. మన దగ్గర 25 సీడ్ ఫార్మ్స్ ఉన్నాయి. ఒక్కచోట కూడా సీడ్ ప్రొడక్షన్ లేదు. మనకు ప్రాజెక్టు నుండి గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయి. ఈ సంవత్సరం స్టార్ట్ చేశాము. సీడ్ తక్కువ ధరకు కొని ఇవ్వడం వల్ల చేపలు పట్టే వారికి చాలా తక్కువ డబ్బులు వస్తున్నాయి. సగం డబ్బు మధ్య దళారులకే పోతుంది. రాష్ట్రంలో ఎన్ని కోట్ల చేప విత్తనాలు అవసరం ఉన్నా, మా ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఇటీవల నేను రాజేందర్‌గారు, రవీందర్ రెడ్డిగారు జార్ఖండ్ వెళ్లి వచ్చాము. అక్కడ చేపల వృత్తి వ్యవసాయ అనుబంధ రంగం. జార్కండ్‌లో కేజి కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి చేస్తున్నారు. చెండ్యాల్ ప్రాజెక్టులో బోటులో ప్రయాణం చేసి అక్కడ చేపల పరిశ్రమను పరిశీలించడమైంది. అక్కడ 1246 మంది దోపిడి చేసి బ్రతికే వారు. వారు కేజీ కల్చర్ సిస్టమ్ వచ్చిన తరువాత పెద్ద బాక్సుల్లాగా కట్టి చేపల ఉత్పత్తి చేసి వాటిని అమ్మి జీవనం సాగిస్తున్నారు. వాళ్ల పిల్లలు కూడా బాగా చదువుకుంటున్నారు, కార్లలో తిరుగుతున్నారు. చేపలు వేసిన తరువాత ఒక్కో చేప తొమ్మిది కేజీలు పెరుగుతుంది. ఒక్కో చేపకు అయ్యే ఖర్చు రూ.30లు అవుతుంది. కేజి రూ.100లకు అమ్మితే రూ.70లు మిగులుతుంది. ఏ బిజినెస్ చేస్తే ఆ విధంగా డబ్బులు వస్తాయి? మన రాష్ట్రంలో కేజి కల్చర్ ప్రమోట్ చేసి చేపల వృత్తిపై ఆధారపడే వారికి చేయూతనిస్తాము. మన దగ్గర 78 రిజర్వాయర్లున్నాయి, 44వేల చెరువులున్నాయి. వాటిలో ఆనాడు గోదావరి కమీషన్, కృష్ణా కమీషన్ అలా చేసింది మనకు 265 టిఎమ్‌సిలు మాత్రమే. చెరువులు మరమ్మత్తులు లేక సిల్ట్ ఎక్కువైంది. చెరువులు మరమ్మత్తులు చేస్తే భూగర్భ జలాలు పెంచుకోవచ్చు. డిసెంబర్ నెల నుండి కార్యక్రమాలు మొదలవుతాయి. చెరువుల నుండి వచ్చిన నల్ల మట్టి పొలాలకు వేస్తే పంటలు బాగా పండుతాయి, చెరువులలో నీటి కెపాసిటీ కూడా పెరుగుతుంది. ఆత్మహత్యలు నివారించడానికి, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: సభ ఈ రోజు ఉదయం 10.00 గంటల నుండి మొదలైంది. ఇప్పటికి పన్నెండున్నర గంటలు నాన్ స్టాప్‌గా చర్చ చేశాము. ఇంత సేపు చర్చ జరగడం ఈ రోజే అనుకుంటాను. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మేము ప్రతిపక్షంలో ఉన్నాము. అప్పుడు సభ సరిగా జరిగిన పరిస్థితి లేదు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండవ రోజున పన్నెండున్నర గంటలు చర్చ చేస్తే, సభ్యులు అడిగిన ప్రతి అంశం మీద ముఖ్యమంత్రిగారు, మంత్రులు సమాధానం చెబుతున్నారు. పోచారం శ్రీనివాస రెడ్డిగారికి ఉదయం నుండి చలి జ్వరంతో బాధ పడుతున్నారు. అయినా మందులు వేసుకొని సభకు వచ్చి సమాధానం చెబుతున్నారు. మీరే ఆలోచించండి. రేపు నాకు కూడా రెండు ప్రశ్నలున్నాయి. వాటికి నేను అధికారులతో చర్చించిన తరువాత ఇంటికి వెళ్లాలి. రేపు కూడా బడ్జెట్ మీద మాట్లాడబోతున్నాము. ఏ సభ్యుడైనా, ఏ పార్టీకి చెందిన వారైనా, ఎంత సేపైనా మాట్లాడవచ్చు. అందరికీ అవకాశం ఉంటుంది. రేపు

వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేసుకొని ఉదయం నుండి రాత్రి వరకు మాట్లాడుదాము.

(ఈ దశలో కొంత మంది సభ్యులు రాత్రి పూట సభ వద్దంటే వద్దు అని అన్నారు.)

కొంతమంది సభ్యులు వద్దంటున్నారు. వారి ఇష్టం . గతంలో సభ అంటే వాయిదాలు, సస్పెన్షన్లే. కాని ఇప్పుడు మా ప్రభుత్వంలో సభ అంటే చర్చ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా ఉంది. అయినా సభ్యులు సహకరించకపోతే, ఒకటి, రెండు సార్లు అడిగి ఏ రకంగా చేయాలో ఆ రకంగా చేస్తాము. ఇంకా రేపు ప్రశ్నలున్నాయి. విపక్షాల వారు అర్థం చేసుకొని ప్రభుత్వం యొక్క ప్రయత్నాన్ని అభినందించవలసిన సందర్భం ఉంది. కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో మీరు అడిగిన వాటికి సమాధానం చెబుతుంది. కాబట్టి సభ్యులంతా సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డిః ఇది చాలా తీవ్రమైన అంశం . రైతాంగం ప్రభుత్వం విధానాల అమలు పట్ల స్పష్టత లేకపోవడం వల్ల రుణ మాఫీకి సంబంధించి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మంత్రిగారు చెప్పిన సమాధానాల వల్ల, నాలుగు మాసాలలో ఎన్నో కమిటీలు వేసి, కాలయాపన చేసినట్లు క్లియర్‌గా కనపడింది. రైతాంగానికి కావలసింది పెట్టుబడి. రైతాంగానికి పూర్తిగా రుణ మాఫీ చేస్తారనుకుంటే 25 శాతం మాత్రమే రుణ మాఫీ చేయడం వల్ల, విద్యుత్ అంతరాయాలతో , విధి లేని పరిస్థితులలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చని పోయిన రైతుకు రు.5 లక్షలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవడానికి ముందుకు రావాలి. కాని ప్రభుత్వం రూ.1.25 లక్షలు మాత్రమే ఇస్తానంటుంది.

(అంతరాయం)

వ్యవసాయం ఉత్పత్తులు, దిగుబడి తగ్గిపోయింది. ....

(అంతరాయం)

10.30 రా. శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, రేపు కరువు మండలాలకు సంబంధించి వెనువెంటనే నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకునే విధంగా ఇన్‌పుట్ సబ్సిడి..........

(అంతరాయం)

అధ్యక్షా, పైన తెలిపిన దానికి నిరసన తెలియజేస్తు, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం .

మిస్టర్ స్పీకర్ః దయాకర్ రావు గారు ప్రొటెస్ట్ ఉంటే చెప్పండి.

శ్రీ ఈ. దయాకర్ రావుః ప్రొటెస్టే. ఒకటి రైతుల ఆత్మహత్యల గురించి సరైన హామి ఇవ్వలేకపోయింది. కరెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతోటి కొనలేకపోవడం వల్లనే ఆత్మహత్యలయినాయి.....

మిస్టర్ స్పీకర్ః మీరు పాయింట్ చెప్పడం లేదు.

Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 10.32 p.m., to meet again at 10.00 a.m., on Tuesday, the 11th November, 2014)

*****

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”